


ఆడవారు-అల
ANDHRA SACHITRA VARAPATRIKA






డిస్ట్రిబ్యూటర్స్: ఆంధ్రా: ప్రీమియర్ ఫిలిమ్స్ (ప్రైవేట్) లిమిటెడ్, విజయవాడ. సీడెడ్: రాజశ్రీ పిక్చర్స్. గుంటకల్.
నైజాం: శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్. సికింద్రాబాద్.

# విషయానుక్రమణిక


★

Founder
K. Nageswara Rao

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 55
సంచిక 32

20-4-60
బుధవారం

శార్వరి చైత్ర బహుళ నవమి

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీథి
మదరాసు-1.


ముఖచిత్రం:
మోడర్న్ థియేటర్స్ వారి
"సహస్రశిరచ్ఛేద అపూర్వ చింతామణి"
చిత్రంలో
గిరిజ



## 'ఆంధ్ర హృదయేశ్వరుడు శ్రీరాముడు'

6-4-60 వ తేదీ ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రకటించిన "ఆంధ్ర హృదయేశ్వరుడు శ్రీరాముడు" అనే వ్యాసం చాలా బాగుంది. తెలుగువారి జీవిత మంతా రామమయమని చక్కగా నిరూపించి, అందరూ అంగీకరించి ఆనందించేటట్లు రచించారు. ఈ వ్యాసాన్ని చదివిన వారి హృదయాలకి మళ్ళీ మరోసారి చదవా లనిపించక మానదు. అదంతా రామకథా సుధారసామృత పాన మహిమేమో నని పిస్తుంది. ఇలాంటి ఆకర్షణీయమైన వ్యాసాన్ని రచించి ఆంధ్ర పాఠక లోకానికి ఆనందాన్ని కలిగించినందుకు నా అభినందనములు.

మహంకాళి కృష్ణమూర్తి,
గూడూరు.

* * *

మీ పత్రికలో ప్రకటించిన ఆంధ్రుల హృదయేశ్వరుడు శ్రీరాముడు అనే వ్యాసం చాలా చక్కగా వ్రాశారు. వ్యాసం చదువుతూ వుంటే పూర్తి అయ్యేవరకు వదలలేకపోయాను. ఇంత చక్కటి వ్యాసం వ్రాసినందుకు, రచయితకు ప్రకటించినందుకు మీకు పత్రికద్వారా నా ధన్యవాదములు.

సి. ఆర్. రావు, కటక్.

## తెలుగు వెలుగులు

ఆంధ్ర వారపత్రిక యందు సుప్రసిద్ధాంధ్ర గాయకులను పాఠకుల కెరుక పరచుచు, 'పాడుగింటి పిల్ల పాట' రచియని మొనని తమవారిని తామే విమర్శించి కించ పరచుకొను ఆంధ్రుల అజ్ఞాన తిమిరంబునకు, మీ తెలుగు వెలుగులు నిజముగా వెలుగు కిరణములే.

ఈ వారము మీరు నవ యుగ కవిచక్రవర్తి శ్రీ జాషువాను గురించి వ్రాసిన పొగడ్తలు చాల అద్భుతముగా కవిచక్రవర్తికి తగినంత తీరుగా నడచినందుకు నా అభినందన.

గంగరాజు వెంకటపున్నయ్య
గుంటూరు.

* * *

"తెలుగు వెలుగులు" అను శీర్షిక క్రింద శ్రీ జాషువాను గురించి వ్రాయడంలో కొంత జాప్యం జరిగినా వ్యాసం అన్ని విధాల బాగుంది. "నవ కోలము దారలు మెదలేకదా" అన్న ఉత్కంఠ అయనకు లేకుండా పోయిందనడం. "కవిగా అయనను గూర్చి రెండు అభిప్రాయాలు ఎప్పుడూ లేవు" అనడం సమంజసంగా ఉంది. "వాక్యం రసాత్మకం కావ్యం" అనే తాత్పర్యం ఆయన ప్రతి కావ్యానికి వరిపోయిందనే విషయంలో అందరూ ఏకాభిప్రాయాన్ని కలిగియుంటారు.

యం. సి. రావు,
సికింద్రాబాదు.

(68-వ పేజీ చూడండి



# పరిపూర్ణపురుషుడు

## కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

శ్రీ నాగేశ్వరరావుగారి దివ్యనామము స్మృతికి రాగనే, ఒక మహాదాత—ఒక వినయమూర్తి—ఒక విజ్ఞానవారిధి—ఒక కళాప్రపూర్ణుడు—ఒక సారస్వతపోషకుడు—ఒక రాజకీయవేత్త—ఒక సంస్కర్త—ఒక భక్తపుంగవుడు ఏకమూర్తిలో సాక్షాత్కరింతురు.

ఆంధ్రదేశమందలి అన్ని ఉద్యమములందు, అన్ని రంగములందు ఆ మహోదారుని ప్రభావము గోచరించును. ఆ రోజులలో ఆ త్యాగమూర్తి చేయూత పొందని సంస్థలేగాని ప్రోత్సాహమునందని ఉద్యమములేగాని లేవు. నాటి ఆంధ్రదేశచరిత్రకాయన చేకూర్చిన వన్నె ఇంతింతనరానిది.

'వీడు నావాడు. వాడు పరాయివాడు' అను గణన లఘుచింతకులకు; ఉదారచరితులకు వసుధ అంతయు కుటుంబమే. అను సంస్కృత శ్లోకమునందలి ఉదారచరితునకు ప్రతినిధి శ్రీ పంతులుగారు. లోకమున ననేకులకు ననేక బిరుదము లున్నవి. విశ్వదాత, కళాప్రపూర్ణ బిరుదములు శ్రీ పంతులుగారియందువలె మరి ఏవియు, ఎవరియందును అంత సార్థకము పొందలేదనుటలో అతిశయోక్తి లేదు. ఆయన సర్వమును సర్వజనులకును దానమొనర్చి 'విశ్వదాత' బిరుదమునందలి విశ్వశబ్దమునకు అర్థవ్యాప్తిని కలిగించినారు. ఆ కాలమున ఆయన నడిగి విరాళము పొందినవారులేక అడుగక అంత స్తోమ మొందనివారు లేరు. లలిత కళలకు, ఆంధ్ర సాహిత్యమునకు—వారు చేసిన సేవ అపారమైనది.

భారతమాతృ దాస్యశృంఖల విచ్ఛేదమునకై సర్వస్వమర్పించిన దేశభక్త పుంగవులలో పంతులుగారు అగ్రగణ్యులు. ఆంధ్ర రాష్ట్ర సంపాదనమునకై ఆయన కావించిన కృషి అమూల్యమైనది. త్యాగము, సేవాధర్మము—ఏకైకమూర్తి దాల్చిన మహనీయుడా ఆంధ్రపుత్రరత్నము.

**ఆంధ్రులలో ఆంధ్రపత్రిక తెలుగని వా**రెవరూ యుండరు. కష్టనష్టములకోర్చి ఆ పత్రికను స్థాపించి దానిని దినపత్రికగా నొనరించి, ఆంధ్రలోకమున పంతులుగారు కావించిన విజ్ఞాన ప్రచారము అమోఘమైనది. ఆంధ్రదేశమునందలి అపార చైతన్యమునకా పత్రికా రాజమే ప్రథమ కారణమనుట సర్వవిదితము. అనవసర దూషణ భూషణముల జోలికి పోక అవశ్యకములైన వార్తలను అతి సమరసభావముతో నందించు స్వల్ప సంఖ్యాకములయిన పత్రికలలో ఆంధ్రపత్రికకు అగ్రతాంబూలము. 'భారతి', ఆంధ్రమునందలి మాసపత్రికలకెల్ల తలమానికము. ఆదికవులకు వ్యాసకర్తలకు నొకవంకను, ఆంధ్ర వాఙ్మయమున కొకవంకను కావించిన అభ్యుదయ మింతింతనరానిది. అది పద్యములు ప్రకటించినది. విమర్శలు వెలయించినది. వ్యాసములు విరజిమ్మినది. శాసనముల నావిష్కరించినది. చరిత్రములను చేతుల కందించినది. విజ్ఞాన పిపాసువులకు వివిధ రీతుల నానందమునిచ్చినది.

---

## డా॥ దివాకర్ల వెంకటావధాని

---

శ్రీ పంతులుగారు స్థాపించిన ఆంధ్రగ్రంథమాల అమూల్యగ్రంథరత్నముల కాంతుల నాంధ్రలోకమున ప్రసరింపజేసినది. వాఙ్మయమున కది చేసిన సేవ అప్రతిమానమైనది. బసవపురాణ పండితారాధ్య చరిత్రలా మాలికయందలి నాయకమణులు. పంతులుగారి ప్రేరణచే తెనుగు సోమనాథుని యా కావ్యకుసుమములు నే శాస్త్రి ఎంతయో రసజ్ఞమునకో నాడి నత్తైయుండెడివి. ఆ మాలనుండి [illegible] మను మొక్క రత్నము. వీనికిని ముందు ప్రకాశితమైన ముద్రితాంధ్ర గ్రంథముల పట్టిక పరిశోధకుల కెన్నో విషయముల తెల్పుచు ఆంధ్రవాఙ్మయ సమగ్ర స్వరూపమును సాక్షాత్కరింపజేసినది.

**పంతులుగారు [illegible] పండితులచే** కావ్యములు, గ్రంథములు వ్రాయించినారే గాక స్వయముగా నమూల్యములైన గ్రంథములు వెలయించిరి. వారి ఆంధ్ర వాఙ్మయ చరిత్ర అపూర్వ రచనా భాసురమైనది, శ్రీమద్భగవద్గీతకు వారు కావించిన వ్యాఖ్య వారి ఆధ్యాత్మిక జ్ఞానమునకు, భక్తికి, లోకానుభవమునకు, పరిపక్వమైన ప్రజ్ఞకు నిదర్శనమైన ఉత్తమ గ్రంథము.

పంతులుగారు ఆస్తిక వరేణ్యులు. అనవసరమైన సంస్కరణమున కడు మెచ్చువారు కారు. ఈ గుణములు రెండును నొక్కచో పొందు కలిగియుండవు. వారి జనుల ఎడను దీనానాథుల ఎడను వారు చూపిన కరుణ లోకాతీతమైనది, ఆర్తులావన్నలు ఎన్నంతటి వారి హృదయము ద్రవించును. ద్రవించి, ఎంతటి త్యాగమునైన నొడి కట్టును. వారి భక్తిభావ మపారమైనది. గాంధీనాంతులు వారి కలముకోరము.

పంతులుగారి వాణిజ్యదృష్టికి వారి అమృతాంజనము పరమ నిదర్శనము. అమృతాంజనము, గాలివలె చూడని తావు ఉండదు. పంతులుగారాంధ్రభారతీపత్రికాద్వారమున ఆంధ్రగ్రంథమాలా కుసుమముల ద్వారమున ప్రజల అజ్ఞానాంధకారమును, అమృతాంజనము ద్వారమున వారి అంగిక బాధలను రూపుమాపి కృతకృత్యులైరి.

పంతులుగారి సమగ్ర జీవనయాత్ర వారి శీల మతినిర్మలమైనది. భావము పరమ పవిత్రము, విశాలము.

వారు, సాంఘిక రాజకీయ సారస్వత మతరంగములలో కావించిన సేవ అపారమైనది. పరోపకారార్థమిదం శరీరమను వాక్కునకు వారు దృష్టాంతము. త్రికరణశుద్ధి, కార్యశూరత, నిరాడంబరత, నిత్యోత్సాహము వారికి సాటిలేని సొమ్ములు. వారి అడుగుజాడ లాంధ్రుల కానందాభ్యుదయముల నొసగుగాక. ★

# రాజధాని కబుర్లు

ప్రవీణ్


## ఆంధ్రప్రదేశ్ 'సదాచార' శాఖ

సిద్ధాంతాలనేవి ఒక్కోసారి చోద్యంగా ఉంటాయి. వస్తువు మూలాన్ని పరిశీలించి, దాని ప్రకృతిని గురించి నిర్ణయానికి రావచ్చు, వస్తువు ఫలాన్ని పరిశీలించి, ప్రకృతిని గురించి మరో నిర్ణయానికి రావచ్చు రూట్, కాకపోతే, ఫ్రూట్. రెండోది నిరూపించటానికి డబ్ల్యు ఆర్, ఇంచ్ కాని వార్తల అతుకాలను తెలుసుకోడానికి ఈ రెండు పద్ధతులూ పనికిరానట్టు కనిపిస్తాయి. ఉదాహరణకి సమాచారశాఖ మడి కట్టుకు పంపించే వార్తలతీరు గమనించండి.

ఆంధ్రప్రదేశ్ సమాచారశాఖ ప్రతిరోజూ పత్రికలకి ప్రముఖులకి బొగ్గి 'వార్తలు' పంపిస్తూంటుంది. జిల్లాల్లో పనిచేస్తున్న ప్రజాసంబంధోద్యోగులు మరికొన్ని వార్తలు పంపిస్తూంటారు. అని వార్తల్లోనే అప్పుడప్పుడూ [illegible] తో ఈ ఉద్యోగులు వార్తలు పంపిస్తూంటారు. జిల్లా అధికారి ఒక సినిమా హాలుకి ప్రారంభోత్సవం చేస్తే, అది జరిగిన వారంలోగా అంతి తపాలాశాఖ సౌజన్యం వల్ల, రాజధానిలో పత్రికలకి ఈ ఉద్యోగులు వార్తలు పంపిస్తూంటారు.

అధికారుల సంబంధంలేని సంఘటనలతో ఈ వార్తాహారులకు సంబంధమున్నట్టు కనపడదు.

నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రారంభోత్సవం జరిగినప్పుడూ రాజధానినగరంనుండి కొంతమంది విలేఖరులు అక్కడకు వెళ్ళడం సంభవించింది. నాగార్జునసాగర్ పోయినవారికి ప్రత్యేకంగా [illegible] ప్రచారశాఖాధికారి ఉన్నారు. ఆయనతో అధికారి తెలుపుతున్నా ఏమీ తెలియదు వారు పత్రికల వారెవ్వరికీ కనబడలేదు. కార్యక్రమం ముగిసిన తర్వాత 'విందు' జరిగింది. విందుకు మంచి పత్రికా ప్రతినిధులను ఆహ్వానించారు. భోజనాలకు వచ్చిన పత్రికలవారిని ఒక అధికారి ఎవ్వరో ఆటకాయించారు. ప్రచార శాఖాధికారి మాత్రం దగ్గర్లో ఎక్కడా కనబడలేదు,



విశాఖపట్టణంలో హిందూస్థాన్ నౌకానిర్మాణకేంద్రం. నౌకాభాగాలు తయారుచేసే స్థలాన్ని (హాల్‌షాప్) 17 ఎకరాల మేరకు విస్తరింపచేస్తున్నారు.

హైదరాబాదు నుంచి వచ్చిన సమాచార శాఖాధికారి సహకారంతో పత్రికల వారు ఢిల్లీ ప్రాంతంలో ఒక హోటల్‌కి వెళ్లి భోజనం చేయడం తటస్థించింది...

* * *

ఇటీవల సమాచారశాఖ కార్యక్రమంలో కొద్దిగా అభివృద్ధికరమైన మార్పు వచ్చింది. ఇది సంతోషింప తగ్గదే. ఈ దేశ ప్రభుత్వ కొందరు నాయకులు ప్రచారానికి సంబంధించి వింత కొంత ఉత్సాహం చూపిస్తున్నారు. ఇదీ సంతోషింప తగ్గదే. కాని వాళ్ళను ఇంకా చాలా బాగుచేయడానికి అవకాశాలున్నాయి.

సమాచారశాఖ పంపే వార్తా సమాచారంలో వార్తలు కేవలం మాత్రంగానే ఉంటాయి. మంత్రుల పర్యటన కార్యక్రమాలు, కొన్ని సభల కేవలం జరిగిన సభల్లో ఉపన్యాసాలు, అవసరం లేని అలవ్యంగా ప్రచురితమయ్యే గెజెట్‌లో కనపడే ప్రకటనలు వీటిలో ఎక్కువగా ఉంటాయి. ప్రముఖుల సంతాప ప్రకటనల విషయంలో ఇవాళ, ఇది తప్పు. కాని—ఇవి అనివార్యమయితేగా, సకాలంలో చేరేటట్లుగా ఉండేటట్లు ఏర్పాటు లేదు. చాలా సార్లు ప్రకటనలో—వ్యాఖ్యానం లేకుండా ఉంటే—మనం అర్థం చేసుకోవడానికి వీలుండదు. ఇదీ కూడా శోచనీయ స్థితిలో చేసే సమాచారశాఖ పనే.

1958 వ సంవత్సరం నవంబరు ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం కొందరు ఎవరికీ అనుమతి లేని దరఖాస్తులు తేదీలోగా పంపాలని ఆదేశించింది. ఇది సమాచారశాఖ సవరించి తేదీ ప్రకారం నిర్ణీతం పంపించింది. ఇది ఇదివరలో జరిగిన సంఘటన. ఇలాంటివి అప్పుడప్పుడు జరుగుతూనే ఉంటాయి. మే నెలలో ఆ ఫలానా వస్తుందని జూన్ నెలాఖరులో సమాచారశాఖ ప్రకటించిన సందర్భాలు ఉన్నాయి.

ఈ మాటిక గుర్తు సందర్భం గమనించండి.


తూర్పు జర్మనీనుంచి కొందరు పత్రికా ప్రతినిధులు భారతదేశ పర్యటనకు వచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు కూడా వారిలో ఒకరిద్దరు ఏప్రిల్ మొదటివారంలో వస్తారని ఒక వార్త వచ్చింది. వారిని ఆహ్వానించవలసిన బాధ్యత స్థానికులది. మార్చి నెలలో 'తిరుగు ప్రయాణం' అంటూ సమాచారశాఖ ఒక ప్రకటన జారీ చేసింది "ఈ పత్రికా ప్రతినిధులు ఆంధ్రప్రదేశం రావడం లేదని" ఏప్రిల్ 7వ తేదీన తూర్పు జర్మనీనుంచి అతిథులు విమానం దిగారు. వారిని ఆహ్వానించడానికి ఎవరూ లేరు. వారింతట వారే ఒక స్థానిక పత్రికా కార్యాలయానికి చేరుకున్నారు. అప్పటికి మేలుకొంది సమాచారశాఖ.

ఇదే విధంగా యుగోస్లావియానుండి ఒక ప్రతినిధివర్గం వచ్చినప్పుడు వారితో తిరిగి కాలం గడిపించడానికి ఆంధ్రేతరుడైన ఒక అధికారిని నియోగించడం జరిగింది. ఆయన ఊరంతా చూపి కూచిపూడి నృత్యం ఒకటి జరుగుతున్న ప్రదేశానికి—ఆ ప్రతినిధివర్గ సభ్యుల్ని కూడ తెచ్చాడు. ఆ నృత్యం వీరికి అర్థం కాలేదు. వారికీ అర్థం కాలేదు. మధ్యలో లేచి వెళ్ళిపోయారు. మన సమాచారశాఖ మూ: వచ్చినవారికి మన సంస్కృతిని పరిచయం చేసే విధానం ఇది.

ఇవన్నీ ఉదాహరణలు మాత్రమే! మచ్చుకొన్ని ఉదాహరణలు మరోసారి!

* * *

# స్వామి సీతారాం నిర్యాణం



ప్రథమ దేశభక్తులు, ఆంధ్ర అగ్రనాయకులలో ఒకరు అయిన స్వామి సీతారాం ఏప్రిల్ 9వ తేదీని వినయాశ్రమంలో పరమపదించారు. ఆయన వయస్సు 75.

ఆంధ్రపత్రికలో సహాయ కార్యకర్తగా చిరకాలంగా ఎన్నికగన్న స్వామి సీతారాం పూర్వాశ్రమంలో శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రి. ఆయన కొంతకాలంగా అస్వస్థులై ఉన్నారు.

శ్రీ సీతారాం కొల్లూరు వినయాశ్రమం స్థాపించి చాలాకాలంగా గాంధీజీ సిద్ధాంతాల ప్రచారంలో పాల్గొన్నారు. సత్యాగ్రహోద్యమాలలో పాల్గొని పలుమారులు కారాగారానికి కూడా వెళ్ళారు. 'ఆంధ్ర హరిజన్' పత్రికకు సంపాదకులుగా ఉన్నారు.

1951లో ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి ముప్పయి ఎనిమిది రోజులు నిరాహార దీక్ష వహించారు. తరువాత శ్రీ పొట్టి శ్రీరాములుగారి ప్రాణత్యాగానికి కారకులయినవారిలో శ్రీ సీతారాం ఒకరు.

వేదాలను తెలుగులోకి అనువదించే కృషి చేశారు. స్వయంగా కొన్ని గ్రంథాలు కూడా వ్రాశారు. పల్నాడు పుల్లరి ప్రతి ఘటనలో ప్రముఖ నాయకులు. ఆయనదే ఒక ప్రత్యేకత.

ఆధ్యాత్మిక చింతనలో, నిర్మాణాత్మక కార్యక్రమంలో అనుసరించి వినయాశ్రమం నడిపారు. ★

## "ఆత్మ వంచన-అవధానం"

'కుక్క మనిషిని కరిస్తే, అది వార్త కాదు; మనిషి కుక్కను కరిస్తే అది పెద్ద వార్త' అన్నారొక పెద్ద మనిషి. అందువల్ల రేడియో కార్యక్రమాలు బాగున్నప్పుడు, అది పెద్ద వార్తగా మనం చెప్పుకోవాలి. మనిషి మనిషికి చెప్పి ప్రచారం చేసుకోవాలి.

అతిండితో రేడియో ఇటీవల నాటక వారం జరిపింది. అంటే—ప్రఖ్యాతులైన రచయితల మూడు నాటకాలు ప్రసారం, అదే సమయంలో ఆ నాటకాలను ప్రచారం చేసేదన్నమాట.

ప్రత్యేక నాటకాలలో నటీనటుల భాష ప్రసారం ప్రధానంగా జరుగుతుంది. రేడియో మైక్రోఫోను దృష్టి తప్పిపోకుండా

(55-వ పేజీ చూడండి)

# న్యూఢిల్లీలేఖ

శ్రీకృష్ణ

## ప్రజాస్వామ్యం: సామాజికాభివృద్ధి

ఎన్నెన్నో ప్రశ్నలు అడగటం వచ్చు. అడిగించుకోవడం వచ్చు. సమాధానాలు చెప్పడం—చెప్పించుకోడం మాత్రం తెలీదు. మనం వేసేవి, వేయించుకొనేవి ప్రశ్నలే. సరైన సమాధానాలు మనకు లేనే లేవు. దీనికి మన పార్లమెంటు ఒక నిదర్శనం.

ఏ ప్రజాస్వామ్య ప్రభుత్వంలోనూ ముందెన్నడు జరగని సమ్మత్తు ఒకటి ఇటీవల ఇక్కడ జరుగుతూంది. అదేమిటీ అంటే కేంద్రమంత్రులు కొందరూ ఇటీవలి పన్ను విధింపు [illegible] కొన్ని [illegible] ప్రకటించడం [illegible] పన్నులు ఎన్ని విధి [illegible] అంతేకాదు, తమ తమ శాఖలలో కార్య క్రమాలకు సమ్మతిగానం ఉంటాయని ఈ మంత్రివర్గాలకు తెలిపి [illegible]. అయినా వీరు పన్ను విధింపు ప్రతిపాదనలను విధానాలను వ్యతిరేకిస్తున్నారు. ఇంతెందుకు? [illegible] మంత్రి చూడండి. [illegible] అయిల్ పై పన్ను విధింపు [illegible]. [illegible] పన్ను విధింపుకు [illegible] మంత్రి, [illegible] సంస్థల [illegible] సామాజికాభ్యుదయ శాఖా మంత్రి కూడా ఇది ముఖ్యం అని అంటాడు.

ప్రధానమంత్రి దృష్టిపోని ప్రదేశాలు చాలా ఉన్నాయి. సామాజికాభ్యుదయాభి (కమ్యూనిటీ డెవలప్‌మెంట్) అందులో ఒకటి. ఆ శాఖలో జరిగినవని సమీక్షించేటందుకు కాంగ్రెస్ ప్రముఖులు బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన ఒక సంఘం నియమించబడింది. ఈ పరిశీలక సంఘం అభ్యుదయ ప్రగతిలో జరుగుతున్న కొన్ని లోపాలు ఎత్తి చూపింది. ఈ మాట అంతా అంగీకరించారు. కమ్యూనిటీ డెవలప్‌మెంట్ మంత్రి మనదేశానికి అతిథులుగా వచ్చిన విదేశీ ప్రముఖులను కొన్ని ముఖ్య



ఇటీవల మన దేశం వచ్చిన ప్రెసిడెంట్ నాసర్‌కు అలీఘర్ విశ్వవిద్యాలయం 'డాక్టర్ ఆఫ్ లాస్' గౌరవబిరుదు ఇచ్చి సత్కరించింది.

# న్యూఢిల్లీ లేఖ

ప్రాంతాలకు తనుకవెళ్ళి అభివృద్ధి కార్యక్రమాలు చూసి అందుకుతగిన యోగ్యతా పత్రాలు కూడా సేకరించారు!

## స్వార్థంలో అర్థం

1959 లో శ్రీ ఎస్. కె. డే ఒక చిన్న (వాక్) యుద్ధం ప్రకటించారు. పార్లమెంటు సభ్యులు సామాజిక అభివృద్ధి కార్యక్రమాలకు చేయూతనిచ్చి సహకరించడంలేదని ఆయన ఆరోపించారు. అప్పుడు స్పీకరు ఆయనను శాంతింపచేశారు. ఇక ఈ సంవత్సరం ఆయన పెద్దవాళ్ళు ఇద్దరిని అనుసరించి, వారి అడుగుజాడలలో "స్వార్థ పరులను స్వప్రయోజనపరులను" దుయ్యబట్టారు. ఈ పెద్దలిద్దరూ ప్రధాన మంత్రీ, రక్షణ మంత్రీ అని పెద ఎందరికీ తెలుసు.

అయితే ఈ సందర్భంలో నొక్కి వక్కాణించవలసిన మాట ఒకటున్నది. కమ్యూనిటీ డెవలప్‌మెంట్ మంత్రిత్వ శాఖలో ఉన్నంతమంది స్వార్థపరులు మరోచోట లేరు. ఈ శాఖ ప్రత్యేకం స్వప్రయోజన సాధకం. ఇది యిలా వుండగా తనకు యోగ్యతా పత్రాలు యివ్వ నిరాకరించిన కాంగ్రెస్, సోషలిస్ట్, కమ్యూనిస్టు సభ్యులు స్వార్థపరులని శ్రీ డే ముద్రలు వేయడం సబబు కాదు.

## కృష్ణ (మీనన్) లీల

ఇంతకూ సమష్టి బాధ్యతలో పాలు పంచుకోవలసిన మంత్రి ప్రభుత్వపు పన్ను ప్రతిపాదనను వ్యతిరేకించవచ్చునా? కాగా ఇందుకు పార్లమెంటు సహకారం కోరవచ్చునా? ఈ రెంటికీ ఇప్పుడు సమాధానం కావాలి.

భారత్ తనకు అనువైన ప్రత్యేక ప్రజాస్వామ్యం ఒకటి నెలకొల్పుకొని ఉండవచ్చు. ఆ మాటకొస్తే ఇక్కడ తప్పించి మరే దేశంలోనూ విదేశీ వ్యవహారాలను గురించి రక్షణమంత్రి ప్రసంగించడం మనం చూడం.

శ్రీ పంత్ గాని, లాల్ బహదూర్ శాస్త్రి గాని విదేశవ్యవహారాలపై ప్రసంగాలు చేయడం మన ప్రధాని కూడా సహించని మాట నిజం.

ప్రధానికి 'లేని ఈ సహనం' మరి శ్రీ కృష్ణ మీనన్ విషయంలో ఎందుకు అపారంగా ఉండాలి? ఇటీవల అమెరికన్ పత్రిక ఒకటి శ్రీ కృష్ణమీనన్‌తో గోష్ఠి పేరిట ఒక ఇంటర్వ్యూ ప్రకటించింది. అది ఒక భారతీయ పత్రిక పునర్ముద్రించింది. తానేమీ అలాటి ఇంటర్వ్యూలో పాల్గొనలేదని పార్లమెంటుకు శ్రీ మీనన్ సంజాయిషీ చెప్పారు. అయితే ఆ పత్రికా విలేఖరి తనతో కలసి లేనీరు సేవించాడని, 'అనేక విషయాలు' మామూలుగా యిష్టాగోష్ఠిలో మాట్లాడుకున్నామనీ ఆయనఅంగీకరించారు. అయితే 'అనేక విషయాల'లో ఏ ఒక్కటీ గట్టిగా అడిగే అవకాశం అప్పుడు ఛైర్‌లో ఉన్న డిప్యూటీ స్పీకరు ఇవ్వలేదు.

సత్యం — అహింస అనే గాంధేయ మంత్రాలను మన్నించే మన ప్రభుత్వానికి ఇలా మాటలతో ఇంద్రజాలం ఒక్కటే సరి అయిన ఆయుధం. శ్రీ మీనన్ చాలా ధైర్యవంతుడని ప్రసిద్ధి. ఈ ఆరోపణలు నిజమనో, అబద్ధమనో కచ్చితంగా ఆయన తేల్చివుండవలసింది. 'అసలు కథ' కాదనీ — అవుననీ ఏమీ తేల్చలేదు ఆయన!

ఈ గొడవ ఏదో తేలగానే అసలు మంత్రి పదవినుంచే శ్రీ మీనన్‌కు ఉద్వాసన జరుగుతుందని కొందరంటున్నారు. ల బీల ఊహా ఇది. ఈ గొడవ దబ్బున తేలనీయకుండా శ్రీ మీనన్ చూసుకోడం మంచిది! అంతవరకు పదవికి భంగంరాదు. ఈ సారి బొంబాయినించి శ్రీ మీనన్‌ని గెలిపించడం శ్రీ ఎస్. కె. పాటిల్ కయినా సరి అసాధ్యమే! కేరళలో నే అంతకన్న అనువయిన నియోజకవర్గం దొరుకుతుందేమో! అయినా అది రెండేళ్ల తర్వాత సంగతి.

## పరశో 'ధనం'

లోక్ సభలో మహావిశేషం శ్రీ హుమయూన్ కబీర్!

ఆయన లోక్ సభ సభ్యుడు కాడు.

కాబినెట్ హోదా మంత్రీ కాడు.

ఆయన స్టేట్ మంత్రి; ముందువైపు స్థానాలు ఆక్రమించరాదు.

అయితే ఆయన స్వర్గీయ మౌలానా ఆజాద్ వారసులు. ఆయనవల్ల మంత్రిగా నియుక్తులైనారు. అప్పటినించీ అప్పుడప్పుడు ముందు బెంచీల్లోకి వస్తూనే ఉన్నారు.

ఎవరి శాఖపద్దులను వారు ప్రతిపాదిస్తారే గాని మంత్రులు ఎవరూ ముందే ఉపన్యాసాలు యివ్వరు. జరిగే చర్చకు సమాధానమిస్తారు అంతే. తన శాఖపద్దులపై శ్రీ కబీర్ ముందుగానే పదిపేజీల ఉపన్యాసం చేశారు. "మూడు ప్రణాళికలలో కేటాయింపులు దేనికి ఎంతెంతో పత్రికల ద్వారా అప్పుడే అందరికీ తెలిసింది. కానీ వైజ్ఞానిక సాంకే

(64-వ పేజీ చూడండి)

# కలువ నెలత కలత

మురిసేవురా ! రాజా !
వెన్నెల - కురిసేవు నా సామి !!
ఆకాశసరసిలో జలదహంసలనడుమ
ఉడు భామినులతోడ ఓలలాడేవోయి!
నీ చిన్ని నవ్వులో ఈరేడు లోకాలు
క్షీరాబ్ధికోటిలో జలకమ్ము లాడేను !!
॥ మురిసేవురా ॥

మరచేవురా ! నన్ను, మన పూర్వ
ప్రణయమ్ము -
కావ్యాల మనప్రేమ ఘనత
గాంచినదోయి !
కవులవలె నీవు నను మరచేవ !
నా దేవ !
మరువ లేక నే మనసు మరిగి పోయే
నురా !! ॥మురిసేవురా ॥

మరచినా, నా మనసు విరిచినాగాని
నిను గన్న విరిసేను; నీ వన్న
మురిసేను ! -
కాని, నామది నేడొ కలతలేగెనురా!
ఒక లిప్త నావైపు ఓరగా చూడరా!!
॥ మురిసేవురా ॥

నీవన్న హాయిగా నిదురించులోకమ్ము-
పాపదృష్టులజూడపనిగట్టుకొనెనోయి!
నరజాతి కెందుకో అనుమాన
మాయెరా !-
మాయ లెరుగని నిన్ను,
మాయ చేసేరోయి !!
॥ మురిసేవురా ॥

పాదాలు పట్టుకొని బ్రతిమిలాడేనురా!
నా యెదద తలుపులను
తెరచి ఉంచేనురా !!
ఈ చిన్నిగుండెలో
ఎన్నో లోకాలురా !!
హాయిగా - ఇటుదాగి -
అడుకో నా సామి !!!
॥ మురిసేవురా ॥

—బండి నాగరాజు

# ఏకమత్యం



పరంధామయ్యగారు మహాలక్ష్మమ్మగారూ ఎప్పుడేనా సరదాగా నవ్వుకుంటూ కబుర్లు చెప్పుకుంటూండగా చూసినవాళ్ళు చాలా అరుదు. వారి ఆకారాలెంత భిన్నమో ప్రకృతులు కూడా అంత విరుద్ధమూను. ఒకరు ఎడ్డెం అంటే మరొకరు తెడ్డెమనవలసిందే. మహాలక్ష్మమ్మగారు సన్నగా ఈనెపుడకలా ఊదితే పడిపోయేటట్టుగా ఉంటుంది. పరంధామయ్యగారు ఒడ్డూ పొడుగూ ఉన్న మనిషి. పెద్దమీసాలు, మిడిగుడ్లూ. నల్లని కోపచ్ఛాయతో చూడడానికే కొంచెం భయంకరంగా ఉంటాడు. ఈ దేహబలాధిక్యత చూచుకునే మొదటి రోజుల్లో భార్యమీద జులుము చేయగలననుకునేవాడు కూడా. మహాలక్ష్మమ్మగారు ఏమాత్రమూ తీసిపోయేది కాదు. ఆమెకు గ్రామాయణం లాంటి నోరొకటి ప్రసాదించాడు భగవంతుడు. దాంతోనే భర్తతో ఎన్నో యుద్ధాలలో నెగ్గగలిగింది. ఎటువచ్చీ కొడుకూ కూతుళ్లూ పెద్దవాళ్ళైన తరువాత పరంధామయ్యగారు చేతిని అదుపులో పెట్టక తప్పింది కాదు. అందువల్ల ఇప్పుడు సూటిపోటి మాటలూ, దెప్పి పొడుపులూ, వెటకారాలు మొదలైన వివిధమైన విచిత్రమైన ఆయుధాలతోనే చిన్న చిన్న సంగ్రామాలు సాగుతుంటాయి. పొద్దున్న కాఫీతోనే ప్రారంభమవుతుంది పోరాటం. ఏదో సణగకుండా

వాసమూర్తి

ఆయన కాఫీ తాగలేరు. దానికి జవాబివ్వకుండా ఆమె ఉండలేదు. అది మొదలుకొని రాత్రి పక్కలమీద చేరేవరకు వారికి పోట్లాడుకోవడానికి కావలసినన్ని అవకాశాలు. పరంధామయ్యగారు భార్యను ప్రత్యేకంగా పిలిచి పోట్లాడుతారు. అప్పుడప్పుడు ఈ పోట్లాటను విసిగి మహాలక్ష్మమ్మగారు "మీతో ఎవరూ పడలేరు. నా కొడుకుదగ్గరకు పోతాను" అనేది. "నీ కొడుకే! నా కొడుకు కాదూ? నేనూ పోతాను. కోడలుపిల్ల చక్కగా చేసి పెడుతుంది. సుఖంగా అనుభవించవచ్చు" అంటారు పరంధామయ్యగారు. అంటారే కాని కొడుకు ఇంట్లో వాళ్ళకు తోచేది కాదు. పదిహేను రోజులకో నెలకో తిరిగి వచ్చేసేవారు.

వారికొక్కడే కొడుకూ ఒకతే కూతురూ. ఇద్దరికీ పెళ్ళిళ్ళయ్యాయి. కాపురాలు చేస్తున్నారు. కొడుకు బొంబాయిలో ఉద్యోగం చేస్తున్నాడు. పరంధామయ్యగారికి ఊరికి దగ్గరలోనే ఇరవై ఎకరాల భూమి ఉంది. ఉండేందుకు ఇల్లు ఉంది. ఆయనకు ఏ ఉద్యోగం చేయవలసిన పని లేకపోయింది. అందుకే ఆయనకు భార్యతో పోట్లాడుకుందుకు కావలసినంత ఖాళీ. అదే ఆయన కాలక్షేపం, ఉద్యోగమూను.

వారి ఇల్లు చిన్నదే అయినా ఇద్దరికీ ఎక్కువే. కొడుకూ కూతురూ వెళ్ళిపోయిన తరువాత పోనీ సాయంగా ఒకరుంటే బాగుంటుందనుకొని హాలులోనూ, వంటవసారాలోనూ మధ్యగా వెదురుతడిక పెట్టి అది ఒక భాగంగా చేసి ఒక గుమాస్తాకు అద్దెకిచ్చారు కూడా. గుమాస్తా పిల్లా మేకా వచ్చిపడ్డాడు. ఇంకేముంది రెండు కుటుంబాలకు ఒక చిన్న మహాభారత యుద్ధం ప్రారంభమయింది. మహాలక్ష్మమ్మగారికి ఎంతో ఆచారం, భాదస్తమూను. అందువల్ల పొద్దస్తమానం గుమాస్తా పిల్లలను [illegible]తోనే సరిపోయేది. పరంధామయ్యగారికి కూడా గుమాస్తాగారి పిల్లలు చీమా దోమలా ఇల్లంతా తిరుగుతూంటే కంపరమెత్తినట్లుండేది. గుమాస్తా కొత్తగట్టిగా కొండంగి ఉన్నట్లైతే, గొడుగు మేకు కొట్టినట్లు చప్పుడైనా పరంధామయ్యగారు అదిరిపడేవారు. ఆ గుమాస్తా కాపురం వెళ్ళగానే ఇక మళ్ళీ అద్దెకివ్వకూడదని ఒట్టేసుకున్నారు పరంధామయ్యగారూ మహాలక్ష్మమ్మగారూ వేరువేరుగా.

ఆ వేళ ప్రొద్దున్న పరంధామయ్యగారు మామూలుగా వీధివసారాలో పడక కుర్చీలో కూర్చుని పేపరు చదువుకుంటున్నారు. ఆయనకు వంటింట్లో భార్యకు వినిపించేటంత బిగ్గరగా చదవడం అలవాటు. ఈ చదవడంగురించి కూడా చాలా యుద్ధాలు జరిగి

ఉన్నాయి. ఈ వేళకూడా ఆయన పురాణం చదివినట్లు చదువుకుంటూ ఉండడంలో వీధిలోనుంచి ఎవరో వచ్చి కేక వేయడం విన లేదు. నాలుగుసార్లు కేక వేయగా ఆయన అదిరిపడి "ఎవరు? ఏమిటి?" అని అడిగారు.

"నేనండీ. మీ యింట్లో అద్దెకు వాటా లేమైనా ఉన్నాయా అండి" అని అడిగాడు ఆగతుడు.

"అద్దెకా! లేవు' అని కనుబొమలు చిట్లించుకొని పేపరు మళ్లీ తీసుకున్నారు పరంధామయ్యగారు. వచ్చిన ఆయన వెళ్లిపోతున్నాడు వీధిగుమ్మం దిగబోతుండగా పరంధామయ్యగారు ఎందుకో వెనక్కి పిలిచారు. ఆయన తిరిగి పరుగెత్తుకు వచ్చాడు. పరంధామయ్యగారు తన తెల్ల (ఫ్రేము) కళ్లజోడులోనుంచి ఆ మనిషిని ఎగదిగా చూసి అతిరికి అడిగారు: 'మీ పేరేమిటి?"

"కామేశ్వర రావండి"

"ఏం చేస్తున్నారు?"

"ఈ మధ్యనే ఇక్కడ ఒక హైస్కూలులో సెకండరీ టీచరుగా చేరానండి."

"పెళ్ళయిందా?"

"అయిందండి."

"ఎంతమంది పిల్లలు?"

"ఉహూఁ ఇంకా లేరండి."

"భార్య కాపురానికి వచ్చిందా?"

"ఆ వచ్చిందండి" అన్నారు కామేశ్వర రావు, కొంచెం సిగ్గుపడుతూ. ఎందుకీ ప్రశ్నలు? ఒక వేళ అద్దెకు వాటా ఏమైనా ఇస్తారేమోనని ఆశతో.

"కొత్తకాపురమన్నమాట. సరే మీరు పిల్లిపిల్లలు కానీ, కుక్కపిల్లలు కానీ పెంచరు గదా?"

"లేవండీ, అట్లాంటి లేమీ పెంచమండి"

"గోడలకు ఎక్కడపడితే అక్కడ మేకులు కొట్టరుగదా?"

"కొట్టమండీ." కామేశ్వరరావుకు ఆశ ఎక్కువైంది. "ఏమండీ వాటా చూపిస్తారా?" అన్నాడు.

'వాటా ఏమీ లేదు. మాయింట్లో అద్దెకివ్వం" అన్నారు పరంధామయ్యగారు మళ్లీ పేపరు చేతిలోకి తీసుకుంటూ.

'సరి వెళ్ళవస్తానండి' అంటూ వెనక్కి తిరిగాడు కామేశ్వరరావు ఆశాభంగంతో.

మళ్ళీ మధ్యలో కేకేశారు పరంధామయ్యగారు. కామేశ్వరరావు వెనక్కి వచ్చాడు. 'అంతటా వాకబు చేశావా నాయనా' అన్నారు.

"ఆ, ఇంచుమించు ఊరంతా తిరిగానండి. ఎక్కడా వాటాలు ఖాళీ లేవండీ" అన్నాడు కామేశ్వరరావు పరంధామయ్యగారి ప్రవర్తనకు ఆశ్చర్యపోతూ.

పరంధామయ్యగారు ఆలోచించి ఆలోచించి "ఏమైనా సాయంత్రం కనిపించు ఒకసారి. చెపుతాను నాయనా" అన్నారు.

"అలాగేనండి. ఐదుగంటలకు వస్తాను" అని చెప్పి ఉత్సాహంతో వెళ్ళిపోయాడు కామేశ్వరరావు.

మరి కాసేపటికి పరంధామయ్యగారు లోపలికి నడిచారు. "ఏమేవ్" అని పిలిచారు. ఆవిడ పులుసు తిరగమోత పెడుతూ ఆయనమాట వినిపించుకోలేదు. 'నిన్నే నే చెవిటిఘటమా" అని గట్టిగా అరిచారు పరంధామయ్యగారు. ఆవిడ "అప్పుడే వచ్చారేమిటి ఇంకా వంటకాందే" అంది. "బాగానే వచ్చింది చెముడు ఇంత వయస్సు కాకపోయినా వచ్చేటట్టుంది" అన్నారు ఆయన.

"పులుసుకు తిరగమోత పెడుతున్నాను. ఒక మాట వినిపించుకోకపోయినంతలో చెవిటి దానిని అయిపోవాలేమిటి? ఇంకా భగవంతుడు కాపాడుతున్నాడు లెండి మీ శాపాల నుంచి."

"సరే కాని, రేపు మనింట్లో ఒకరు ప్రవేశిస్తారు. మళ్ళీ అవతలిభాగం వేరుచేసి అద్దెకివ్వాలనుకుంటున్నాను."

"అద్దెకా! నాతో చెప్పనేలేదే!"

"ఏం, నీ పర్మిషన్ తీసుకోవాలేమిటి కూడా! నాకొకటి రాలేదులే!"

"వెనక జరిగిన అనుభవం తరువాత కూడా ఎలా ఇస్తానని మాట ఇచ్చారు?"

"అప్పుడు పిల్లామేకా ఉన్న గుమాస్తా సంసారం. ఇప్పుడు ఇద్దరే. మొగుడూ, పెళ్ళామూను. కొత్తకాపురము."

"మరి వాళ్ళమడిమా టేమిటండీ. ఈ పడుచువాళ్లకసలు తెలియవు మడీ ఆచారాలూ"

"నీ చాదస్తపు టాచారాలకోసం ఇల్లద్దెకివ్వడం మానుకోమంటావా?"

# నిర్వచనం

గురు : మనవాళ్లు చేసే ఉపమానాల్లో ఉద్దేశ్యాలు అమోఘంరా శిష్యా.

శిష్య : ఏమిటది గురూ?

గురు : సంసారం నందనవనం అన్నారు కదా. వనంతో పోల్చింది దేనికి? వనం దావాగ్నికి ఆహుతి అయినట్లే సంసారాలు కోర్టు దావాల వల్ల పుట్టిన అగ్నికి ఆహుతి అయిపోవటం చూసి అనుభవించి ఈ మాట అన్నారు.

శిష్య : ఆహా! దావాగ్నికి ఇంతవరకు ఈ నిర్వచనం ఎరగను కదా!

"ఇచ్చుకోండి. నాకేం పట్టింది. ఒకప్పుడు నా మాట విన్నారు కనుకనా? "

"ఎందుకు వినాలి. ఎక్కడ రాశి ఉందంట నీ మాటే వినాలని. ఇల్లు నేను కట్టించానా. నువ్వు కట్టించావా? నేను నన్నాను. జరిగితీరవలసిందే."

"సరేకాని కొత్త గోడలకు మేకులూ అవి—"

అంటూండగానే "అవన్నీ నాకు తెలుసులే. నీ సలహా ఎవడూ కోరలేదు" అంటూ ఇవతలికి వచ్చారు పరంధామయ్యగారు.

ఆ సాయంత్రం అన్నమాటకి కామేశ్వరరావు వచ్చాడు. అంతకుముందే పనివాళ్ళను పిలిపించి, తడికెలు దింపించి, అద్దె భాగం ఏర్పాటు చేసి వేశారు పరంధామయ్యగారు. తమ షరతులు మళ్ళీ ఒకసారి వినిపించారు. మహాలక్ష్మమ్మగారు కూడా మడీ మైల విషయంలో కొంచెం జాగ్రత్తగా ఉండడం, నీళ్ళతో మొక్కలమీద చెయ్యి వేయకపోవడం వంటి తన షరతులేవో కూడా చెప్పింది. కామేశ్వరరావు అన్నిటికీ ఒప్పుకున్నాడు. అప్పుడే అడ్వాన్సు ఇచ్చి ఇంటికి తాళం వేశాడు. మరి నాలుగు రోజులకు భార్యను తీసుకు వచ్చాడు.

సుశీల రాగానే పరంధామయ్యగారికీ, మహాలక్ష్మమ్మగారికీ నమస్కారం పెట్టింది. దానితోనే సగం గెలుపు సాధించేసింది. మహాలక్ష్మమ్మగారు వేసిన ప్రశ్నల పరంపరకు సిగ్గుపడుతూనే సమాధానాలిచ్చింది. తనవాళ్లను గురించీ, తనకోసం ఎంత కట్నమిచ్చినదీ, అత్తవారు ఏమి పెట్టినదీ, అత్తవారింట్లో వాళ్లను గురించీకూడా—కొద్దిగా—అతి కొద్దిగా 'వారి'ని గురించి కూడా. తాను స్కూలు ఫైనలు పాసయ్యానని కూడా చెప్పింది. మహాలక్ష్మమ్మగారు బుగ్గలు నొక్కుకుంది ఇవన్నీ వింటూ. తన కూతురు కోడలూ కూడా థర్డ్ ఫారము దాటలేదు. ఆవిడకు సుశీల మీద అపారమైన ప్రేమ పుట్టుకు వచ్చింది. తను చేసిన కూరలూ పచ్చళ్ళూ ఇవ్వడం మొదలుపెట్టింది. మాటిమాటికీ సుశీల దగ్గరకు వెళ్ళి అడగని సలహాలన్నీ ఇస్తోంది. సుశీల చాలా మొహమాటపడుతూ "వద్దండీ, పిన్నిగారూ" అంటూనే ఉంది కాని పిన్నిగారుమాత్రం అమెను వదిలిపెట్టడం లేదు.

మహాలక్ష్మమ్మగారు మొగుడితో చెప్పింది "అపిల్ల కెంత వినయం! స్కూలు ఫైనలు చదివింది అయినా ఎంత మొహమాటం, ఎంత సిగ్గూ! నేను కూరలూ అవి ఇస్తూంటే వద్దు లెండి అంటుంది. పాపం కొత్తసంసారమూ ఎలా నడుపుకోవాలో చెపుతూంటే కూడా మొహమాట పడుతుంది గదా లెండి."


"ఆసి నీ మొహం తగలెయ్యా మాటిమాటికీ

అందమునకు
ఆరోగ్యమునకు
వసంత్
చందన
సబ్బు



వసంత్ సోప్ వర్క్సు లిమిటెడ్,
వసంత్ నగర్ :: మదరాసు.

జనిత్
కుట్టు యంత్రములు
కొనండి




మీకు కలిగే లాభములు :
1. శబ్దం లేని సుఖాయాసమైన నడక.
2. శ్రమలేని సేవ.
3. విడిభాగములు యితరవానితో మార్చుకో వచ్చును.
4. ఎన్నుకొనుటకు మడత, కాలి, చేతి, ఎలెక్ట్రికల్ నమూనాలు కలవు.

తయారుచేయువారు
ది బ్రిటిష్ మిషనరీ సప్లయిస్ కంపెనీ
186, మౌంట్ రోడ్ - మద్రాసు-6.
ఆథరైజ్డ్ డీలర్లు :
అమలాపురం : జనిత్ సూయింగ్ ఏజెన్సీస్, మెయిన్ రోడ్.
విశాఖపట్నం : మెసర్స్ కాకం ఏజెన్సీస్. వైజాగ్ కఫేకు యెగురు.
నెల్లూరు : ఆంధ్రా సూయింగ్ మెషీన్ కంపెనీ.
శ్రీకాకుళం : భారతం సత్యనారాయణ.
తెల్లాకు : వి రామోపరం, రంగనాయకులపేట,
ప్రతినిధులు లేనిచోట ప్రతినిధులు కావలెను.

# ★ ఐకమత్యం ★

అపిల్ల వద్దంటున్నా వెళ్లి పడ్డావే మీ పె పానకంలో పుడకలా! నీసలహా లేకపోతే ఆమెకే ప్రమాదమూ రాదు. వాళ్లుపడుచు మొగుడూ పెళ్ళాలు. నువ్వు అస్తమానూ తయారైతే వాళ్ళకు ఇబ్బందిగా ఉంటుంది" అన్నారు పరంధామయ్యగారు.

అయినా మహాలక్ష్మమ్మగారు సుశీలదగ్గరకు వెళ్లకుండా ఉండలేకపోతోంది. పరంధామయ్యగారు మోతాదు కొంచెం పెంచారు. గట్టిగా చీవాట్లు పెట్టారు. అటు సుశీలకూడా ఇటు ఈవిడ వస్తోందని అలికిడి తెలియగానే ఏదో పనున్నట్లు వీధిగదిలోకి వెళ్లి పోయేది. దానితో మహాలక్ష్మమ్మగారికి కొత్త కాలి కుదుగు వచ్చింది. అయినా ఆవిడ దృష్టి ఎప్పుడు ఆ కొత్త సంసారం మీదే ఉంటోంది.

మొదట కొన్నాళ్ళు పక్కవాటాలో నుంచి సుశీలమాట అంతగా వినిపించేది కాదు. కామేశ్వరరావు మాటే వినిపించేది. సుశీల ఏదో గొణుగుతూండేది. క్రమంగా నాలుగురోజులు పోయేటప్పటికి ఆమె మాటలు కూడా వినిపించసాగాయి. మాటలు నవ్వులవరకూ వెళ్ళాయి. పడుచు దంపతులు అస్తమానూ ఏవో కబుర్లు చెప్పుకుంటూ నవ్వుకుంటూన్నారు. వాళ్లు కిలకిలనంటూంటే ఇవతల పరంధామయ్యగారూ మహాలక్ష్మమ్మగారు ఉలిక్కిపడుతున్నారు. అంత పెద్ద ఆవిడ మహాలక్ష్మమ్మగారు తడికలో ఉన్న చిన్న బెజ్జంలోనుంచి చూడడంసాగించింది. కన్నదెల్లా ఆవిడను ఆశ్చర్య సంభ్రమాల్లో ముంచెత్తిందిది. ఇవతలిగదలో భర్తదగ్గరకు వచ్చి చెపితేకాని ఊరుకోలేక పోయింది." చూడండి పెళ్లామంటే ఎంత ముక్కువో, రోజూ మల్లెపూలో గులాబిపూలో ఏవో ఒకటి లేకుండా అతను ఇంటికి రాకుండా ఉండడుగదా. ఎంత ముచ్చటో!"

"వయసులో ఉన్నవాళ్లకి కాక నీకూ నాకూనా ముచ్చటలు!" అన్నారు పరంధామయ్యగారు.

"మహా వయసులో ఉన్నప్పుడు తెల్లించినట్లు! "ఓ అర్థణాబిచ్చు ఇవ్వండి మల్లెపూలు కొనుక్కుంటాం"టే ఏదో అస్తి పోతున్నట్లే చూసేవారు. ఎన్నడైనా ఒక్కనాడా అంటూ వుంటేదా జన్మకి!"

నీ మొహం చూస్తే ఎవడికైనా ముచ్చట్లు సరదాలు తీర్చబుద్ధిఅవుతుంది కూడానే! పక్షిఆకారం నువ్వూను. ఏదో తెలియని ఈడులో పెద్దవాళ్లు మెళ్లో కట్టేశారు గుదిబండలా."

"ఓ యబ్బోమీరు మహా మన్మథులైనట్లు. చూస్తేనే చాలు కడుపు నిండిపోతుంది. యమధర్మరాజు రూపం మీరూను. నా కర్మకొద్దీ మీకు కట్టబెట్టేశారు."

"ఓసి నీ మొహం తగలెయ్యా. నన్ను యమధర్మరాజంటావే. ఎంత బరి తెగించిపోయావే. ఇప్పటికే ఇంత పొగరుతో ఉన్నావు. నీకీ ముచ్చట్లు తీర్చి నెత్తికెక్కించుకుంటే ఏమైనా ఉందా—"

ఇంతలో అవతలి గదిలోనుంచి నవ్వులు వినిపించాయి. ఇద్దరూ ఒక్కసారి ఆగిపోయారు. మళ్లీ పరంధామయ్యగారన్నారు. "నన్నంటావుకాని చూడు ఆ పిల్ల రోజూ భర్తకోసం ఎలా ఎదురుచూస్తూ ఉంటుందో. నువ్వూ వున్నావు దేనికి. ఎప్పుడైనా కొత్త తలకు నూనె రాయమన్నా మరొకటి చెయ్యమన్నా తనుముకోకుండా 'చెయ్యాలా కాలేదు' అనే జవాబు సిద్ధం. అసలు పగలు పన్నెండుగంటల్లో పదిగంటలు మడితో దస్తూనే ఉంటావుగదా."

మహాలక్ష్మమ్మగారు తన ధోరణిలో తను చెప్పుకుపోసాగింది. అతను చదువుకున్నవాడా అయినా ప్రతిపనికీ భార్యకు సాయపడుతున్నాడు. పొయ్యిలో పొగకు కళ్లు చిల్లడుతుంటే వచ్చి విసిరి పెడుతున్నాడు—"

"అంటే నన్ను కూడా అలాగే ఆడంగాడిలా నీ వెనకాల తిరుగుతూ అన్ని పనులూ చేయమనేమిటిఅర్థం. అదిమాత్రం నావల్ల కాదు."

"కొత్త పెళ్ళానికి చెయ్యి ఆసరాఇచ్చినంతలోనే ఆడంగి అయిపోవాలా. అతనికేమిటి రాజాలా ఉద్యోగం చేస్తుంటేను."

"నేను ఉద్యోగం చేయటంలేదనేనా నీమంటక? నాకెందుకే అంతఅవస్థ. శుభ్రంగా ఇరవై ఎకరాలు బంగారంలాంటి మాగాణి ఉంది. నేనొకడికింద పనిచేస్తానా. నేను ఉద్యోగం చేస్తే నేం చేయకపోతే నేం నీకు లోటువచ్చినప్పుడుకదా."

"ఏంలోటుకి అనుకుంటే అన్నీలోటే. ఈ మాత్రం అన్నంమెతుకులు ఎక్కడైనా పనిచేసే దాసీమనిషికి, వంటమనిషికి దొరుకుతాయి. ఆ అబ్బాయి అలా భార్యకు సాయపడుతున్నాడు కాబట్టే అపిల్లకూడా మొగుడి పని ఎంతో చేసిపెడ్తోంది. ఏవో పుస్తకాలు చదివి వినిపిస్తోంది. బడిపనిలా వుంది ఏదో రాసిపెడ్తోంది కూడా" అని ఆవిడ లోపలకు పోయింది.

సాయంత్రం మళ్లీ పరంధామయ్యగారి దగ్గరికి పరిగెత్తుకువచ్చింది ఆవిడ "మీరు రండి వాళ్ళ చేతలు" అతను లోపలికివచ్చి టిఫిను తీసుకుంటూ ఉత్తరాలేమైనా వచ్చాయా అని అడిగాడు. ఆ సుశీల

...రం వనకొలే దా ... ఎమనేతికో అతని కళ్ళుమూసి "ఎక్కడినుంచి వచ్చానో కనుక్కోండి" అంటూ అతను కనుక్కొనే వరకూ ఇచ్చింది కాదు. అతనేం చిక్కు పేచీ. మరి కొసేపటికి పెళ్ళాం కళ్ళు మూసి "నీకోసం ఏమి తెచ్చానో కనుక్కో" అంటూ ఆడించి చివరికి చూపించాడు. ఏమిటో నాకు కనిపించలేదు కాని. అంతా సినిమాల మహాత్యం. దిక్కుగా లేని సినిమాలు! ఎంత తెగించేస్తున్నారు అంటారూ. ఎక్కడైనా చూస్తారనైనా లేకుండా."

"ఎవరు చూస్తారేమిటే! నువ్వు తడిలో ముంగి చూసావని వాళ్ళనుకుంటారేమిటి. వాళ్ళు పడుచువాళ్ళు. చిలకా గోరింకలా ఉంటున్నారు. వాళ్ళని చూసి నువ్వు కళ్ళలో నిప్పులుపోసుకుంటావేమిటే!"

"నేనేం నిప్పులు పోసుకోవడం లేదు. ముచ్చటపడుతున్నాను."

"అలాంటి ముచ్చటలు మనజీవితంలో లేవే అని ఏడుస్తున్నావు కూడాను. ఇప్పుడే మేస్త్రీనా లాంటిలేదు లేనిన్ను నా మెడక వన్ను నీ మెడకి బిగించేశారంటే ఇలాగే వెళ్ళాలి జీవితం" అన్నారు పరంధామయ్యగారు కొంచెం నిబ్బరంగానూ.

మరి కొద్దిసేపటికి విసుగొచ్చి పరంధామయ్యగారి వంతైంది. కామేశ్వరరావు భార్యను అంతో కూడా షికారుకు రమ్మని చాలా బ్రతిమాలి బలవంతం చేసున్నాడు. కాని ఎక్కడైనా ఏమైనా అంటారేమోనని భయంతో సుశీల ఒప్పుకోలేదు. "ఎక్కడైనా ఏమనుకుంటే మనకేం వాళ్ళ నూడు మొగాలు ముసుగులో ... సుఖపడుతుంటేనే మావుతోయి" అన్నాడు కామేశ్వరరావు. చివరికి ఆవేళ ఎలాగో ఒప్పుకుంది సుశీల. తెల్లని మొక్క బొక్కు క్రొను ఫులెన్ ... లో ఒన్మరు నేసుకొని చక్కగా తయారయ్యాను కామేశ్వరరావు ఎర్రటి బొట్టుగా ఉన్న తెల్లని మనూగు క్రేప్ చీర, వలసిల్కు జాకెట్టుతో తలలో మల్లెపూల దండతో సుశీల బయలుదేరింది. ఇద్దరూ వెళ్తూంటే పరంధామయ్యగారు భార్యను పిలిచారు చూడమని. వాళ్ళు వీధిలోకి వెళ్ళిపోతూంటే పరంధామయ్యగారు మెల్లగా అన్నారు. "నాకు వీళ్ళ వేషాలు అంతకంతకు మితిమీరి పోతున్నట్లున్నాయి. మొగుడూ పెళ్ళాలు అలా షికారు బయలుదేరడమా."

"ఆగమిందండి మన అబ్బాయీ కోడలూ బొంబాయిలో రోజూ సాయంత్రంపూట షికారు వెళ్తారూ! అయినప్పుడు వీళ్ళేం తప్పు చేశారు"

"అది బొంబాయి. అక్కడైతే తప్పు లేదు సాయంత్రం షికారు వెళ్ళకపోతేనే తప్పు. కాని ఈ అమలాపురంలోనా ఈ వేషాలు! కొంచెం మందలిస్తే మంచిదేమో!"

"మీ పుణ్యమా యని ఆలాంటి దేమీ చేయకండి. వచ్చినప్పుడే నిజంగా మీకు ఓగ్రజాలని తవం ఎక్కువ. వాళ్ళ బాగోగులు వాళ్ళకు తెలుసు మీకెందుకు సలహా చెప్పనక్కర్లేదు" అంది మహాలక్ష్మమ్మగారు మొగుడిని అంటూపోవడానికి మంచి అవకాశం చూసుకొని.

"నిన్నెవరూ సలహా యివ్వమనలేదు ముందు నోరు మూసుకుపో" అని మండిపడ్డారు పరంధామయ్యగారు.

ఆ "చిలకా గోరింక"ను గురించి ఇంత ఘర్షణపడుతున్నా వృద్ధదంపతులకు వాళ్ళమీద నిజంగా అంత కోపం లేదు. నారంటె వారికి అనేక అభ్యంతర ఏర్పడింది. సుశీల మహాలక్ష్మమ్మగారిని పిన్నిగారంటూ ఎంతో చనువుగా పిలుస్తూ భర్త లేనప్పుడు ఆవిడతో ఎన్నో కబురు చెపుతూ ఉంటోంది. అటు కామేశ్వరరావుకూడా పరంధామయ్యగారిని మన్నన చేస్తూ తరచు సలహాలు అడుగుతూం




చిత్రం:
వీరంకి ఉమామహేశ్వరి, మద్రాసు.

టాడు తరువాత వాటిని పాటించక పోయినా. "మీగా పేపరు చదవడం నాకు చాలా నచ్చిందండి ... నేను వేరే చదువుతో వక్క లేకపోతోంది. స్నానం చేస్తూ ... పరిపోతోంది" అన్నాడు నవ్వుతూ. పరంధామయ్యగారు పొంగిపోయేవారు. ఎటుతిప్పి పరంధామయ్యగారికీ ఆయనభార్యకీ కొంచెం పరధ్యానం ఎక్కువైంది. ఆ ధ్యానం అంతా కామేశ్వరరావు వాటాలోకి వెళ్ళి ఉండడం వల్ల ఈ పరధ్యానంతో వారి మామూలు పోట్లాటలు కూడా కొంతవరకు మరచి పోయారు.

ఇలా ఉండగా ఒకరోజున పరిస్థితి మారిపోయింది. అవతల వాటానుంచి నవ్వులూ కబురూ గిపోయాయి. కారణం సుశీల పుట్టింటినుంచి ఉత్తరం రావడం. సుశీల అన్నగారి కూతురు భారసాల కూతురిని అల్లుడిని రమ్మని ఆహ్వానం. అంతకుముందు ఒకసారి కామేశ్వరరావు అత్తవారింటికి వెళ్ళినప్పుడు చేయవలసినంత మర్యాద చేయలేదని అతనికి కోపంగా ఉంది. అతను కోరినది వారు యివ్వలేదు. తరువాత చూస్తామన్నారు. అందువల్ల ఈ ఉత్తరం చూడగానే కామేశ్వరరావు "నువ్వు వెళ్ళవద్దు నేనురాను" అన్నాడు. సుశీల చెప్పింది. అయినా వినలేదు. రాత్రి భోజనాలయినతరువాత మళ్ళీ తెచ్చింది ప్రసాదన ఆమె. కామేశ్వరరావు మామగారిని బావమరదిని విమర్శించాడు. సుశీల తనవాళ్ళను వెనకేసుకు వచ్చింది. కామేశ్వరరావుకూ పట్టుదల ఎక్కువైంది. మామగారినీ బావమరదినీ పిసినిగొట్లు అన్నాడు. ఇంకా ఏమేమో అనేశాడు. దానితో సుశీల మూతి బడాయించేసుకుంది.

ఈ కొత్త పరిస్థితి అప్పుడే పసికట్టేసింది మహాలక్ష్మమ్మగారు. వెంటనే వెళ్ళి భర్తతో చెప్పేసింది, "విన్నారండోయి మాటా. ఇద్దరికీ ఏటి కలహం వచ్చిందండోయ్. ఆ అబ్బాయి అమ్మాయిని గదిమేశాడు. అమ్మాయి మాట్లాడడం లేదు" పరంధామయ్యగారు ఆసక్తితో లేచి కూర్చున్నారు." "ఏమిటి నిజమే!" అన్నారు. "వినండి మీకే తెలుస్తుంది." అంది భార్య. ఆయన నిదానించి విన్నారు. అవతలి వాటాలో పూర్తి నిశ్శబ్దం "మాటారా ఎంత చిలకా గోరింకల్లాంటి వాళ్ళకైనా పేచీ ఎలా వచ్చిందో" అంది ఆవిడ. "అవునే మరేమను కున్నావు. వాళ్ళేదో మహాపాత్తుగా ఉంటున్నారని పొంగిపోతున్నావు. చూస్తూ ఉండు వారి మొహాలు ... రోజులు గడిచేటప్పటికి వాళ్ళు ఈ ఆటలా కట్టి ... వస్తవి

(14-వ పేజీ చూడండి)

# పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ మరియు ఫేస్ పౌడరు వాడి 'అందాల' భరిణగా కనపడండి




మొదట, తేలికైన మరియు మంచువలె వున్న పాండ్స్ వ్యానిషింగ్ క్రీమును రాసుకోండి. అది మీ సున్నితమైన ముఖ చర్మమునకు రక్షణనిచ్చి దానిని మృదువుగా, మనోహరముగా ఉండేలా ఉంచుతుంది. జిడ్డులేని యీ క్రీము ముఖముమీద చిన్నచిన్న కళంకములను కనపడకుండా ఉంచుతుంది మరియు పౌడరును అంటుకొని ఉండేలా చేస్తుంది.

తరువాత, మెత్తని పాండ్స్ ఫేస్ పౌడరును తేలికగా పైపైన అద్దుకోండి. అది మీ ముఖముయొక్క రంగులో కలిసిపోతుంది మరియు దానికి శోభను చేకూరుస్తుంది!

ప్రతి సారి ఫైవిధముగా చేస్తే మీరు గంటలతరబడి అందముగా కనబడతారు.

ప్రపంచమంతటా సౌందర్యవతులు వీటినే ఎన్నుకొంటారు!




JWT. P. 72

చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్. ఎ. లో సంస్థాపించబడినది)

# తీరని సమస్య

## ఎన్. వెంకటేశ్వరరావు

అలారం గణ గణ మంటూ నిద్రలేపింది మూర్తిని. అప్పుడే ఆరుగంటలైంది. ఒళ్ళు విరుచుకుంటూ కుడిచేతిని చాపి గడియారం నొక్కేశాడు. ప్రక్కన సుశీల బొంతల్లో ముడుచుకుపోయి పడుకుంది. తాంబూలవర్ణంతో ఎర్రబడిన పెదిమలు కొద్దిగా విడిపోయి చిరునవ్వు చిందిస్తున్నట్లున్నై. నిద్రలో ఇంకొంచెం అందంగా ఉన్నట్లు కనిపించింది సుశీల. అంత చక్కని చుక్కని ఆ కొయకుడు చలిలో లేపి పని చేయించాలంటే మూర్తికి చాలా కష్టమేసింది. అదే మొదటిరోజు సుశీల మూర్తిలు పట్నం కాపురానికి. హోటలు మెతుకులు తినలేక నానా అగచాట్లుపడి ఎలాగైతేనేం ఒక గదీ, వంటిల్లు కలిసి ఉన్న భాగాన్ని అద్దెకు తీసుకున్నాడు. అన్నీ అనుకున్నట్టే రెక్కలు కట్టుకొని వాలాడు అత్తగారింట్లో "హోటలు మెతుకులు తినలేక అవస్థపడుతున్నాను. భార్యను పంపించండి" అంటే ఎవరుమాత్రం ఏమనగలరు. "అలాగే నాయనా నీ ఇష్టమొచ్చినప్పుడు తీసుకెళ్లు" అన్నారు. వారం తిరిగేసరికి సుశీలా సమేతంగా పట్నం చేరుకున్నాడు.

"సుశీ! సుశీ! మెల్లగా పిలిచాడు మూర్తి.

"ఊఁ" అంటూ అటు తిరిగిపడుకుంది.

"సుశీ! లేచి కాస్త కాఫీ పెట్టు" ఈసారి కాస్త బిగ్గరగా అన్నాడు. సుశీల ముసుగులోంచి తలబయటకి పెట్టి నిద్రమత్తులోనే "అబ్బ! ఇప్పుడెవరు పెడతారండీ! హోటలుకెళ్ళి మీరు కాస్త తాగి, ఆ చేత్తోనే నాక్కూడా కాస్త పోయించుకుని రండి" అంది. "సరే! ఏంచేస్తాం" అని అనుకుంటూ సుశీల సలహా ప్రకారం ఫ్లాస్కులో కాఫీ పోయించుకొని రెండు ఇడ్లీన్నూ కూడా తెచ్చి మంచం పక్కన టేబుల్ మీద పెట్టి గబగబా స్నానం ముగించుకుని ఆఫీసుకు బయలుదేరేందుకు సిద్ధమయ్యాడు. సుశీల ఇంకా నిద్రపోతూనే ఉంది.

"సుశీ!"

"ఊఁ"

"వెళుతున్నా. అన్నం పనివాడికిచ్చి పన్నెండింటికల్లా పంపించు"

కెవ్వున కేక పెట్టింది సుశీల. హడలిపోయాడు మూర్తి.

"ఏమిటేమిటి!"

"అయ్యో! అన్నం ఏమిటండీ. నాకు వంట చెయ్యటం రాదే!" ముసుగులోంచి తల బయటికి వచ్చింది రాగంతీస్తూ. గతుక్కుమన్నాడు మూర్తి.

"మరి మొన్న" అందామనుకున్నాడు గాని ఎందుకైనా మంచిదని ఓపికతో అనకుండా ఊరుకున్నాడు.

"అయితే నీకు అసలు అన్నం వండటమే రాదా?" ఆశ్చర్యంగా అడిగాడు.

"రాదండీ. మా అమ్మ వండిపెడితే తినటమే గాని, నే నెక్కడ వండానండీ?"

"శ్రీమద్రమారమణ గోవిందో హరి" అనుకున్నాడు మనసులో. ఒక పక్కన గడియారం తొందర పెడుతోంది వెళ్ళమని.

హోటలునుంచి తెప్పించుకు తినమని డబ్బులిచ్చి గబగబా రోడ్డుమీదకు నడిచాడు.

రోజంతా ఆఫీసులో ఒకమాదిరిగా ఉన్నాడు. మూర్తి వాలకం చూసి రమణారావు అన్నాడు "ఏరా బ్రదర్ అలా ఉన్నావు. మా చెల్లితో మొదటిరాత్రే దెబ్బలాడేశావా?"

మూర్తికి ఆప్తమిత్రుల్లో ఒకడు రమణారావు. తన గోడంతా చెప్పక తప్పింది కాదు.

"రమణా! ఎలాగైనా ఒక ఉపాయం చూపిపెట్టాలిరా నువ్వు" అని గోడు చెప్పుకుని అడిగాడు.

"ఉపాయం ఉందిరా. ఒక వంటల పుస్తకం కొనివ్వు. సాయంత్రం ఇంటికెళ్ళి నువ్వుకూడా దగ్గరుండి చెయ్యి. వంట చెయ్యటం ఆడవాళ్ళకు ఎంతసేపు చెప్పాలిరా. పిల్లికి పాలు తాగటం నేర్పాలా? మూడోరోజుకల్లా నువ్వు నన్ను భోజనానికి పిలవొచ్చు!" అంటూ కాస్త ధైర్యం చెప్పాడు రమణారావు.

జారిన గుండెను ఎగదోసినంత పనైంది మూర్తికి. మూడురూపాయలు పెట్టి కొన్న వంటల పుస్తకంతో ఇంట్లో అడుగు పెట్టాడు మూర్తి.

సుశీల అద్దంముందు కూర్చుని జాకెట్ చీర పమిట చెంగు సర్దుకుంటూ కూనిరాగాలు తీస్తోంది. మూర్తినిచూసి చెంగున లేచి జడని ముందరికి విసిరి చిరునవ్వుతో ఎదురొచ్చింది. అంతే మూర్తి అంతా మర్చిపోయాడు.

చేతులో పుస్తకం లాక్కుంది. పేజీలు తిప్పుతూ నవ్వటం మొదలెట్టింది. నవ్వుతూ నవ్వుతూ గుక్క తిప్పుకోలేక పొట్టమీద చేతులేసుకొని అలా కుర్చీలో కూలబడింది.

"ఎందుకంత నవ్వు సుశీ" కాస్త చిరాకుగానే అన్నాడు మూర్తి.

"ఇందులో అన్నీ ఉన్నాయి గాని అసలు సంగతి లేదు!" అంది సుశీల.

"ఇప్పుడు మార్కెట్లోవున్న పుస్తకాలలో ఇదే బెస్టు. అయినా అందులో లేని అసలు సంగతేమిటి?"

"అదేనండీ... అన్నం వండటం లేదండీ ఇందులో."

"ఇంకా నయం! కుంపటి ఎలా అంటించాలో రాయలేదనలే. బియ్యంలో నీళ్ళు పోసి కుంపటిపై పెడితే అన్నం అవుతుంది. ఇదికూడా తెలియదా నీకు. మరీ విచిత్రంగా ఉంది" మూర్తికి విసుగొస్తోంది.

సుశీలముఖం చిన్నబుచ్చుకుంది. కళ్లల్లో నీళ్లు తిరుగుతున్నై.

'అదిగాదు సుశీ మరి అన్నం వండటం కూడా నేర్చుకోకుండా ఏంచేశావు మీ ఊళ్ళో?"

"ఎప్పుడూ చదువూ చదువూ అని పొయ్యి దగ్గరకు రానిచ్చేదికాదు మరి మా అమ్మ. ఈ సెలవుల్లో నేర్చుకుందామంటే మీరు తీసుకొచ్చేశారు" గొంతు బొంగురుపోయింది.

అప్పటికి జ్ఞాపకం వచ్చింది మూర్తికి సుశీల ఆ మధ్యనే స్కూలు ఫైనల్ పరీక్ష రాసిందని.

ఇద్దరూ రాజీపడ్డారు. మూర్తి పుస్తక సమేతంగా వంటింట్లో కెళ్ళారు.

అన్నం జావలాగ పళ్ళెంలో పోసుకుని నల్లగా మాడిన బంగాళాదుంపల వేపుడుతో ఏదో అన్నామనిపించారు. ఆరాత్రికి మూర్తి బజారు వెళ్ళి పాలు అరటిపళ్ళు తెచ్చాడు.

మర్నాడు మళ్ళీ యథాప్రకారం హోటలు నుంచే తెప్పించుకొని తినటానికి తీర్మానించారు.

"రమణా! లాభంలేదు! ఏదైనా చిట్కా వైద్యం చెయ్యకపోతే బతకలేను." అంటూ రమణారావు దగ్గర వాపోయాడు.

చాలాసేపు సీరియస్ గా ఆలోచించాడు రావు.

"నే చెప్పినట్లు వింటావా?"

"తప్పకుండా. సుశీలకు అన్నం వండటం వస్తే చాలు."

"సరే పో. సాయంత్రానికి ఒక వంట మనిషిని పంపిస్తాను. పది రోజులు పక్కనుంచి చూస్తే అదే వస్తుంది."


ఈ ఐడియా నచ్చింది మూర్తికి. డబ్బు పోయినా ఉచితంగా వంట చేసే ఉపాయం. కాని మూర్తి సరిగా అక్కడే పొరపడ్డాడు. సుశీలకు వంట మనిషి వచ్చాక వంటింటికెళ్ళటానికి తీరుబడే దొరకటం లేదు. డిజైన్లు కుట్టడం, చదవటం తప్పితే సుశీలకు

# తీరిన సమస్య ★

వంటింట్లో అడుగుపెట్టడం అనాగరికంగా వుండేది.

నెల రోజులైంది. వంటమనిషికి జీతం ఇచ్చేటప్పుడు చేతులు కాల్చుకున్నంత పనైంది మూర్తికి. అసలే చాలీచాలని జీతాలు. అందులో వంటమనిషి ఒకటి.

"లాభం లేదు బ్రదర్." అంటూ మళ్ళీ రమణ దగ్గర మొర పెట్టుకున్నాడు.







దాన్ని పరీక్షించి దీర్ఘంగా రోగ లక్షణాల్ని గురించి ఆలోచించే డాక్టరులాగ బారెడు ముఖం చేసుకొని ఆలోచించాడు రావు.

"ఒరేయ్. మీ ఆవిడ రోగానికి పెన్సిలిన్ ఇంజెక్షన్ ఇవ్వాలిరా." అన్నాడు.

"మా ఆవిడకు రోగం కాదురా. ఇంజక్షనేమిటికి?"

"నే మాటాడేది వంటను గురించిరా." చెవిటి వాడికి చెప్పినట్టుగా గట్టిగా అరిచాడు మూర్తి తిరిగి.

అబ్బ! తెలుసురా పెనిసిలిన్ ఇంజెక్షనంటే పెనిసిలిన్ కాదురా. అలాంటి తీవ్రమైన సర్వ సమస్యా పరిష్కార నివారణోపాయం ఒకటుంది. దాన్ని వాడామంటే ఎటువంటి ఆడదైనా ఇట్టే లొంగిపోతుంది. మరి వాడతావా?"

"అంతకన్నా నాకు కావాలి" అంటూ ఉపదేశం పొందాడు మూర్తి.

ఆ రాత్రే అమలుజరుప నిశ్చయించాడు. తమలపాకు లందిస్తూ సుశీల అంది.

"ఈ కొత్తగ లేబులు మీద కుట్టిన ఈ చిలక డిజైను బాగుందా?"

"బ్రేవ్" అన్నాడు మూర్తి "అబ్బ ఆ బంగాళా దుంపలకూర ఎంత బావుందనుకున్నావ్" అంతలో సుశీల మాటాడినట్టు జ్ఞాపకమొచ్చి "ఏమిటి నువ్వన్నావ్" అనడిగాడు మూర్తి. సుశీల మొఖంలో ఉత్సాహం తగ్గింది.

"ఆ ఏం లేదు, ఈ చిలక డిజైను బావుందా అన్నాను" అంది.

"ఓ భేషుగ్గా వుంది. మరి రేపు మర్చిపోకుండా ఉల్లిపాయ వేసి గోంగూర పులుసు కూర పెట్టమను. ఆవిడ నిజంగా ఎంత బాగా వండుతుంది" అంటూ మంచం మీదికి ఒరిగాడు.

పదిరోజులకల్లా చెంబుబోర్లిన దోపకడంద టానికి వచ్చింది సుశీల అటూ ఇటూ చూసి "వంటమనిషేమైంది" అని అడిగాడు.


"ఇంకెన్నాళ్లు వంటమనిషి నేనే పంపించేశా."

మూర్తికి అసలు సంగతి అర్థమయింది. 'హమ్మయ్య! బ్రతికించావురా భగవంతుడా" మనస్సులోనే అనుకున్నాడు మూర్తి ఎంతైనా మంచిదని.

మర్నాడు ఎక్కడలేని ఉత్సాహంతో ఆఫీసు చేరుకున్నాడు.

'ఏంరోయ్ మూర్తి! సంతోషంతో ఉన్నావు కొనిచ్చిన పెన్సిలిన్ ఇంజక్షనుతో మీ ఆవిడరోగం నయమైనట్లుందే" విప్పారిన ముఖంతో ఉన్న మూర్తిని అడిగాడు రమణ.

"ఒరేయ్ రమణా! ఇవాళ సాయంత్రం నువ్వూ మీ ఆవిడా కలిసి మాయింటికి భోజనానికి రండి." అంటూ ఆహ్వానించాడు మూర్తిని. నూతన దంపతుల ఆహ్వానాన్ని అంగీకరించక తప్పలేదు రమణారావుకి. ★



## తారుమారు

### మొదటి బహుమతి రు. 10

నేనూ మా స్నేహితుడూ అజంతా టాకీసులో ఆడుతున్న సినిమాకి బయలుదేరాం. మొదటిరోజు అవటంవల్ల 8 రూపాయల టిక్కెట్టు రిజర్వు చేసుకున్నాము. తర్వాత అజంతా హోటలుకు పోయి మెల్లిగా భోజనాలు కానిచ్చి సిగరెట్లు కాల్చుకుంటూ హాలు దగ్గరకు చేరుతూండగా మాకు వడ్డించిన ఇద్దరు సర్వర్లు కూడా అదే సినిమాకి వచ్చారు. ఎవరికోసమో అటూ యిటూ చూసి లోపలికి వెళ్లిపోయేరు. వీరు కూడా 8 రూపాయలు టిక్కెట్టు రిజర్వు చేసుకుని మరీ వస్తారా? అనుకుని ఆశ్చర్య పడుతూ మేమూ వాళ్ల వెనకనే లోపలికి అడుగు పెట్టేమో లేదో, గేటువాడు 'ఏమండోయి' అని పిలిచి టిక్కెట్లు మా కేసి చూపించి ఆశ్చర్యంగా చూశాడు. మేము వెనక్కి వచ్చి చూద్దుముగదా! వాటి మీద "అజంతా హోటలు కేష్ మీల్" అని వుంది అప్పటి మా అవస్థ ఇంక వేరే చెప్పాలా? అప్పుడు తెలిసింది మాకు "హోటలు సర్వర్లు కూడా 8 రూపాయలు టిక్కెట్టుకి ఎలా వచ్చారో?" ఇంతకీ యీగొడవంతా ఎలా వచ్చిందంటే సినిమా పేరు, టిక్కట్టు రంగు, సైజు, అన్నీ ఒక లాగే వుండడంవల్ల, రెండు టిక్కెట్లు ఒకే జేబులో పెట్టడంవల్ల అదీ ఇదీ తారుమారయ్యాయి.

జొన్నలగడ్డ వెంకటమల్లపరాజు
(సికింద్రాబాదు)

* * *

## మరచిన మరపు

### (రెండవ బహుమతి రు. 5)

బడిగంట మ్రోగింది. తరగతిలోని పిల్లలు అంతా అల్లరి చేస్తూ వున్నారు. ఇంతలో మా మాష్టరుగారు వచ్చారు. అంతా ఒక్కసారి నిశ్శబ్దంగా ఎవరి స్థలాలలో వారు నిల్చున్నారు. తరువాత మాష్టరుగారు కూర్చొని, పాఠం చెప్పటానికి మొట్టమొదట బెంచీమీద కూర్చున్నవాడిని 'ఒరేయ్ తెలుగుపుస్తకం యిలా ఇయ్యరా' అన్నాడు. వాడు లేచినిలబడి, 'నా పుస్తకం పోయిందండి', అన్నాడు. "అయితే నువ్వు అంత శ్రద్ధగా వుంటున్నావన్నమాట. పుస్తకం ఎలాపోయింది. నీలాంటివాళ్లే బజార్లలో వస్తువేమీ తెలియకుండా తిరుగుతూ ఉంటారు. నా పర్సు పోయిందని ఒకడూ నా జేబుగడియారం పోయిందని ఒకడూ గోల పెడుతూవుంటారు. ఈ పోకటం అంతా ఎందుకొస్తుంది. మన అజాగ్రత్త వల్లనేగా. నాకు యిప్పటికి 60 సం॥ లు పైగా ఉన్నాయి. ఇంతవరకూ నేనొక్కటి కూడా పోగొట్టుకోలేదు. ఎందుచేతనంటే నా జాగ్రత్తవల్ల. ఇప్పుడు మన తరగతిలో 40 మందికి పైగా ఉన్నారు. ఇందులో నేను తప్ప ఎవరైనా డబ్బుగాని వస్తువులుగాని పోగొట్టుకోకుండా ఉన్నారా లేరు" అని, గర్వంగా ఉపన్యాసం ఇచ్చారు. "సరే యింక పాఠం ప్రారంభిద్దాం." అంటూ ఆ ప్రక్కవాడిని చూసి, "ఒరేయ్ నీ పుస్తకం ఇవ్వరా. నీ పుస్తకం ఉందా నీదీ పోయిందా?" అన్నారు వేళాకోళంగా. ఉందండి అని ఆ కుర్రాడు యిచ్చాడు. మాష్టారుగారు పుస్తకం ముందుపెట్టుకుని కండ్లజోడుకోసరం కోటుజేబులో చెయ్యి పెట్టాడు. చేతికి కండ్లజోడు తగల్లేదు కాబోలు. అన్ని జేబులూ తడుముకున్నారు. కనబడలేదు. "ఒరేయ్ నా కళ్ళజోడురా!" అన్నారు.

సి. మధుసూదన్ (వాల్తేరు.)

* * *

## అలవాటు

### (రెండవ బహుమతి రు. 5)

ఇది నా పన్నెండవయేట జరిగిన సంగతి. నన్ను టైలరుపని నేర్చుకొనుటకై మా నాన్నగారు ఒక టైలరుషాపులో చేర్చారు. మా పనిచేస్తున్న బట్టలకొట్టు యజమాని మా నాన్నగారికి స్నేహితుడు అతను ప్రతిరోజూ నన్ను చూడగానే "ఏమోయ్! కాశిపతి బాగున్నావుగా!" అంటూ భుజం గట్టిగా తట్టేవాడు. ప్రతిరోజూ ఆయన కొట్టడం నేను బాధపడడం పరిపాటిఅయిపోయింది. ఎలాగైనా సరే ఆయన అలవాటును మాన్పించాలని అనుకొన్నాను. బాగా ఆలోచించి ఒకరోజున ఆయన కొట్టేభుజంపైన బట్టలు కుట్టే సూది నిలబడివుండేటట్లు పెట్టాను. ఆయన అలవాటు చొప్పున "ఏమోయ్! కాశీపతీ బాగున్నావా!" అంటూ గట్టిగా భుజం తట్టేసరికి సూది చేతిలో గుచ్చుకుపోయింది. అది మొదలు ఆయన నా భుజం పైన చెయ్యి వెయ్యనే లేదు.

కె. కాశీపతి (నిడదవోలు)


* * *

## "పరధ్యానం"

### (రెండవ బహుమతి రూ. 5)

మా కాలేజీ ప్రక్కనే రైల్వేలైను ఉంది. వచ్చేపోయే బండమూలంగా రోజూ మా పాఠాలకు పెద్ద ఆటంకం కలుగుతోంది. బండివచ్చినప్పుడు కొంతమంది లెక్చరర్లు చెబుతున్న పాఠాన్ని ఆపి, వెళ్ళిపోయిన తరువాత కొనసాగిస్తారు. కొంతమంది లెక్చరర్లు మాత్రం బండివారి బండిది తమదారి తమదని చెప్పుకుపోతూ ఉంటారు. ఒకరోజున క్లాసులో లెక్చరర్ గారు పాఠం చెబుతూండగా, గూడ్సుట్రైన్ వచ్చింది. కాని ఆయన మాత్రం తన ఉపన్యాసం - ఆపకుండా - చెప్పుకొనిపోతున్నారు. నాకు రైలుపెట్టెలు లెక్కపెట్టడమంటే ఎంతో సరదా. అందుచేత ప్రక్కకు తిరిగి గూడ్సు పెట్టెలు లెక్కపెట్టడం మొదలుపెట్టాను. నా పరధ్యానం కనిపెట్టి మా లెక్చరర్ గారు నావంకే చూస్తున్నారట. పెట్టెలు లెక్కపెట్టడంలో నిమగ్నమై ఉన్నానేమో ఆ సంగతి నేను గమనించలేదు. బండి వెళ్ళిపోయింది. వెంటనే "ఎన్ని?" అన్నారాయన. నేను వెంటనే "యాభైమూడు" అనేశాను. ఒక్కసారిగా క్లాసంతా గొల్లుమన్నారు. ఆయనకూడ నవ్వు ఆపుకోలేకపోయారు. నాకు మాత్రం అంతా అయోమయంగా ఉంది. "పాఠాలు శ్రద్ధగా వినమ"ని లెక్చరరుగారు మందలించారు. అప్పటి నుండి మళ్ళీ రైలుపెట్టెలు లెక్కపెడితే ఒట్టు.

ఎస్. చంద్రశేఖరాచారి,
ఏలూరు.



# తెలుగు వెలుగులు 30

నాయనివారిని కవిగానే ఎరిగినవారికి ఈయన చిన్ననాటి చర్యలు తెలియక పోవచ్చు. చూపులలో సౌమ్యత, మాటలలో మమత ఒలికించే ఈయన చిన్ననాడు చిలిపితనానికి పెట్టింది పేరు; అంత్యానికి అకతాయితనానికి ఆచార్యులు.

ఈయన దేశంకోసమే కాక ప్రేమకోసం కూడా సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నారు. కొన్నాళ్ళపాటు సబ్ రిజిస్ట్రారు ఉద్యోగం చేసినా, మొదట్లో తాను ప్రేమించిన మేనమామ కూతురితో మనువుకు పెద్దల అంగీకారముద్ర సంపాదించలేక పోయారు. "నేను గుడిసెలో కాపురం ఉంటూ రాట్నం వడికితే, నా పెళ్ళాం ఆనుకోవాలి" అని మొండికెత్తితే, మేనమామగారు "బుద్ధిగా చదువుకుంటేనేగాని పిల్లను ఇవ్వను" అని కచ్చితంగా అన్నారట. దానికి ఈయన "ఈ పరాధీనపు చదువులు చదవను" అని మొండికి భీష్మించుకున్నాడు. తర్వాత తర్వాత బుద్ధిగానే, అక్కడా ఇక్కడా, రహదారి బంగళాలలో, రైలుస్టేషనులలో, పార్కులలో, పరిచితుల ఇళ్ళలో, బండ్లలో, జట్కాబండ్లలో "సౌభద్రుని ప్రణయయాత్ర" సాగించారు. మేనమామ కూతురు నిజానికి సులభంగా సహధర్మచారిణి కావలసి ఉన్నా, ఇంతగా కష్టపడవలసి వచ్చింది; తపస్సాధనలాగ. యాత్ర తుదకు ఫలించింది. చదువూ ముగించి బి.ఎ.ఎల్.టి. అయ్యారు. "అంత శ్రమపడి పావన మ్రధి గంగ భూమికి తెచ్చినాడు భగీరథుండు'

ఇంతటి పరిణతి కలదికనుకనే, ఈ రచనలలోని ప్రణయం కృత్రిమమైనదీ, గ్రంథాలలో కనపడేలా కాల్పనికమైనదీ కాదు; 'గాలిపటం' లాగ మనస్సును పట్టి "తోలుబొమ్మలాట" ఆడించేది. దీనిలో ప్రేమలోని స్వేచ్ఛ, దాంపత్యంలోని సొంపు—పవిత్ర బంధమూ— పెనవేసుకొని ఉంటాయి. ఈయన ఆంధ్రవిశ్వవిద్యాలయంలో గుమాస్తాగిరి మొదలు నరసరావుపేట హైస్కూలు హెడ్మాస్టరీ వరకు పలు పదవులు పట్టిమెట్టినా, వాటిలోని బాహ్య వైవిధ్యంకంటె, అంతరంగంలోని అనుభవ వైవిధ్యమే రచనలలో ఎక్కువ.

నెల్లూరు జిల్లాలో పుట్టి పెరిగినా జీవితంలో ఈయనకు నెరజాణతనం పట్టుబడలేదు; చక్కగ చక్కగా పద్యాలు చికిలీ పెట్టేశిల్పం చేతనైనా, ప్రచారంకోసం మందీ మార్బలం చుటూ ఏర్పరుచే శిల్పం చేతకాలేదు. జీవిత ప్రవాహంలో కాయితాల 'కత్తిపడవలు' వదిలి, "తడిసి ముడతలుపడిన ఆ పడవ నెటులో" తెచ్చుకొని కలతపడే స్వభావం.

ఈయన ప్రణయగాయకుడై పలు తెరగుల తిరుగుళ్ళు తిరుగుతున్నప్పుడే రొమాంటిక్ కవులతో సాహచర్యం, సాహితీసమితి సభ్యత్వం లభించాయి. ఈయనా ప్రణయకవే అయినారు. అయితే ఈయన ప్రణయం ప్రియైక పరమావధికం, కామినీ కటాక్షైక కుతుకి కాదు; ప్రారంభంలో తృతీయపురుషార్థాలంబనమే అయినా, తుదకు విశ్వవ్యాపిని అయిన దేవీ వైభవంలోని బహుముఖాలను దర్శించినట్టిది. సోకుంపెవంటి మనసును సట్టుబారాలవంటి ఊహలతో వెళ్ళబోసుకున్నారు. ఈ వెళ్ళబోతలే సౌభద్రుని ప్రణయయాత్ర, మాతృగీతాలు, సౌందర్యలహరి, వేసవా వాసుదేవం, అభినవ కృష్ణలీలలు—ఇత్యాదులు.

"సుప్రసన్నపు కమ్మ ప్రేమ ప్రభాత
మదియు భావ విపంచికా స్వనము నదించు
నమృత నివ్యంది మధురగీతములలోన
నీకు వినిపింతుదను కమనీయమూర్తి."

అని ప్రియురాలికి తన గోడు తెలుపడంతో ప్రారంభమైన నాయనివారి తీయని తీపు మాతృవియోగంతో మమకారపు మరొక కొత్తదనం సంతరించుకొని,

"అవ్యక్త దయాంబురాశీ! సద్యః ప్రసన్న
మధుర మూర్తి! శ్రీమన్మహో మాతృమూర్తి!"

అని ఎత్తులకు తేలి, "అభినవకృష్ణలీలల"లోని చిలిపితనంతో సరసాలాడి, "సౌందర్యలహరి"తో "నీ చరణాంబుజ ద్వితయ నిక్షిప్తమై వికసించు భాగ్యముల్ నోచుకొనంగ లేక కిటులలో లత దిగ్వలయమ్ము చుట్టెదన్" అని ఆవేదన పొందింది.

సంప్రదాయాన్ని విడనాడకుండా ప్రణయాన్ని మధురోదాత్తంగా చిత్రించిన నవకవులలో నాయని సుబ్బారావుగారొక్కరు. ★



# జీవన గంగ

పురాణం సూర్యప్రకాశరావు

[గతవారం తరువాయి]

లక్ష్మమ్మగారు హడావుడిగా లోపలికి వస్తూనే "అబ్బాయ్" అంటూ పిలిచారు. ఆవిడ ముఖంలో పెద్ద ఉత్సాహం ప్రతిబింబించసాగింది. రాధమ్మ పిల్లలకి నీళ్ళు పోసి తల దువ్వుతూంది. సుభద్రమ్మ పెరట్లో బావిదగ్గర బట్టలు ఉతుక్కుంటూంది.

మధుసూదనం గదిలోంచి ఇవతలికి వచ్చాడు. రాధ తలెత్తి చూసింది.

లక్ష్మమ్మగారు రొప్పుతో, సంతోషాతిశయంతో ఉక్కిరిబిక్కిరౌతూ, "ఇన్నాళ్ళకి నా కోరిక ఫలించింది రా నాయనా. చెప్పేశాను. సాయంత్రం వచ్చి చూడమన్నారు. ఎంత ఆస్తి! ఎంత సంపద! నాకు కన్నుపండువైపోయింది" అన్నారు.

"నువ్వనేదేమిటో అర్థం కావటంలేదు" మధుసూదనం అయోమయంగా అడిగాడు.

"నీలకంఠంగారని మనవీధి చివరను మేడ వుంది చూశావూ. తెలుసా?"

"ఆఁ! అయితే"

"వాళ్ళబ్బాయి పెద్ద చదువులు చదివి పూర్తిచేసుకుని నిన్న వచ్చాడు పిల్లాడు జామిపండు. ఎంతదర్జా! ఎంతఠీవి! చాలా బాగున్నాడు."

మధుసూదనానికి కొంతవరకు అర్థమయింది.

లక్ష్మమ్మగారు చెప్పుకుపోతున్నారు: "వెళ్ళి చూసొచ్చాను. తెలుసుకున్న వాళ్ళ ద్వారా వాకబుచేస్తే ఖర్చు లేదు. అందుబాటులో చేస్తున్నారని తేలింది. ఎలాగయినా త్వరలో ఖాయం చేసుకుంటే నామనసులో ఉన్న ఆ ఒక్క దిగులు తీరిపోతుంది. ఇక హాయిగా రామాకృష్ణా అనుకుంటూ యాత్రలకి పోతాను"

"ఇంతకీ అతనేం చదువుకున్నాడో. ఏం ఉద్యోగం చెయ్యదల్చుకున్నాడో, వాళ్ళ ఆస్తిపాస్తులేమిటో, ఎంత కట్నం కావాలంటారో అన్ని వివరాలూ తెలుసుకో వద్దూ".

"అన్నీ తెలుసుకునే, తృప్తిపడే వాళ్ళని పిల్లని చూడటానికి రమ్మన్నాను."

మధుసూదనం మనస్సు చివుక్కుమంది. "నాకు మాటమాత్రం చెప్పకుండా ఎందుకంత తొందరపడ్డావు?" అన్నాడు.

"తొందరేమిటిరా? అప్పుడే పిల్లల తండ్రులు ఈగలు మూగుతున్నట్లు మూగుతుంటేను. మనం నానుస్తూ కూచుంటే ఏ గద్దో తన్నుకుపోతుంది."

"ఇంతకీ వివరాలు చెప్పావు కాదు".

"పిల్లాడు. బి. ఇ. చదివాట్ట. ఫస్టుక్లాసులో పాసవుతాడని వాళ్ళంటున్నారు. తప్పకుండా అలాగే జరుగుతుందిలే. అందుకు సందేహంలేదు. ఆ పిల్లాడి ముఖం చూస్తేనే తెలుస్తోంది. ఒక లక్షపైగానే ఉంది ఆస్తి. ఆడపిల్లలంతా కాపురాలకి వెళ్ళిపోయారు. ఒక్కడేకొడుకు. అన్నట్లు నీకు చెప్పటం మరిచాను. సుందరరావుట. పేరుకి తగిన విగ్రహం ఇక కట్నం సంగతంటావా? ఏ ఇరవై వేలో. పదిహేను వేలో ఉంటుందేమో అనుకున్నాను. ఇంతా చేస్తే పది వేలకు మించదని తెలిసింది. గుండెలు కుదుట పడ్డాయి."

మధుసూదనం 'పదివేలే' అంటూ నోరు ఆవులించేశాడు.

"ఆఁ కేమిటిరా! అంత చదువూ. అంత ఆస్తి ఉన్నవాళ్ళు అంతకు తగ్గుతారా? ఇంకా సబబుగానే పుచ్చుకుంటున్నారు. ఇంజనీరవుతాడు. దోసిళ్ళకొద్దీ సంపాదించడూ! నా తల్లి బంగారపు రేకులు వేసుకుని భోజనం చెయ్యదూ. ఆ యింటికి వస్తే తీసుకురదూ."

"అయితే వాళ్లు సాయంత్రం వస్తారా?"

"తప్పకుండాను"

మధుసూదనం "అంతకు తప్పించి ఇంకేమీ ఇవ్వలేదుగదా" అన్నాడు.

"లేదు. నా సిపోతరంతే"

రాధమ్మ అక్కడే వుంది. మధుసూదనం తల్లిని గదిలోకి తీసుకువెళ్ళాడు. తలుపులు దగ్గరగా వేశాడు తల్లి రెండు చేతులూ పట్టుకుని కన్నీళ్ళు పెట్టుకుని "మనం ఎవరమో మనం తెలుసుకోవటం ఎంత అవసరమో నీకింకా బోధపట్టంలేదు. అక్కడ విశాఖపట్నంలో తమ్ముడు ఒక్కడూ కష్టపడు

## జరిగిన కథ

బడిపంతులు గంగాధరంగారికి పేకాట ఉంటే చాలు, నిద్రాహారాలక్కరలేదు. ఇంట్లో గంపెడు పిల్లలు. ప్రతి కాన్పుకూ పరలోకద్వారందాక వెళ్ళి వచ్చే భార్య — వీరెవరూ ఆయన దృష్టిలోకి రారు. పెద్దకొడుకు మల్లిబాబు ఒక్కడే ఇంటికి దిక్కు. పిల్లలు, భార్యకీ గంగాధరంవల్ల సుఖం లేదు. వారిని చీటికీమాటికీ చితగ్గొట్టడం ఆయన అలవాటు. ఒకరోజున ఆయన పేకాటలో కూర్చున్న సమయంలో, ఇంటివద్ద చిన్న పిల్లలు తప్ప ఎవరూ లేని పరిస్థితిలో భార్య ప్రసవించి ప్రమాదించి చనిపోయింది. తల్లి పోయిన కొద్ది రోజులకే పిల్లల సంరక్షణ అనే నెపంతో బంధువులు తనతల్లి చెల్లెలు, అర్థం శుభం ఎరగని కూనతి — రమణమ్మనే తన తండ్రికి కట్టబెట్టజూస్తున్నారని మల్లిబాబు పసికట్టాడు. ఈ ఘోరం అరికట్టాలని అతడు ప్రయత్నించాడు. లాభంలేదని తెలిసి విరక్తితో ఎవరికీ చెప్పకుండా ఇల్లు విడిచి వెళ్ళిపోయాడు.

మధుసూదనం చాలీచాలని జీతంతో, ఇంకా పెళ్ళి కావలసిన చెల్లెళ్ళతో, దుబారా ఖర్చుకు అలవాటుపడిన తల్లితో అవస్థపడుతూనే. విశాఖపట్నంలో ఉంటున్న బావ లక్ష్మణరావుదగ్గరికి తన తల్లిని చెల్లెళ్ళ్ని పంపించి. కొంతకాలంపాటు అక్కడ ఉంచితే తను అప్పులు తీర్చుకుని కొంత తెరిపిన పడవచ్చునని ఆశించాడు.

పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి
బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్ మదరాసు-17

## తరచుగా మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైన చిహ్నము. శరీరాన్ని గుల్లచేయ గలిగే శక్తిగల యీ వ్యాధి, తనబంధంలో చిక్కిన వారిని అరోజుకారోజు మృత్యువుకు అప్పగించి వేయును. ప్రథమదశలో శారీరక మానసిక శ్రమలకు ఇష్టగించకుండుట, నడుములో నొప్పి చూపు మాంద్యము, కొద్దిగా నమ్మరి, నరముల బలహీనతతో యీ వ్యాధి పొడచూపును. పై లక్షణములతో కూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధికదాహం, ఆకలి, గొంతు, నోరు యెండుట, దురదలు, కాళ్ళలో పగుళ్లు తూకంతగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ల నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, రాచపుండ్లు, ఇట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు యెన్నో సంభవింపవచ్చును.

"వీనస్ ఛారమ్" మాత్రలు వాడి, అనేక వేల మంది తమబాధల నుండి నివారణపొంది మృత్యు కరాళము నుండి రక్షింపబడిరి, "వీనస్ ఛారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యునాని వైద్య విధానప్రకారం అమూల్య ఓషధుల, శాకపదార్థములు, ప్రాకృతిక క్షారముల సారముతో తయారైనవి. "అమిత దాహం తగ్గి.... పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము, 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణగును కొద్ది రోజులలోనే మీకు సగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ ఛారమ్" కొద్ది వ్యయముతో, సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు. నిరాహారముతో నుండే అవసరంలేదు. రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు యిదివరకటికంటే యెక్కువరకాల ఆహారపదార్థములు తినవచ్చును. వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును.

ధర: 50 మాత్రల సీసా రు. 6-75
ప్యాకింగు పోస్టేజి ఉచితము.
లభించు స్థలము:
Venus Research Laboratory (A. P. W)
P. O Box No. 587,. Calcutta.

# ★ జీవనగంగ ★

కున్నాడు. ఇక్కడ నేను కష్టపడుతున్నాను ఈ పిల్లల ముఖాలు చూడు. వీళ్ళ భవిష్యత్తు ఏమి కావాలి. జీవితం అనుకున్నంత సులువుగా గడవదమ్మా. నామాట విని రాధ పెళ్ళిసంగతి నాకు వదిలెయ్యి. నువ్వు జోక్యం చేసుకోకు. చిలకల మాణిక్యంలాంటి సంబంధం నేను తెస్తాను. ఎవరికీ అన్యాయం చెయ్యను. అది నా కంఠంలో ప్రాణం ఉండగా జరగదు. నాకు నా పిల్లలు ఎలాంటివాళ్ళో నా తమ్ముళ్ళూ, చెల్లెళ్ళూ అలాంటివాళ్ళే పది వేలు ఎక్కడ్నించి తెస్తాం. ఏ పొలమో, ఇల్లో అమ్మాలి. అంత ఋణంచేసి తీర్చే విధానం ఏది? పదివేలు కట్నానికే అయితే ఆ ఫాయిదాలో వివాహం చెయ్యాలంటే ఇతర ఖర్చులు ఎంతవుతాయి. ఇవన్నీ ఆలోచించవద్దూ."

లక్ష్మమ్మగారి ముఖం ముడుచుకుపోయింది. "స్థలం అమ్మేద్దాం" అంది.

"తిండిగింజలు కూడా కొనుక్కోవాలి."

"పోనీ ఇల్లు?"

"ఎక్కడ నిలబడతాం?"

"తాకట్టుపెట్టి అప్పు తీసుకుంటే?"

'అది తీర్చే విధానం?"

"అబ్బ! అన్నిటికి అన్నీ చెబుతావురా. ఇంత మంచి సంబంధం వదులుకుంటే ఎల్లి మరొకటి దొరకటం కష్టంరా అబ్బాయి"

"అయితే ఏంచేద్దామంటావు?"

"అప్పయినా చేసి ఈ సంబంధం స్థిరం చెయ్యాలి."

"అంతే నంటావా?"

"అంతే."

మధుసూదనం ఒక నిశ్చయానికి వచ్చిం తర్వాత చరచరా బయటికి వెళ్ళిపోయాడు.

లక్ష్మమ్మగారి సంబరం చెప్పనలవి కాదు కూనిరాగాలు తీస్తూ దగ్గరుండి ఇల్లంతా కడిగించి, ముగ్గులు వేయించి, సామాన్లన్నీ నీటుగా సర్దించి, సాయంత్రం వాళ్ళు వచ్చినప్పుడు పెట్టటానికి తినుబండారాలు తయారు చేయించింది.

రాధమ్మ హృదయంలో రైళ్ళు పరుగెత్తసాగాయి.

సాయంత్రం మధుసూదనం వాళ్ళని తీసుకురావటానికి వెళ్ళక తప్పలేదు. అతను బయలుదేరాడు.

'అదేవిట్రా అలాగేనా వెళ్ళటం?' అంది లక్ష్మమ్మగారు ముక్కుమీద వేలు వేసుకుని.

"ఏం?"

"కాస్త మంచిబట్టలు వేసుకు వెళ్ళు. అవతల వాళ్ళు సామాన్యులు కారు. లక్ష్మీ పుత్రులు."

"ఫర్వాలేదు" మధుసూదనం విసురుగా వెళ్ళిపోయాడు. లక్ష్మమ్మగారు తల మొత్తుకున్నారు.

పెళ్ళివారు వచ్చారు. ఏవేవో ప్రశ్నలు వేసారు. పాటలు పాడించారు. ఒక గంట కూచుని కాఫీ టిఫను పుచ్చుకుని వెళ్ళిపోయారు. వాళ్ళవెంబడే మధుసూదనం కూడా వెళ్ళాడు.

అతను తిరిగి వచ్చేటప్పటికి కొద్దిగా పొద్దుపోయింది. లక్ష్మమ్మగారు అంతవరకూ ఎదురుచూస్తూ మెలకువగానే ఉన్నారు. కొడుకుని చూడగానే ఆతృతగా అడిగారు" ఏమన్నారు?' అని.

"వాళ్ళు పదివేలు కట్నం కావాలన్నారు."

"అంతకు మించి కోరలేదుగా?"

"అక్కడే కదా తిక్కవా?"

"ఇంతకీ నువ్వేమన్నావు?"

"రెండు వేలకంటే ఇవ్వలేనన్నాను."

లక్ష్మమ్మగారి ముఖం పాలిపోయింది. ఆవిడ నోట మాటరాలేదు.

ఈ మధుసూదనం పరిహాసిస్తున్నాడో నిజంగా అంటున్నాడో ఆవిడకి అర్థం కాలేదు.

"పురుగులా చూసి వదిలిగా, వేళాకోళంగా నవ్వారు."

"ఎందుకు నవ్వరు? మరి నే చెప్పిందేమిటి మధ్య చేసిందేమిటి?" అన్నారు కోపంగా లక్ష్మమ్మగారు.

"పోనిలెద్దూ మరోమంచి సంబంధం నేను చూస్తాగా"

"ఇదే స్థిరంగా కావాలి మరొకటి కాదు" పట్టుదలగా అన్నారు లక్ష్మమ్మగారు.

"అలా జరగదు" అంతే తీవ్రంగానూ సమాధానం ఇచ్చాడు మధుసూదనం.

లక్ష్మమ్మగారు బుసలు కొట్టుకుంటూ లోపలికి వెళ్ళిపోయారు.

తలుపువారనున్న రాధని సమీపించి మధుసూదనం "నువ్వంతా వింటున్నావుగా అమ్మ ఇదేమైనా బాగుందా చెప్పు" అన్నాడు.

రాధ తలవంచుకునే "నేనేవి చెప్పగలను అన్నయ్యా, పెద్దవాళ్ళు మీరున్నారు, మీరు ఎలా అంటే అలా అదేదాన్ని నాకు ఓ అభిప్రాయం అంటూ లేదు" అంది.

"నువ్వు తెలివైనదానివి. తెలివిగా తప్పుకుంటున్నావు."


"నువ్వు ఎలాగైనా అనుకో నే చెప్పిన సమాధానం సరయింది కాదంటావా?"

"ఎలా అంటాను! నువ్వు తెలివైనదానివని ముందే అన్నానుగా"

రాధ చీకటిలో నవ్వింది.

మధుసూదనం మనసులోనే నవ్వుకుని గదిలోకి వెళ్ళిపోయాడు.

అతను భోజనం చేస్తున్నప్పుడు కూడా



లక్ష్మమ్మగారి ముఖంలో విసుగు లేదు. రాధమ్మ తలుపు నానుకుని ఇదంతా గమనిస్తూ వుంది. ఆమెలో ఇంతవరకు ఆలోచనలకి, అన్నకీ, మధ్య కలుగుతున్న చిన్న చిన్న ఘర్షణలగురించి సందేహాలు కలగసాగాయి. అర్థం చేసుకోవటానికి ప్రయత్నిస్తోంది. ఈ పెద్దవాళ్ల వాదోపవాదాల్లో ఈ పిలల ప్రసక్తి తప్పక తెస్తున్నట్టుగా వుంటుంది. ఈ అభిప్రాయభేదాలేమిటి? అన్నయ్యచెప్పే డబ్బు ఇవ్వందులా ఎలాంటిది? ఇలాంటి సందేహాలన్నీ ఆమెకు పుట్టుకొచ్చాయి. అవి క్రమక్రమంగా ఆమెకు అర్థం కాసాగాయి.

## 9

కొన్నాళ్లకి లక్ష్మణరావు దగ్గిర్నించి ఉత్తరం వచ్చింది. ఆ ఉత్తరం మధుసూదనంలో కొత్తజీవం పోసింది.

"నీ ఉత్తరం అందింది. నువ్వు రాసిన విషయాలన్నీ సరిగానే అర్థం చేసుకున్నాననుకుంటున్నాను. ఇప్పుడు జాలిపడటమూ, సానుభూతి వ్యక్తం చెయ్యటమూ కాదు. తక్షణం ఒక చర్య తీసుకోవాలి. నీ ఉద్దేశం కూడా ఇదే అనుకుంటాను. ఒక మంచి రోజున ప్రయాణంచేసి వాళ్లని పంపించు. పంపేసేంత వుత్తరం రాయి. నేను స్టేషనుకి వస్తాను. నీకు విశ్రాంతి అవసరం అని రాశావు. ఆమాటకి మా చెల్లెలు కన్నీరు పెట్టుకుంది. అవును మనకు విశ్రాంతి అవసరం. మన మనసుకి మించిన అనుభవాలు మనకు కలిగిస్తున్నాయి ఇవన్నీ క్రమంగా పరిష్కరించుకుందాం, పరిష్కరించుకోగలం అని చెప్పటానికి నేను సందేహించను. మనం సంతోషంగా వుండాలి. మనమనసులు ఆరోగ్యంగా వుండాలి. నీ ఉత్తరంకోసం ఎదురుచూస్తుంటాను" అని ముక్తసరిగా రాశాడు లక్ష్మణరావు. ఉత్తరం చిన్నదే కావచ్చు. కాని అందులోని ప్రతిఅక్షరమూ తనలో కొత్తబలాన్ని సమకూర్చాయి. అన్నార్తికి పట్టెడన్నం దొరికినట్టుగా అతనికి ఆ ఉత్తరం అందింది. ఆ ఉత్తరం జేబులో పెట్టుకుని తిరిగాడు. అయితే ఈ ప్రయాణం ఏవిధంగా జరగాలి అన్న ఆలోచన పట్టుకుంది.

'ఒక్కమారు విశాఖపట్టణం వెళ్ళొస్తాను' అన్నాడు తల్లితో భోజనందగ్గర.

"ఎందుకు?" అంది ఆత్రంగా. ఆవిడ మనసు పరిపరివిధాల పోయింది. సమాధానం కోసం ఎదురు చూడకుండానే "అంతా కులాసాగా ఉన్నారా?" అని రెండో ప్రశ్న వేసింది.

పొరపాటు అర్థం అయిందని మధుసూదనానికి. "అదేం లేదు. అంతా కులాసాగా వున్నారు. నాగరత్నమ్మని ఉత్తరం రాశాడు. ఒకమారు వెళ్ళరాదూ!" అన్నాడు.

"అలాగే" అన్నారు లక్ష్మమ్మగారు.

"మంచిది. వచ్చేవారమే ప్రయాణం. అన్ని ఏర్పాట్లూ చేసుకోండి."

రాధమ్మ ఉత్సాహంగా అన్నయ్య ముందుకు వచ్చి "నువ్వుకూడా శెలవుపెట్టి రాకూడదూ?" అంది.

"నాకు తీరదమ్మా"

"పోనీ నాలుగురోజులుండివద్దువుగాని"

"వీలుండదమ్మా."

"పోనీ ఒదిన్ని పంపించు."

"నా తిండి?"

"అయినా ఇప్పుడు తొందరపడటం దేనికి?"

"కొన్నాళ్ళపాటు అక్కడ వుండటానికి. హాయిగా మీరంతా కలిసి వారంవారం చూచి పోవచ్చు."

"వీధి బాగుంటుందా అన్నయ్యా?"

"చాలా బాగుంటుంది. ఊళ్లోవాళ్ళంతా సాయంత్రం అక్కడికే వెళ్తుంటారు."

"చిన్నన్నయ్య ఏమీ రాయలేదా?"

# కప్పులోని సంతోషం

రేపు ఉదయం బండికి మా అమ్మాయిని చూడటానికి, తల్లీ కొడుకూ దిగుతారనగానే నాకెక్కడలేని ఆదుర్దా మొదలయ్యింది. ఏమైనా కూతురు జీవితం సమస్య, ఏదో ఒక మంచి అయ్య చేతుల్లో పెట్టి సుఖంగా వుండేట్లు చూస్తే అంతకన్నా ఇంకో సంతోషం ఏముంటుంది గనుక. ఒక్కగా నొక్క కూతురు. చిన్నవాడేమో బళ్లో చదువుకుంటున్నాడు. దూరపు చుట్టరికమైనా కావలసినవాళ్లే. మా అక్కయ్య కూతుర్ను ఈ పిల్లవాడి బాబాయి కొడుక్కిగా ఇచ్చింది. పట్నవాసులైరి. పెద్ద రాకపోకలేమీ లేక పోయినా అంతా బంధువులే గా.

పిల్లవాడు బుద్ధిమంతుడు ఎం. ఏ. చదువుకున్నాడు. రెండొందల యాభై రూపాయల ఉద్యోగం చేస్తున్నాడు. ఈ రోజుల్లో అంత ఉద్యోగం చేసే అల్లుళ్ళు దొరకటం ఎంత అదృష్టమమ్మా అని పక్కింటి శేషమ్మ గారికే అంటూంటుంది. ఏదో దాని అదృష్టం. ఆయన సంపాదించి ఇచ్చిపోయిన మూడెకరాల మాగాణీ. ఒక ఇల్లూ వుంది. ఎలాగూ చిన్నవాడున్నాడు కదా! ఒక ఎకరంన్నర అయితే పెండ్లి ఖర్చులూ, మరి ఎంత అడుగుతారో కట్నమూ అన్నీ తీరిపోతాయి. ఏమైనా, అనుకున్నప్పుడల్లా ఇల్లాంటి సంబంధాలు వస్తాయా! మా తమ్ముడు రామనాధం ఎంతో తిరిగి కష్టపడి చూసిన సంబంధం. వాడే చెప్పాడు "అక్కయ్యా, ఇంతకంటె మంచి సంబంధం దొరకటం కష్టం".

నా కూతురు కమల కేం బంగారు బొమ్మ ఇంటరుదాకా చదువుకుంది. మహిళా సంఘాలనీ, స్త్రీల పాఠశాలలని మొత్తం ఊళ్ళో ఆడవాళ్ళ కందరికీ నోట్లో నాలుకలాగా మెసులుతుంది. ఈ మధ్యనే మహిళా సంఘం వారు మూడు వెండి కప్పులను బహుమతినిచ్చారు. అదురు నకు అదృష్టం లేక పోయింది. కూతురు పెండ్లికండ్లారా చూసు కునేందుకు.

రామనాధం వాళ్ళను తీసుకుని పొద్దుటే బండికి దిగనే దిగాడు. నాకు మనస్సులో కొంచెం భయంగానే వుంది. ఏమోకట్నం దగ్గర పురుక్కున వాళ్ళకు నచ్చక పోతే, అయినా రామనాధం ధైర్యం చెప్పాడు. నువ్వేమీ దిగులుపడ నక్కరలేదక్కయ్యా! నేను చూసుకుంటాగా. మనమ్మాయిని చూసిన తర్వాత కట్నం గురించి పట్టుపట్టడానికి వాళ్ళే మీ డబ్బు పిచ్చి వున్న వాళ్ళు కాదు"

అబ్బాయి చూడటానికి చాలా బావుంటాడు. ఎంతో మర్యాదస్థుడు నన్ను చూడగానే లేచి 'నమస్కారమండీ' అని కూడా అన్నాడు. అబ్బాయి తల్లి కూడా చాలా మంచిదీ. మర్యాదస్తురాలు. అయితే కట్నం దగ్గిర ఏ చిక్కు ఎలా వస్తుందో అని నాకు ఆదుర్దా. కాఫీ ఫలహారాలయింతర్వాత అంతా కూర్చున్నారు. అమ్మాయి కమలకు జరీ అంచు పచ్చ చీర కట్టుకొమ్మని చెప్పాను. అచ్చం లక్ష్మీదేవే నా తల్లి. మా అమ్మాయి వచ్చి చాప మీద కూర్చుంది. తల్లీ కొడుకలా చూశారు. వాళ్ళ ముఖాల్లో సంతృప్తి భావం చూసి నా మనస్సు ఆనందంతో నిండిపోయింది. అబ్బాయి తల్లి అంది. "ఇదివరకెక్కడో చూసినట్లు తోస్తుంది. కొంచెం సధూ."

"ఔను నిజమే" అని మధుసూదనరావు అన్నాడు. ఎక్కడ చూసి ఉంటారబ్బా! వాళ్ళ పట్నానికి నేను ఎన్నడూ కూడా పోలేదు! రామనాధం అన్నాడు. "మనిషిని పోలిన మనుషులుంటారు. మీ కలా అనిపిస్తోంది." అంతా భోజనాలకు లేచాం. అబ్బాయి తల్లి ఒకసారి ఇల్లు కలయ జూసింది. అలమారా మీద వున్న వెండి కప్పులను చూసి "ఇవెక్కడివమ్మా. మీ అమ్మాయికి స్కూల్లో బహుమతులొచ్చాయా!" అని అడిగింది." కాదు, మా కమలకు మహిళా సంఘం వాళ్లిచ్చిన మొదటి బహుమతి కప్పులు" అని చెబుతూనే వున్నాను రామనాధం వాళ్ళబ్బాయి మధుసూదనరావుతో అన్నాడు 'నిజమే మధుసూదనరావుగారూ, మీరు మా అమ్మాయిని చూశారు. రాష్ట్ర మహిళా సంఘం వాళ్లు 'ఆరోగ్యకరంగా, రుచికరంగా' వంటచేయడం గురించి జరిపిన పోటీలో ఫస్టు వచ్చినందుకు అన్ని పత్రికలలోనూ కమల ఫొటో వేశారు. అదే మీరు చూసి వుంటారు. మీకు తెలీదేమో ఈ ఊరి మహిళా సంఘానికి కమలే కార్యదర్శిని." ఆ తర్వాత అంతా భోజనాలకు కూర్చున్నాం. కట్నం విషయం ఎప్పుడు ప్రస్తావిస్తారా అని చూస్తున్నాను. ఇంతదాకా ఆ మాటే ఎత్తలేదు. వాళ్ళ మనస్సులో ఏముందో మరి. ఆరోజు అరిసెలూ, గారెలూ. బంగాళా దుంపల కూరా, పోపు వేసిన కొబ్బరి పచ్చడీ, పప్పు, చారూ నేతితో భోంచేస్తూ మధుసూదనరావు అన్నాడు. "నిజంగా నేనెప్పుడూ ఇంత రుచిగా భోజనం చేయలేదు రామనాధంగారూ." "నువ్వే చేశావమ్మా. నిజంగా చాలా బాగున్నాయి కూరలు" అని వాళ్లమ్మ అంది.

"అసలు మా అమ్మాయి చేతి తీరు అంతా చేయటంలో వుంటుంది. ఊరికే నేనిచ్చారా ప్రథమ బహుమానం" రామనాధం అన్నాడు, చివరకు మా అమ్మాయి కమల అంది, "ఏమీ లేదండీ. మనం కూరలు వండటానికి, వేయించటానికీ, తలింపుకీ వాడే పదార్థంలో వుంటుంది. 'డాల్డా' తో వంటచేస్తే ఏ కూరకు అదే రుచీ వాసనా వస్తాయి". ఇవన్నీ నీకెప్పుడు తెలుసమ్మా" ఆమె ఆశ్చర్యాన్ని ప్రకటించింది. "నేను విన్నాను 'డాల్డా' ఆరోగ్యానికి కూడా మంచిది దాంట్లో 'ఏ' విటమిన్లు 'డి' విటమిన్లు వుంటాయట పొందుపరిచింది కనుక రోజూ అదే వాడతాం."

ఆ సాయంత్రమే వాళ్ళు ప్రయాణమైపోయారు. వెళ్ళేముందు ఆమె అంది "పిల్ల నచ్చింది. ఈ మాఘమాసంలోనే శుభకార్యం కానిస్తే బాగు" అని. కట్నం విషయంలో వాళ్ళేమీ అనదలచుకోలేదట మన ఇష్టానుసారం ఏదైనా పెట్టుకుంటే అభ్యంతరం లేదట.

హిందూస్థాన్ లీవర్ లిమిటెడ్, బొంబాయి.

DL-21TL

## ★ జీవనగంగ ★

లేదన్నట్టుగా మధుసూదనం తలతిప్పాడు. లక్ష్మమ్మగారు అదే సమాధోరణిలో "మరి పిల్లలకి బట్టలూ అవీ కుట్టించొద్దూ" అంది.

"ఎందుకు ఉన్నాయిగా. అవి చాలేదూ"

'రాధమ్మకన్నా రెండు పరికిణీలు, నాలుగు జాకెట్లు కుట్టిస్తే ఇబ్బంది లేకుండా ఉంటుంది."

"ఏమే రాధా నీబట్టలు చిరిగిపోయాయా?"

"ఎందుకు చాలవూ. కొన్ని పాతవి వున్నాయి' అంటూ తల్లివైపు తిరిగి "ఇప్పుడొద్దులే అమ్మ" అంది రాధ.

"అన్నిమాటలూ నీవే చెల్లీ. నిన్నకదూ ఎవరో కట్టుకుంటే చూసి సరదాగా ఉంది నాకూ కుట్టించవే అని అడిగావు. ఇవాళ కాదంటున్నావు."

"ఊరికే అన్నాను ఒద్దులే."

ఈ తంబిల ప్రయాణం స్థిరపడిపోయింది. మధుసూదనం మనసులో అప్పటంగా ఏదో కలత చోటుచేసుకుంది. ఒకనాడు జాగ్రత్తని ప్రయాణంలో దగ్గరపడుతున్న కొద్దీ అతనిలో ఈ ఆవేదన ఎక్కువగా విజృంభించసాగింది. భార్య పలకరిస్తే అదోమాదిరిగా సమాధానం చెబుతున్నాడు. పిల్లల్ని దగ్గరకు రానివ్వడంలేదు. ఆ సమయంలో తల్లి ముందు వాళ్ళు కూచుంటున్నారు తమ్ముణ్ణి చేరదీసున్నాడు. నిత్యం చెల్లెలికీ తమ్ముడికీ తినటానికి అదీఇదీ తెస్తున్నాడు. తల్లికి రెండు నూలుపంచెలు తెచ్చాడు. రాధమ్మకి రెండు పరికిణీగుడ్డలు తెచ్చాడు. తమ్ముడికి రెండు లాగులూ, రెండు చొక్కాలు తెచ్చాడు.

"ఇదేవిటిరా ఒద్దన్నావుగ"

"పండగకేదు లేకాని ఇది పుట్టింది తెచ్చాను. పట్టు కెళ్ళండి"

ఈ నాలుగు రోజులనూ తల్లిమీద, తమ్ముళ్ళమీద, ప్రేమాభిమానాలు ఎక్కువైపోయాయి. ఇదివరకు అప్పుడప్పుడు ఇంటి మధ్యాలోగిన కలతలు జ్ఞాపకం చేసి తెచ్చుకుంటున్నాడు. బాధపడుతున్నాడు. ఆఫీసునుంచి రాగానే తిన్నగా తల్లి దగ్గరకుపోయి కూర్చుంటున్నాడు. ఏవేవో సంగతులన్నీ చెబుతూంటాడు. పిల్లల్ని నాయనమ్మ మీద కూర్చోబెట్టుకుని వాళ్ళతో ఆడుకుంటుంటే ఏవేవో జ్ఞాపకాలతో అతని కళ్ళు చెమ్మగిలుతున్నాయి.

ఆ యింట్లో ఈ మనిషిలో ఈ మార్పు కనిపెట్టి ఆలోచించింది, అర్థం చేసుకున్నది ఒక్క సుభద్రమ్మే.

రాత్రి పక్క వేస్తూ, "హఠాత్తుగా తల్లిమీదా, పిల్లలమీదా ఇంత అభిమానం వచ్చిపడిందే" అంది సుభద్రమ్మ.

మధుసూదనం ఇంగారు కప్పుకుంటూ "లేదే. ఎప్పుడూ ఎలాగుంటున్నానో ఇప్పుడూ అలాగే వున్నాను. మార్పేముంది?" అన్నాడు.

"ఏదో భోజనం చేసేటప్పుడు తప్పించి ఇతర్రా ఆవిడతో ఇంతసేపు గడపటం నేను కాపరానికి వచ్చింతర్వాత చూడలేదు."

"చెప్పుతున్నావా!"

"మీరలా అనుకుంటున్నారు కాబోలు"

మధుసూదనం పెళ్ళయింతర్వాత భార్యాలోలుడై ఆవిడ కొంగుపట్టుకుని తిరుగుతున్నాడని తనతో మాట్లాడటమే మానేశాడని లక్ష్మమ్మగారు అనేకసార్లు సాధిస్తూ వుండేది. కోపాలు సుభద్రమ్మమీద. ఆవిడ కోపకారణాలలో ఇదొక ముఖ్యమయిన కారణం కూడాను. ఆరోజులు మళ్ళీ ఈ భార్యాభర్తల కళ్ళముందు తిరిగాయి.

మధుసూదనం కోపంతో "ఇలాంటప్పుడు ఇలా చెప్పటానికి నీ నాలుక ఎలా ఒప్పింది" అన్నాడు.

సుభద్రమ్మ చిన్నబుచ్చుకుని "ఆవిడ మీద అభిమానం మీ ఒక్కరికేనా, నాకూ ఉంది. ఏ సమయంలో ఏ మాటలు మాట్లాడాలో నాకూ తెలుసు. మీ రనుకున్నంత సహనమే నాలో లేకుండా పోతే ఈ సంసారం గాడిపొయ్యిలా భగభగ మండుతూండేది" అంది.

మధుసూదనం తగ్గిపోయాడు "అవును నేనే పొరపడ్డాను" అన్నాడు మెల్లిగా.

ఆమె అతని ముందుగా కూర్చుని "మీ మనసులో బాధ నేను అర్థం చేసుకోలేననుకున్నారా? పుట్టించినవాడు పోషించకపోతాడా. అంతా ఇక్కడే ఉందాం. అత్తగార్ని పిల్లల్ని పంపకండి. ఒద్దు" అంది.

భార్య తలనిమురుతూ "అలా కాదు. ఈ ప్రయాణం జరగవలసిందే" అన్నాడు.


"ఎందుకంత పట్టుదల?"

"ఎవరయినా ఎంతవరకు మొయ్యగలరో అంతే మొయ్యగలరు. ఎక్కువయిపోతే ఆ మొయ్యవలసిన దూరం అనంతమైతే ఆ మోసేజీవి ఏమయిపోతుంది? బరువయితే కిందపడగొట్టి కదలలేక అక్కడే బలయిపోతుంది. మనమిప్పుడు జీవచ్ఛవంలా అలా కృశించిపోవాల్సిందే. అంతమంది నమ్ముకున్నవాళ్ళ గతి అధోగతే."

"మీరు మొయ్యలేకపోతే మీ కంటె చిన్నవాడు కదా మరిది భరించగలడా?"

"అదే ఆలోచించాను. ఇక్కడ నేను. అక్కడ లక్ష్మణరావు లేమూ. వాడికి ఒత్తిడి రాకుండా నేను చూసుకుంటూ


ఎక్కువ పరిశుభ్రత, ఎక్కువ ఉజ్వలత,



మార్గో
టాయిలెట్
సబ్బు
ప్రకృతిసహజమైన వేపచేరిన సబ్బు
మార్గో-కాని శ్రేష్ఠమైన గుణాలు కలది


తయారుదారు:
ది కలకత్తా కెమికల్ కం. లి.
కలకత్తా 29.

దక్షిణఇండియా ఆఫీసు
F/149, బ్రాడ్వే మద్రాసు-1.


CMC 13 TEL

RATNAMS 'N'-OIL.

అంగవరములు బలహీనత చెంది, చిన్నదనమునుండి తిరిగి యథాప్రకారం అయిపూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి కలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.
డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904)
మలక్ పేటబిల్డింగ్స్, అజంపూరామార్కెట్ వద్ద, హైదరాబాద్ (దక్కన్) A.P.




నారసింహ లేహ్యము
బంగారుతో చేరినది మేహము, నిస్త్రాణ, నిస్సత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధి కల్గించును. 40 రో డబ్బీ రు. 8-8-0 పోస్టేజి రు. 1-1-0
సి.ఏ. అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం,
పెరిడేపి (PO) నెల్లూరుజిల్లా




Sole Agents for Circars and Rayalaseema
M/S ఆక్మీ ట్రేడ్ ఏజన్సీస్
పో. బా. నెం. 116—విజయవాడ-1.
NVKR's






రెమి పౌడరువాడుక ... ప్రతి సంవత్సరం పెరిగిపోతోంది ... —41.72 [illegible]
[illegible]


# జీవనగంగ

వుంటాం. పైగా ఎటూ పాలంపిగాన నచ్చే డబ్బులో బాలాజీరావు అక్కడికే వస్తాడు. తాను. అతను ప్యాంటులో వేసి ఇంకా కొంత తీసి ఖర్చులకు ఇమ్మంటాడు. ఇక్కడికీ అక్కడికీ తేడా వుంది. ఇక్కడైతే కనిపించినవాళ్ళల్లా అనాథులై పెట్టటానికి వీలుండదు గా."

"మరి రాఘవమ్మ పెళ్ళి?"

"అది ఆలోచించే ఈ ప్రయాణం చేస్తున్నాను. ఇక్కడ సంవత్సరం పైగా తిరిగి వినపడ ఖర్చు తగ్గించుకుని ఉన్న అప్పులన్నీ వదులుకుని కొంత డబ్బు కూడబెట్టి అప్పుడు ఎక్కడయినా ఓ రెండు వేలు అప్పు చేసి కొంత పొలం అమ్మి రాఘవమ్మ పెళ్ళి చేద్దామనుకుంటున్నా. ముందు నేను తిరిగినపుడు అప్పులు తీర్చాలి."

"అయితే పెద్ద ఆలోచనమీదే వున్నారన్నమాట" అంది సుభద్రమ్మ.

మధుసూదనం నవ్వాడు.

"ఈ సంగతి పురాణం అత్తగారికి తెలియకుండా పోవటం!"

"అవును. తెలియకూడదు పాపం."

"పెద్దవాళ్ళతో ఇలా అబద్ధాలు ఆడటం తప్పు కాదూ?"

"ఇది నిజమే బాగుంది. అబద్ధమైతే ఆడక తప్పుతుందా. నిజం తెలిస్తే ఆవిడ ఇంట్లోంచి ఒక్క అడుగయినా కదలనివ్వదు. ఏం?"

"అంటే కనీ బెంగపెట్టినా వెళ్తారా?"

[illegible] మధుసూదనం మాట్లాడలేదు. అతని [illegible] అని [illegible] "అవును. తప్పదు" అన్నాడు తల వంచుకుని.

"ఇక తప్పనప్పుడు బాధపెట్టడం దేనికి కాదు."

"కాని అది పహాపం."

"అయినా అది అవసరమైపోతుంది"

అతిరాత్రి [illegible] బాధ [illegible] ఆలోచిస్తూ [illegible] పోయారు. ఎవరికి వారు విజయమయిన విద్యార్థి [illegible] విద్యార్థి [illegible] తోంది. కాని ఆ జీవితం ఎక్కువకాలం నిలవలేదు. దౌర్భాగ్యం మాదిరి అవుతోంది. జీవితం అనేకత [illegible] పోయింది. పొంగి పొతులకు [illegible] అవుతుంది.

## 10

బండి, వంగుతూ, [illegible] వేగంగా పోతోంది. [illegible] మధుసూదనం [illegible] 'బండి వేళయిపోతోంది' అంటూ [illegible] చూస్తున్నాను. రాఘవమ్మ, [illegible] వచ్చి [illegible] తిరిగి [illegible]

తాన్ని ఆస్వాదిస్తున్నారు. లక్ష్మమ్మగారు కొడుకుతో అప్పగింతలు పెడుతూంది. తను లేకపోతే చిన్నపిల్లలు, ఈ పెద్దకొడుక్కూ అన్నీ సౌకర్యంగా అనుగుతూ ఉంటాయో ఉండవో అని వాపోతోంది. కోడలికి పనిలో చురుకు లేదని తొందరపెడితే గాని ఆఫీసువేళకి అన్నం కూడా వండలేదని ఆరోపించింది.

"ఒదినకి అన్నీ తెలుసులేవే నీదంతా చాదస్తం" అంది రాధమ్మ.

"పెద్దదిక్కు నేనుంటే అన్నీ సవ్యంగా జరిగిపోతున్నాయి. దాని కేవిటి తెలుసో నాకు తెలియదూ. ఒక మంచి పిండివంట దానికి చాతనవునూ? అది అసలు వంట చేస్తే నోట్లో పెట్టుకోగలమూ?"

ఈ ధోరణి ఇద్దరు అన్నాచెల్లెళ్ళకీ చిరాగ్గానే వుంది. రాధమ్మ అన్నయ్య ముఖంలోకి చూసింది. మధుసూదనం ముఖంలో వ్యక్తమవుతున్న భావాలు కనిపెట్టి తల్లిని వారిస్తూ "పరవాలేదు. ఒదినకి అన్నీ తెలుసు. చక్కగా చేసిపెడుతుంది" అంది.

లక్ష్మమ్మగారు కొడుకువైపు తిరిగి 'ఏనుగు దల ఒస్తే దానికి ఒళ్ళు తెలియదు. ఆ పిల్లల్ని బట్టుకొని చాంబా[illegible]తుంది. కాస్త పిల్లల్ని చూసుకుంటూండు." క్షణం ఆగి

"అయినా పదింటికి బయటికి పోతే సాయంత్రం పొద్దుపోయింతర్వాత ఇంటికి వస్తావు నువ్వేం చూస్తావు? ఏమో! నా మనసు ఇక్కడే ఉంటుంది." అంటూ వాపోయింది.

మధుసూదనం ఉండబట్టలేక "నువ్వెక్కడున్నా చోట కూడా ఇలాగే ఆమెను గురించి తేలిగ్గా మాట్లాడతావనుకుంటాను. నువ్వు అనుకొన్నంత దుర్మార్గురాలు ఆమె కాదు. ఎందుకొచ్చిన కంఠశోష చెప్పు. నీ గురించి ఎన్నడయినా ఎవరితోనైనా ఈ ధోరణిలో చెప్పిందా? ఒక కుటుంబంలో వాళ్ళం ఒకళ్ళమీద మరొకళ్ళు ఇంత హీనంగా మాట్లాడుకోవటం ఏం మర్యాదగా వుంటుంది. డబ్బు లేకపోయినా పరువూ మర్యాదా మనకి ఉంది అనుకుంటున్నాం. అదికూడా లేదని అనిపిస్తావా? ఇలాంటి ప్రచారంవల్ల నీ గురించి మంచిగా అంతా చెప్పుకోవచ్చు. కాని కుటుంబ మర్యాద ఏమవుతుందో ఆలోచించు ఇకనైనా బాగుందా?" అన్నాడు.

లక్ష్మమ్మగారి ముఖం ఎర్రబడి పోయింది. రాధమ్మ ఆందోళనపూరిత హృదయంతో తలవంచుకుని వింటోంది. ఈ సమాధానం వస్తుందని ఆమె అనుకుంటూనే ఉంది. తల్లిని వారించటానికి ఆమె చేసిన ప్రయత్నాలన్నీ పనికిరాకుండా పోయాయి. ఇప్పుడింత [illegible]వంగా మాట్లాడటం తల్లి వంతు, ఆమె ఓ చిన్న అభాను లేవదీయకుండా వుండదు. చివరికి ఈ వీడ్కోలు సందర్భంలో కూడా ఎడముఖాలు పెడముఖాలుతోనే ఉండాలా గట్టిగా తల్లి బుజం నొక్కుతూ, "ఏమిటిది! ఇది బజారా ఇల్లా! నువ్వు పెద్దదానివి ఇలా ఒకళ్ళని ఒకళ్ళు రెచ్చగొట్టుకుంటూ ఎంతసేపు వాగులాడుకుంటారు. ఛా! ఒకుల సంసారం అయిపోయింది" అంది.

లక్ష్మమ్మగారు అప్పటికే ముఖమంతా చెరువు చేసుకుని "నేను పాపిష్టిదాన్నే తల్లీ. ఎవరెల్లాపోతే నాకేం అని అప్పటికప్పుడు అనుకుంటూనే ఉంటాను. పూరుకోలేక కడుపుతీపికొద్దీ ఏదో చెప్పబోతాను. చెప్పు దెబ్బలు తింటూంటాను. ఇక బుద్ధివచ్చింది లేవే తల్లీ, నోరు మూసుకుంటాను. ఆయన ఏనాడు పోయారో ఆనాడే నేనూ చచ్చిపోయాను. ఇక నన్నెవరూ లక్ష్య పెట్టరు" అంటూ మాటిమాటికీ ముఖం వత్తుకోసాగింది.

ఆవిడ కన్నీరు పెట్టుకుంటే మధుసూదనం చలించిపోయాడు. 'తొందరపడ్డానా' అనుకున్నాడు. బాధపడ్డాడు. సహనత్వంతో ఆమె అన్న మాటలకి తన మాటలేవీ తీసిపోవు, అయితే ఆమెది ద్వేషం. తనది సమాధానం. అయినా ఊరుకుంటే పొయ్యేది. విడిపోతూ కూడా అసంతృప్తిగానే జరగాలా? కొన్ని సందర్భాలు మన చెప్పుచేతల్లో వుండవు. అవి అలా జరిగిపోతాయి. తీరా అయింతర్వాత ఎన్నో విషయాలు జ్ఞాపకానికి వస్తాయి. సర్దుకుపోతే పోయేదిగా అనిపిస్తుంది. ఈపాటి సమాధానం తను చెప్పగలిగాడు. ఎన్నడయినా అత్తగారియందు నిలబడి ఆవిడ అన్న మాటలకి సుభద్రమ్మ నోరు విప్పిందా! ఈమె నిలా అబద్ధాలు చెప్పి ప్రయాణం చేయిస్తుంటే ఆమె ఎంత బాధపడింది! అలాంటి మనిషిని పట్టుకుని ఏమిటి ధోరణి"

"అయ్యా! స్టేషనుకి బండివచ్చినట్టుందండి దిగండి బాబూ" అన్న బండివాడి హెచ్చరికతో మధుసూదనం స్వప్రపంచంలోకి వచ్చాడు.

టికెట్లు తీసుకుని ప్లాట్‌ఫారం మీదికి వెళ్ళేసరికి బండివచ్చి సిద్ధంగా వుంది. ప్రయాణీకులంతా బండిలో సర్దుకుని కూచుని వున్నారు. బండి ఆ చివరనుంచి ఈ చివరి వరకూ ఒకసారి తిరిగి ఖాళీగా ఉన్న ఆడవాళ్ళపెట్టెలో కూచోబెట్టి, సామాను జాగ్రత్తగా సర్ది బండిదిగి కిటికీ దగ్గర నిలబడ్డాడు. రాధమ్మ తప్పించి లక్ష్మమ్మగారు ముభావంగానే ఉండిపోయారు. పిల్లలు, రాధ కొన్నపత్రికలలో బొమ్మలు తిరగవేస్తున్నారు.

"పెందరాళే ఇంటికి వస్తూండు అన్నయ్యా ఒదిన ఒక్కతీ ఉంటుంది పాపం" అంది రాధ.

"అలాగే. చేరగానే ఉత్తరం రాస్తావు కదూ. తమ్ముడిని జాగ్రత్తగా చదివించాలి. నువ్వుకూడా కాలం వృథా చెయ్యకుండా ఏదో ఒకటి నేర్చుకో."

రాధ ముందుకు వంగి మెల్లగా "అమ్మని పలకరించు అన్నయ్యా. లేకపోతే దారి పొడుగూతా బాధపడుతుంది. అమ్మ సంగతి మనకు తెలియదూ? అక్కడ ఒదినగురించి ఏమీ అనకుండా నేను చూస్తుంటాను, అమ్మని పలకరించు." అంది.

"పలకరించక నాకేమయినా విరోధమా. నేను అనవసరంగా తొందరపడను కాని ఇవాళ ఆపుకోలేకపోయాను"

"ఏదో ఆవిడ ధోరణే అంత మనమే సర్దుకోవాలి"

"సర్దుకుంటూనే ఉన్నాను. కాని దానికీ ఓ హద్దు అంటూ వుంటుందిగా."

కాలం గడిచిపోతోంది. పచ్చ జెండా మనుష్యుల తలలమీంచి ఎగురుతోంది. ఇంజను కూత వేసింది. అంతవరకూ తల వంచుకుని కూర్చున్న తల్లీ కొడుకు ఇద్దరూ ఒకరి ముఖంలోకి ఒకరు చూసుకున్నారు. కాని ఎవరూ ఎవర్నీ చూడలేక పోయారు. కన్నీటి పొరలు అడ్డువచ్చాయి.

బండి కదిలింది!

మధుసూదనం 'ఉంటాను' అన్నాడు మెల్లిగా. అతనన్న మాటలు చక్రాల రొదలో కలిసిపోయాయి. బండి కంటికి కనిపించేవరకూ అలా నిలబడి చూస్తూవుండి పోయాడు. మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ స్టేషను ఇవతలకి వచ్చి జన ప్రవాహంలో కలిసిపోయాడు. ★

(ఇంకావుంది)

**భావహింస**

మాస్టరు: రామూ నిన్న చెప్పిన పద్యం చెప్పరా?

రాము: (బిక్క మొగంతో), రాలేదండి.


మాస్టరు: ఆఁ రాలేదూ! (తన్నుతుంటారు.)

గోపీ: (చటుక్కున లేచి నుంచుని) మాస్టరుగారూ జీవహింస చెయ్యవద్దన్నారు గదండి.

మాస్టరు: దానికీ దీనికి సంబంధం ఏమిటిరా?

గోపీ: మొన్న మీరు మమ్మల్ని "మీరు మనుషులు కాదురా, దున్నపోతులు" అని అన్నారు గాదండీ.

మాస్టరు: హారిభడవా!




పని ఉండి బెజవాడ వెళ్ళాను! ఉద్యోగ రీత్యా ఈ మధ్య వదిలి వెళ్ళవలసి వచ్చింది గాని—అసలు పుట్టింది, పెరిగింది కూడా ఇక్కడనే అవటంవలన ఆ ఊరులో ఎనలేని ఆత్మీయత కనబడుతుంది నాకు.

తిరిగి తిరిగి బాగా ఎరిగిన వీధుల వెంట చకచక నడిచి వెడుతున్నాను. ఎరుగున్నవారి పలకరింపులతో, పరిచయస్తుల చిరునవ్వులతో సాగిపోతున్న నాకు హఠాత్తుగా చలపతి కనపడ్డాడు!

ప్రపంచంలో ప్రతి మానవుడికీ ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. ఏదో ఒకవిషయంలో. నాకు తెలిసినంతవరకు మా చలపతిలో ప్రత్యేకత! ఏమీ లేకపోవటమే ఓ ప్రత్యేకత!

“ఏరోయ్, ఎప్పుడు రావటం? బొత్తిగా నలుసయిపోయావు!” అంటూ భుజం మీద చేతులు వేశాడు.

కాలేజీలో చదువుకునే రోజుల్లో మా మిత్ర బృందమంతా వీడన్న ప్రతి మాటనీ వ్యాఖ్యానించేవాళ్ళం! ఆ అలవాటుకొద్దీ -

“వస్తున్నది చేతిలో సంచీతో -నుంచున్నది బస్సుస్టాండు ప్రాంతం! నువ్వడిగిన ప్రశ్న అవసరమనే అనుకుంటున్నావా?” అనడిగాను నవ్వుతూ.

“ఇంకా నీపాత ధోరణి పోలేదే!...కాఫీ పోయిస్తాను పద” అంటూ హోటలుకి దారి తీశాడు.

కాఫీ కప్పుల మధ్య మూడేళ్ల చరిత్ర సింహావలోకనం జరిపాం!

మనకి కావలసిన వాళ్ళకి ఒక ముఖ్య విషయం చెప్పాలనుకుని, దాన్ని ఎలా చెప్పాలో తెలియక తికమక పడటం - అది మరీ ఆనంద హేతువయితే కొద్దిగా చిరునవ్వు ఆపుకుంటుండటం-ఎవరికయినా సహజం!

ఇక ఉండ బట్టలేక అడిగాను-

‘అసలు విషయాలు ఏమయినా ఉన్నాయేమిట్రా?-పెళ్ళి విషయం ఏమయినా కదిలిందా?” అని.

అయిదడుగుల పైచిలుకు మనిషి సిగ్గుతో ముడుచుకు పోయాడు! కాసేపాగి -

“ఈ దెబ్బతో మీరు నన్ను ‘సుబ్బారాయుడు’ అని అనలేరు” అన్నాడు.

నాకు నవ్వొచ్చింది.

మావాళ్ళంతా వీడిని ఆ పేరుతో పిలిచే వారు!

“అసలు కథేమిట్రా?”

సిగ్గుపడుతూ, మాటలు మధ్య మధ్య మింగుతూ చెప్పుకొచ్చాడు. దాని సారాంశం -

వీడు పని చేస్తున్న ఆఫీసులో సావిత్రి అనే ఆవిడ పనిచేస్తోందట. కారణం ఏమైనా కానీయండి - చేరిన రోజునుంచి మా వాడి

మీద స్నేహభావంతో ఉండి కలిసి మెలిసి ఉండేవారట! ఆ స్నేహం క్రమేణా మారి ప్రేమగా పరిణామం చెంది - ఇప్పుడు ఆ అమ్మాయినే మా వాడు పెళ్ళిచేసుకోబోతున్నాడుట!

'మరోసారి 'మాలా సిన్హా'కి నకలనుకో" అన్నాడు [illegible]గా!

ఇండియా పంపిన రాకెట్ సూర్యుడిలోకి దూసుకుపోయింది - అన్నంత ఆశ్చర్యం కలిగింది నాకు.

వీడిలో ఏమి చూసి ఆ అమ్మాయి ప్రేమించింది? అసలు ఆవిడ ఎటువంటిది? వగైరా ప్రశ్నలు నాతలలో ముసిరాయి.

"ఆవిడకి వాళ్ళ వాళ్ళు లేరా?" అడిగాను.

"ఉన్నారుట గాని వాళ్ళ పద్ధతులు నచ్చక సంబంధం తెంచేసుకుందిట. 'ఇక పోతే - అని కానీ పోగి' మా వాళ్ళు అవునన్నా, కాదన్నా నేను లెక్క చేయబోవటం లేదు!" అన్నాడు ధీమాగా.

చరిత్రలో చాలా యుద్ధాలు ఆడదాని వల్ల జరిగాయి! గొప్ప కళాఖండాలు ఆడదానికోసం వెలిశాయి! - ఆడది త్యాగాలు చేయగలదు చేయించనూగలదు!

ఇదివరలో ఈమాటలు ఎవరైనా అంటే - "పని లేకపోతే సరి" అనుకునేవాడిని.

కాని ఈనాడు సరికొత్త ఉదాహరణ మా చలపతి.

"పెళ్ళికూడా రెండురోజుల్లో తెలియకుండా జరిగిపోతుంది. మన వాళ్ళు ముఖ్యులు మట్టుకు వస్తారని చెప్పాను. సౌఖ్యమయితే అంతవరకు ఎవరినీ పిలవద్దని చెప్పింది! ఆవిడది మీ ఊరిదగ్గరే - మనవాళ్ళే..."

"పేరేమన్నావు?"

"సావిత్రి - ఎమ్. ఏ."

మొదట్లో పొరలమధ్య ఎక్కడనో ఈ పేరు విన్నట్లయింది. కాని ఎంతసేపు ఆలోచించినా లాభం లేకపోయింది!

వాడిదగ్గర శెలవుతీసుకుని రాత్రికి ఇంటికి బయలుదేరాను.

ధర్మరాజు కుంతీదేవిని - తద్వారా స్త్రీ జాతిని — శపించాడుట. "మీనోట్లో నువ్వుగింజ నానదని." ముఖ్యమయిన విషయాలు ప్రచారం చేయడానికి మగవాళ్ళుకూడా శక్తివంచనలేకుండా కృషి చేస్తారు గాని - విషయానికి మెరుగు పెట్టి పత్రికల సాయంలో? అసలు వారికే అగ్రతాంబూలం!

కాళ్ళు కడుక్కొంటుండగా నీళ్ళిచ్చి చేతిలో తుండు అందిస్తూ అంగుడుని—

"ఏం సంగతి విన్నారా?" అనడిగింది మా వసంత.

"నువ్వు చెప్పేదేమిటో చెప్పేస్. నేనూ అంతకన్నా ముఖ్యమయినది చెప్తాను" అన్నాను నవ్వుతూ.

చలపతి మా ఇంటిల్లిపాదికీ తెలుసు.

"మావూరి లింగమూర్తిగారి కోడలు లేదూ - ఆ అమ్మాయి మళ్ళీ పెళ్ళి చేసుకోబోతోందిట" అంది.

"ఇంతేనా - మా చలపతి ప్రేమవివాహం చేసుకోబోతున్నాడు" అన్నాను.

ఈ దెబ్బతో మగమాటలేకుండా ఆశ్చర్యపడిపోతుందనుకున్న వసంత ఒక్కక్షణం ఆలోచించి—

"దంపతి ఉంటున్నది బెజవాడలో కదూ?" అనడిగింది.

"అవును" అన్నాను.

"ఇంకా మీకు అర్థం కాలేదూ?" అని అడిగి ఫక్కున నవ్వేసింది - ఇంకా ఎప్పటికీ కాదన్నట్టుగా!

"ఏమిటి అదేమిటి?"

"మీ చలపతి చేసుకునేది మా సావిత్రినే అయివుంటుంది!' అంది ఒకటీ ఒకటీ రెండు అన్నంత సింపుల్ గా!

ఆడవాళ్ళు ఉద్యోగాలు చేస్తుంటే వాళ్ళు 'ఫెయిర్ సెక్స్' కాబట్టి ఇస్తున్నారని - మగాళ్ళకు బాగా వస్తే వాళ్ళని సంతోష పెట్టేందుకు వేశారని - అనుకుని సమాధానపడే ప్రయోజకులు ఇంకా ఉండటం ఆశ్చర్యకరం!

సినిమాలో హీరోకి మొదట ఒక దెబ్బతో మతిపోయి మళ్ళీ క్లోజ్ షాట్ కి కొంచెం ముందుగా మరోక షాక్ తో తెలివొస్తుంది!

వాడు చెప్పినప్పటినుంచి జ్ఞాపకం రాని విషయం మా వసంత ఇట్టే చెప్పేసింది!

"మీ సావిత్రి బి. ఎ. ఆనర్సు పాసయింది కదూ?"

"అవును. పైగా...ఆఫీసులో పని చేస్తోంది."

సంశయం పూర్తిగా నివృత్తి అయిపోయి ఆలోచనలోకి జారిపోయింది మనస్సు—

మేనరికాలు అనుశ్రుతంగా పాటిస్తున్న కుటుంబాల్లో - అవి అలాగే పాటించబడాలన్న పట్టుదల పెళ్ళి చేసుకోబోతున్న వారి ఇష్టాయిష్టాల్ని చెవిపెట్టనివారు!

స్కూల్ ఫైనల్ చదివే రోజుల్లోనే సావిత్రికి తన మేనల్లుడితో వివాహం స్థిరపరిచారు సుబ్బారావుగారు.

"నాకు ఇప్పుడు పెండ్లి వద్దు చదువుకుంటాను" అని ఎంతగా గోలపెట్టి ఏడ్చినా ఆ అమ్మాయిమాట వినిపించుకున్నవారు లేకపోయారు!

అప్పటికి రమణమూర్తి - అంటే సావిత్రికి కాబోయేభర్తకూడా అక్లాసే చదువుతున్నాడు - కాకపోతే అ మూడవసారి!

"ఎక్కడయినా బావ కాని..." అన్నట్టు కట్నం దగ్గర మట్టుకు నిక్కచ్చిగానే బేరాలు సాగాయి. డబ్బు బాగా ఉన్నవాళ్ళు. రెండు మూడు లక్షల ఆస్తి ఉండీ అంతటినీ భరించేందుకు ఒక్కడే కులదీపకుడు!

"పదివేలు కట్నం ఇస్తే గాని — అదయినా అన్నగారి కాబట్టి — అది నా ఇంటికోడలు అయ్యేందుకు వీలు లేదు" అంది కాంతమ్మగారు — సావిత్రికి సయానా మేనత్త!

అన్నిటికీ ఒప్పుకున్నారు సుబ్బారావుగారు!

"ఆ డబ్బు నేను చదువుకుంటాను ఖర్చు చేయి నాన్నా — నన్ను అన్నయ్యతో పాటు చదివించు" అంది సావిత్రి.

మేనరికం మోజులో ఆమాటలు చెవిని పెట్టలేదు ఆయన.

ధనం పెంచిన పామేకదా అని చేరదీస్తే కన్నునని కాటేసుకనూవదు.

డబ్బుకలిగించే అహంకారం బంధుత్వాన్ని చివురెక్కనీయదు.

మనస్సుల ముందు అడ్డుని పెరిగింది కదా - ఈనాడు నా పరిస్థితి కొంచెం చితికితే మట్టుకు నన్ను కాదంటుందా అన్న ధైర్యంతోనే శక్తిలేకపోయినా పదివేలకి ఒప్పుకున్నారు సుబ్బారావుగారు.

మూడుముళ్ళు పడినా పత్యంలో పదివేలు కనబడకపోవటంతో చిందులు తొక్కింది కాంతమ్మగారు.

"చేతికందటం ఆలస్యం అయిందమ్మాయ్, ప్రస్తుతానికి ఇదుంచు" అంటూ రెండు వేలు చేతిలో పెట్టబోయిన అన్నగారిని విదిలించి పారేసింది.

మూడుముళ్ళు పడకముందే మొహమాటం విడచి డబ్బు అక్కర్లోతే అని బాధ పడింది కాంతమ్మగారు.

బ్రతిమాలినా లాభం లేకపోవటంతో మాటామాటా పెరిగి నవ్వెంతంటే నువ్వెంతనుకున్నారు. నీముఖం చూడకూడదంటే నీ పేరుకూడా వినకూడదనుకున్నారు.

"పదివేలు పట్టుకొచ్చినవాడే నీకూతురు నా గుమ్మం ఎక్కుతుంది" అని కొడుకును తీసుకుని వెళ్ళిపోయారు దంపతులు.

---

మాష్టరు : నిన్న చెప్పిన పద్యాలు చెప్పరా గోపీ. (గోపి ఒకపద్యం చెప్పి పూరుకుంటాడు)


మాష్టరు : మిగతా రెండు పద్యాలు చెప్పరా.

గోపీ : అన్నం అంతా చూడక్కర్లే, ఓ మెతుకు చూస్తే చాలన్నారుగదండీ!

దేవులపల్లి శాస్త్రి.

---


ఇప్పుడు విరివిగా
లభ్యమగుచున్నవి




# రావల్‌గావ్
వారి లాకో బాన్ బాన్

pratibha-60/2 Telugu

మీకు ప్రియమైన రావల్‌గావ్
వారి లాకో బాన్ బాన్ యిప్పు
డు సమృద్ధిగా లభించుచున్నవి.
రావల్‌గావ్ వారి లాకో బాన్
బాన్ దీనికి యిదే సాటి. మీరు
రావల్‌గావ్ వారివే కొనండి.






అమ్మకపు ఏజంట్లు:
మెసర్సు మోతీలాల్ గిర్‌ధరిలాల్ అఫుర్‌కర్
మాలెగావ్, నాసిక్ జిల్లా.

మద్రాసు, కేరళ రాష్ట్రములకు సబ్ ఏజెంట్లు: మెసర్సు: నిమిచంద్ పరాస్‌మల్ & కంపెని, 128-ఏ, నైనప్పనాయక్ వీధి, మద్రాసు-3; (2) ఆంధ్రప్రదేశ్ సబ్ ఏజెంట్లు: మెసర్సు వి. మిలింద్ & కంపెని, 15-8-350 బేగం బజారు, హైదరాబాద్.





## పూర్తి మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్ని, మీ సరియైన దర్శనమునుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధినిక్షేపములు, లాటరీ, ఆకస్మాద్ద్రవ్యలాభము పొందుటకు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన ఫోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయుండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.


# మగువ మనసు

అనుకొని ఈ సంఘం నిర్ణయం చేసేయి పోయారు సుబ్బారావుగారు.

ఎన్ని రాయబారాలు జరిపించినా ఫలితం శూన్యమయింది. బతిమాలి భంగపడ్డారు.

రమణమూర్తి మెతకమనిషి. ఏది నాటకరు చేస్తేగాని తనుస్వయంగా చేయగల చొరవ అతనికి లేదు—మందబుద్ధి.

అమ్మ చెప్పినమాట కాదనగల వ్యక్తిత్వం అతనికి లేదు.

ఉన్న కాస్త పొలం అమ్మి కూతురు కాపురం నిలబెడదామనుకున్న సుబ్బారావు గారిని సావిత్రే వారించింది.

"నేనుకూడా నీ కొడుకుననుకో నాన్నా! వాళ్ళకివ్వదలుచుకున్న పదివేలూ నా చదువుకి పెట్టి అన్నయ్యతో పాటు చదివించు. డబ్బుని అంతగా ప్రేమించేవారింటికివెళ్ళి మట్టుకు నేను బావుకునేదేమిటి? వాళ్ళు కావాలను కున్నది పదివేలు — కాని నేను కాదు!" అంది.

అన్నగారుకూడా ఆ అమ్మాయికి అండగా నిలిచాడు.

ఫలితంగా కాలేజీలో చేరింది సావిత్రి. రమణమూర్తి మట్టుకు ఇంకా ఆ గండం గడవలేదు!

'నిక్షేపంలా ఆ పిల్లుంది—మా వాడికేం తక్కువ—'ఊళ్ళేలాలా?" అన్న వాళ్ళ అమ్మమాట అతనికి వేదాక్షరం.

ఆ రెండు కుటుంబాలూ రాను రాను ఇంకా ఎడమయిపోయాయి.

సావిత్రి మట్టుకు తన లక్ష్యంకేసి సాగి పోతున్నా, కర్తవ్యం మాత్రం విస్మరించ లేదు. ఉత్తరాలద్వారా భర్తతో సంబంధం ఉంచుకుంటూ అతన్ని చదువుకునేందుకు ప్రోత్సహిస్తూ ఉండేది!

ఇంటరులో ఫస్టుక్లాసులో పాసయి ఆనర్సుకి వెళ్ళిపోయింది.

చెడిన సంబంధాలు బాగుపడకుండా చూసేందుకు, విడిపడిన కుటుంబాల మధ్య అగ్నిహోత్రం చల్లారకుండా—ప్రయత్నించేవాళ్ళు మన సంఘంలో కొల్లలు. పల్లెటూరి విషయం సరేసరి!

సావిత్రిమీద అపవాదులు కల్పించడవ లేకుండా లేవదీశారు.

కాని, వేటికీ చెదరని ఆ అమ్మాయి ధైర్యానికి అప్పట్లో జోహారులర్పించాను నేను.

సావిత్రి ఆనర్సు చదివే రోజుల్లోనే ఇక్కడ రమణమూర్తికి మళ్ళీ వివాహం చేద్దామని వాళ్ళవాళ్ళు తీవ్రంగా ప్రయత్నించారు.

కాని అతనుమట్టుకు అంతకన్న గట్టిగా ఆ ప్రయత్నాలని వ్యతిరేకించాడు!

అతనికి అంత ధైర్యం కలగటం శుభోదయానికి నాంది అని ఆనందపడ్డాను. హితైషుడు బహుశ అంతరాంతరాలలో—అతనికి కూడా తెలియకుండా—సావిత్రి మీద ప్రేమ ఉంటుందనుకుంటా!

అంతే—తరువాత సావిత్రి ఆనర్సు పాసు కావటం, ఉద్యోగంలో చేరటం జరిగాయి.

నేనూ సంసారంలో పడటంతో అంతటితో వీళ్ళ కథ మర్చిపోవటం జరిగింది ఆనాటికీ, ఈనాటికీ—ఎప్పుడైనా మళ్ళీ ఆ అమ్మాయి పేరు వినబడటం!

జీవితం ఆరంభంలోనే దెబ్బతిని, దాన్ని ఎదిరించి ఉన్నంతలో భవిష్యత్తుని బాగుచేసుకునేందుకు ప్రయత్నిస్తున్న ఆ అమ్మాయి ప్రయత్నం కొనసాగనివ్వటమా—లేక మిత్రుడిగా నా కర్తవ్యం నెరవేర్చేందుకు నాకు తెలిసిన సంగతులు మా దళపతికి చెప్పటమా—అన్న మీమాంసలో పడిపోయాను.

వసంతని అడుగుదామనుకున్నాను కాని అది చెప్పలేనో ఫలితం ఊహించుకోవటం కూడా అవసరం లేదు.

రోజులు వారాలుగా మారి నెలలో అదృశ్యమయ్యాయి.

దళపతి దగ్గరనుంచి శుభలేఖ కోసం ఎదురుచూస్తుంటే ఒకరోజు ఈ ఉత్తరం వచ్చింది!

అనివార్యకారణాలవలన పెళ్ళి ఆగిపోయింది: సావిత్రి ఉద్యోగానికి రాజీనామా ఇచ్చేసి ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయింది. ఎక్కడికి వెళ్ళిందో తెలియటంలేదు! వివరాలు స్వయంగా తెలియచేస్తాను!

'పెళ్ళి'—అన్నమాట ఎంత ఆశ్చర్యం కలిగించిందో ఇది అంతే అయింది.

తరువాత నాకు కుతూహలం కలిగి మా బావమరిది వస్తే విషయం అడిగాను—

సావిత్రి రెండో పెళ్ళి విషయం రమణమూర్తిని లక్ష్యంగాలు చేసినంద చివరికి ఒకరోజున ఒక శుభలేఖ అతనికి స్వయంగా పంపుతూ—

"ఈ క్షణం వరకూ నేను మీ భార్యనే! గతంలో నేను చేసినదాంట్లో అవమానపడి తలవంచుకోవలసిన పని ఒక్కటీ లేదు. ఈ పెండ్లికి నేను మనస్ఫూర్తిగా సిద్ధపడలేదు. మీరు నా పరిస్థితిని, నన్ను—సహృదయంతో అర్థం చేసుకోండి. మీకూ సుఖంలేదు—నాకూ మనశ్శాంతి లేదు.

"నా మీద దయవుంచి ఈ క్షణంలోనయినా రండి. ఎక్కడ—ఎన్నాళ్ళు ఎలా ఉంచమంటే అలా ఉంటాను. ఈ పాడు ప్రపంచానికి దూరంగా పోయి బ్రతుకుదాం" అని రాసిందట.

అది అందిన మర్నాడు ఎవరికీ చెప్పకుండా ఇంట్లోంచి వెళ్ళిపోయాడట రమణమూర్తి!

ఎందుకు.

భార్యమీద మమత వదలలేక, అమ్మమాట కాదనగల తెగింపు లేక—ఏమి చెయ్యాలో, ఎటు నిర్ణయించాలో, ఎవరిమాట వినాలో తెలియని అయోమయ స్థితిలో ఉన్న భర్తని ఒక్క దెబ్బతో తనవైపు తీసుకుంది!

వెనకటికి [illegible] తీసుకువెళ్ళేందుకు స్వయంవరం చాటింపించింది.

ఈ సావిత్రి ఒక పెళ్ళిని ఆయుధపరిచి ఆ శుభలేఖతో భర్తలోని మగతనాన్ని మేల్కొలిపి తనవాడిని చేసుకుంది!


ఆ అమ్మాయి తెలివితేటలకి, కార్యదీక్షకి నిర్భ్రాంతుడినయిపోయాను! ఆమె విజయానికి ఆనందం కలిగింది.

కాని అనుకోని ఆయుధంగా మా దళపతిని వాడుకోవటం నాకు కష్టం కలిగించింది. ★

PAACO పాకో స్లో-స్పీడ్, కోలు స్టార్టింగ్, క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* బాష్ ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు



మద్రాసు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజంట్లు.

Grams: "LAMP" K. S. SHIVJI & CO., (Estd. 1903)

Phone: 3617 పోస్టు బాక్సు నెం. 5, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1

రీటా మీ కేశ సంబంధమైన సమస్యలను తొలగించును!

కేశములకు ఆకర్షణ చేకూర్చి నల్లగానూ, ఒత్తుగానూ పెంచును.



మనోహరమైన, నల్లని, నిడుపాటి కేశ సంపదగల శిరముకంటె అందమైనది వేరొకటి లేదు. దీనికి రీటాపై ఆధారపడండి....ఇంతేగాక ఇది బట్టతల, చుండ్రు, నెరయుట రానీయదు.

రీటాను కొబ్బరినూనె లేక మంచి నూనెలోగాని కలిపి, బాగుగా ప్రతిదినం రాయండి.

ప్రతిచోటా దొరకును





రీటా అందమైన కేశములను పెంచును.

విటో కంపెనీ, మద్రాసు.

R.I-T6

# దైవ నిర్ణయం



"ప్రియమైన శారదా,

చాలా కాలంనుండి మీతో యీ సంగతి చెప్పదామనుకొంటున్నాను. కాని మీతో ముఖాముఖీని యీ సంగతిని చెప్పే ధైర్యం చాలక యీ ఉత్తరం ద్వారా తెలియచేస్తున్నాను.

మొదటిసారిగా మిమ్మల్ని చూసినప్పుడే, మీరంటే అనేక విధమైన అభిమానం, ఎవరో ఆత్మీయురాలిని చూస్తున్నట్టు 'ఫీ'లయ్యాను. ఆ విధంగా అనుకోవటానికి కారణం ఎంత ఆలోచించినా తెలియలేదు. ఒకవేళ పూర్వ జన్మలో మనము ఆత్మీయులమేమో అన్న అనుమానం కూడా అప్పుడప్పుడు కలక్కపోలేదు. ఒక్క రోజున మిమ్మల్ని చూడకపోతే ఆ రోజున కనుపడే బాధ, ఆవేదన... చెప్పాలంటే నా సాధ్యం గాదు. ఇన్ని మాటలు చెప్పేకంటే 'మీరులేని నా జీవితం వృథా' అని చెప్పటం మంచిదేమో అనుకుంటున్నాను.

మీరు సావధానంగా ఆలోచించి యే సంగతీ త్వరలో తెలియచేస్తారు గదూ!

ఇట్లు
ఎప్పటికీ మీ"

"ఏమండీ చదివారా! మా ఆఫీసులో యింతటి బుద్ధిమంతులున్నారు. కాస్త అందమయిన అమ్మాయి కనపడితే చాలు, ఈ మొగాళ్లు సిగ్గు, అభిమానం, ఆత్మగౌరవం అన్నీ వదులుకొని కుక్కల్లాగా వెంటపడతారు. అది చాలక ప్రేమలేఖలు కూడానా! తగినట్లు బుద్ధి చెప్పండి లేకపోతే ఆ పని నేనే చేయాల్సి ఉంటుంది."

శారదకు కోపంలో తానేమి మాట్లాడుతోందో కూడా తెలియటంలేదు. అందమయిన ఆమె ముఖం కోపంతో ఎర్రనై మరీ అందంగా కనపడుతోంది. ఆమె పల్చని పెదవులు కోపంతో వణికిపోతున్నాయి

శారద కోపాన్ని చల్లార్చటం ఆఫీసు మేనేజరు వెంకట్రావుకు తెలియటంలేదు. అసలు తనదే తప్పు లేకపోతే తన ఆఫీసులో యింత అందమయిన అమ్మాయికి ఉద్యోగమివ్వడమేమిటి. ఇప్పుడవన్నీ ఆలోచించి లాభంలేదు

"ఏమండీ......"

"శారదా మీరు యింకా అనవసరంగా కోపం పెంచుకోవద్దు. ఈ ఉత్తరం వ్రాసిందెవరో తెలుసుకోవటం కష్టం. అతనెవరో సంతకం కూడా పెట్టలేదు. ఈ సంగతిని యీ సాయంత్రంలోపలే తేల్చేస్తాను. కాబట్టి సాయంత్రందాకా ఓపికపట్టి, మీ పనిని మీరు మామూలుగా చేసుకోండి. వెళ్ళండి."

ఆమె మాటలకు అతను మధ్యలోనే ఆపాడు. లేకపోతే ఆ కోపంలో ఆమె యింకేమైనా మాట్లాడవచ్చు అప్పుడు తను చాలా బాధపడల్సి ఉంటుంది.

'తప్పకుండా సాయంత్రంలోపల తేల్చేయండి" శారద ఎందుకైనా మంచిదని కోపం తగ్గించుకొని మెల్లగా వెళ్లి తన స్థానంలో కూర్చుంది.

సాయంత్రం అయింది. అందరూ బల్లమీదున్న కాగితాలన్నింటినీ సర్దుతున్నారు. 'యిళ్ళకు వెళ్ళవచ్చునుగదా' అని.

'మిమ్మల్నందరిని అర్జెంటుగా పిలమన్నారు' అని ప్యూను వచ్చి చెప్పగానే అందరికీ ఆశ్చర్యం వేసింది.

'గత 20 యేళ్ళ సర్వీసులో గుమాస్తాలందర్నీ ఒక్కసారి పిలవటం యే మేనేజరూ కూడా చెయ్యలేదే! అనుకున్నారు యిద్దరు గుమాస్తాలు. అందరికీ ఆశ్చర్యం కల్గింది.

"రూపెనగుంట"

ఒకళ్ళ మొహాలు ఒకళ్ళు చూసుకున్నారు. ఎవ్వరికీ ఎందుకో తెలియలేదు. అందరూ వెళ్ళి మేనేజరు గుంపుగా నిల్చున్నారు.

అందరితోపాటు శారదకూడా వెళ్ళింది మేనేజరు ఆమెను ఒక కుర్చీలో కూర్చో మన్నాడుగాని, ఆమె ఒక ప్రక్కగా నిల్చుని అందర్నీ పరీక్షగా చూస్తోంది. 'వీళ్ళలో ఎవరు వ్రాశారా ఆ ఉత్తరాన్ని' అని.

వెంకట్రావును యేవిధంగా యీ సంగతి తెల్సుకోవాలో అర్థం కాలేదు. అతనికి ఇటు వంటి పరిస్థితి రావటం ఇదే మొదటిసారి.

రెండు నిమిషాలు నిశ్శబ్దంగా గడిచాయి అందరికీ చాలా ఆశ్చర్యంగా వుంది. ఎవరికీ తమందర్నీ గదిలో ఎందుకు పిలిపించాడో అర్థం కాలేదు "ఊరికే నిల్చోపెట్టడానికా" అని కొందరికి అనుమానం కలిగింది.

మేనేజరు జేబులోనుండి తీసి ఆ కాగితాన్ని బల్ల మీద పెట్టాడు. దాన్ని చూడగానే అప్పారావు మొహం పాలిపోయింది. ఈ సంగతిని ఎవరూ కనిపెట్టలేదు, ఒక్క కృష్ణమోహన్ తప్ప. అతను చిన్నగా మనస్సులో నవ్వుకున్నాడు.

"మేనేజరు ఒకసారి గొంతు సవరించుకున్నాడు. ఏం చెప్తాడో" అని అందరూ ఎదురు చూస్తున్నారు.

"మీరందరూ చాలా బుద్ధిమంతులు" అని యింతకాలం నుండి నేననుకుంటున్నాను. కాని మీలో ఎవరో ఒకరు... ప్రస్తుతం అతని పేరు యింకా తెలియలేదు ..చాలా తెలివి తక్కువపని చేసారు. అటువంటివాడు యీ మన ఆఫీసులో వున్నాడంటే మన ఆఫీసు పేరు, ప్రతిష్ఠలు పోతాయి అటువంటివాడికి తగిన బుద్ధి చెప్పాలి"

అతను యీ మాటలను చాలా నెమ్మదిగా అన్నాడు అందరివైపు చూస్తూ.

కాని ఆ తెలివితక్కువపని ఏమిటో, ఎవరు చేశారో ఎవ్వరికీ తెలియలేదు ఇద్దరికి తప్ప.

మేనేజరు ఆ కాగితాన్ని తీసి మళ్ళీ పెద్దగా అందరికీ చదివి వినిపించాడు.

"కించ సంతోషమాత్రం చెయ్యలేదు. దయచేసి యీ ఉత్తరాన్ని వ్రాసిందెవరో చెప్పండి" మేనేజరు చాలా కోపంగా అన్నాడు.

అందరికీ తల తిరిగిపోయింది. కృష్ణమోహన్ బుర్ర వేడెక్కిపోయింది. "ఇదేమిటి అప్పారావు యింత పని చేసాడు. తనకు ప్రేమలేఖ రాయమంటే కాక. నా చేత రాయించుకొని సంతకం కూడా పెట్టకుండా ఆమె డ్రాయరులో పడేస్తాడా. ఒకవేళ మరచిపోయాడేమో."

"త్వరగా చెప్పాలి. లేకపోతే మీ అందరి చేవ్రాతను పోల్చి చూస్తాను. అప్పటికైనా తేలకపోదు." మేనేజరు కోపస్వరం కృష్ణమోహన్ను ఆలోచనలనుండి యీ లోకంలోకి తెచ్చింది.

కృష్ణమోహన్ పని చాలా అధ్వాన్నంగా ఉంది. అప్పారావు వైపు ఒకసారి జాలిగా చూశాడు. కాని అతను తనకేమీ సంబంధం లేనట్లు దృష్టిని మరోవైపుకు తిప్పుకున్నాడు.

"ఇక లాభంలేదు. అప్పారావు నన్ను చాలా మోసం చేశాడు. ఆ వుత్తరం నేనే వ్రాశానని చెప్తా" కృష్ణమోహన్ మనస్సు అతనికి బోధచేస్తున్నట్లుంది

"ఆ ఉత్తరం వ్రాసింది నేనే" అతని కంఠం కొద్దిగా వణికింది. అందరి దృష్టి కృష్ణమోహన్ వైపు మళ్ళింది.

మేనేజరుకు యీ మాటలు వినేప్పటికి చాలా ఖంగారు కలిగింది. "నిజంగా నీవు కృష్ణమోహన్ యింత ఘోరమైన పని చేశావా! అంత బుద్ధిహీనుడవా! యేమిటో. ఎంత మంచి వాళ్ళైయినా ఒక్కొక్కప్పుడు బుద్ధి గడ్డి కరుస్తుంది కాబోలు." అతనేమనాలో మేనేజరుకు తోచలేదు.

"శారదా నీకు ఈ ఉత్తరం వ్రాసిందెవరో తెలిసింది కదా! అతనేవిధంగా సత్కారం చేయాలో నాకు తెలియలేదు. కాబట్టి ఆ పనేదో నీవు చేసెయి" మేనేజరు ఆ భారాన్ని శారదకే యిచ్చాడు.

శారద ఆలోచిస్తూంది. తన దృష్టిలో కృష్ణమోహన్ చాలా మంచివాడు. 'ఈ సంగతి ఆమె ఆఫీసులో చేరిన మొదటి రోజే గ్రహించింది. యేమి మాట్లాడాలో తోచలేదు.

అందరూ తనవైపు ఒక విచిత్ర జంతువును చూస్తున్నట్లు చూస్తుంటే కృష్ణమోహన్ మనస్సు చాలా బాధపడింది. అతనికి అక్కడ నిల్చో బుద్ధిపుటలేదు. ఒకవేళ వుంటే శారద నోటినుండి యెటువంటి మాటలు వినవలసి వుంటుందో.

"శారదగారూ! నేను చాలా బుద్ధి తక్కువపని చేసాను. ప్రపంచంలో యేపాటి జ్ఞానమున్న మానవుడు కూడా చెయ్యతగనిపనిని నేను చేయాల్సివచ్చింది. అందుకు యిప్పుడు పశ్చాత్తాపపడి లాభం లేదు. నేను చేసిన యీ తప్పుకు మీరు క్షమించలేరు. క్షమించమని అడగటం కూడా సిగ్గుచేటు మీ అందరిముందూ నిల్చోటానికికూడా సిగ్గు వేస్తోంది."

అని కృష్ణమోహన్ వాళ్ళ మాటలు యేవి వినిపించుకోకుండా గబగబా వెళ్ళిపోయాడు.

* * *

కృష్ణమోహన్ కాళ్ళు అలవాటు ప్రకారం పార్కులోకి దారితీశాయి. అతను వెళ్ళి ఒక మూలగా బెంచీమీద కూర్చున్నాడు. ప్రతిరోజూ హాయినిగొలిపే ఆ పార్కు వాతావరణం ఆ రోజున అతనికి చాలా విసుగు కల్గించింది. రేడియోలోనుండి కమ్మగా వినవస్తున్న 'సుగమసంగీతం' అతనికి మరింత విసుగును కల్గించింది. అతను నెమ్మదిగా లేచి యింటిముఖం పట్టాడు

అతను ఆలోచిస్తూ పరధ్యానంగా నడుస్తున్నాడు. 'ఇప్పుడు యింటికి వెళ్ళి యేం లాభం. ఇంకా 6 గంటలయినా కాలేదు.' అని ఆలోచించి అతను కృష్ణానదివైపుకు నడక సాగించాడు.

అతను మనుష్యులు యెవరూ లేని చోట కూర్చున్నాడు. అతనికి అనుకోకుండా అప్పారావు గుర్తుకు వచ్చాడు

"వెధవ! ఆఫీసులో నా పరువు ప్రతిష్ఠలు తీసేశాడు తన స్వార్థానికి, తెలివితక్కువతనానికి నన్ను బలిచేశాడు. అయినా అది తప్పు. లేకపోతే వాడు రాసి యిస్తున్నాను కదా అని యేమీ ఆలోచించకుండా నే రాసియివ్వటమేమి! అందులో ప్రేమలేఖ—శా.. రదకు."

శారద పేరు గుర్తుకు రావటంతో అతను చాలా బాధపడ్డాడు. "శారద యెంత మంచిదో, అబ్బ! చాలా—చాలా మంచిది. నాతో యేమిటి-అందరితో చాలా చనువుగా మాట్లాడుతుంది ప్రత్యేకంగా శారదను తలచుకుంటే చాలా అభిమానం, గౌరవం. అటువంటిది తానింత నీచమైన పని చేశానంటే యెంత బాధపడుతుంది. మళ్ళీ యెప్పుడైనా తన ముఖం వంక చూస్తుందా? ఆమె తనను క్షమించినా, క్షమించకపోయినా—ఆమె తనవంక చూచినా, చూడకపోయినా, తాను ఆమె ముఖంవంక యేముఖం పెట్టుకొని చూడగలడు, చూడలేడు... ఇక యీ జన్మలో అది జరగదు."

"శారదను తను యింక యీ జన్మలో చూడటమనేది జరుగదు. చూడలేను కూడాను." ఆలోచించి, ఆలోచించి అతను ఒక నిశ్చయానికి వచ్చాడు.

మర్నాడు మామూలుగా అందరూ

---

టీచరు: ఏరా, రాముడూ మామిడిచెట్లెక్కావు?

రాముడు: మా ఆవుకు గడ్డి కోసం సార్!

టీచరు: గడ్డి మామిడిచెట్ల మీదుండునా?

రాముడు: లేదు గనుక కి దిగివస్తున్నాను సార్!

సి. యం. వెంకటేశ్వర్లు.

---

# ★ దైవనిర్ణయం ★

ఎవరి స్థానాల్లో వారు కూర్చున్నారు. ఆఫీసులో-ఒక్క కృష్ణమోహన్ తప్ప.

"ఒకవేళ తాను చేసిన పనికి తన ముఖం ఎత్తి చూడలేక, తలవంచుకొని నల్గురిలో తిరగలేక కొంపతీసి ఆత్మహత్య లాటిది చేసుకోలేదుకదా నా కృష్ణమోహన్" ఈ ఆలోచన మనస్సులోకి వచ్చేటప్పటికి శారదకు కళ్ళల్లో నీళ్లు తిరిగాయి. వచ్చే దుఃఖాన్ని దిగమింగుకొని "అన్నిటికీ ఆ భగవంతుడే ఉన్నాడు" అనుకొని నిగ్రహంతో తనపనిలో మునిగిపోవటానికి ప్రయత్నించింది.

అదేరోజు మధ్యాహ్నానికల్లా ఆ ఆఫీసులో అందరికీ కృష్ణమోహన్ తన ఉద్యోగానికి రాజీనామా యిచ్చాడని తెలిసింది. ఆ సంగతి తెలియగానే శారద కొద్దిగా బాధపడ్డా, కృష్ణమోహన్ తాను ఊహించినట్లు ఏ ప్రమాదకరమైన పని చెయ్యకుండా క్షేమంగానే వున్నందుకు చాలా సంతోషించింది.

కృష్ణమోహన్ 'రాజీనామా' కాగితం మేనేజరును చాలా కలవరపరిచింది. ఆ ఆఫీసు మేనేజరు చేయవలసిన కొన్ని ముఖ్యమైనపనులన్నీ అతి సమర్థతతో కృష్ణమోహన్ యింతకాలంనుండీ చేసుకొస్తున్నాడు. "యేవిధంగానైనా సరే కృష్ణమోహన్ను ఉద్యోగంలోనికి వచ్చేటట్లు చేయాలి. మరింకెవరూ అతనిలాగా యిన్ని తన్మయంగా పనిచేయలేరు" మేనేజరు ఆలోచించి ఆలోచించి యీ నిశ్చయానికి వచ్చాడు.

ఆరోజు సాయంత్రం ఆఫీసు మూసివేయగానే మేనేజరు అప్పారావును అడిగి కృష్ణమోహన్ యింటి అడ్రెస్ తీసుకొని కారులో వెళ్ళాడు. సమయానికి కృష్ణమోహన్ యింట్లోనే వున్నాడు. అతనికి మేనేజరును చూడగానే చాలా ఆశ్చర్యం కలిగింది. యేమి మాట్లాడాలో తోచలేదు. మాట్లాడకుండా లోపలికి తీసుకొనిపోయి కుర్చీ చూపించాడు కూర్చోమని.

"చూడండి కృష్ణమోహన్! మనం మానవమాత్రులం. పొరపాట్లనేవి మానవ సహజం. తెలిసో తెలియకో ఓ తప్పు చేసినందుకు యింతబాధపడటం దేనికి?"


తన ముఖంవంక చూడటానికి కూడా సిగ్గుపడుతున్న కృష్ణమోహన్ని మాటలప్పటికి వెంకట్రావుకు చాలా బాధకలిగి కుర్చీలో కూర్చుంటూ అన్నాడు.

కృష్ణమోహన్కు చాలా బాధకలిగింది. తను తనకోసం యేం చేయలేకపోయినా అందరూ యీ పని తానే కావాలని చేశాడని అనుకుంటున్నందుకు.

వెంకట్రావు మళ్ళీ మొదలుపెట్టాడు.

'జరిగిపోయిన దానికి యిప్పుడు బాధపడి లాభంలేదు. మీరు ఉద్యోగం మానివేసినంత మాత్రాన యేమిటలాభం? ఊరికే యింట్లో కూర్చున్నంత మాత్రాన మీరు మనశ్శాంతిని పొందగలుగుతారా? కాబట్టి మీరు మళ్ళీ ఉద్యోగం చేసేటట్టు నుంచిది. మీ రాజీనామా యింకా పై ఆఫీసుకు పంపలేదు. కాబట్టి దయచేసి మళ్ళీ మీరు మీ ఉద్యోగంలో చేరండి"


## విూ సొమ్మునకు మేలైన విలువ




మీరు కొనుటకు వెచ్చించిన సొమ్ములోని ప్రతి రూపాయికి ప్రతిఫలముగామీకు విలలకు తరబడి శ్రమనీయక, అధికకాలం పనిచేసే బ్యాటరీయే పరసమైన ధరగల బ్యాటరీ. ఈ పనిని నమ్మకంగా చేసేది సిల్వర్ ఎక్సైడ్ బ్యాటరీ తయారీలో నిశితమైనపరీక్షలకు గురిచేయబడినది గాన, ఎక్కువ శక్తి నిల్వచేసి, శక్తివంతంగా పనిచేయునట్లు నిర్మింపబడినది.

* అధికకాలం మనగల పి వి 95 అలాయి ప్లేట్లు
* సామాన్యంగా చెడిపోని పోర్విక్ సెపరేటర్లు
* తాకిడికి తట్టుకొనగల గట్టి రబ్బరు కంటెయినర్లు

సిల్వర్ IS 395 ISI

ఎక్సైడ్

ఇతర బ్యాటరీలు నిల్చినా ఇదిమాత్రం ఇంకా పనిచేస్తూంది.



క్లోరైడ్ & ఎక్సైడ్ బ్యాటరీస్ (ఈస్టర్న్) ప్రైవేట్ లిమిటెడ్. EBSC 21

మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరు రాష్ట్రములకు ప్రధాన ఏజెంట్లు:

జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు-2.

బ్రాంచీలు: కోయంబత్తూరు, బెంగుళూరు, సికింద్రాబాద్.



## అతి చౌక! త్వరపడండి!

మంచి సువాసనలుగల రూ 12 లకు అమ్ముచున్న 4 రకాల నుంచి అత్తరు సీసాలు, అందరికీ తెలియజేయుటకు గాను, ఇప్పుడు రూ 6 లకే యివ్వబడు చున్నాయి. పోస్టుఖర్చులు-చితం ఇవన్నీ మీరు రోజూ వాడినా, ఒక సంవత్సరం ఆనందించుటకు సరిపోవును. రోజుకొక రకము వాడి సంతోషించవచ్చు. మీవారికి బహుమతిగా యివ్వవచ్చు. మీ యింటిని, మనస్సును సంతోషపెట్టే సువాసనలమయం, వీటితో చేయవచ్చు. ఈ 4 సీసాలు, 4 రకాల మరుపురాని మంచి సువాసనలు. ఒకరికొకసారి మాత్రం పంపబడును.

భారత్ సెంటు ఇండస్ట్రీస్, ఏలూరు, ఆంధ్రకు ఉత్తరం వ్రాస్తే మీకు వీ. పి. పోషుద్వారా మీయింటికే పంపబడును. SWASTiK.

యే విధంగానైనా వెంకట్రావు మళ్ళీ కృష్ణమోహన్‌ను తన ఆఫీసులో నే ప్రవేశింప చేద్దామనే ఉద్దేశంతో అన్నాడు.

కృష్ణమోహన్ ఆలోచనలో పడ్డాడు.

"ఇప్పుడు తాను ఉద్యోగం కోసం మళ్ళీ ప్రయత్నం చేయాలి ఈ రోజుల్లో ఉద్యోగం కోసం ప్రయత్నం చేయటమంటే మాటలా? ఎంతమంది చదువుకున్న వాళ్ళు సరైన ఉద్యోగం లేక బాధపడటం లేదు? అసలు తానిప్పుడు చేసున్న ఉద్యోగం కూడా చాలా మంచిది. ముఖ్యంగా మేనేజరుకు తనంటే చాలా అభిమానం. అందుకనే తనకై తాను తన యింటికి వచ్చి అడుగుతున్నాడు. కాబట్టి తాను మళ్ళీ తన ఉద్యోగంలో చేరడమే మంచిది."

కృష్ణ మోహన్ ఆలోచించి "సరే" అన్నాడు.

"కాని నేను ఒక 10 రోజులదాకా ఆఫీసుకు రాలేను. నాకు కొన్ని ముఖ్యమైన పనులున్నాయి. కాబట్టి యీ పది రోజులు నేను సెలవులో ఉన్నట్లు వ్రాసుకోండి."

కృష్ణమోహన్ అన్నాడు.

తను వచ్చినపని ముగిసినందుకు సంతోషంతో వెంకట్రావు వెళ్ళిపోయాడు.

* * *

రోజులు గడుస్తున్నాయి. ఇంకా రెండు రోజుల తర్వాత అనుకున్న ప్రకారం కృష్ణమోహన్ ఆఫీసుకు వెళ్ళాలి "ఎట్లా? యే ముఖం పెట్టుకొని వెళ్ళటం?" ఈ ప్రశ్నలకు సమాధానం దొరక్క అతనికి పూర్తిగా మనశ్శాంతి అనేది లేకుండా పోయింది

"యేదన్నా సినిమాకు వెళ్లితే ఆ కాస్సేపు కాస్త హాయిగా ఉంటుంది."

ఈ ఆలోచన రావటంతోటే అతను సినిమాకు వెళ్ళాడు. న్యూస్ రీలు జరుగుతుండగా ఒక అమ్మాయి వచ్చి అతని పక్కన కూర్చోటం అతను గమనించలేదు. ఆ అమ్మాయి మాత్రం అతనిని చూచి చాలా ఆశ్చర్యపోయింది

కృష్ణమోహన్ పూర్తిగా సినిమాలో లీనమైపోయాడు. అతనిచేయి అతనికి తెలియకుండా పక్కన కూర్చున్న వ్యక్తి భుజం మీదకు పోయింది.

"ఏమండీ యిది మీ రెండో తప్పు. యెక్కడా ఖాళీ లేక పోవటంవలన పక్కన కూర్చున్నానుగదా అని మీదచెయ్యి వేసెయ్యటమే? మీ మొగాళ్లు ఎంతకైనా తెగుదురు."

లేనికోపం తెచ్చిపెట్టుకొని ఆ అమ్మాయి చాలాకోపంగా అంది. అతనిచేతిని మృదువుగా భుజంమీది నుండి తీసివేస్తూ,

"శారద."

అతనినోటినుండి అప్రయత్నంగానే ఆమాటలు వచ్చాయి. ఆ అమ్మాయినిమొద్దం తోటే తాను తనకు తెలియకుండానే చేసిన యీ సిగ్గుమాలిన పనిని యేవిధంగా సమర్థించుకోవాలో తెలియలేదు. తనస్థలంనుండి లేచాడు వెళ్లిపోదామని.

"అతను వెళ్లిపోతాడు." అనుకోగానే అప్రయత్నంగానే "వెళ్ళకు మెంగుకు కూర్చోండి" అని అతనిచేతిని పట్టుకుంది శారద. అతను మాట్లాడకుండా ఆమె చెప్పలకు ఆశ్చర్యపోతూ కూర్చున్నాడు.

హాలులో లైట్లు వెలిగాయి. తాను చేసిన పనికి శారద చాలా సిగ్గుపడ్డది. అతనివైపు చూడకుండానే "వెళ్ళొస్తానండి" అని అతని సమాధానానికి యెదురు చూడకుండానే వెళ్లిపోయింది.

ఆ రాత్రంతా కృష్ణమోహన్‌కు నిద్ర పట్టలేదు. "శారద తనచేతిని పట్టుకొని కూర్చోపెట్టటం. తన చేతిని భుజంమీదినుండి మెల్లగా తీసివేయటం" మొదలైన తీయని అనుభవాలను తల్చుకుంటూ ఎప్పుడు నిద్రపోయాడో అతనికే తెలియలేదు.

* * *

అతనారోజున ఆఫీసులో అడుగు పెట్టుంటే అందరికీ ఆశ్చర్యం కలిగింది. ఒక్కళ్ళు "కృష్ణమోహన్ మళ్ళీ ఆ ఆఫీసులో అడుగుపెడతాడు." అని అనుకోలేదు. అతను యెవరివైపూ చూడకుండా తన స్థానంలోకి వెళ్ళి తనపనిలో మునిగిపోయాడు.

అదేరోజున శారద తన ఉద్యోగానికి రాజీనామా యిచ్చింది.

"వీడికి సిగ్గులేక మళ్ళీవచ్చినా, అభిమానంకలది కాబట్టి, శారద మళ్ళీ వీడిముఖం చూస్తే పంచమహాపాతకాలు చుట్టుకుంటాయి అనే ఉద్దేశంతోనే యీపని చేసింది."

ఒకగంటసేపు ఆలోచించి కృష్ణమోహన్ మళ్ళీ ఉద్యోగంలో ప్రవేశించటానికి, శారద రాజీనామా యివ్వటానికి గల సంబంధాన్ని పైవిధంగా తేల్చారు అందరూ.

ఇక అందరికీ ఒకవిషయం దొరికింది చర్చించుకోవటానికి. నల్గురూ నాలుగు విధాలుగా అనుకోసాగారు. కొన్ని కృష్ణమోహన్ వినేటట్లు కొన్ని అతనికి వినపడీ వినపడనట్లు.

కాని కృష్ణమోహన్ పాపం అన్నిటినీ ఓర్పుతో సహిస్తున్నాడు చిరునవ్వుతో-యెవరేమనుకున్నా తన కేమీ సంబంధం లేనట్లు.

* * *

కొన్నాళ్లు గడిచాయి. ఆరోజున శారద తండ్రి ఆ ఆఫీసులో అడుగుపెట్టేటప్పటికి అందరికీ ఆశ్చర్యం వేసింది.

(47-వ పేజీ చూడండి)


* కుమారి మాత్రలు *
బహిష్టు సమయంలో అనేక బాధలు పడే స్త్రీలను బాధలన్నీ తొలగించును సాదా: రు. 3
స్పెషల్: రు. 5 అదన స్పెషల్: 8/-
ఇంగ్లీషు నే వ్రాయండి.
DEEVEE & Co (M-I) CALCUTTA-40

పెరీరా వారి
షీమార్
కుటుంబానికంతా
ఉపయోగపడు దగ్గు నివారిణి
అన్ని షాపులలోనూ దొరకును
వ్యాపార వివరములకు వ్రాయండి
విల్‌ఫ్రెడ్ పెరీరా ప్రైవేట్ లి.
మద్రాసు-7
52T6

శ్రీవత్స వారి
శ్రీకాఫ్
దగ్గు, ఉబ్బసములకు
దివ్యౌషధము
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్
(ప్రైవేట్) లిమిటెడ్, మద్రాసు-30

యువతులనుగురించి
పురుషుని జీవితభాగస్వామి యువతి. అట్టి యువతిని గురించి ప్రతి పురుషుడు తెలుసుకోవలసిన అవుసరం ఎంతైనా ఉంది. స్త్రీలనుగురించి ప్రతి పురుషుడు తెలుసుకోవలసిన అనేక అద్భుత విజ్ఞాన విషయాలు 'యువతి' అనే తెలుగు పుస్తకంలో ఉన్నాయి. స్త్రీలను గురించి మీరింతవరకు కని విని ఎరుగని అనేక కుతూహల విషయాలున్నాయి రచన ఎ. యస్. మూర్తి వెల రూ.3-50 పోస్టు ఖర్చులు ఉచితం, మూర్తి అండ్ వినాయకం, 33, పిటర్సు రోడ్డు, మద్రాసు-14 కు ఉత్తరం వ్రాసి మీకు పోస్టుద్వారా పుస్తకము పంపబడును.








# మద్రాసులో

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ గమల్ అబ్దుల్ నాస
మద్రాసులో రెండు రోజులున్నారు. పైనుంచి రెండవ చిత్రం [illegible]
[illegible] శంకుస్థాపన జరిపిన తరువాత కళాకారులు [illegible]
మంత్రి కామరాజ్‌తో (3) [illegible] నృత్య ప్రద
సంగీత దర్శకుడు శ్రీ ఎ. రామనాథన్, నాదస్వర [illegible]
శ్రీ సి. సుబ్రహ్మణ్యం. (5) [illegible] చలనచిత్ర మందిరంలో [illegible]
శ్రీ హుమయూన్ కబీర్, సినీతారలు శ్రీమతి సావిత్రి, శ్రీమతి [illegible]
చిత్రోత్సవంలో బహుమతులు అందుకొన్న [illegible] చిత్రం [illegible]










# ా సర్

ర్ 12 రోజులు భారతదేశం పర్యటించారు:
న్. ఐ. ఇ. టి. స్త్రీల కళాశాల వసతిగృహా
మాచారు. (2) గవర్నరు శ్రీ మేహి. ముఖ్య
ర్శనమిచ్చిన బాలికలతో (4) కట్టబొమ్మన్
కరించారు వెనుకనున్నవారు విద్యామంత్రి
., నాసర్ వెంట పర్యటించిన కేంద్రమంత్రి
స్ రాజం; (6) ఆఫ్రికా ఆసియా చలన
ులు శ్రీమతి పద్మిని, శ్రీ శివాజీగణేశన్‌లతో.









# హరివంశము

హారీత శివశర్మ

## బృందావన విహార పర్వము-8

శారద చంద్రికల్ వితత చారుమహోత్సవలయ్యె
గోపకన్యా రమణీయగీతుల
నుదంచిత ధేనుక దోహనధ్వనిస్ఫారతలన్
సదర్ప వృషభవ్యతిగర్జిత లీలలన్
మహోదార రతీశ్వర ప్రియకథారుచులన్
వ్రజ భూమి నెల్లెడన్.

—హరివంశము.

కృష్ణుడు ఇట్లా చెప్పినాడు: "మనం వనచరులం గోపకులం. గోధన జీవనులం. అట్టి మనకు గోవులే దైవతాలు. వనాలే కొవుట్లు. గిరులే పూజార్హాలు. ఈ విషయాన్ని ముందు మీరు గ్రహించవలసి వుంటుంది. ఆ తర్వాత విద్య అన్నది ఒకటివుంది. అది నాల్గువిధాలుగా వుంది. ఆ విద్యనబట్టే వృత్తులుకూడా ఏర్పడుతున్నాయి. ఇప్పుడు ఈ నాల్గు విద్యలలో మొదటిది ఆన్వీక్షికి. అనగా తర్కవిద్య. అది మనకు అనవసరం. రెండవది త్రయి. అనగా వేదం అది ద్విజులకు వినాయకం. మూడోది వార్త. దీన్నిగూర్చి ముందు చెబుతాను. నాల్గోది దండనీతి అని రాజులు చూసుకోవలసిన విషయం. ఇట్లా ఏర్పడిన విద్యలలో వార్త అన్నది మూడు విధాలయిన వృత్తులకు ఆశ్రయమై ఒప్పుతున్నది. ఈ మూడు వృత్తులలో ఒకటి కృషి. ఇది కర్షకులవృత్తి. రెండవది వాణిజ్యం. విపణి జీవనుల వృత్తి ఇది. దీని నే పణ్యం అనికూడా అంటారు. మిగిలినది పశుపాలనం. వల్లవులను, ఆభీరులను, అయిన మనవృత్తి ఇది. ఇందులో ఎవరికి ఏ విద్య యుక్తమో, అది వారికి దైవతం నాబడుతుంది. అది వారికి ఉపకారకం అవుతుంది. అట్లాగాక ఒకవృత్తిలోవుండి ఆజీవనం చేస్తూ, ఇతరమైన వృత్తిని ఆరాధించే జనుడిక ఇహము పరము, రెండూ వుండవు. ఆ జనుడికి అక్కడా, ఇక్కడా, కూడా శోభనం కల్గదు. పైగా ఇహము, పరము లేకపోవడం అనే రెండు అనర్థాలు చుట్టుకుంటాయి.

ఇక ఇప్పుడు — మనం అడవులలో చరిస్తున్నాము. గిరికంధరాలలో నివసిస్తున్నాము. మానుగా గోవులను పెంచి వానివలన బ్రతుకును పొందుతున్నాము. అవినంగా సుఖాన్ని సంపాదన చేసుకొని జీవనాన్ని గడుపుకుంటున్నాము. అందువలన, మనకు, పలవులకు, కొండలు, వనాలు, గోవులు, దైవతములు అవుతున్నవి. ఇవి అన్నీ మనజాతి వేల్పులు అయినప్పుడు, వాటిని కొలిచి, విధియులో కొన్ని, సుఖాన్ని పొందడం వరకుగాని, ఇతర దైవతములకోసం పోయి, ఇక్కడా అక్కడా కూడా చెడటం ఎంతమాత్రం వరవు కాదు. అదీగాక, ఇంటి వేల్పులంటూ వుండగా, వారిని వదలి, పలు వేల్పులను కొలిచేవాలను లెనరైనా వుంటారా? వుంటే, వాళ్లు పాలకులు మాత్రమే అనిపించుకుంటారు.

కర్షకులు వున్నారంటే, వారికి పొలవులు గ్రామాలు. వారి కృషికర్మకు స్థానాలైన క్షేత్రాలు వున్నచట్టు భూమి పట్టులను సీమలు అంటారు. అవి సాధారణ ప్రచార భూములు. వాటితర్వాత వనాలు. అటువంటి వనాలు వనచారులమైన మనకు ఆటపట్టులు. ఆ పైన గిరులు. అవి వనచారులకు పరాగతుల వంటివి; స్వైరవిహార స్థానాలుకూడా అవుతున్నవి. మనం ఇళ్లు అంటూ లేనివాళ్ళం. ద్వారబంధావరణాలంటూ లేనివాళ్ళం. చక్రచారులమై వుండటం మన ధర్మం. చక్రోపలక్షితమైన శకటంపోల్కిని అనియతమైన జీవనం మన ధర్మం. మనకు గృహక్షేత్రాద్యభిమానం ఎట్లా వుంటుంది? అది పణ్యకృష్యాది జీవనులకు వుంటుంది. వాళ్లు ఇంద్రుణ్ణి పూజించుకో వచ్చు లేదా, ఇంకో దేవుణ్ణి ఆరాధించుకోవచ్చు. మనకు ఆ దేవుళ్ళతో నిమిత్తంలేదు.

అదియునుగాక, ఈ గిరులు కామరూపులని కూడా పెద్దల వలన వింటున్నాము. అవి ఆయారూపాలు ధరించి, తమవి, తమవి అయిన సానువులలో తిరుగుతూవుంటాయనికూడా వింటున్నాము. ఆ గిరులు సింహశార్దూలాది జంతు సంతానాన్ని ఆవేశించి, తమవి అయిన అరణ్యాలకు బాధలు కల్గించే దుర్వినీతులను వధిస్తూ వుంటాయని, నిజస్థాన సంరక్షణం పాటిస్తుంటూవుంటాయనీ కూడా వింటున్నాము. తమకు, తమ వనాలకు అపచారం తలపెట్టే దుష్ట జనాన్ని అవి ఎంతమాత్రం రక్షించవు. కాని తమ్ము నమ్ముకొని, కొలిచి, పూజించే గహనోపజీవులకుమాత్రం అన్ని సుఖాలను పర్వతాలు సమకూరుస్తాయి. వారిని అనుగ్రహించి, వారి ధనములకు ఎల్లవేళలలోను క్షేమం కొలుస్తూవుంటాయి. ఇట్లా అని పెద్దలు చెబుతున్నందువల్ల వింటున్నాము.

అదియునుగాక, బ్రాహ్మణులు మంత్రయజ్ఞపరులు. కర్షకులు సీరయజ్ఞపరులు. అరణ్యాలలోను, కొండలలోను నివసించే మనబోటి గ్రివనాశ్రయులకు, గిరియజ్ఞము, గోయజ్ఞము విధేయాలు అవుతున్నాయి అట్లాగాక మనం ఇంద్రుణ్ణి ఆరాధించడానికి పూనుకుంటే, ఈ గిరులకు, గోవులకు, వనాలకు అపచారం చేసినవాళ్ళం అవుతాము. అందువల్ల మహా నర్థాలు కొన్ని వాటిలినా, అప్పుడు మనం అనుకోవలసింది వుండదు. ఇందులో ఇంకో విషయం వుంది. కేవలము మంత్రోక్త దేవతార్చనాపరులయిన విప్రులకు ప్రత్యక్షం దేవతలంటూ ఎవరూ లేరు. మనకు అట్లా కాదు. మనం గిరి గోయజ్ఞపరులంగనుక ఆ గిరులు, ఆ గోవులు మనకు ప్రత్యక్ష దైవతాలు అవుతున్నవి.

ఇట్లా గోత్రభిత్తు అయిన ఇంద్రుని పూజ మనకు విధాయకంగా ఎంతమాత్రం తోచడంలేదు మనకు గోత్రపూజ. గోపూజ—ఇవే—ప్రధానమైనవి. అదీగాక, ఆ ఇంద్రుణ్ణి మనం ఎరుగున్నామా? మునులు ఆ ఇంద్రుణ్ణి కొలుస్తారు అనిమిషులు కొలుస్తారు. వారు కొలిచేఇంద్రుణ్ణి మనం ఎప్పుడూ చూచి ఎరుగము. మనం ఎరుగున్నవి, చూస్తున్నవి, ఈ కొండలు. వీటికి పూజచేయడం పనికాదని ఎవ్వరన్నా అన్నారంటే నా మతం ఏమిటంటే,—ఈ గిరియజ్ఞమే. గోయజ్ఞమే. నేను మీకు కావాలనుకుంటే, నా యీ మతాన్ని మీరు అనుసరించి తీరాలి. నేను అక్కరలేదనుకుంటే, అప్పుడు మీ యిష్టం. నాకు మాత్రం ఈ కొండపండుగ జరగవలసినపనిగా కన్పిస్తున్నది. మరి కొండలలో గోవర్ధనంవంటి కొండ ఎక్కడా వుందా? కాబట్టి, ఆ కొండకే ఇప్పుడు మనం పండుగ చేసుకోవలసివుంటుంది. ఆకొండనే మనం అర్చిద్దాము. పూజిద్దాము. అందుకు అది అర్హమైంది.

కృష్ణుడు మేఘగంభీరస్వరంతో ఈ విషయాన్ని వివరించి చెప్పినాడు. గోపకులలో ఎవ్వరూ ఏమీ మాట్లాడలేకపోయినారు. వారు ప్రపంచంలో ఏమైనా వదులుకోగలరుగాని, కృష్ణుణ్ణి ఎట్లా వదులుకుంటారు! కృష్ణుడు జన్మించింది మొదలు వారి మొదవులు,



ధనాలు. ధాన్యాలు పిచ్చి యేపారుతూ వచ్చాయి. ఇప్పుడు ఈ కళ్ళకు కన్పించని ఎవరో అయిన ఇంద్రుని కోసం, కృష్ణుణ్ణి, కళ్ళకు కన్పిస్తున్నవాణ్ణి, నీలమేఘశ్యాముణ్ణి, ఎట్లా మరువగలుగుతాం? మేము మరువలేము అని ఎవరి మనస్సులలో వారు అనుకున్నారు. పైకి ఇట్లా అన్నారు: "కృష్ణయ్యా! నీవు చెప్పింది బాగుంది. సమస్త గోపకుల యోగక్షేమనిర్వాహక మైన మార్గాన్ని అంతా వివరించావు. ఆ సాధ్యము సత్యముగా వుంది. ఇక అన్నీ నీ యాజ్ఞనుబట్టి ప్రవర్తిలుతయి మాకు గతియైనా, మతియైనా నీవే మాకు ధాతవు. నేతవు నీవే. ప్రపంచ నిర్భయత్వాన్ని కూర్చి వున్నదంటే, అది నీ మూలంగా కాకపోతే మరి యెవరివల్ల వుంటోగల్గుతున్నది! నీవు పుట్టిన దగ్గరనుంచీ చేసిన పనులన్నీ ఆశ్చర్యకరాలుగా వున్నాయి. ఆ పనులు చేయడము, మాటవరుసకు సాధ్యమా? అయినా గుర్వాంకార గ్రహాలిధత చేత నిన్ను మరిచిపోతూ వుంటాము. ఇక మరచిపోము. కాబట్టి నీవు ఇప్పుడు ఉపదేశించిన విధంగా పర్వతయజ్ఞాన్ని ప్రవర్తింపజేస్తాము."

ఆ వెంటనే చుట్టుపట్లలోని అన్ని వనాలకు గోవర్ధనపర్వతోత్సవాన్ని గురించి చాటగా పంపించారు. దూరపు దేశాలలో బంధువులు వుంటే, వారికి, ఈ ఉత్సవాలకు రావలసిందని మనుష్యులతో పిలుపులు పుత్తెంచారు. నందునితో యశోద అన్నది: స్వామి! చిన్నతండ్రి కోసం పండుగ చేయిస్తున్నాడు. ఇట్టి పండుగ ఎవరూ ఎప్పుడు చేయించారు? అందరూ చూడాలని వాకు వుంటుంది. మధురకు కూడా కబురు పంపారా?

నందుడు: రోహిణీఅమ్మగారు! ఈ గోపికను చూస్తున్నారా! నాకు జ్ఞానం ఏకోశానా లేదని దీని అభిప్రాయం. ఇది చెప్తేనే గాని, కేను. దీని తమ్ముడికి పిలుపు పంపించవలసిన కోసం చూచారా! ఇంతకాలం కాపురంచేసి నా మనస్సు తెలుసుకోలేక పోయింది.

యశోద: స్వామి! స్వామి! నేను తప్పుగా అనలేదు. పుట్టినింటివారిని చూచి చాలాకాలం అయిందని ఇట్లా వాచాలతను చూపించాను. అమ్మా! రోహిణి తల్లీ! ఇందులో తప్పు వున్నదంటావా?

రోహిణి: ఓసేయ్! యశోద! నువ్వు చెప్పడం! అందులో తప్పు వుండటమూ నా! నందయ్య నవ్వులాటకు అన్న మాటను కూడా నీవు మనస్సుకు పట్టించుకుంటున్నావు. అది నీ అమాయకత్వానికి గుర్తు. ఛా! అంతలోనే అంతటే నై పోయినావేమే! నందయ్యా! ఇక దీని మనస్సు నొప్పిస్తూ పరాచికాలు ఆపకు.

నందుడు: అమ్మా! రోహిణీతల్లీ! దాని అమాయకత్వమేగదా ఇంతవరకు నన్ను రక్షించుకుంటూ వస్తున్నది. నట్టి పిచ్చిది. నేను అన్నమాటలు అప్పుడే కష్టాన్ని కలిగించాయి.

అంతలో రామకృష్ణులు ఎక్కడనుండో వచ్చారు. నందుడు అన్నాడు: నాయనా! చుట్టాలందర్నీ కూడా ఉత్సవాలకు పిలిపిస్తున్నాము. ఎట్లా జరిపిస్తావో ఈ ఉత్సవాన్ని. ఆ భారం అంతా మీది. ఇంతకీ ఉత్సవం ఎప్పుడనుకున్నావు?"

బలరామునికి నవ్వు వచ్చింది. కృష్ణుడు మందహాసం చేశాడు. రోహిణి అన్నది: "నందయ్యా! మొన్న అంతా కూర్చుని ఆలోచించుకున్నాంగదా! అప్పుడే కృష్ణయ్యా అక్కర పోయినారు!"

నందుడు: అవును! తల్లీ! అవును! అప్పుడు ఎవరిమనస్సు ఎవరికి తెలిసింది అందరి మనస్సులు కృష్ణధ్యానంలో లగ్నం అయిపోయినాయి. సరే! అయిందేదో అయింది. తండ్రీ! ఉత్సవం ఎప్పుడు చేయిస్తావు?"

కృష్ణుడు ముఖం గంభీరంగా పెట్టి, మందహాసం చేస్తూ "గోప! రేపు అందుకు తగిన సమయం. అప్పుడు పర్వతోత్సవాలకు ఏర్పాట్లు


# ★ హరివంశం

"కోయింను అన్నాడు. అని గలగలా నవ్వాడు. "రోహిణీ! అటూ గా! తండ్రీ!" అంది. యశోద ముఖం శరత్కాలంలో నదిలోని నీళ్ళ వలె కలక తేరింది. "తండ్రీ! మామయ్యనుగూడా రప్పించమని మీ నాన్నతో చెప్పు" అంది.

"నాకు ఈ సంగతి ఒకరు చెప్పాలా ఏమిటి? ఇవ్వాళ్లే మనుష్యులను పంపిస్తున్నాను" అన్నాడు నందుడు. అంతలో ఆలోచనలో పడినాడు. అతని ముఖంలో ఒకటరెండు దుఃఖపు రేఖలు కన్పించి కన్పించని శరత్కాల మేఘాలవాల్కినితో తేలాయి. ఒక్క రోహిణికి తప్ప మరి ఇంకొకరికి అతనిలో వచ్చిన ఆ మార్పు కన్పించలేదు. అర్థము కాలేదు. "నందయ్యా! నీ మనస్సు నాకు అర్థమైంది. కృష్ణయ్య తండ్రికి అన్నీ తెలుసు. దేనికైనా సమయం రావాలి" అన్నది. "అదే! అదే! నేనూ అనుకుంటున్నది" అన్నాడు నందుడు. యశోదకు వారి మాటలు అర్థం కాలేదు. ఆ మాటలకు అర్థం ఏమిటని కూడా ఆమె వారిని అడగలేదు. ఇంతవరకు ఇటివంటి నిగూఢార్థ వికరితాలైన సంభాషణలు ఆ యింటిలో చాలాసార్లు జరిగినాయి. యశోద ఎప్పుడూ పట్టించుకోలేదు. పట్టించుకోవాలనే మనసైతే ఆ కూడా కాదు యశోద. ఆమెకు ధైర్యంగా వున్న భక్తి అటువంటిది. రోహిణీదేవియంగా వున్న గౌరవం అటువంటిది. ఈ రోజున నందుడు ఆ సంభాషణను అంతటితో సాగపెట్టలేదు. యశోదను సంబోధించి "గోపీ! నువ్వు ఎప్పుడైనా వసుదేవయ్యతో మాట్లాడుతుంటే విన్నావు కదే?" అన్నాడు. యశోద విన్నది. కాని ఆమెకు ధీర్ఘ అన్న ఆ మాటలలో వున్న అర్థం గోచరం కాలేదు. నందుడు మళ్ళీ అన్నాడు: "కృష్ణయ్య మాట్లాడుతూ వుంటే, అచ్చు మన వసుదేవుడుగారు మాట్లాడుతున్నట్లు వుంటుంది." యశోదకు ఆ మాట అర్థమైంది. కాలేదు. "నాన్నా! రోహిణీ అమ్మవారికి ఊరికే తెలుస్తుందా?" అన్నది. 'ఒసే! పిచ్చిదానా!' అన్నది రోహిణి. యశోద 'నిజమే! నేను పిచ్చిదాన్ని. మీరు కాదు!" అన్నట్లు కిలకిలా నవ్వింది. శరత్తులో కాశపుష్పాలు వికసించినట్లు వుంది ఆ నవ్వు. శరన్మేఘాలు చంద్రుని కాంతిని పోసుకొని, పిలపిలా విరిసినట్లు వుంది ఆ నవ్వు. యమునలో హంసలు రెక్కలు విదిర్చి నీళ్ళను తట్టగ ఆ నీళ్లు ముత్యాలు కట్టి జలజల రాల్చినట్లు, సూర్యుని కిరణాలను తనలో ఆకట్టుకొని ఇంద్రధనస్సులను నిర్మిస్తున్నట్లు వుంది ఆ నవ్వు.

"కృష్ణుడు నవ్వాడు! యశోదా! నువ్వు పిచ్చిదానవు కాదు. మా అమ్మ, రోహిణీ అమ్మకు పిచ్చి, నందయ్యకు పిచ్చి. ఏం! బలరామా! ఏమంటావు?"

బలరాముడు ఏమీ అనలేదు. అవును, అవును, అంటూ నవ్వాడు. తిరిగి మళ్ళీ అంతా నవ్వులకు పడినారు. ఆ నవ్వులు పువ్వులై శరత్కాల ప్రతీకాశాలై బృందావనం అంతటా గుపించాయి. ఆకాశంలో వ్యాపించాయి. సితవర్ణాంబు దాక్షిణ్యాలై, హంసహార విజితాలై, పూర్ణచంద్రాముల్లసితాలై, పటాభిషిక్తుడైన రాజకుమారుని విభవాన్నివోలె ప్రకాశించాయి. అమృతపయోధి ఫేనపటలములవలె, నక్షత్ర పుంజముల రేఖల, చందన పంకపూటముల పద్ధతిని చంద్రప్రభాపూరముల వాసన, కుముదచ్ఛవి విపరముల విధముస, ముక్తాముక్తాసమూహములవలె, మధురసుందర కలకలనాలు వోయినాయి. యశోద మనస్సువోలె అచ్ఛములు, స్వచ్ఛములు, అయి దిక్కులలో పిచ్ఛలించాయి. నందుడు మిథిలకు వేగులయినవారిని చిగి భోవమునదిని సకుటుంబంగా తోడురాగలందిగా పంపించాడు. ఈర్ష్యగకు సమ్రగసమ్య విభవాలను చేకూరుస్తూ శరన్మాస సంపద ప్రవహించింది. వెలిసమిల్లు నిమ్మగ్నములలో తెలినవ్వుల మెలుకలొత్తాయి. బంధూక తిలకలు, సౌగంధిక కర్ణావతంసలు, సరోత్పలబంధు భూషితలు గోపికలు, మూర్తి శరత్ సౌందర్య ప్రశస్తలు, వన్నెల విన్నాణాల చిన్నెలు మీరారు. తారకిత గగనచక్రంతో రాసినో అనగా ఆ స్త్రీలు తోగ పువ్వుల నవ్వులతో చివ్వరేగాయి. కాసారాలు నిర్మల పారస్పర సౌందర్యాలయినాయి. పగళ్లు పల్లవులు పొలాలకు పోతున్నారు. గోవర్ధనగిరి వద్ద సమాగ్రముగను, స్థలాంతరాగము జరుపుతున్నారు. అలగునారి పూతీలను కలమునోనిన చలువపోటులా కుమ్మరుతున్న గాలులు వచనై, మొగులులేరియొంచి తలకొత్తు ముఖాలలో చెమటలు ఆరుస్తున్నాయి. శరత్కుసుమా పీడాలయిన పర్వతాలు; కశోరత్నాలయ్యాలు, నర్మమూర్తులు అయిన వనాలు; విజంతము లేనపుంజరాలను వోలి విరాజిలుతున్న మేఘాలు; విజలము, విమలము అయిన ఆకాశం; పర్ణోత్కర ఘనాలైన వృక్షాలు — బృందావనం అంతా శరత్ విభవ సామగ్ర్యమై శోభిల్లుతోంది.



గోవర్ధనపర్వతోత్సవ దర్శనోత్సుకులై, నానా ప్రదేశాల నుంచి గోపకులు బృందావనం చేరుకుంటున్నారు. మిథిలనుండి కుంభుడు, సకుటుంబంగా పాటబండిపై బయలుదేరినాడు. నర్మద అతని భార్య. ఆగినవారికి లేదనకుండా అతిథులకు దుగ్ధదధిక్షీర దానాలు చేస్తూ, తన పేరును అవిరత అన్వర్థం చేసుకుంది. ఆ దంపతులకు ఇద్దరు పిల్లలు. ఒక పిల్లవాడు. ఒక ఆడపిల్ల. పిల్ల పేరు నీల. పిల్లవాడు శ్రీధాముడు. శ్రీధాముడు అంతగా అల్లరి పిల్లవాడు కాదు. దారిపొడుగున నీల చేసిన అల్లరే అల్లరి. నీలకు కన్పించిన చెట్ల పేరన్నీ తండ్రి చెప్పాలి. అందమైన పూవు కన్పిస్తే కోసి ఇవ్వాలి. రాత్రి వేళలలో వెన్నెలలు కాసేటప్పుడు నీల బండిలో కూర్చుంటుంది. గమనీయమైన గీతాలను పాడుతూ నవ్వుతూ వుంటుంది. శరత్తులో ఆ రాత్రులు నీల అందాన్ని పోలి చిత్రచారు మహోత్సవాలవుతున్నాయి. "ఈడు వస్తున్న పిల్లకు ఈ ఆటలేమిటే?" అని తల్లి అంటే, ఆ తండ్రి తల్లిని "అబ్బో! మనం అల్లరులు చేయకుండానే పెద్దవాళ్లం అయినాము" అంటాడు. "సరేలే! నీవు పూరుకో" అంటుంది. "నేను పూరుకుంటాను, కాని, ఆ మేనత్తకుమారుడు పూరుకోవద్దు. ఆ పిల్లవాడు మహా గడుసువాడని వింటున్నాను" అంటుంది నర్మద. నీల సిగ్గుపడుతుంది. "అమ్మా! యశోదమ్మగారి అబ్బాయి నల్లనివాడని వింటున్నాము. వాడికి నీవు పెళ్లి చేస్తుంటావా? ఒసే! నర్మదా! ఆ పిల్లవాడి నల్లతనం ఈ పిల్ల సొంటికికూడా రాదూనా" అంటాడు కుంభుడు. "అటూగా! మనకు నందయ్యగారి అబ్బాయివంటి అల్లుడు దొరుకుతున్నందుకే సంతోషించక, ఈ ఆలోచనలు పోనీయకూడదా! బాగావుంది" అంటుంది నర్మద. కుంభుడు పకపకా నవ్వుతాడు. బండిని గాదకొ తోలుతాడు. "ఏమేవ్! అప్పుడే అల్లుణ్ణి వెనకేసుకు వస్తున్నావు. నిజంగా అల్లుడే అయితే మనుష్యుల్ని బతకనిస్తాడా! నీకు ఆ నందయ్య సంగతి తెలుసుగా! యశోదను పంపమని ఎన్నిసార్లు కబుర్లు పెట్టినా, ఒక్కసారన్నా పంపించాడా! ఆ కృష్ణయ్యనే అల్లుడుగాని తెలియదు" అన్నాడు. "అయినా అమ్మాయిని వీర్యశుల్కను చేశాముగా" అన్నది నర్మద. నిట్టూర్చింది. కుంభుని సంతోషం అంతా ఒక్కసారి చల్లారిపోయింది. అతనికి తన కుమార్తెను ఏ విధంగా వీర్యశుల్కను చేసింది మనస్సులో మెదిలింది. బండి తోలుతూ ఆ విషయాన్ని గూర్చి అతడు ఆలోచన చేశాడు. ఆలోచన చేస్తూ బండి తోలాడు. అతడు ఆలోచనలో పడటం చూచి బండిలో అంతా సద్దుమణిగారు. నీల తల్లి ఒడిలో తలదూర్చి పిల్లిపిల్లవలె ఒదిగిపోయింది.

కుంభుడు ఆలోచన చేస్తున్నాడు. తన మందలోనికి ఆ ఆంబోతులు ఎట్లా వచ్చాయో అతనికి తెలియదు. ఎవరి మందలలోనుండైనా తప్పించుకువచ్చాయేమో అనుకున్నాడు. వాటికోసం ఎవ్వరూ వెతుక్కుంటూరాలేదు. అదే అతనికి విచిత్రమనిపించింది. అటువంటి ఆంబోతులను ఎవరు వదులుకుంటారు? కాని వదులుకున్నారు! కుంభుడు కొన్నిపూటలు వాటినిగూర్చి చాటించాడు: "ఏవో ఆంబోతులు తప్పించుకువచ్చాయి; మా మందలో చేరాయి; యజమానులు ఎవరో, వాటిని తోలుకుపోవచ్చును" అని. అప్పుడుకూడా యెవ్వరూ రాలేదు. దూరదేశాలనుండి అతిథులు యెవరైనా మిథిలకు వస్తే, వారితో చెప్పేడు. వారు ఆ ఆంబోతుల సంగతి తమకు తెలియదన్నారు. ఆ ఆంబోతులు అట్లా తన మందలోనే కలిసిపోయినాయి. మొదట్లో అంతా బాగానే వుంది. కాని కాలంగడుస్తున్నకొద్దీ ఆ ఆంబోతులు బలిసిపోయినాయి. మిథిలలో తక్కిన మందలలోని పశువులను చిర పోరాటం పెట్టుకొని ఓడించి, తోలివేస్తున్నాయి. అవి పారిపోకుండా నిలిస్తే చంపివేస్తున్నాయి. ఆవులుగాని, దూడలుగాని కన్పించటం భయం; వాటిని అవి ప్రతి నియమం లేదు. దబ్బేట్లు పొడుస్తున్నాయి. ఎవ్వరైనా బలియులైనవాళ్లు వచ్చి, అవి మాయిద్దామన్నా అసాధ్యమైపోయింది. వాటిని అంటి చీకి కూడా గ్రహించటం లేదు. ఎవరైనా ధైర్యం చేసి ముందుకువస్తే వారి పశువులను వెంటబడి తరుముతాయి. వాటికి ఇది కోడ, ఇది కాదు అని లేదు. ఎటువంటి గుర్రమైనా అంతగా దాటివేస్తున్నాయి. చేలను నాశనం చేస్తున్నాయి. రాత్రి, పగలు, లేదు వాటికి. రాత్రిపూట మరీ రెచ్చిపోతున్నాయి. చేలల్లోపడి పంటలు మేసివేస్తున్నాయి. కాపున్నవాళ్ళు ఏమన్నా చేస్తే, వారికి దంపుతున్నాయి. అవి అక్కడివారికి మృత్యుదేవత అపరావతారాలుగా కన్పించాయి. తానేమో, పెద్దోడు. ఎంత బలవంతులుకూడా వాటిని ఎవ్వరూ ఏమీ చేయడానికి జంకుతున్నారు. ఏమి చెయ్యాలన్నా వారికి ధైర్యం చాలటం లేదు. అప్పుడు అంతా రాజు దగ్గరకు పోయినారు. ఈ ఆంబోతులను గురించి చెప్పుకున్నారు: "మహారాజా! కుంభుని మందలో ఏడు వృషభాలు చేరాయి. అవి సామదుర్మార్గంగా చరిస్తున్నాయి. మా మందలను బ్రతకనీయటం లేదు. మా చేలల్లోపడి పంటను మిగలనీయటం లేదు. అవి మామూలు ఆంబోతులు కావు. మీరు మమ్మల్ని రక్షించాలి. మా చేటును మీరు కాపాడకపోతే ఇంకా ఎవరు కాపాడతారు? యముడు వచ్చినా లొంగే ఆంబోతులు కావు అవి. మీకు ప్రజలు కావాలనుకుంటే, ఏదో నాయం ఆలోచించి, ఈ ఆంబోతుల బాధ మాకు తప్పించాలి." అప్పుడు రాజు తన్ను పిలిపించాడు. "కుంభా! నీ వృషభాలు భూములను పాడుచేస్తున్నాయట; ప్రజలు నిల్వలేకుండా వున్నామని మొరపెట్టుకుంటున్నారు. నీవేమో దొంగవు గాని ఉచ్ఛపవు కావు. నిన్ను ఏమీ అనడానికి లేదు. అట్లా అనకూడదు. అట్లా అని ప్రజలను ఆంబోతుల బాధను సహించమంటానా? నువ్వు ఆ ఆంబోతులను పట్టించు; కట్టించు లేదా ఎద్దు పట్టించు; సాధ్యం కాదనుకుంటే అడవులలోనికి తోలించు; నీవు సామాన్యుడవు కాదుగదా! లోగడ గొప్పవారు చుట్టాలు కలవాడవు నీకు సాధ్యంకానిది లేదు. త్వరగా ఏదో చేయించకపోతే, ప్రమాదం వస్తుంది సుమా!" అని మందలించనూ కాకుండా, హెచ్చరించనూ కాకుండా, అనవలసిన నాల్గు మాటలు అని, చెప్పవలసిన నాల్గుమాటలు చెప్పి, సెలవు ఇప్పించాడు. ఆ తర్వాత ఆ ఆంబోతులను పట్టించడానికి తాను పడిన యాతనలు తనకు తెలుసు; ఆ భగవంతుడికి తెలుసు. అసలు ఆ ఆంబోతులతో పడుతున్న యాతన ఎంతని చెప్పుకోవాలి తనకు జీవితం ఈ ఆంబోతులతో నరకం అయిపోయింది. ఆ వృషభాలను పల్లెములు వేసి పట్టిద్దామని, ఓడను త్రిప్పి లొంగతీద్దామని, తాళ్లతో బంధిద్దామని, దొడ్డిలో పెట్టి పొడిపిద్దామని, సున్యాతో లి అంకెకు తెద్దామని, చేసిన ప్రయత్నాలన్నీ వమ్మయిపోయినాయి. వాటిని అందజేయడానికి పన్నిన అన్ని ఉపాయాలు సున్నాలు అయినాయి. ఆ పశువుల చేతి పోటు పడి, ప్రేగులు పడి, తొక్కబడి, చిక్కబడి, అలిసిపోయి, కాళ్ళు చెడి, ఎందరో ఉద్దండులు, వాటికి, వాటికి దొరయైన తనకు నమస్కారం పెట్టి వెళ్ళిపోయారు. అప్పుడు తనకు ఏమీ తోచలేదు. వీటి బారినుండి ఎట్లాగో ఎక్కడో ఒకండి తీరాలి. వాటి రప్పించాలంటే, తనకు ఒక్కటే ఉపాయం తోచింది జనకుడు సీతకు తగిన వరుడు కావాలనుకుని ఆమెను వీర్యశుల్కను చేశాడు. తానుకూడా తన కుమార్తెను అందచందాలలో సీతకు ఎంతమాత్రము తీసిపోని దాన్ని, ఇప్పుడు వీర్యశుల్కను చేసే! ఆ ఆలోచన తనకు వచ్చింది. అంతే; ఆ విషయాన్ని అన్ని మందలలోను చాటించి అంతలో బృందావనంనుండి, కబురు రాగా, తాను గోవర్ధన పర్వతోత్సవాలకు బయలుదేరినాడు కుంభుడు తనమనస్సులో అనుకున్నాడు: నేను బయలుదేరింది ఈ ఉత్సవానికా! ఆ పశువులను దండడానికి

(46-వ పేజి చూడుడు)

# రాశిఫలాలు

**దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి**

20-4-1960 బుధవారం మొదలు 26-4-1960 మంగళవారం వరకు.

## మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ధన విషయంలోమాత్రం కొన్ని చిక్కులు కనిపిస్తవి. కాని వృత్తిలో అభివృద్ధి కలుగుతుంది. ఏ పని ప్రారంభించినా స్వశక్తితోను పాటివారి ఆదరాభిమానాలు లభించటంవల్ల జయప్రదంగా నెరవేరుతవి. రాజకీయ రంగంలో ఇంతకుముందు ఉన్నటువంటి పోటీ క్రమక్రమంగా తొలగిపోతుంది. ధర్మకార్యాలు సుఖంగా నెరవేర్చగలుగుతారు. స్త్రీ విభాగాల సమ్మతి కలిగినటువంటి [illegible] పెద్దమనుష్యులతో స్నేహం లభిస్తుంది [illegible] మైన సమయం.

ఖర్చులు విపరీతం [illegible] టంవల్ల మొదట క్రమంగా తోచినా చివరకు మీ పనులకు తగినంత ధనసహాయం లభిస్తుంది. వారాంతంలో అనారోగ్యం చేస్తుంది. 20, 21 తేదీలలో నిష్ఠుర వార్తలు, పొరపాట్లు చేయటం.

* * *

## వృషభం :

(కృత్తిక 2, 3, 4, పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)

ప్రస్తుతం హోదా పెరగటంవల్ల ఉత్సాహంగానే ఉంటుంది. కాని బాధ్యతలు పైన పడటంవల్ల శ్రమపడవలసివస్తుంది ఆదాయం మీరు అనుకున్నంత విశేషంగా పెరగదు. సంఘంలో పేరు ప్రతిష్ఠలు పంచ [illegible] బంధువుల కొండకు ప్రయాణం చేయవలసివస్తుంది. సభలు, ఆర్భాటాలు మొదలయినవి [illegible]. కొన్ని సమయాలలో పొరపాటు కార్యాలకు దిగవలసిరావటంవల్ల మొదట ఆందోళనకలుగుతుంది కాని దైవానుగ్రహంవల్ల కార్యసిద్ధి పొందగలుగుతారు. మీ అంతరంగిక విషయాలలో ఇతరుల [illegible] కలిగించుకోకుండా చూచుకొనండి. కుటుంబంలో సుఖసౌఖ్యాలు లభిస్తవి వ్యవహారరంగంలో అనుకూలమైన కాలం. 23, 24 లలో ధనలాభం, సంఘ గౌరవం, అధిక సంచారం.

* * *

## మిథునం :

(మృగశిర 3, 4 పా., ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ముఖ్యంగా ఈ వారం చాలా ప్రశాంతంగా ఉంటుంది. కుటుంబంలోనివారు మీ మాటను గౌరవిస్తారు. తలపెట్టిన పనులు ఏకాలంలో సంతృప్తికరంగా జరుగుతవి. అయితే మీ స్వంత ఉపయోగం నిమిత్తం చేసిన ప్రయత్నాలు నిదానంగా నెరవేరుతవి పిల్లలమూలంగా సంతోష సౌఖ్యాలు లభిస్తవి. సాధారణంగా ప్రతి విషయంలోనూ ఇతరుల ప్రోత్సాహం లేనిదే స్వతంత్రించి ఏ పనిలోను ప్రవేశించలేకపోతారు. బంధుమిత్రులవద్దనుంచి అనుకూల వార్తలు తెలుస్తవి ఇతరుల [illegible]

> **గ్రహస్థితి**
>
> మేషంలో సూర్యుడు, సింహంలో రాహువు, ధనుస్సులో గురు శనులు, కుంభంలో కుజ కేతువులు, మీనంలో బుధ శుక్రులు, మకర కుంభ మీన మేషాలలో చంద్రుడు.

గించుకుని అనవసరంగా శ్రమ పైన పెట్టుకోవద్దు. పుణ్యకథా కాలక్షేపములు పెద్దలతో మైత్రి మొదలయినవాటితో కాలం జరుగుతుంది 20, 21 తేదులలో అదృష్ట సూచనలు. వ్యవహార జయం, కలహ ప్రసంగాలు.

* * *

## కర్కాటకం :

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష)

భాగ్యయోగం కలిగేటట్లు కనిపిస్తుంది. కాని, సమయానికి చేతికి అందదు. శ్రమమాత్రం విశేషంగా ఉంటుంది. అధికారులతో మైత్రి లభిస్తుంది కాని అందువల్ల మీరు అనుకున్నంత ప్రయోజనం ఉండదు. గౌరవం పెరుగుతుంది. విశేషంగా పెట్టుబడి పెట్టి కార్యభారం పైన వేసుకుంటారు. వారం మధ్యలో మామూలు మాటలకూడా కలహాలకు దారితీయగల అవకాశాలున్నవి. కుటుంబంలో ఖర్చులు పెరిగినా సంతృప్తి సౌఖ్యము కనుపించవు. వృత్తిసంద్యంగాలో పాటివారివల్ల మనస్సుకు చికాకు కలుగుతుంది. పిల్లలఆరోగ్యంగురించి జాగ్రత్తగా ఉండవలసిన సమయం. ప్రయాణాలు సుఖంగా జరిగే అవకాశాలు లేవు. 21 22 తేదీలలో అపవాదులు, కృతఘ్నత. చోరభయం.

* * *

## సింహం :

(మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

కొన్ని బాధ్యతలను తీర్చుకుని విముక్తిగా ఉండాలనుకునేసమయానికి క్రొత్త సమస్యలు ఎదురౌతూ ఉంటవి. కాని మీరు పట్టుదలతో ఉండటంవల్ల జయం పొందగలుగుతారు. ఆదాయం బాగుంటుంది సత్కార్యాలలోపాలోని వారు [illegible] ఒకమార్గానికి తీసుకుని రాగలుగుతారు. వృత్తివ్యాపారాలకు సంబంధించినపనులలో కొంత మందం కనుపిస్తుంది. ధనసంబంధమైన శ్రమ ఇంతవరకు ముందుకవచ్చి క్రమంగా తగ్గుతుంది. కుటుంబంలోనివారి ఆరోగ్యం బాగా ఉంటుంది. కోర్టు వ్యవహారాలలో పనులు ముమ్మరంగా జరుగవు. ప్రారంభించిన పుణ్యకార్యాలు ఆలస్యం కాగలసూచనలున్నవి. సాధ్యమైనంతవరకు అప్పులు చేయకుండా ఉండటానికి ప్రయత్నించండి 23, 24 తేదీలలో శరీరం [illegible], అధికవ్యయం.

* * *

## కన్య

(ఉత్తర 2, 3, 4 పా., హస్త, చిత్త 1, 2 పా.)

అతి ముఖ్యమైన విషయాలనుగురించిన ఆలోచనలు ప్రయత్నాలు ఆరంభం అవుతవి. ఇతరులసహాయం లభించటానికి ఆలస్యం అవుతుంది. ధనసంబంధమైన ఆందోళన క్రమంగా తొలగిపోతుంది. దూరముగువున్న బంధువులవద్దనుంచి శుభవార్తలు తెలుస్తవి. విలాసవినోదకార్యక్రమాలు, విలువగల వస్తువులు కొనటం మొదలయినవాటికి ధనం విశేషంగా ఖర్చుచేస్తారు. ముందుపొరపాట్లు చేసి అనంతరం వివేచనంగా సర్దుబాటు చేసుకొనగలుగుతారు. దూరావ్య [illegible] దిక్కులనుంచి లాభవార్తలు తెలుస్తవి. యాత్రలు మొదలయినవి కొనటానికి అనుకూలమైన సమయం. ఇంతకుముందు ఇతరులకు చెప్పినమాట నెరవేర్చుకోగలుగుతారు. 25, 26 కార్యభారం అధికం, బంధువులవల్ల నిష్ఠురాలు.

* * *

## తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

సాధ్యమైనంతవరకు ఉద్రేకాన్ని తగ్గించుకుని ప్రవర్తించటం అవసరం. శ్రమను లెక్కచేయకుండా పనులు నెరవేర్చగలుగు

తారు. ఆదాయం కూడా బాగానే ఉంటుంది. ఎప్పుడూ ఏదో ఒకపని కల్పించుకుని విజయం పొందటం నిమిత్తం ప్రయత్నిస్తూ ఉంటారు. అయితే తోటివారి ఆదరాభిమానాలు లభించక పోవటంవల్ల నిరుత్సాహం కలుగుతుంది. బంధువుల వద్ద నుంచి రావలసినవార్తలు సకాలంలో అందక మనస్సుకు ఆందోళన కలుగుతుంది. కాని చివరకు ఆలోచిస్తే అన్నీ అనుకూల మార్గంలోనే ఉంటవి. వృత్తి వ్యాపారాలలో త్రిప్తి అధికంగా ఉంటుంది. కాని, ఇంతకుముందు మీరు ఎదురుచూడని మార్గంలో ధనలాభం కనుపిస్తుంది. వారాంతంలో తక్కువ అంతస్తులో ఉండే వారితో విరోధాలు రాగలవు. 23, 24 లలో వృత్తిలో శ్రమ, కలహాలు.

* * *

## వృశ్చికం:

(విశాఖ 4 వ పాదం. అనూరాధ, జ్యేష్ఠ).

మొదట్లో సాధారణమైన ఆటంకాలు కనుపిస్తూ ఉంటవి. కాని అంతమాత్రం చేత నిరుత్సాహపడవలసిన అవసరం ఎంతమాత్రం లేదు. ధనాదాయం బాగుంటుంది. బంధువర్గంలో మంచిపేరు లభిస్తుంది. శుభకార్యాలలో పాల్గొంటారు. స్థిరాస్తులు కొనే ప్రయత్నాలు అనుకూలించగల సమయం. అధికారులతో అభిప్రాయ భేదాలు రాగల అవకాశాలున్నవి. లోగడ చేసిన కొన్ని పనులు ఈ సమయంలో కష్టాలకు దారితీసేట్టు కనుపిస్తవి. కాని బుద్ధిబలంతో సకాలంలో జాగ్రత్తపడి తప్పించుకో గలుగుతారు. పిల్లలమూలంగా సుఖసౌఖ్యాలు లభిస్తవి. వారాంతంలో మీ పొరపాటువల్ల నష్టం కలిగే సూచనలున్నవి. కుటుంబంలోని వారి ఆరోగ్యం బాగుండదు. 20, 21, 22 తేదీలలో స్నేహితులవల్ల ధనవ్యయం, పనులలో ఆలస్యం.

* * *

## ధనుస్సు:

(మూల. పూర్వాషాఢ. ఉత్తరాషాఢ పా. 1)

మీరు మామూలుగా చేసే పనులుకూడా చురుకుగా చేయలేకపోతారు. మనస్సులో ఆతురతమాత్రం అధికంగా ఉంటుంది. ఎవరితో ఏమాట మాట్లాడినా విపరీతమైన అర్థాలు కల్పిస్తారు. దూరప్రయాణాలు చేయవలసి వస్తుంది. గౌరవం నిలబెట్టుకొనటం నిమిత్తం అనవసరమైన ఖర్చులు పెంచుకుంటారు. కుటుంబంలోని వారి ఆరోగ్యం సంతృప్తికరంగా ఉండదు. ఇతరులవద్దనుంచి రావలసిన ధనంనిమిత్తం కలహ ప్రసంగాలు మాత్రం జరుగుతవి. కాని ఫలితం కనుపించదు. వ్యవహార రంగంలో కొంతవరకు అనుకూలత ఉంటుంది. ప్రస్తుతం తలపెటిన శుభకార్య ప్రయత్నాలు మీ మనస్సుకు కలవరపెట్టగల అవకాశాలున్నవి. 25, 26 లలో వృత్తిలో అభివృద్ధి, కళత్ర ద్రవ్యలాభం, అధికారులవల్ల అనుకూలత.

## మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా,
శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

కార్యరంగంలో ప్రవేశిస్తే ముందు ఏమవుతుందో తెలియదు. మనస్సు వెనుకకు లాగుతూ ఉంటుంది. తప్పనిసరిగా భారం పైన వేసుకోవలసివస్తుంది. ధనసంబంధమైన సమస్యలను ఎదుర్కొనవలసి వస్తుంది. ఏది ఏమైనా దైవబలంవల్ల గౌరవం దక్కుతుంది. మనో నిబ్బరంతో విజయం సాధించగలుగుతారు. వృత్తి ఉద్యోగాలలో మీ అభిప్రాయానికి తగినట్లు సమర్థులైన పెద్దమనుష్యులసహాయం లభిస్తుంది. ఒకరిద్దరు మిత్రులు మిమ్మల్ని గురించి నిరసన భావంతో ఉన్నట్లు తెలుస్తుంది. కుటుంబంలో కలహప్రసంగాలు చోటుచేసుకోగల అవకాశాలున్నవి. కాని, వెంటనే సమసిపోగలవు. ప్రస్తుతం ఆడంబరం తగ్గించుకొనటం అవసరం. 23, 24 తేదీలలో శుభ ప్రసంగాలు, శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. వ్యవహారజయం.

* * *

## కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం,
పూ. భాద్ర 1, 2, 3 పా)

మీరు ఎంతో సుఖంగా ఉన్నట్లు ఎదటివారు భావిస్తుంటారు. కొంతవరకు మీ పరిస్థితులుకూడా అందుకు అనుకూలంగానే ఉంటవి. ఆదాయంతోపాటు ఖర్చులుకూడా విపరీతం కావటంవల్ల ఎప్పటికప్పుడు యథాస్థితిలోనే ఉంటారు. క్రొత్త మార్గాలలో ధనార్జన ప్రయత్నాలు చేస్తారు. కాని కలిసివచ్చే సమయం కాదు. స్నేహితుల కలహాలలో మీరుకూడా భాగం పంచుకోవలసి వస్తుంది. వారం రెండవభాగంలో అధికారులవల్ల సహాయం లభిస్తుంది. మీరు ఎదురుచూస్తున్న వార్తలు అందక పోవచ్చు. మీ తొందరపాటువల్ల ఎదటివారిని నొప్పించటం జరుగుతుంది. 20, 21 లలో సౌఖ్యలోపం, కలహభయం, పుణ్యకార్యాలు.

* * *

## మీనం:

మీరు ఎవరిని ప్రేమిస్తారో వారివల్లనే మీకు అపకారం జరిగేసూచనలున్నవి. చేతికి అందబోయే ఫలితం చివర సమయంలో తప్పిపోతుంది. గౌరవంమాత్రం బాగుంటుంది. క్రొత్త మనుష్యులతో వ్యాపార సంబంధమైన లావాదేవీలు, అందుకు సంబంధించిన ప్రసంగాలు ఆరంభమవుతవి. అయితే నిదానంగా అనుకూలిస్తవి. కుటుంబంలోనివారి ఆరోగ్యంమాత్రం సంతృప్తికరంగా ఉండదు. లోగడ చేసినపనులవల్ల అశాంతికలిగినా భగవంతునిదయవల్ల ముందుముందు అదృష్టం కలిసివచ్చే సూచనలు ఈ సమయంలో కనిపిస్తవి. యథార్థం మాట్లాడటంవల్ల తాత్కాలికంగా కొన్ని చిక్కులు రాగలవు. కాని, నిదానంగా సర్దుబాటు అవుతవి. ముఖ్యంగా ఓర్పు అవసరం. 23, 24 లలో శుభకార్య ప్రయత్నాలు, విలువగలవస్తువు కొంటారు. ధనలాభం. ★

ఆయుర్వేదౌషధములు.
శాస్త్రీయముగాను, నమ్మకముగాను తయారుచేయు సంస్థ.
వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం.
చింతలూరు.
ఆలమూరు పోస్టు ★ తూర్పుగోదావరిజిల్లా.
ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు, ఏజన్సీలు కలవు.
హైదరాబాదు బ్రాంచి : 712. సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్స్.
సికింద్రాబాదు బ్రాంచి : 7-2-148 హిస్సాంగంజి, పాత పోలీసుస్టేషను ఎదుట.

# వనితాలోకం



## ఆడవారూ -

## ఆలవాట్లూ

> చెప్పుడు మాటలు వినడం—
> చేబదులు తీసుకోవడం—
> చిరుతిళ్ళు తినడం—
> —ఈ అలవాట్లు మానాలి.

(ఆయిన ఇంటివారి అలవాట్లు వెక్కిరించడం-చిన్న యింటి వాసాలు లెక్కపెట్టడం వంటిది. అందులో ఆడవాళ్ళ అలవాట్లంటే వేరే చెప్పనే అక్కర్లేదు

మగవాళ్ళకూ అలవాట్లున్నట్టే మగువలకీ ఉంటాయి. ఆమాట కొస్తే అసలు వీళ్ళకున్నన్ని (మగవారికి) వాళ్ళకు ఉండనే వుండవు. కాని ఆడవాళ్ళ అలవాట్లు ఇంటికే పరిమితం. ఇంటి భవితవ్యం-వర్తమానం-కూడా వీళ్ళ (ఆడవాళ్ళ అలవాట్లమీద ఆధారపడినంత వాళ్ళ మీద పడవు. ఆడవాళ్ళంటే కొన్ని అలవాట్ల కూడిక !)

అలవాట్లు అనేవి జీవసహజం. మగ ఆడ భేదం అలవాట్లకు లేదు. ఎవరి అలవాట్లను బట్టి వాళ్ళకో ప్రత్యేకత ఉంటుంది. సంఘంలో ఒక మనిషిని వ్యక్తిగా—లోతుకి చూడాలనుకున్నప్పుడు అలవాట్లు ముఖ్యంగా చూడాలి.

ఇంతకూ అసలీ అలవాట్లకు అర్థం ఏమిటి? పుట్టుక చేత పూర్వజన్మ సంస్కారాన్ని బట్టి పెరిగిన పరిసరాల బట్టి అలవడే కొన్ని లక్షణాలే అలవాట్లు. ఆ అలవాట్లను పట్టి ఆ వ్యక్తిని మనం కొలవడానికి వీలవుతుంది

ఆడవాళ్ళకు సామాన్యంగా వాళ్ళు గడిపిన జీవితంలో ప్రత్యేకమైన కొన్ని అలవాట్లుంటాయి. అవి వాళ్ళకే స్వంతం. అంటే అవి స్త్రీసహజమైనవి పురుషలక్షణాలు కావన్నమాట. ఈ ఆడవాళ్ళ అలవాట్లు ముఖ్యంగా పనిపాట్లూ, చిరిపాట్లూ పొరపాట్లూ అని మూడురకాలు.

### పనిపాట్లు

ఇంటి ఇల్లాలి హృదయానికి పనిపాట్లు దర్పణం వంటివి. ఆమె నైపుణ్యం, లాలిత్యం, కళాపిపాస, రసప్రవృత్తి ఈ పనిపాట్లలో కళ్ళకు కట్టినట్లు కనిపిస్తాయి.

పనిపాట్లు చేయని ఇల్లాలు ఆడది కాదు. అసలది యిల్లాలూ కాదు. ఇంటిపని ఇల్లాలికి దినందిన కలాపం. కాలకృత్యం వంటిది. చిన్నపని. పెద్దపని అన్నీ ఆమె చక్కదిద్దుకోపోతే ఆమెకు ఆరోజు పొద్దెక్కదు. చీకటిపడదు.

> ### సరికొత్త సలహా!
> తీరిక సమయాలు—అవి ఆడవాళ్ళకు పరీక్షా సమయాలని నే ననుకుంటాను.
> తీరిక దొరకున్నాం బాబూ అనే వాళ్ళలో చాలామంది ఆడవాళ్ళు.
> తీరిక వారి కోరిక.
> కోరిక తీరగానే—తీరిక చేరగా రాగానే—అతివలు దాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.
> గోళ్ళు గిల్లుకోవడమో-గిరి కజ్జాలు పెట్టుకోవడమో-ఆ మాట ఈ మాట అనుకోవడమో వీటికింద తీరిక తీరపోతూ పరీక్షలో అతివలు తప్పుతున్నారు
> మన యిళ్ళలో లలిత కళల వికాసానికి, కుటుంబం ఆదాయం పెంచే ఏ చిన్న పరిశ్రమకయినా దోహదం చేయడం స్త్రీ ధర్మం.
> పరిశ్రమను శ్రమ అనుకుంటే ఆ తప్పు వారిదే. తీరిక సమయాలు కుటుంబంలో వృత్తి వికాసానికీ, ప్రవృత్తి వికాసానికీ కూడా స్త్రీలు వినియోగించాలి.

అయితే ఈ పనులన్నీ స్వయంగా ఇల్లాలు చక్కబెట్టుకుంటుందా అంటే...

నూటికి తొంభై మంది ఇల్లాళ్ళు ఇంచుమించు కాదు. ఓ పదిమంది ఇల్లాళ్ళు సొంతంగా అన్నీ చేసుకుంటారేమో. అంతే.

కాని ఈ తొంభై మంది కూడా పని మనుషులమీద ఆధారపడి, పనులు పురమాయించి ఇల్లు ఇల్లుగా ఉంచుతారు.

ఇంట్లో కొందరు పక్కింటి మాణిక్యమ్మనో, ఎదురింటి సుబ్బమ్మనో అవసరమైనప్పుడు పిలిచి సాయం పొందుతారు. ఆ సాయం ధనరూపంలో కాక వస్తు రూపంలో ముట్టజెపుతారు.

ఒక్కొక్క యిల్లాలికి గిన్నెలు చెంబులూ నిగనిగలాడేట్టు తోమించుకోవడం అలవాటు కదా. ఒక్కసారి తడి అయిన గాసునైనా మళ్ళీ తోమించి పొడిగా తుడిచి పెడితేగాని తృప్తిగా ఉండదు. తోమడంలో కనుక్కొని మరకవచ్చి గిన్నెలు గీతలుపడితే దానికి వాతలు పడ్డట్లు బాధపడుతుంది ఆ యిల్లాలు! అంతో మన స్టెయిన్‌లెస్ స్టీల్, ఇత్తడి, రాగిపాత్రలు కొట్టువచ్చినట్లు కనిపించేటట్టు పదిలపరుచుకుంటుంది ఒక్కొక్క యిల్లాలు. ఈ అలవాటు మెరుస్తూ ఆ గిన్నెలంత అందంగానూ ఉంటాయి. కాని కొందరు ఆడవాళ్ళు అశ్రద్ధ అలవాటయిపోయి వాళ్ళ మొగుడు తిరిగినట్లే వాళ్ళ చెంబు తప్పేలాలతో బాటు ఇంటిని మకిమకిలా చేస్తారు. ఆ యింట చెంబుతో మంచినీళ్ళు తాగితే మొక్కు తీర్చుకోడమే! ఆ సమయంలో మన మొహం కూడా ఆ చెంబులాగే సొట్టమకిలాడుతుంది!

ఇక ఊడ్చినయిల్లే పదిసార్లు నేల అరిగేటట్లు ఊడుస్తుంది ఒకావిడ. పనిదాన్ని రాచి

అంపొన బొట్టే "ఇదుగో ఆయనాల మూడు ఈ మూల చెత్త ఈ మూలనే ఉంది — ఎవ్వే విమిటే ఆ ఎడ్డెపనీ!— ఆ చాప అక్కడ తీసే ఉంచావూ! ఏదీ ఆ బల్లకింద!" ఇలా వెనకడితే పెత్తనం చెలాయిస్తారు మరి కొందరు. వీళ్ళ దగ్గర నాకు ముప్పై రోజులూ మామూలుగానే మాగా — పని మనుషులు మాత్రం నాలుగు ముగ్గురు అవలీలగా మారిపోతారు!

పనిపాట్లు చేసుకుంటూ పాట్లు మరచేందుకు పాటలు పాడుకుంటారు కొందరు ఇల్లాళ్లు.

'గయ్' మని సాధిస్తారు మరికొందరు.

ఇవతల చెంబు అవతల పెట్టకుండా కూర్చుని పురమాయించే ఆడవాళ్లు ఆడవాళ్లు కారని ఆడవాళ్లే అంటారు! మగవాళ్లూ ఒప్పుకుంటారు.

నగిషీ, నాజూకూ, నాణ్యం ఆడవాళ్ల పనుల్లో ఉంటం చాలామందికి తెలుసు. కుట్టుపని, నూలు వడకటం, వింటవంటలలో రకరకాల తయారీలు, సంగీతసాధన ఆడవాళ్ల అలవాట్ల కిందకే గనక స్త్రీ రాణియ్యవచ్చు.

## పరిపాటు

పరిపాటి అంటే అలవాటు అని అర్థం. కాని పరిపాటికి పూర్తి అనేది ఉండదు. ఒకసారి తప్పు అని అనుభవంలో తెలిసినా అది దిద్దుకోలేరు.

ఓసారి ఓ చాదస్తపు యిల్లాలు. అతి మడికొద్దీ గోమయం ఓ రాతిచిప్పలోనూ, పొంగటి గొంగూర పులుసు ఆ పక్కనే మరో రాతిచిప్పలోనూ పెట్టి మతిమరుపు కొద్దీ ఇది అనుకుని అది విస్తట్లో వడ్డేసుకుంది(ట) నయమే! అలా మరోరి కంచంలోనే వేసే ఎగురువడ్డనలు జరిగేం కదా ఖర్మకి!

మా ఇంటావిడకి కొన్ని చిత్రమయిన పరిపాట్లున్నాయి. అందులో ఒకటి దాపరికాల అలవాటు! ఆవిడ వస్తూ పెనసించే నలభై రూపాయల మీదుగా నాలుగువందల దాకా మనకూ వంగా తిరగమోత పెట్టెల్లోనూ, బుండి చెంబుల్లోనూ, అమాందస్తాల్లోనూ దాచేసుంది. ఎంతో కొండిచుటూ ఆవిడ చేసే దాపరికం యింతా అంతా కాదు. కుడిపక్క పాలవాడి కివ్వవలసిన రొక్కం, ఎడంప్రక్క ఎవరో యిచ్చిన బాకీబాపతు ఇలా ఏవేవో దాచిపెట్టుకుంది. ఈ దాపరికాల విషయంలో ఆవిడ దొక అష్టావధానం!

పరిపాట్లలో పొరపాట్లని నలుగురూ ఒక్క చెప్పేవి ఆడవాళ్ళకు మరో రెండు ఉన్నాయి. ఒకటి పుట్టింటికి మెట్టినింటి చిట్టింట పాటునించీ దోచిపెట్టాలనుకోడం! ఇలా అన్నానని ఏమన్నా గాని నలుగురూ నవ్వి ఊరుకోవచ్చు. సామాన్యంగా కొన్ని సంసారాల్లో ఈ ఫిర్యాదులు వింటూ నేవుంటాం. ఆయా పల్లె సదరు సౌదరీమణులు ఆయా పరిపాటు పొరపాట్లుగా కాకపోయినా గ్రహపాటనయినా గుర్తించి మానేయడం మంచిదని నా సలహా! ఎందుకయినా మంచిది. ఇది ఎక్కడికక్కడ తుంచేయడం మంచి పెంగే ఉపమే!

పుట్టింటిమీద అభిమానం ఉండొచ్చు. ఉండాలి. కాని అది మెట్టినింటిని గుల్ల చేసేదిగా సంకుచితమూ కుచ్చితమూ కాకూడదు. లేకపోతే అది దురభిమానమూ, ద్రోహమూ అనిపించుకుంటుంది.

వసారు గాలిని ఆడవారూ పిచ్చాపాటీ కబుర్లకి ఆ పంచకి, ఈ పంచకి తీరిక వేళ చేరి 'ఏమిటే మీయింట్లో యివ్వాళ కూరంటూనో' మొదలై తింటాలుగా తయారవుతూ ఉంటాయి. అంటే లోకాభిరామాయణం. ఎవళ్ళ నెట్లో వాళ్ళే దాగరు. ఇక ఈ లోకమూ దాగేదికీ మనవాళ్ళనోట్లో!


ఆడవాళ్ళకు పరిపాటి మరొకటి మామూలుగా ఉంది. అది అనుమానం. అందులో మగవారిమీద! ముఖ్యంగా మగవారిమీద అనుమానం ఒకవిషయంలో కాదు; అనేక విషయాల్లో ఉంటుంది. భార్యకు భర్తమీద ఉండే అనుమానం తగని ప్రేమవల్లనే వస్తుందని పెద్దలంటారు. 'అతను నావాడు. నా హక్కు. సొంతం నా సొంతం' అనే అహంకారం నీనికి కొంతవరకు కారణం కావచ్చు. ఆఫీసునించి కాస్త ఆలస్యంగా యింటికొచ్చినా, తను గాక మరో స్త్రీతో కొంచెం సరదాగా మాట్లాడినా ఆమె అనుమానం ఆగ్రహంగా అంతలో మారిపోతుంది. అనుమానాలూ, కోపతాపాలూ స్త్రీకు పరిపాటి:

ఇక బోళాతనంలో స్త్రీలు శంకరుని సాపరిమణులే! ఒక్కరవ్వ వాళ్ళను పొగడితే చాలు పొంగిపోతారు. చేసినదంటే బావుందన్నా, చెప్పినసలహా నచ్చిందన్నా ఉప్పొంగిపోతుంది స్త్రీ హృదయం. ఒకసారి అలా జరిగితే ఎప్పుడూ అలానే జరుగుతూ ఉండాలనుకుంటుక్క వాళ్ళకు ఒక కోరిక ఏర్పడుతుంది. అది అలా జరగకపోతే ఉల్లా నొప్పిలిగి దెప్పి పొడుస్తూ ఉంటారు.

మరో పరిపాటి దూరాలోచన. స్త్రీకి మాత్రం దూరాలోచన అని కొందరూ అందులో మొదటిది తెలివి అని కొందరూ అనుకుంటారు కాని, మొదటిదైనంత సహజం రెండోది కాదనేది అనుభవం. 'కరణేషు మంత్రి' అని 'పుత్రమిభార్య యపాచు చిత్తమున దుఃఖంబుల్' అని 'గృహనీతి విద్యకు గృహము' ఇత్యాదిగా ఆమె చిరకాలంగా పొందిన పేరుప్రతిష్ఠలే ఇందుకు తార్కాణం. ఇంటివిషయంలో, ఏ సందర్భంలోనైనా ఆమె సలహా అనుపమం అనుకూలం అవసరం. కొన్ని పరిస్థితుల్లో ఆమెతో సంప్రదించి ఆమె చేయూత లేనిదే పురుషుడు ఏమీ చేయలేడు. దూరాలోచన

ఎప్పుడూ ఇంతే—28

శంకర్



# ★ ఆడవారూ-అలవాట్లూ ★

స్త్రీలకు పరిపాటి కావడమే ఇంతదూరమూ చెప్పడానికి కారణం.

అవసరమైతే ఎంతకయినా తెగించి పోరాడకుండడం అంత తెగింపుతోనూ ప్రేమించడం - ఇదే స్త్రీ!

## పొరపాట్లు

'ఆడవాళ్లూ - పొరపాట్లూ' అనడంతోనే ఏదో ఒకేమాట రెండుసార్లు అన్నట్లు ఉంటుంది. ఆడవాళ్ళకి పొరపాట్లకి అనాదిగా అవినాభావ సంబంధం ఉంది. ఇది ఆడవాళ్లే పెద్దవాళ్లెంత మందో చెబుతారు.

ఆడవాళ్ళకి నాలుక యివ్వటం బ్రహ్మదేవుడి తప్పని దెప్పుతూనే-వాళ్ళకు పెత్తనం యిచ్చి మగవాళ్ళు 'ఇంతకూ నాశనం చేసింది ఎవరట?' అని నెత్తిన చేతులు పెట్టుక్కూర్చుంటారు.

ఆడవాళ్ళకి నాలుక ఒక్కటైనా అది చీలికలై మాటకీ మాటకీ పొలిక లేకుండా విలవిలా మాటాడేస్తుంది. ఆడవాళ్ళ దాక్షిణ్యానికి వారి జిహ్వ ఒక కొండగుర్తు. ఈ నాలుక చేసే గడబిడలు-ఇక చెప్పలేం. అతిథి ఉండాలిగాని 'నడికి కరువైన బెట్టు! అది పలికే మాటలు, పట్టివిడిచే మాటలు, పుట్టించే మాటలూ ఎన్నెన్నో ఉంటాయి. లడాయిలూ, బంగారు లడ్డూలూ కూడా పంచిపెడతాయి వీళ్ళ మాటలు. చివరకు కొంపల్లో బందగీ లడాయిలు తెచ్చిపెడతాయి. ఆడవాళ్ళ నాలుక పుటుక్కున ఓ మాట అంటానికి ఎంతవరకు ఆలశ్యమే అని చటుక్కున కొరుక్కోడానికీ కూడా పనికొస్తుంది.

'ఆడవారి నోట్లో నువ్వుగింజ దాగదు' అన్నాట వెనకటికో పెద్దమనిషి. అందుపైన మరో ఆయన "గింజ దాక్కపోతే పోనీ నువ్వయినా దాగితే బావుణ్ణు అది లేదుగా" అని నిటూర్చాట్ట!!

నిజమే, ఆడవారి వాచాలత్వం భయంకరమైనది. వారి మాటలు మినహాయించి పొరపాటులు అసలే ఉండవు. ఏ మాటా దాగదు. స్వకీయమైనా పరకీయమైనా రహస్యం పక్కింటి పద్మావతికో, ఎదురింటి ఏనాక్షికో చేరందే పోదు. రహస్యాలు బయటపెట్టకుని రహస్యాల పాలనం ఆడవారికి వెన్నతో పెట్టిన విద్య!

సాధింపులూ వేధింపులూ ఆడవారికి రెండు చేతులు. కుడియెడమయితే పొరపాటూ లేదు వారు ఓడిపోనూ పోరు.

మాటిపోటు మాటలు ఆడవాళ్ళ ఆయుధాలు. వారిలో పుట్టే కోప విస్ఫుచ్ఛకి తరంగాలు కొలిచే కీలోవాట్లు ఈ మాటిపోటీ మాటల అలవాటు!

చీటికీ మాటికీ వచ్చే చిరకోపం-పట్టుదల - కొంచెం తొల్యం - చాపల్యం కవబడే మోజులూ-ఇవి దారి తప్పుతూ పొరపాట్లుగా మారుతూ ఉంటాయి. అలా తప్పటం, తప్పుకోడం ఆ పొరపాట్ల పొరపాటుగాని ఆడవాళ్ళ పొరపాటు కాదని ఆడవాళ్ళంటారు.

అసలు జీవసహజమైన అలవాట్లు స్వభావం కొలిచేందుకు కొలవాట్లు.

చిన్న చిన్న పనిపాట్లనించీ సాపాట్ల ఏర్పాట్లవరకూ ఆడవారికి దినదినం అవధానమే! కాని యిది వారు అవలీలగా నిర్వహించి రాత్రి పదింటికి గడియారం పదిమార్లు జయఘంట మోగించేవరకు విశ్రమించరు.

## అలవాట్లూ - అందం

అలవాటూ అతి కాగా అందం కంది పోయినా అది అమితం కానంతవరకు ఎంతో అంగీకారయోగ్యమనడంలో సందేహం లేదు.

చిన్నతనంనించీ సిగ్గుపడ్డం ఆడపిల్లకి అలవాటు. అలవాటు కాదు అందం. అందం కాదు — అందానికి కొలవాటు కాగా ఆడవారి కార్యకౌశలం వారిఆత్మసౌందర్యానికి మరో కొలమానం అందానికి అనుబంధం.

మొత్తంమీద అలవాట్లు అందరికీ సహజమే. అవి జయించడానికి కొంత వ్యాప్తి కావాలి. అది తపస్సుచేత సాధ్యంకాని మాటలతో కాదు. పూర్తి జయం అనేది ఇందులో అసంభవం. అలవాటును జయించడం పుట్టుకను గెలవడం. అంటే ఆత్మజయం అన్నమాట తనని తను జయించుకోవడం అనే మాటకు అర్థం ఆచారంలో అంతగా ఉండదు. వినడానికి బావుండే




# పొందికైన పొదుపు కథ!

**పవని నిర్మలప్రభావతి**

ట్రైయిన్ జోరుగా పోతోంది. కంపార్టుమెంటులో ఎక్కువగా వుంది ప్రయాణీకుల రద్దీ. ఉన్న విద్యార్థులేగాక, ఆ పాతికేళ్ల యువకుడు మాత్రం అప్పటి నుంచీ వాగుతున్నాడు. సినిమాలతో మొదలైన అతగాడి ఉపన్యాసం పొదుపు ఉద్యమం వరకూ వచ్చేసింది. మరోదారి లేక, పక్కనే కూర్చుని ఉన్న పెద్దమనుష్యులు. విలువ బట్టి ఓపికున్నంత "ఊఁ" కొడుతున్నారు.

'చిరిగినా కుట్టించుకు, రాబడిలోనుంచి ఆదా చెయ్యటం. ఆ చేసినదాంతో తమ కుటుంబానికి ఉపయోగించేటట్లు కల్పించుకోవటం లాటి పనులు మన గృహిణులూ, గృహస్థులూ నేర్చుకోవాలండి!" ఆ పండితోత్తముడు అలసటగా ముఖం కర్చీఫ్‌తో తుడుచుకున్నాడు. అందాకా పరధ్యానంగా పడుకుని ఉన్న నావారు, ఉలిక్కిపడ్డట్టుగా నావైపు చూశారు.

'విన్నావా? అతగాడి మాటలు?" అన్నట్టుగా వున్నాయి ఆ చూపులు. అంతటితో ఆగక, చూపులవెనుక చిన్న చిరునవ్వు రేఖ తొంగిచూచింది. ఆ చిరునవ్వులో కోటి అర్థాలు కనిపించాయి. నాకు ఒక్కసారిగా ఉక్రోషం ముంచుకువచ్చింది. ముఖం పక్కకు తిప్పుకున్నాను. నవ్వొచ్చినవ్వు

---

మాటలు నిజాలు కివు పుట్టుకతో నె పూర్వజన్మ సంస్కారాన్నిబట్టి వచ్చే అలవాట్లు మన అంత స్వభావానికి బాహ్య సంకేతాలు - కొన్నాళ్లే కొలమానాలు.

## ఆడవారూ - అలవాటూ

అలవాట్ల విషయంలో ఆడవాళ్ళకి పగళ్ళైన సరే అంటూ ఆడవాళ్ళెన్నో నిర్ణయించుకోవటం సాహసమైనా - సహజంతో పని ముచ్చటే.

అలవాట్లు మానటం అటుంచి - (జయించడం అంటే పెద్దమాటలూ - అందుకోక తల నిండా ఈ బెంగలూ - మట్టుకోకుండా) వాటిని చక్కగా మార్చుకోవటం ఎంతైనా అవసరం. మనం మన అంగాన్ని ఎంత శ్రమపడి గొప్పగా తీర్చిదిద్దుకుంటామో అలాగే మన అలవాట్లు కూడా అంత సొగసుగా తీర్చి దిద్దుకోవటం అవసరం.

అలవాటు తీర్చి దిద్దుకోడంవల్ల దైహికంగా, మానసికంగా సౌందర్య పోషణ వేగవుంటుందని నా సలహా! —సరళ★

---

బంగారంతవ అపుకుంటూ వాళ్ళూ అటు వైపు తిరిగారు. తెలిసున్నవాళ్ళే కాని తెలో ఆలోచనలు మాత్రం మా వారి నవ్వులోని అంతరార్థంలోకి వెళ్లి పోయినై!

ఒక్కసారిగా గడిచిన కాలంలోకి — విద్యార్థిని దశలోకి వెళ్లి పోయాను.

ఇంటరు పరీక్షలు సరిగ్గా మూడు నెలలున్నై! ఓరోజు సాయంత్రం, అన్నయ్యా, నేనూ హఠాత్తుగా ఓ నిర్ణయానికొచ్చాము. మా కాలేజీ సెలవులకు వెళ్లినప్పుడు నాన్నగారిని మెప్పించాలీ అని! నాన్నగారికి డబ్బు పొదుపు చెయ్యటానికుండే తాపత్రయంలో నాలుగోవంతు దేవుడి మీద వున్నా, ఆయన పాటికి హిందూ దేశంలోని యోగీశ్వరుల్లో అగ్రగణ్యులయ్యేవారు! అలాటి నాన్నగారి మెప్పు సంపాదించాలీ అంటే, డబ్బు ఆదా చేసి పట్టుకెళ్ళాలి! కాని ఎలా? నాన్నగారికి చదువుకునే రోజుల్లో లెక్కల్లో ఎన్ని మార్కులొచ్చేవో తెలీదు కాని, మా ఇద్దరికీ నెలనెలా ఖర్చులు, అణా పైసలతో లెక్క కట్టి, సరిగ్గా పంపేవారు డబ్బు!

"పైఖర్చులకేమీ ఉంచటంలేదు ఎలా అన్నా?" అంటూ అమ్మదగ్గర జాలిగా తగాదా వేసాము నేనూ, అన్నయ్యా!

"మీలాంటివాడే వస్తాడు మా దానికి! ఇక్కడేనా కొత్త సుఖపెట్టడం ఎలా? బస్తీలో వుంటూ, చదువుకునే పిల్లలకు, గీగీచి లెక్కకట్టి పంపించడంకంటే, ఓ పది రూపాయలు ఎక్కువ పంపిస్తే ఏంపోయింది?" అంటూ అమ్మ అంతర్యుద్ధం ప్రకటించింది.

రూపాయికి వందసార్లు, లెక్కతేల్చి అమ్మకు చివాట్లు ఇచ్చేసి మా ఇద్దరికీ చెరో పదిరూపాయలు అదనంగా శాంక్షన్ చేశారు నాన్నగారు! సెలవులయిపోయాక, కాలేజీలకు వచ్చేముందు, "చూడండర్రా పిల్లలూ! మీ అమ్మ ఇస్తోంది గనక నాతో కోపం చేస్తున్నా, ఆదా చెయ్యటం అంటే ఏమిటో అసలు తెలుసుకోలేరు! పంపించిన డబ్బంతా ఖర్చు చేసుకోటమే కాదు-పొదుపు చెయ్యటం గ్రహించాలి... ఇదుగో ఉండండి ఎక్కడ!" అంటూ డబ్బు అన్నయ్య చేతికిచ్చారు నాన్నగారు.

నాన్నగారికి ఆదాచేసి డబ్బు ఇస్తే, నేము కవతలం అయిపోతాము క్షణంలో!

"అయితే ఎలారా అన్నయ్యా! డబ్బు మిగిల్చేదీ? అసలే నాలుగు ఖర్చులంటేనూ?" అన్నాను విసిగి - ఎందుకొచ్చిన ఫేవరా బాబూ ఇది అనుకుంటూ!

"ఏముందీ? స్వంత ఖర్చులు తగ్గించుకుందాం!" అన్నాడు అన్నయ్య హుందాగా!

"అంటే సినిమాలా?" అన్నాను బిక్క వచ్చినట్టూ

"నెలకొకట్లేలు మానుకుంటాము. మరి దగ్గరం కలిసి వెళ్ళే సినిమాలు. నువ్వు నాగని కోసారి కాలేజీలో దానాలు చేసే చందాలూ మానుకోవాలి!"

"ఎందుకొచ్చిన పొదుపురా అన్నయ్యా ఇది! ఏదీ ఒద్దులే!" అన్నాను చిరాకుగా:

'ఛ! ఛ! అవాచ్యాలు పలుకబోకు. కలం వలెనేలా పొదుపు ఉద్యమం సాగిపోతూ వుంటే, వెనక ఆమాత్రం త్యాగం చెయ్యలేకుంటే ఎందుకీ మానవజన్మ!" అన్నయ్య ఉపన్యాసకుడి ముఖం పెట్టేశాడు. అల్లాగే చూస్తూ ఊరుకుంటే, వాడికి మాట్లాడటం ఆపడు!

"అయితే ఈ మూడు నెలల్లోనూ, మహా అయితే ఎక్కువగా ఆదా చేస్తే ఓ పదిహేను రూపాయలు మిగలగలుగుతాం కామోసు! ఆ కాసిపట్టుకెళ్ళి నాన్నగారికిస్తే ఏమంటారు?" అన్నాను.

"అందుకే అమ్మడూ! నిన్ను చిన్నప్పుడు బామ్మ ముద్దుగా 'మొద్దూ' అని పిలిచేది! పిచ్చి చెల్లాయీ! ఈ మూడు నెలల్లోనూ నాన్నగారి చేత, ఏదో ఖర్చుపెట్టటానికి ఏభై రూపాయలు తెప్పించమూ? అవి మిగిలించి, ఆదా చేసి నాన్నగారికిద్దాం! ఏమంటావ్?" అన్నయ్య బుద్ధిమాన్‌గా అన్నాడు.

"నాన్నగారి దగ్గర్నుంచా? ఏభై రూపాయలా?" అన్నాను ఆశ్చర్యంగా!

"ఊఁ" అన్నాడేగాని అన్నయ్య ముఖంలో కూడా రంగులు మారిపోయాయి! ఆరు నెలల క్రితం జరిగిన సంఘటన నా బుర్రలో తళుక్కున మెరిసింది!

"మ్యాటినీకి వెళ్తా" నని వెళ్ళిన అన్నయ్య అరగంటలో తిరిగిరావటం చూసి ఆశ్చర్యపోయాను.

రూంలోకొచ్చి కుర్చీలో కూలబడిపోతూ "అమ్మాయ్! బుకింగ్ దగ్గర రష్‌లో ఎవరో పది రూపాయలనోటు కొట్టేశారే ఎవరో!" అన్నాడు దిగాలుగా! వాడిముఖం చూస్తుంటే నాకే

# కాల్గేట్‌తో దంతక్షయం కాకుండా కాపాడుకోండి

# రోజంతా నోటినించి దుర్వాసన రాకుండాకూడా చేసుకోండి!



ఎందు చేతననగా: ఒకసారి తోముకుంటేనే
**కాల్గేట్ డెంటల్ క్రీమ్ నూటికి 85 వంతుల వరకు దంతక్షయము లేకుండా చేసి, దుర్వాసన పోగొడుతుంది.**

భోజనం చెయ్యగానే కాల్గేటును ఉపయోగించి బ్రష్‌తో పళ్ళు తోముకొన్నట్లయితే అనేకమందికి దంతక్షయం కావడం ఆగిపోతుందని, దంత వ్యాధుల చరిత్రలో ఇది అపూర్వ విషయమని, శాస్త్రీయ పరిశోధన వల్ల ఋజువైంది. అంతేకాదు. నోటినుంచి దుర్వాసన వచ్చేవారు దీనిని వాడినట్లయితే 10 మందిలో 7 మందికైనా వెంటనే గుణమిస్తుందనికూడా ఋజువైంది. ఒక్క కాల్గేట్ విషయంలోనే ఇవి ఋజువైనవి.


కాల్గేట్‌నుంచి నురనురమంటూ వచ్చేనురగ పళ్ళ సందుల్లోకి లోపలికంటా చొచ్చుకువెళ్ళి, అక్కడ కుళ్ళి పోయి ఉండే ఆహార పదార్థాల నలుసులను బయటికి గిలా వేస్తుంది. పళ్ళు చాలా చెడిపోడానికి, దుర్వాసన రావడానికి కారణం ఆ నలుసులే.

కాల్గేట్‌తో పళ్ళు తోముకోవడమంటే పిల్లలకు చాలా సరదా; ఎందుకంటే దానినుంచి వచ్చి చాలా సేపు ఉండే పిప్పరమెంటు వాసనంటే వారు చెవి కోసుకుంటారు

మీకు పళ్ళపొడి అలవాటైతే, కాల్గేట్ పళ్ళపొడివల్లకూడా ఇన్ని లాభాలూ ఉన్నాయి ........ఒక డబ్బా కొన్ని నెలలు వస్తుంది.

కాల్గేట్‌తో నిత్యమూ పళ్ళు తోముకొంటే

- ✓ దంతక్షయం కాదు
- ✓ దుర్వాసన ఉండదు
- ✓ దంతాలు మల్లె పువ్వుల్లాగ ఉంటాయి




తెల్లని పళ్ళకోసం, నోటి శుభ్రత కోసం....ప్రపంచంలో మరే టూత్ పేస్టుకంటె కాల్గేట్‌నే హెచ్చుమంది కొంటారు.

DCG. 2907 T

# ★ పొందికైన పొదుపు కథ! ★

కిం! "పాసైపోయిందిలేరా అన్నయ్యా!" అన్నాను ఓదార్పుగా! కానీ తర్వాత ఎలా? అనే సమస్య వేధిస్తోంది! కాస్త తేరుకున్న తర్వాత అన్నయ్యే చెప్పాడు ఉపాయం.

"ఈ నెలలో ఒచ్చినవన్నీ మిగిలిస్తే! ఏ ఒక్కటి మాడకున్నా ప్రాణాపాయం వంటిదిస్తుంది. ఏదో ఖర్చులయినాయని ఏం. నే నాన్నగారిని మళ్ళీ పదిరూపాయలు అదనంగా పంపించమని రాస్తాను... ఏం?" అన్నాడు అన్నయ్య! తలూపాను.

నాన్నగారి దగ్గర్నుంచి వెంటనే జవాబు వచ్చింది. కానీ ఆఖర "పోయిన నెలలో అయిన ఖర్చుల వివరాల పట్టిక వ్రాసి పంపు! అల్లాగే డబ్బు పంపిస్తాను" అని వ్రాశారు నాన్నగారు.

మూడురోజులు, రాత్రింబగళ్ళు ఏకాగ్రతంగా ఆలోచించాము లిస్టు అంతా తయారయింది. కానీ అన్నయ్య పోగొట్టుకున్న పదిరూపాయలలో ఐదురూపాయలు ఎలా ఖర్చు వ్రాయాలో బుర్ర బద్దలుకొట్టుకున్నా తోచలేదు ఉండి ఉండి అన్నయ్యకో మంచి అయిడియా వచ్చింది. "టూత్ పేస్టు" అని వ్రాసి ఎదురుగా ఆరు రూపాయలు బిల్లువేశాడు నాన్నగారికి ఉత్తరం వ్రాస్తూ.

"ఈ నెలలో మా స్టూడెంట్సుకు "మెడికల్ టెస్టు" జరిగింది. డాక్టరుగారు టూత్ పేస్టు వాడమని మాకు చెప్పారు. అందువల్ల ఖర్చు కొంత ఎక్కువగానే అయ్యింది. చాలాచాలా విచారిస్తున్నాము." అంటూ వ్రాసి వినిపించాడు.

పళ్ళు తోముకోటం మొదలెట్టిం దగ్గర నుంచీ వేపపుల్ల ఉపయోగించే నాన్నగారు, అంత ఎక్కువగా దీన్ని గురించి ఆలోచించరు లెమ్మనుకున్నాను బాగుందన్నాను.

మూడో రోజు పోస్టులో నాన్నగారి దగ్గర్నుంచి, ముందు మా బాధ్యతల్ని గురించి డబ్బు ఆదా చేయవలసిన పద్ధతులను గురించీ ఎనిమిది పేజీల ఉత్తరం వచ్చింది. ఖరున నాన్నగారు వ్రాసిన నోటీస్ చదువుకు కూలబడ్డాము అన్నయ్యా! ఇలా వుంది:

N. B. నీ పట్టిక అంతా బాగుంది. కానీ "టూత్ పేస్టు" ఎదురుగా ఆరు రూపాయలు ఖర్చు చేశావు. దానిని బట్టి చూస్తే, పోయిన నెలలో భోజనానికి బదులు మీరిద్దరూ "టూత్ పేస్టు" తిన్నట్లుగా నాకనిపిస్తున్నది. మరెప్పుడూ అలాంటి అవకతవక పనులు చెయ్యొద్దు. రెండురోజుల్లో మన పల్లయ్యగారి వెంకన్న చేత ఎనభైయారు వేపపుల్లలు (రెండు నెలలా ఇరవై రోజులకు గానూ) నీకూ, ఓ చిన్నడబ్బా కచ్చికలు అమ్మాయికీ పంపుతున్నాను, చేర చూసుకునేది!"

ఎట్లాగో డబ్బైతే వచ్చిందిగానీ. నాన్నగారు మెత్తగా అంటించిన చురక మాత్రం బాగా జ్ఞాపకం ఉండిపోయింది.

ఈ ఆలోచనే అన్నయ్యకూ దాపరించిందిలావుంది. తిన్నగా కోలుకుని, "ఎల్లాగో నే చూసాలే అమ్మయ్!" అంటూ బయటికి వెళ్ళిపోయాడు. మర్నాడు అన్నయ్య నాన్నగారికి ఉత్తరం రాశాడు. మహాంకాళి పురం పిక్నిక్‌కు తప్పనిసరిగా వెళ్ళాలి, ఓ యాభై రూపాయలు పంపించమని!

"పరీక్షల రోజుల్లో ఎక్స్‌కర్షన్ లేమిటో! కాలవైపరీత్యం!" అని రాసి, ఏ గ్రహబలం వలనో ఏభైరూపాయలూ పంపించారు నాన్నగారు.

ఆ మూడు నెలల్లోనూ అష్టకష్టాలూ పడి, అనుకున్నదానికంటె ఎక్కువగానే కూడబెట్టాం! మొత్తం మేము "ఆదా" చేసిన డబ్బు డెబ్బై ఐదురూపాయలు తేలింది. బ్రహ్మానందపడ్డాం! మర్నాడు ఊరికి బయలుదేరుతాం! ఆరోజు సాయంత్రం నాకో దుర్బుద్ధి పుట్టింది.

"అన్నయ్యా! ఉట్టినే డబ్బు పట్టుకెళ్ళేకంటె, ఇంట్లో ఏ సామాను ఒక్కటీ లేదుగదా? ఏవేనా వస్తువులుగా తీసికెడితేనో?' అన్నాను.

'భేష్! బాపాల ఐడియా!" అన్నాడు అన్నయ్య!

డబ్బు చేతపుచ్చుకు బజార్లో పడ్డాం! ఆ షాపు కీపర్ కొత్తగా వచ్చిన "వైట్ మెటల్" సామాను చూపించాడు. కళ్ళు జిగేలు మంటూన్న ఆ సామాను చూస్తూ మైమరచిపోయాము. టీసెట్టూ, మా చెంబూ నేను కొంటున్నాను. "భవదీయుని ఉద్యోగంలో చేరినా. ఓ కెరియర్ అంటూ ఉండొద్దా?" అంటూ కారియర్ తీసుకున్నాడు అన్నయ్య! కొత్తగా రావటమూ. బోణీకూడా మాదిలావుంది, షాప్ కీపర్ మహాఆనందంతో సామానలా అరిమచ్చలు పడకుండా తుడవటానికి [illegible]. ఏదో పౌడరూ. బిల్లూ చేతికిచ్చాడు. బిల్లు చూస్తూ ఒక్క క్షణం పరలోకంలోకి వెళ్ళాము ఇద్దరమూ! ఎనభై రెండు రూపాయలు! అందాకా అయింతర్వాత వెనక్కు తీసే ఎలా? బిల్లు చెల్లించి, సామానుతో బండిలో కూర్చున్నాం. సంతృప్తిమాత్రం బాగావుంది ఇద్దరిలో! ఊరికివచ్చి సామానుచూపిస్తూ. మేమెంత జాగ్రత్తగా డబ్బు ఆదా చేశామో, చెబుతూవుంటే నాన్నగారు పొంగిపోయారు చిన్నతమ్ముడూ, చెల్లాయీ నిద్రాహారాల్లేటి అవరోధాలు మానుక ఊళ్ళోవాళ్ళకు అది చూపించారు! ఊరు ఊరంతా అంతే మంది పల్లెటూరు కావటంవల్ల ఆకాశానికెత్తేశారు మమ్మల్నిద్దర్నీ!

గిరక్కన ఆరు నెలలు తిరిగాయి ఎక్కువగా వాడితే చెడిపోతాయని సదుద్దేశ్యంతో ఓ చెక్క పెట్టెలో పెట్టి తాళం వేశాను టీసెట్టూ వగైరాలను! కాలంతో బాటు మనుష్యుల్లో కూడా ఎన్నో మార్పులు వస్తుంటాయి! నాకు పెళ్ళయింది! మూడు నెలలకు ట్రెయిన్ పోతూంటే నా ఎదురుగానే అన్నయ్య కోతలు కోస్తున్నాడు." ఆ "వైట్ మెటల్" సామానకోసం అవస్థ పడింది. దాచిసింది నేనే బావగారూ! అయాచితంగా చెల్లాయికూడా పంచేసుకుందాక్!" అంటూ! నాకు చిర్రెత్తుకొచ్చింది! ఏం చేసాను? కొత్త పెళ్ళికూతుర్ని కావటంతో, స్త్రీ సహజమైన సిగ్గుచేత ఆశ్టే అన్నయ్యతో దెబ్బలాడలేకపోయాను కాని ఆతర్వాత మావారికి చెప్పేశాను, అందులో అన్నయ్య గొప్పతనమేమీ లేదని, అంతా నా తెలివితేటలేననీ! చిరునవ్వునవ్వి ఊరుకున్నారు వారు వింటూ!

అత్తారింటికి వెళ్ళేముందు రోజువరకూ "నా కారియర్ నేనే ఉంచుకుంటా!" అంటూన్న అన్నయ్య హాఠాత్తుగా ఆరోజు సాయంత్రం వళ్ళ బావగారి ముందే "అమ్మాయ్ ఎక్కువ కష్టపడేదినువ్వే అంత సామానూ నువ్వే పట్టుకెళ్ళు!" అనటంతో, అన్నయ్యలోని ఆ నిస్వార్థపంతకు కళ్ళనీళ్ళు తిరిగాయి! కొత్తకాపురం పెట్టిం తర్వాత కాఫ సమితి వచ్చేవరకూ" వైట్ మెటల్" సామాన్లు పెట్టె తియ్యటానికి వీలు చిక్కలేదు. ఆరోజు ఆదివారం! తీరిగ్గా అన్నీ చూచి ఆనందించాలనే ఉద్దేశ్యంతో మా శ్రీవారు తాళంచెవి పుచ్చుకున్నారు మావారు పెట్టి మూతతీసి ఆశ్చర్యంగా చూస్తూ ఉండి

(55-వ పేజీ చూడండి)

టీచర్: ఎల్లప్పుడు ఎదుట వారి తప్పులను చూపేవారి నేమంటారు?

రాము: "టీచర్లు" అంటారండీ.

సావిత్రి పెనుకొండ

# ★ హరివంశం ★

(37-వ పేజీ తరువాయి)

యశోద కొడుకును ఆహ్వానించడానికా! అతని మనస్సులో ఏది ఏమిటో విశదం కాలేదు.

ధర్మన అన్నది "స్వామి! ఏమిటి ఆలోచిస్తున్నారు. అప్పటి రాక్షసులను గురించేనా?"

కుంభుడు: అవి రాక్షసులంటావా, ధర్మనా!

ధర్మ: స్వామి! కావు అన్న నమ్మకం మీకు వున్నదా?

కుంభుడు ఏమీ అనలేదు. అతని మనస్సులో వంశగోప కంసుని అకృత కర్మలు ఆడాయి "ధర్మనా! మన యశోద కొడుకు ఈ పశువులను పెంచగలడంటావా?" అన్నాడు. "ఏమో! నాకేమి తెలుస్తుంది" అంది ధర్మన. తమ గతాన్ని విశ్లేషించుకొనే అవకాశం ఇవ్వలేదు. యశోదకు ఈ బిడ్డడు పుట్టినట్లు తెలియగానే తాను ఆడకూతురుగా కని ఆమెతో వియ్యంపొందాలని ఉవ్విళ్లూరింది ధర్మన. కాని తొలిసంతానం శ్రీధాముడు పుట్టగా ధర్మన నిజంగా నిరుత్సాహపడింది. శ్రీధామునకు శ్రీకృష్ణునకు వయస్సులో ఒకటి రెండు సంవత్సరాలకన్నా తేడా లేదు. అట్లా అని అప్పుడు సరిపెట్టుకుంది. ఆ తర్వాత ఆమెకు ఆడశిశువు కల్గింది. యశోద కొడుకు నల్లనివాడు. తన కూతురు పచ్చని పసిమి. అయితే ఏమి? ఆమెకు తాను నీల అని పేరు పెట్టుకొంది. కుంభునికి మొదట అది ఏమో అర్థం కాలేదు. తర్వాత అర్థమై భార్యను మేలమాడినాడు: "ఏమే! నీవే ఆ నల్లనివాణ్ణి ప్రేమించినట్లు వున్నావు" అన్నాడు. ఇప్పుడు ఆ మాటలన్నీ అసినాస్తి విచికిత్సా హేతువులు అవుతున్నాయి. ఎవడు ఈ పశువులను పెంచుతాడు! ఎవడు ఈ కుమార్తెను పెండ్లి ఆడుతాడు! ఆ భార్యాభర్తల మనస్సులలో అపరిమితమైన ప్రీతి ఎప్పుడో కొలమికైపోయినారు. వారి మనస్సులు దుఃఖ కలుషితాలైపోయినాయి.

కాని ఈ కారణం ఏమో వారి మనస్సులకు శాంతికరం అవుతుండగా, బృందావనంనుంచి పిలుపు రాగా, బయలుదేరి వస్తూ వుంటే, దారిలో చక్కని స్రవంతీముఖాలు, పులినశ్రోణీ సుందరములు, మనోహరములు, ప్రసన్నములు అయిన నీరాలు కన్పించగా, కుంభుని కుటుంబం మనస్సు ఉల్లాసపడింది. వాగులలో ఎర్రని కలువలు కలసి తేరి తామరలతో, కలువలతో ఉత్పల్లాలలో వున్నాయి. తారకా చిత్రమైన అంబరం రాత్రివేళలో మనస్సులకు హాయిని, ఆనందాన్ని చేకూరుస్తున్నది. శరత్ సౌభాగ్యంయొక్క గర్వాన్ని అరాత్రులు, పగళ్లు, ఆవిష్కరిస్తూ వుంటే, కుంభుని మనస్సుకు ఊరట కలుగుతున్నది. వనాలలో ముసిరిన క్రౌంచపక్షుల కువకువలు పోతున్నాయి. పొలాలు ధాన్యమంజరీ పాకపింగళాలై నయనానందకరాలవుతున్నాయి. క్రౌంచ పురుషులకు, ధాన్యవరాంగనలకు వివాహం జరిగినట్లు. ఆ వనాలు శుభశోభిత రమ్యాలై పెళ్లి పందిళ్ల పోల్కిని పెల్లు కాలించుకుంటున్నాయి. కుంభునకు ఇది అంతయు శుభసూచకంగా కన్పిస్తున్నది.

అంతలో బృందావనం సమీపించింది. పుష్కరిణులలో, తటాకాలలో, ఉత్పలాలు వికసించి, కేదారాలలో బంగారాలు దీపించి, కదులుతూ ఎఱ్ఱనికలువలు, తెల్లని తామరపూలు, నల్లని కల్హారములు విచ్చి ముచ్చిక చూపిస్తూ కన్నులకు ఆనందాన్ని పోషించి, హృదయాలలో అందాను సందీపనం చేస్తున్నాయి. ఎటుగుండా యమున కృష్ణుని మోడానికి నిలవనున్నదని అనగ ఇప్పుడు వేగం తగ్గింది. బుగ విరిగింది. అవగాహన యోగ్యంగా పెనుగుల్ల చేసుకుంది. రెక్కలు శిగిరాలను పోలి ఆవలియొక్క తీరాల పంక ఖండికలై ముసలెలు పడివున్నాయి. అయినా యమున శుభశోభన.

కృష్ణప్రియ. కృష్ణప్రియకు ఆహ్వానం ఇస్తున్నట్లు కాళహస్తాలను చాచి, పూవులతో స్వాగతం ఇచ్చింది. హంససారస విన్యాసంగా మంగళారతులు పట్టింది. కన్నులకు పండువుగా తీరభూములలో కలమా పక్వసస్యమై, కేదారఖండ పుణ్యాలను ఒడిగించుకొని, ఉపాయనం సమర్పించింది. అక్కడి పక్షులు కొన్ని సస్యాదనములు. కొన్ని జలజాదములు. ఇప్పుడు అవి కుంభుని శకటాన్ని చూచి, వారు కృష్ణుని చుట్టములని తెలిసి, నానావిధాలయిన రుతములను చేస్తూ, మంగళవాద్యాలు మ్రోయించాయి. అంతకుముందు శరత్ ఋతువులో అబలములైవున్న బాలసస్యాలు ఇప్పుడు కుంభుని కూతురు నీలియొక్క పచ్చని శరీరచ్ఛాయ పోల్కిని శ్యామత్వాన్ని భజిస్తున్నాయి. అక్కడ ఎక్కడ చూచినా గోవులు కుండోధ్నులు. వృషభములు ప్రమత్తములు. బహువిధ సస్యాలతో మహీతలం సంతృప్తిని దాల్చివుంది. ఘోషం సమీపిస్తున్నకొద్దీ నీలకు ఉత్కంఠ ఎక్కువౌతున్నది. బంధుజీవపుష్పాలు విచ్చివున్నాయి గాని నీల పెదిమలను చూచి సిగ్గుపడ్డాయి. పద్మాలు వికసించాయి గాని, నీలముఖాన్ని చూచి తల వంచుకున్నాయి. కదంబాలు పూచికొంచాయి గాని నీల యొక్క నితంబాలను చూచి ఉక్కిరిబిక్కిరి అగాయి. నీల ఉత్కంఠను, ఆనందాన్ని చూచి బృందావనసమీప ధాత్రి అంతా పులకించింది. కూతురును చూచి ధర్మన అన్నది: "తల్లీ! నీకు భావ కల్పించిన దేవుంది." అని ఆవిడ నవ్వింది. కూతురు అక్కడ అగునుకుంది.

వారు ఘోషాన్ని చేరుకునే వేళకు సూర్యుడు ఒకటి రెండు బారలు పైకిపోయినాడు. గోపకులు ఆవుదూడలను తోలుకొని పొలాలకు బయలుదేరారు. ఎవరో వేణువు వూదుకుంటూ వస్తుంటే, ఆ గోపకులు హఠాత్తుగా ఆగిపోయినారు. ఆ గోవులు హఠాత్తుగా ఆగిపోయినాయి. గంటల చప్పుడుతో కుంభుని బండీ ముందుకు వస్తున్నది, వస్తున్నట్లు ఆగిపోయింది. కుంభుడు ఇదేమిటా అనుకున్నాడు. అనుకున్నంతలో నీలమేఘశ్యాముడైన యువకుడు, అతనివెంట శరత్కాలమేఘాన్ని పోలిన సితవర్ణశరీరుడైన ఇంకో యువకుడు కన్పించారు. ఒకే అంశంయొక్క రెండురూపాలుగా వాళ్లు వున్నారు అనుకున్నాడు కుంభుడు. అందులో ఒక యువకుని చేతిలో వేణువు వుంది దాన్ని వూదుతూ వస్తున్నాడు వస్తున్నవాడు వస్తున్న బండీని చూచి ఆగాడు. ధర్మన బండిలోంచి తొంగి చూచింది. నీల తొంగిచూచింది. దానికి ఏమి తెలిసిందో ఆమె సిగ్గుపడిపోయి "అమ్మా! బావ" అంది తల్లి ఎదలో తలదూర్చి పసిపిల్లవలె ఒదిగిపోయింది. వస్తున్న ఆ బండీ నల్లవర్ణ్యులది గాని, సామాన్యులది కాదు అనుకున్నాడు కృష్ణుడు. బండిని సమీపించి "అయ్యా! ఇది కుంభులవారి శకటమేనా?" అని ప్రశ్నించాడు. కుంభునికి అప్పటికి గాని ఏమీ తెలియలేదు. ఆ పిల్లవానిది ఏమిరూపము? ఏమి వర్చస్సు? నల్లని వర్ణంలో ఇంత అందం వున్నదని కుంభుడు ఎప్పుడూ అనుకోలేదు. యశోదబిడ్డ ఇంతటి లోకాభిరాముడని ఎప్పుడూ అనుకోలేదు. అంతటి మధురగంభీరమైన కంఠాన్ని అతడు ఎప్పుడూ వినలేదు. అతని మనస్సులో ప్రశ్న అంకురించింది: "మిథిలలోని రాజవృషభములు ఇతనిముందు ఎంత?". అనుకున్నంతలో కుంభుడు తెప్పరిల్లాడు. "అవును! అబ్బాయి! ఇది కుంభులవారి శకటమే" అన్నాడు. "అయితే తమరేనా కుంభులవారు?" అని మళ్ళీ ఆ యువకుడు ప్రశ్నించాడు. బండిలో తల్లిని చాటు చేసుకొని నీల కళ్లు—కళ్లో, అవి పద్మపత్రాలో—తనవంక చూస్తున్నాయి. "బలరామా! అవి యేమిటయ్యా! ఆ లోపలవున్న ముత్తయిగుమ్మ చాటుగా మనవంక చూస్తున్నవి కళ్లా, పద్మపత్రాలా?" అన్నాడు. ధర్మనకు నవ్వు ఆగలేదు "అబ్బాయి! నువ్వు మా యశోదమ్మ బిడ్డవేనా? తల్లికి లేని గడుసుతనం కొడుక్కు వచ్చింది" అన్నది. "యశోదమ్మ యెరుగుదురా? ఓహో! ఆవిడా! నందయ్యగారి భార్య!

ఆవిడ వట్టిపిచ్చిదిలెండి. వాళ్ళ ఇంట్లో అంతా ఆవిణ్ణి అట్లాగే అంటూ వుంటారు. ఇంతకీ మీరు వారి బంధువులన్నమాట! మీరు వస్తున్నారని ఎదురుచూస్తున్నారు. నేను ఇట్లా వస్తుంటే, యశోదమ్మ అన్నారే, ఆవిడ నన్ను పిలిచి "ఇదిగో! ఓ అబ్బాయి! అట్లా పోతున్నావుగా వుల్నా. మా చుట్టాలు వస్తున్నారు గాని కనిపిస్తే వెంటబెట్టుకు రా' అంది. నేను 'ఎవరమ్మాయ్! అది నావల్ల కాదు' అన్నాను. కాని ఆవిడ వూరుకుంటేనా? "ఇదిగో! అబ్బీ! నామాట విను. వాళ్ళ దగ్గర ఓ తాయిలం వుంది. తెలుసునా!" అంది. అప్పుడు నేను "అయితే సరే! వెంటపెట్టుకు తీసుకు వస్తాను." అన్నాను. ఆవిడ పిచ్చిది కాదండి అందుచేత నాకు ఇంత వెన్నముద్ద చేతులో పెట్టింది.' అన్నాడు. చుట్టూవున్న గోపకులంతా కిలకిలా నవ్వారు. అందులో ఒక కొంటె 'ఆ వెన్నముద్ద ఏది? అప్పుడే తినేశావా?" అన్నాడు. "ఓరి కుంక! ఎట్లా తింటానురా! తాయిలం కోసం దాచాను" అన్నాడు కృష్ణుడు. ధర్మదకు నవ్వు ఆగలేదు. శ్రీధాముడు తల్లిని త్రోసుకుంటూ వచ్చి తండ్రి వెనుక పొలంలోకి చేరాడు. కృష్ణుడు అదటున లంఘించి పొలంలోకి ఎగిరి కూర్చున్నాడు. కుంభుడు వెనక్కు జరిగాడు. నీల తల్లి చాటున నక్కి కూర్చుంది. దొంగ చూపులు చూస్తుంది. "బలరామా! ఇక్కడ నా వీపుకు సూదుల్లాగా ఏమిటో గ్రుచ్చుకుంటున్నాయయ్యా! ఏమిటంటావు?" అన్నాడు కృష్ణుడు. "అవి సూదులు కాదు. తాయిలం చూపులు" అన్నాడు బలరాముడు. అంతా మళ్ళీ గలగలా నవ్వారు. బండీ ముందుకు కదిలింది. గోగణాలు ముందుకు నడిచాయి. బండీ పోవడానికి వీలుగా రెండు పాయలుగా చీలి దారి ఇచ్చాయి. బండీ చరచరా ముందుకు నడిచింది. ఘోషం పర్వతోత్సవం వస్తున్నదని శోభన ప్రసంగా వుంది. వీధులు గడిచి ఒక యింటిముందు బండిని ఆపాడు కృష్ణుడు. ఆపి బండీదిగి "యశోదమ్మగారూ! ఓ యశోదమ్మగారూ! ఇది యశోదమ్మగారి ఇల్లేనా? పలకరేమండీ చుట్టాలువస్తే!" అంటూ కేక వేశాడు. యశోద ఇంటిలోనుండి పరుగు పెట్టుకు వచ్చింది. "తండ్రీ! నన్ను చూస్తే నీకు సరీ ఇదిగా వుంటున్నది. ఈ పేరుపెట్టి పిలవడం ఏమిటి?' అంటూ వచ్చింది. వచ్చింది వచ్చినట్లు ఆగిపోయింది. ఆ తమ్ముణ్ని చూచి ఎంత కాలం అయింది! ఒక్కసారి ఆవిడ కళ్ళలో నీళ్ళు తిరిగాయి. "కుంభా!" అంటూ వాకిట్లోకి పరుగు పెట్టుకు వచ్చింది. అప్పటికే అంతా బళ్ళు దిగారు. యశోద కుంభుణ్ణి కౌగలించుకుంది. "కుంభా! కుంభా! ఎన్నాళ్ళకు! ఎన్నాళ్ళకు!" అంది "యశోదా! యశోదా!" అంటూ కుంభుడు రుద్ధకంఠుడైనాడు. ఆ సోదరీ సోదరుల సౌదర్యాన్ని చూడగా ధర్మదకు ఒళ్ళు పులకరించింది. నీల ఆ మేనత్తను చూడడమే ఇది! శ్రీధామునకు బృందావనమే క్రొత్త! అంతా ఇప్పుడు ఏదో మహానందంలో పడి తమ్ము తామే మరిచిపోయినారు. రోహిణి వచ్చింది. ఆమెను యెవ్వరూ చూడలేదు. ఆవిడ అన్నది: "బాగుంది! బాగుంది! చుట్టాలు వచ్చారు. వాళ్ళకు కాళ్ళు కడుక్కోటందుకు నీళ్ళు ఇవ్వడం లేదు! మర్యాద చేయడం లేదు. ఏం! అంతా బాగుంది బాగుంది!". అప్పుడు అంతా లోకంలో పడ్డారు. అంతా కాళ్ళు కడుక్కున్నారు. యశోద మరదలిని పలకరించింది. నీలను చూచింది. చేతులు చాచింది. ఆ పిల్ల ఆ మేనత్త కౌగిలిలో ఒదిగిపోయింది. శ్రీధాముడు ఒంటరివాడైనట్లు నిలబడిపోయినాడు. "సరే! నీ పేరేమిటి? శ్రీధాముడా! రా! ఇక నువ్వు నాకు నేస్తానివి. అట్లా అడవులకు పోయివద్దాము, రా!" అంటూ కృష్ణుడు అతణ్ణి వెంటబెట్టుకు బయలుదేరినాడు. బయలుదేరుతూ "రోహిణీ అమ్మగారోయ్! ఇక ఈ యశోదమ్మగారు మమ్మల్ని మరిచిపోతుందేమో! కొంచెం జాగ్రత్తగా కనిపెట్టి చూస్తూ వుండండి!" అన్నాడు. బండీని దొడ్డిలోనికి తోలుకొని పోయి, ఎడ్లను కట్టి, మేత వేసి, శ్రీధామునితో వనాలకు వెళ్ళిపోయినాడు.

పోతూవున్న అతనివంక యశోద పులుకు పులుకున చూచింది. తన చుట్టూవున్న అందర్నీ మరిచిపోయింది. "రోహిణీ తల్లీ! వాడి మాటలు విన్నారా!" అన్నది. "వాడిమాటల కేమివచ్చె! చుట్టాల సంగతి చూడు" అంది రోహిణి.

కృష్ణుడు సాగిపోయినంత మేర నీలచూపులు కలువపూలు చల్లినట్లు ప్రసరించాయి. "ఏమే! పిల్లా! వచ్చి ఇంకా క్షణం కాలేదు. అప్పుడే మా వాడిమీద కన్ను వేశావు!" అన్నది రోహిణి.

నీలకు ఒడలెల్లా సిగ్గయిపోయింది.

"ఇదిగో! ధర్మదా! ఎందుకైనా మంచిది. ముందుగా చెప్తున్నాను. మా వాడు దొంగ. మీ పిల్ల జాగ్రత్త!" అంది.

"తల్లీ! అంతకన్నా కావలసింది ఏముంది!" అన్నాడు కుంభుడు.

ధర్మద ఆనంద బాష్పాలు కురిసింది. ★

# ★ దైవనిర్ణయం ★

(31-వ పేజీ తరువాయి)

"వచ్చేనెల 16వ తారీకున రాత్రి 11 గంటలకు మా శారద పెండ్లి. ఆదే రోజు సాయంత్రం మన ఆఫీసు దగ్గరకు 'స్పెషల్ బస్' పంపుతాను. మీరంతా తప్పక రావాలి. లేకపోతే మా శారదచాలా బాధ పడుతుంది. ప్రత్యేకంగా మీ అందరితో రమ్మనమని మరీ మరీ చెప్పింది. కొట్టి తప్పక రావాలి"

శారద తండ్రి అందరి దగ్గరికీ వెళ్ళి తన కుమార్తె పెండ్లికి అందర్నీ ఆహ్వానించాడు ఒక్క కృష్ణమోహన్‌ని తప్ప.

ఈ విధంగా అందర్నీ పిల్చి కృష్ణమోహన్‌ను పిలవక పోవటం అతనికి చాలా అవమానకరం. అతినీచంగా అవమానింపబడటానికి కారణం తానే అవటం అప్పారావుకు చాలా బాధకల్గించింది. కాని తానేమి మాట్లాడినా యిప్పుడు లాభంలేదు. కృష్ణమోహన్‌కు చాలా కోపం వస్తుంది అనుకొని అప్పారావు మాట్లాడకుండా ఊరుకున్నాడు.

"విన్నావా! శారద పెళ్ళిట మనందరం వెళ్ళాలి' ఒక ముసలి గుమాస్తా యింకొకడితో అన్నాడు. కృష్ణమోహన్‌కు వినపడేలా. వాళ్ళ మాటలధోరణి వింటుంటే కృష్ణమోహన్‌కు నవ్వు వచ్చింది.

అతను వెంటనే లేచి వెళ్ళిపోయాడు ఆఫీసుకు 10 రోజులు సెలవుపెటి.

"వెధవకు తిక్క బాగా కుదిరింది. ఇంత అవమానం జరిగాక బ్రతికి యేం లాభం? కాని వీడికి సిగ్గు, అభిమానం మొదలైనవి ఉంటేగా! అవే వుంటే వీడెప్పుడో యీ లోకంనుండి వెళ్ళిపోయేవాడు. యెందుకు బ్రతుకుతున్నాడు వెధవ బ్రతుకు" కృష్ణమోహన్ పాపం కలలోకూడా రెవ్వరికీ యే అపకారమూ తలపెటడే. ఎందుకో అతనంటే వాళ్ళకంత అసూయ.

పెళ్ళిపందిరి చాలా హడావిడిగా వుంది. శారద ఉద్యోగం చేసిన ఆఫీసులోని గుమాస్తాలందరూ మేనేజరుతో సహా వచ్చారు. అందరూ పెళ్ళి పందిట్లోకి వెళ్ళారు. పీటల మీద కూర్చున్న వరుణ్ణిచూడగానే అందరూ నిర్ఘాంతపోయారు. "ఇది నిజమా లేక కలా" అని కొందరికి అనుమానం కల్గింది. కల కాదు నిజమే.

పెళ్ళి కొడుకు నవ్వుతూ వాళ్ళవైపు చూస్తున్నాడు.

ఎవరి మొహాన్నయితే చూస్తేనే మహాపాపం చుట్టుకుంటుందని అనుకొని శారద ఉద్యోగం మానేసింది అని అనుకున్నారో, ఎవర్నయితే శారద చాలా అవమానపర్చింది అని అనుకున్నారో అతను కృష్ణమోహన్ నిమ్మదిగా వంగి శారద మెళ్ళో మాంగల్యధారణచేస్తున్నాడు. అందరికీ ఈ వివాహం యేవిధంగా జరిగిందో తెలియలేదు

తమతమ అభిప్రాయాలను గ్రహించి తమల్ని దగ్గరికి యేకం చేసిన తమ మేనేజరు వెంకట్రావుకి మనస్సులోనే ధన్యవాదాలర్పించారు వధూవరులు.

"అంతా దైవనిర్ణయం" అనుకున్నారు అందరూ. ★



# రాబిన్ హుడ్

(గతసంచిక తరువాయి)

## 11

వానాకాలం బదిలా షెరీఫ్ కోటకి నలహోదార్లూ వాళ్లూ వచ్చిపోతున్నా మళ్ళీ ఏ సాహసానికీ ఎవరూ దిగలేదు. షెర్‌వుడ్‌లో మరీ మారుమూలకు రాబిన్ హుడ్ దండు తమ నివాసం మార్చుకున్నారు. రాబిన్‌హుడ్ మేరియన్‌ను పెళ్లాడి ఒక యింటివాడయ్యాడు. చుట్టుపట్ల పల్లెపట్ల ప్రేమల్లోపడి కొందరు వీరులుకూడా పెళ్లిళ్లు చేసుకున్నారు.

ఇప్పుడు వీళ్ళెవరూ నాటింగ్‌హాం పోవటంలేదు. షెర్‌వుడ్‌లోనే ఉంటూ — అడవంతా తిరుగుతూ ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ ఆడిందాటగా పాడింది పాటగా సరదాగా ఉంటున్నారు. ఇలాగే కాలం చల్లగా గడచిపోయింది.

రెండవ హెన్రీ చక్రవర్తి మరో సారి షెరీఫ్‌ని పిలిపించి గట్టిగా ఇలా చెప్పేశాడు.


"రెండేళ్ళుగా ఈ దొంగకుంకేళ్ళని పట్టలేక ఆయాసపడ్డావ్ చాలు. ఆ పడ్డ ఆయాసం ఇహ చాలు. నువ్వు తప్పుకో. మరో గట్టివాణ్ణి బదలాయిస్తున్నాం."

షెరీఫ్ చేతులు జోడించాడు "ఈసారికూడా ప్రభువులు ఓపిక పట్టాలి." అని వేడుకుని మూడు నెలల గడువుతో ఆ ఓపిక అడిగి తెచ్చుకున్నాడు మళ్లీ.

"ప్రభువుల ఓపిక మూడు నెల్లుంటుంది. ఆ తరవాత చెప్పకుండా చక్కాపోతుంది. పట్టకుందా

శుభశ్రీ

మన్నా డిక్కడు. కాస్త బీరైనా పట్టండీ అంటే రాజుగారూ ఈసారి ఓపిక పట్టేరు అందుకని ఏదు కయినా మంచిదనుందే — ఈ మూణ్ణెల్లలోగానే ఆ రాబిన్‌గాణ్ణి పట్టాలి. వీణ్ణి పడితే ఓపికని పట్టుకున్నట్టే. మనం రాబిన్‌ని పట్టకపోతే రాజుగారు ఓపిక పట్టరు మన్నిహ ఇక్కడ ఉట్టే పెట్టరు.




సుబ్బరంగా ఇంటికి పంపిస్తారు. అందుకోసం ఈ మస్కా—కొట్టే తస్కరుణ్ణి తక్షణం పట్టి బంధించాలి—" అని ఖచ్చితంగా అనేసుకుని నలహోదార్లని పిల్చి "ఈ దెబ్బతో రాబిన్ పిట్ట మన గుప్పిట గిజ గిజలాడాలి. దొంగని దొంగతనంతోనే పట్టాలి. దుర్మార్గుణ్ణి దుర్మార్గుడే పట్టుకోవాలి ఆలోచించే ఉంచా—ఇంకా చెప్పనన్నాపిలా కూచున్నానను కున్నారూ? ఈ బడుగు బద్ధాయ్‌ని పట్టేందుకు ఓ పిడుగును పిడికిట్లో ఇదివరకే ఉంచుకున్నా..." అంటూ అందరి మొహాలూ చూశాడు షెరీఫ్. నలహోదార్లంతా మొహా మొహాలు చూసుకున్నారు! 'ఎవరా పిడుగు? ఏమిటీ గొడవ?' అనుకున్నాయ్ వాళ్ళ మొహాలు !!

'మీ మొహాం — పిడుగంటే మీలో ఎవరో అనుకున్నారా' అని గేలిగా నవ్వాడు షెరీఫ్. "యార్క్‌షైర్ పరిగణాలో గిస్‌బర్న్ అనే ఊళ్ళో సర్ 'గై' అనే గజ్గయ్ ఓమున్నాడు. ఓటి సన్యాసికాదు. అసాధ్యుడు! అతని పేరు చెబితే పసిపిల్లలుకూడా కెవ్వుమంటారు. పెద్దవాళ్ళకు మతులుపోతయ్. ఈ పరగణాకి పట్టిన పీడకి యిదే విరుగుడు. దీంతో విరగడైపోతుంది." అని గిస్‌బర్న్ వీరుడు సర్ గైకి కబురంపాడు షెరీఫ్ !

ఈసారి రాబిన్ ఆట కట్టిందను కున్నారు కొందరు. దీంతో షెరీఫ్ ఆట పూర్తిగా కడుతుందని మరి కొందరన్నారు.

సర్ గై పేరు తెలీని వాళ్లు ఆ నాడు ఉండేవాళ్లు కారు. అతనంటే అందరికీ భయం. అసహ్యం. అతను ఉత్తకటికవాడు. నెత్తురు దాహంగల క్రూరుడు. జాలి, దయ లేనివాడు. మంచికీ అతనికీ చుట్టరికం లేదు. కత్తియుద్ధానికి కాలుదువ్వి, పందెం కట్టి తెగజెట్టైనవాళ్ళ నెందర్నో కత్తికి బలిచేసినవాడు సర్ గై. మనుష్యుల్ని చంపటమంటే అతనికి భలే సరదా.

రాబిన్‌హుడ్‌ను పట్టుకుని చంపి తెస్తే రెండువందల పౌన్లు యిస్తానన్నాడు షెరీఫ్. కాని ఈ రెండొందల పౌన్ల కోసం సర్ గై ఆశపడలేదు. తన కత్తికి పని తగిలిందని సంతోషించాడు. కత్తి ఝళిపించి మరీ నరేసన్నాడు.

షెర్‌వుడ్‌లో గుర్రంమీద కవచం తొడిగి కట్టుదిట్టంగా పోతే ఎక్కడివిట్ల లక్కడ పారిపోతాయని ఓమాంఛి ఎత్తుగడ వేశాడు సర్ గై. గుర్రపుతోలు తొడుక్కుని మెల్లి మెల్లిగా అడవిలో దూరాడు. కత్తులూ కఠార్లూ వెంట పెట్టుకుని బయలుదేరాడు. గుర్రపు చర్మం బిగుసుగా, మోటుగా వుంది. ముక్కులు పగిలిపోయే పాడువాసన వస్తోంది. కత్తిదెబ్బలకు దబ్బున చిరిగిపోదనే ఉద్దేశంతో సర్ గై ఈ వేషం బనాయించాడు. అలా పోయిపోయి ఒక మైదానం చేరాడు. అక్కడ ఎండ వెచ్చగా ఉంది. ఓ చెట్టు నానుకుని ఒక్క కునుకుతీశాడు. కునుకుతీసిన



షెర్‌వుడ్ వీరుడు రాబిన్‌హుడ్‌కీ, గిస్‌బర్న్ వీరుడు సర్ గైకీ నెత్తురు కురిసే కత్తులయుద్ధం జరిగింది.

వాడల్లా ఒక్కసారి ఉలిక్కిపడి చూశాడు.

ఎదురుగా ఆకుపచ్చ వేటబట్టలు కట్టి ఓ చెట్టంటి నిట్టాడిలాటి పొడాగు మనిషి తారులేకుండా "ఎవరునువ్వు" అని జబర్దస్తీగా అడిగాడు. ఆ అడిగింది రాబిన్ హుడ్ అని ఇతనికి తెలీదు. సర్ గైకి వళ్ళు భగ్గున మండింది.

'ఎవడ్రా నువ్వు - నిద్దరపోతుంటే లేపుతావ్. బతకాలనా చావాలనా? పిల్లేపిత్తేర్ నన్నాసీ-ఎవడ్రా నువ్వు?' అని రెట్టించి అడిగాడు.

'హేవిశావ్-నువ్వు చెప్పవోయ్ ముందు ఇక్కడ కొత్తవాడివి నువ్వు గాని నేనుకాదు. జాగర్త' అని మళ్ళీ దబాయించాడు రాబిన్‌హుడ్.

దీనితో సర్రున కత్తితీశాడు. గిస్‌బర్న్ వీరుడు.

'ఒరేయ్! ఈ కత్తికి పిచ్చోటిగాళ్ల కుత్తుకల నెత్తురుతో ఇంతవరకు ఆకలి తీరుస్తున్నాను. ఇహా నీ భరతం పడతాను. చావు రాసిపెట్టిందిగనకే నన్ను లేపావు' అని గుడ్లు ఉరిమి

# ★ రాబిన్ హుడ్ ★

కొంచెం ఆగి 'ఇదుగో మరోమాట. ఆ పిరికిపంద బందిపోటు రాబిన్ హుడ్ ఎక్కడ? బతికున్నాడా చచ్చాడా? కనపడ్డేం? వాణ్ణి చూపించు. వాణ్ణి చూపిస్తే వాణ్ణే చంపుతా. నిన్ను చంపను. లేకపోతే నీకు చావు తప్పదు'. అని హైరాణ పడ్డాడు సర్ గై.

సంగతి, సందర్భం కొంచెం ఆలోచించి అర్థంచేసుకుని "అలాగే - ఇంతకూ ఎవరు నువ్వు?" అడిగాడు రాబిన్.

'మన పేరున్ సింహం-పెద్దపులికి మామగార్ని — సింహానికి నాన్నగార్ని! ఇంకా తెలీదా? ఓస్! అయితే విను-నేనూ... నేనే! గిస్‌బర్న్ వీరుడు సర్ గై — అంటే 'హై' అంటూ మీసం మెలిబెట్టాడు.

రాబిన్ ఈమాటలకు పగలబడి విరగబడి నవ్వాడు.

"ఓ సింహానికి నాన్నగారూ? మరి గుర్రపుతోలు తొడుక్కునే ఖర్మేవిటీ?" అని అడిగాడు.

"అదా నీ పగలబాటు. ఈ అడివిలో గాడిదల్ని పట్టాలంటే ఇదే మందని ఇలా చేశా. గాడిదల్లే ఉందని ఆ గాడిదలు చక్కా వస్తయ్ కదా" అన్నాడు వెటకారంగా సర్ గై.

"నువ్వు గాడిదవని వాటికి తెలీడానికి ఈ తోలు తగిలించుకోవాలా - చాలా శ్రమపడ్డావ్! అన్నాడు రాబిన్ బింకంగా.

'ఏవిటా అలుసు?' పెళుసుగా గదమాయించాడు గడుగ్గాయ్ గై.

దీనికి రాబిన్ సమాధానం చెప్పలేదు. గై మొహం పూటుగా చూశాడు. ఆ పిల్లి కళ్లు, ఎర్రటి బుర్రగుంజు పీచులాంటి జుట్టు, పొగరెక్క లావైన ముక్కు, పట్టుదలగా బిగబట్టిన పెదవులూ ఒక్కసారి రాబిన్ చూసి— అయితే పరగణాలో పాతికమందిని పొట్టన పెట్టుకున్న హంతకుడు వీడన్నమాట అనుకున్నాడు. చాలా రోజులుగా వీడి దండగాలు రాబిన్‌కి తెలుసు. ఇప్పుడు తననే చంపాలని వచ్చాడు. షెర్‌వుడ్‌లోకి వచ్చేటప్పుడు చంపిన అడవి కాపును తప్ప విడిచి మరో ప్రాణం తీసి యెరగడు రాబిన్. కాని వీడి ప్రాణం తీసి తీరాలనే క్రోధం రాబిన్‌కు కలిగింది. ఇవాళ వీడొక్కడి ప్రాణం తీస్తే అనేకమంది అమాయకుల ప్రాణం కాపాడటమేనని అతనికి తెలుసు. వీడుచస్తే ఇంగ్లండులో అంతా హాయిగా నిద్రపోతారు. వీణ్ణి ఫైనల్ చెయ్యాలని కత్తి దూశాడు రాబిన్.

'యుద్ధానికి సిద్ధం. కత్తి తియ్యవోయ్ దద్దమ్మా. రాబిన్ కోసం ఇంకేం వెతుకుతావ్? ఎదుటున్నవాడే పెళ్ళికొడుకు. కాశీకూ రాసి పెట్టే ఇలావచ్చావ్. నీచుడా' తియ్ కత్తి అని రాబిన్ కత్తి ఝణాల్‌మని పించాడు.

ఠణగుణ ధ్వనిపుట్టి ఖణాల్ ఫణాల్‌మని మోతపుట్టి పోయింది. కణికరవ్వలు కణకణా రాలాయి కత్తుల రాపిడికి. ఎండలో కత్తులు మండి పోయాయి. చురుక్ చురుక్‌న మెరిశాయి. గుక్క తిప్పుకోకుండా ఒక్కబిగిని హోరాహోరీని సాగింది పోరాటం. ఆయాసంతో రొద పుట్టింది. ఇద్దరి మధ్య ఉన్న పచ్చగడ్డి కాళ్లతొక్కిడికి మాసిపోయింది.

ఇద్దరూ అలిసిపోయారు. రాబిన్ కొంచెం వణికాడు. నరాలు పట్టు తప్పిపోయాయి. గుర్రపుతోలు కప్పుకున్న సర్ గైకి కత్తిదెబ్బ గట్టిగా తగల్లేదు. రాబిన్ రెండడుగులు వెనక్కివేసి వెల్లకిల్లా పడిపోయాడు. గై మొహం చేటంత అయింది. ఎగిరి గంతేసి పరిగెట్టుకుంటూవచ్చి ఎదురొమ్ములో కత్తి పోటు పొడవబోయాడు గై. కాని రాబిన్ మాంఛి ఒడుపుతో తన ఎడంచేత్తో ఆ కత్తిని తప్పించేసుకున్నాడు. రెండు కాళ్లతో నిభాయించి తన్నాడు. రెండు ఫల్టీలు కొట్టి 'గై' పడిపోయాడు. అదే కత్తి పట్టి ఎగిరిమాకి 'గై' పొట్టలో ఒక్క పోటు పొడిచాడు రాబిన్ హుడ్! గై మని చావు కేక పెట్టాడు గై! పోరు అయిపోయి జడివాన వెలిసినంతపని అయింది. మూడుపాళ్లు కొమ్ముబూరనూదాడు. రాబిన్ ఎడంచెయ్యి నెత్తురు కారుతోంది. దండు కమ్ముకొచ్చేసరికి చచ్చిపడి ఉన్నాడు 'గై'.

రాబిన్ గాయం చాలా రోజులకుగాని మానలేదు. షెరీఫ్ ఈసారి పొందిన అపజయం అతని గుండెలోనూ పెద్దగాయం అయింది. కాని ఆ గాయం మానేలోగానే అతను ఉద్యోగం మానేశాడు. అతను ఉద్యోగం మానగానే పరగణాలోనే ఓ పెద్దగాయం మానినంత సంతోషం కలిగింది అందరికీ.

(ఇంకా వుంది)

# ★ ఐకమత్యం ★

(11-వ పేజీ తరువాయి)

తాయి. నలుగురు పిల్లలు పుట్టుకొచ్చేటప్పటికి వాళ్లు మనల్ని మించిపోతారు పోట్లాడుకోవడంలో" అన్నారు పరంధామయ్యగారు తెలిసిన నవ్వుతో.

"అంతే ననిపిస్తోందండోయ్. ఆడవాళ్లు చదువుకున్నాక చూడాను. ఈ చదువుకున్న వాళ్లు ఇట్టే మాట్లాడితే లేచిపోతామని, ఉద్యోగాలు చేసుకుంటామని అంటారుట కూడా నండి."

"ఔను. ఈ చదువుకున్న ఆడవాళ్లే విడాకులు కావాలని ఆస్తులు కావాలని మగాడితో సమానంగా హక్కులు కావాలని నానా గొడవ చేసేది. వాళ్ల గోలవల్ల చూసి ప్రభుత్వం చట్టాలు తయారు చేస్తోంది. ఇలాటివాళ్లు అణిగి మణిగి ఉండకపోతే సంసారం ఎలా జరుగుతుంది? ఇక సంసారాలు సాఫీగా ఎలా సాగుతాయి"

"బాగా అన్నారండి. మాలాంటివాళ్లము ఎన్నడైనా ఎంత కోపమొచ్చినా సరే ఈ యిల్లే బ్రతుకూ చావూ అనుకున్నాం కాని మొగాడని ఎదిరించాలని మా బుర్రలో ఎప్పుడైనా వచ్చిందాండీ?"

"అవునే వెర్రిమొగమా. మనం ఇంతగా పోట్లాడుకుంటున్నట్లు ఉంటామా నిజానికి మన అంతఃకరణాలు చాలా మంచివి. మన కాలపు ప్రేమలూ భక్తులూ వచ్చినా ఈ కాలంలో రావే. ఇవంతా గోల్డుగోల్డు కాలమే. అంతా పైపై మెరుగే." అన్నారు పరంధామయ్యగారు ధర్మసూక్ష్మం చెపుతున్నట్టు.

ఆరోజు భార్యాభర్తల మధ్య పోట్లాట అనేది లేకుండా జరిగిపోయింది.

మర్నాడు పొద్దున్న అవతలి వాటాలో పరిస్థితి ఎలా ఉన్నది గమనించపోగా. సుశీలలో ఏమాత్రం మార్పు వచ్చినట్లు లేదు. కామేశ్వరరావు మాటే వినిపిస్తోంది. తాను చాలా దూరం పోయానని తెలుసుకొని తప్పు దిద్దుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. ప్రాధేయపడుతున్నాడు. అయినా సుశీల ఏమాత్రం కరగడం లేదు. మహాలక్ష్మమ్మగారు ఎప్పటికప్పుడు తాజా వార్తలు మొగుడి చెవిలో వేస్తోంది. "చూడు ఇంకా ఎంతవరకు వెళ్తుందో పరిస్థితి, అప్పుడే ఏమయింది" అంటున్నారు ఆయన చిరునవ్వుతో. ఆవేళ ఆయన కాఫీ గడగడా తాగేశారు ఒక్క విమర్శ లేకుండా. మహాలక్ష్మమ్మగారు ముఖమాట మరచిపోయింది.

కామేశ్వరరావు సుశీలను ఎంత బ్రతిమాలినా లాభం లేకపోయింది. కావాలని తన్ని తరువాత పొరపాటంటే ఎవరు ఒప్పుకొంటారు? తన తండ్రినీ, అన్నగారినీ అతని అన్న మాటలు ఆమె హృదయాన్ని దూసుకుపోయాయి. గ్లానితో తల్లడిల్లిపోతోంది ఆమె. అలాగే వంట చేసింది. పీటవేసి కంచం పెట్టి వడ్డించింది — వేళకు భర్త భోజనం చేసి బడికి వెళ్లడానికి. సుశీల ఎంతకూ దిగకపోయేటప్పటికి కామేశ్వరరావుకు కూడా కోపం వచ్చింది. ఏదో లేనిపని వేసుకొని చేసుకుంటూ కూర్చున్నాడు. సుశీల వంటింట్లోనే మోకాళ్లమీద తలపెట్టి కూర్చుని ఆలోచిస్తూ కళ్ళు తుడుచుకుంటోంది. టైము అయిపోయిందే, భర్త భోజనానికి రాలేదే అనేది గుర్తించలేదు. బడికి వెళ్ళే టైము అవగానే కామేశ్వరరావు భోజనం చేయకుండానే బట్టలు వేసుకొని బడికి బయలుదేరాడు. తలుపు చప్పుడవగానే సుశీల ఉలిక్కిపడి లేచి చూసేసరికి కామేశ్వరరావు మాట్లాడకుండా వెళ్ళిపోతున్నాడు. ఆమె హడలిపోయింది. "భోంచేసి వెళ్ళండి" అంది ఆదుర్దాతో. కామేశ్వరరావు చరచరా వెళ్ళిపోతున్నాడు.

ఇది చూసిన పరంధామయ్యగారు గబగబా చొక్కా వేసుకొని ఖండువా వేసుకొని బొత్తాలు పెట్టుకుంటూ పరుగెత్తి కామేశ్వరరావును కలుసుకున్నారు—ఏదో తనకు బజారులో పనున్నట్లు. కామేశ్వరరావు ఆయనను చూసినా ఏమీ మాట్లాడకుండా నడుస్తున్నాడు. పరంధామయ్యగారే పలకరించారు. 'మీ స్కూలు సరిగా ఎన్నింటికి మొదలెట్టారు?" అని. అతను చెప్పాడు. కాసేపు అదీ ఇదీ మాట్లాడి "అయితే నాయనా నీవు భోంచేసి వచ్చినట్టు లేదే. అమ్మాయి పెడుతున్నా వినిపించుకోకుండా వచ్చేశావు" అన్నారు.

కామేశ్వరరావు మాట్లాడలేదు. పరంధామయ్యగారు తెలిసినట్లు నవ్వారు. 'పెద్దవాణ్ణి కాబట్టి ఇంత చనువుగా మాట్లాడుతున్నాను. మీ యిద్దరికీ ఏదో పేచీ వచ్చినట్టుంది కాదు నాయనా" అన్నారు. కామేశ్వరరావు మాట్లాడలేదు "అయితే మాత్రం భోంచేయకుండా రావడమేమిటి? భోజనం చేయకపోతే బడిలో పాఠాలు ఎలా చెప్పగలవు నాయనా. పోనీ ఈ హోటలులో ఏమైనా టిఫిను తీసుకొని మరి వెళ్ళు నా మాట విను" అని ఎంతో ఒత్తిడి చేశారు ఆయన. కాని కామేశ్వరరావు 'నాకు ఆకలిగా లేదండి. అందువల్లనే చేయలేదు. అంతకన్న ఏమీ లేదు' అని నడుస్తున్నాడు. "[illegible] నాయనా దాస్తావెందుకు" ఆకలి లేకపోవడమేమిటి? భోజనం చెయ్యకపోతే బాధపడేది నువ్వా ఆమేనా? ఇంట్లో కూడా గాంధీగారి పద్ధతులా? ఆ మహాత్ముడు దేశానికి స్వరాజ్యం తేవడానికి ఆ పద్ధతులు అవలంబించాడు కాని పిడుక్కీ బియ్యానికీ ఒకటే మంత్రమా? ఇలా చేస్తే ఆడవాళ్ళకు లోకువైనట్టు కాదూ. అనుభవంకొద్దీ చెప్తున్నాను నాయనా. ఇలా మెత్తమెత్తగా వ్యవహరిస్తే ఆడవాళ్ళు మరింత నెత్తికెక్కుతారు. వాళ్ళ హద్దులో పెట్టాలంటే నోరెత్తకుండా చేయాలి. భయం పుట్టించాలి కాని—"అని ఆయన తన ముప్పై ఏళ్ళ సంసారానుభవం కాచి కషాయం చేసి నోటగట్టి ఇవ్వబోతూంటే దూరాన కామేశ్వరరావు స్కూలు గంట వినిపించింది. "టైమయిపోయిందండి వస్తాను క్షమించండి" అంటూ కామేశ్వరరావు త్వరత్వరగా నడుచుకుంటూ వెళ్ళిపోయాడు. పరంధామయ్యగారు నోరు తెరుచుకొని అతనివైపే చూస్తూ నిలబడిపోయి, తరువాత తేరుకొని తన [illegible] వెంటనే ఇంటికి బయలుదేరారు.

మహాలక్ష్మమ్మగారు ఎదురు చూస్తూ ఉంది. "ఏమయిందండి" అని అడిగింది కళ్లు ఇంత చేసుకొని. "ఏమవుతుంది. ఖర్మ [illegible]. జీవితం అప్పుడే ఏమి మారుతుంది? ఎంత చెప్పినా వినలేదు. హోటల్‌లో టిఫిను తీసుకోమన్నా ఒప్పుకోలేదు" అని పరంధామయ్యగారు వాలు కుర్చీలో కూలబడ్డారు. "ఉండండి నేను అమ్మాయితో మాట్లాడివస్తాను" అని చెప్పి మహాలక్ష్మమ్మగారు తను చేసిన పచ్చడి కాస్త తీసుకొని సుశీల దగ్గరికి నడిచింది.

సుశీల అలా వంటింట్లో కూర్చునే ఉంది. మహాలక్ష్మమ్మగారు ఏమీ తెలియనట్టుగా "అమ్మాయి సుశీలమ్మా నీ భోజనం అప్పుడే అయిపోయిందేమిటి కాస్త గోంగూరపచ్చడి తెచ్చాను వేసుకుంటావేమో అని—ఇదేమిటి ఇలా కూర్చున్నావు. అదేమిటి మీ ఆయన భోజనం చేయనట్టుందే ఏమిటమ్మా ఏం జరిగింది? అబ్బ అలా కళ్ళనీళ్ళు కుక్కుకుంటూ కూర్చుంటే ఏమిలాభం పెద్దదాన్ని నాతో చెప్పవచ్చుగా. ఏదో పోట్లాటవస్తే అన్నాలు తినడం మానేస్తారా అమ్మా. నువ్వు ఇలా మాడతావు కాని అతను శుభ్రంగా ఏ హోటలులోనో హాయిగా మెక్కివస్తాడు. మగాళ్లు ఎప్పుడూ ఇంతే నమ్మా. ఆడవాళ్ళని లోకువ చేసి ఎంతైనా అంటారు. వాళ్ళేమి చేసినా తప్పు లేదు కాని అదే మనం చేస్తే తప్పు. మీ వాళ్ళని ఏమన్నా అన్నాడేమిటి?—అనకపోతే ఏమిటి కొద్దిగా నాకు వినపడ్డాయిలే—మీ వాళ్ళని అలా అంటాడా! పాపం నీ మనస్సు ఎంత బాధపడుతోందో. అయ్యో పిచ్చితల్లీ నిన్ను చూస్తూంటే నాకు కళ్ళనీళ్లు వస్తున్నాయి. లే అమ్మా భోంచెయ్యి. ఈ గోంగూరపచ్చడి


దిన
దినానికీ
దిన
దినానికీ
ది...
రెక్సోనాలో కేడిల్ - చర్మమును
పోషించుచూ, దానిని అతి సొగసుగాను...అతి సున్ని
తాను, అతి మృదువుగాను వుండునట్లు చేయునట్టి
చర్మ సౌందర్యమును గలిగించే మూలం ప్రత్యేక
మిశ్రమం వున్నది! రెక్సోనా యొక్క
ప్రత్యేక పరిమళం, మీకు రోజల్లా
హాయిగొలుపును!
సౌందర్య సహకారియైన
రెక్సోనా వాడండి!
Rexona
BLENDED WITH CADYL
రెక్సోనా సబ్బు మీ చర్మమును అతి సొగసుగానుంచును
(RP. 164-X52 TL)
(ఆస్ట్రేలియాలోని రెక్సోనా ప్రొ. లి., తరఫున హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ చే భారతదేశంలో తయారు చేయబడినది)

# ★ ఐకమత్యం ★

వేసుకొని తిను. చూడకు. నా మాట విను. పెద్దదాన్ని చెపుతున్నాను. ఇలా చేస్తే మరి కొత్త అలుసురాదు. నేను చెప్పినట్లు ఒక పని చెయ్యి మీ నాన్నగారికి ఒక ఉత్తరం ముక్క రాసెయ్యి. మావారిచేత వేయిస్తాను. వచ్చి గట్టిగా గడ్డిపెడతారు మళ్ళీ ఎప్పుడూ ఇలా చేయకుండా - చిన్నపిల్లవి నీ కింకా ఏం తెలుసు మగాళ్ళ అగడాలు"—అంటూ కళ్ళు తుడుచుకుంటూ, నుదురు నిమిరి సుశీల బుజం రాస్తూ మహాలక్ష్మమ్మగారు ఎంతో చెప్పుకుపోతోంది కాని సుశీల ఆ అంటే ఒప్పు. ఆఖరికి మహాలక్ష్మమ్మగారు లేచి వచ్చింది.

"ఏమయింది" అన్నారు పరంధామయ్యగారు. "అబ్బే ఈవిడా అలాగే తప్పేసుకు కూర్చుంటుంది" అని చెప్పింది మహాలక్ష్మమ్మగారు. "ఇద్దరూ ఇద్దరే చూస్తూ ఉండు కథ ఎంత ముదురుతుందో—సరే కాని ముందు నాకు వడ్డించు. వాళ్ళకోసం మనం మాడడ మేమిటి" అంటూ నవ్వి భోజనానికి తయారయ్యారు పరంధామయ్యగారు

భర్త అలా భోజనం చేయకుండా వెళ్ళిపోవడంతో సుశీలకుండె గిజగిజలాడింది. అతను ఏ హోటలులోనూ ఏమీ తీసుకోడని ఆమెకు తెలుసు. అందువల్ల ఆమె మరింత బేలయిపోయింది మధ్యాహ్నం మేనా వస్తాడనుకుంది కాని కామేశ్వరరావు అప్పుడూ రాలేదు. సుశీల ఆపూట వండిన దంతా దాసీముసలిది వేసిన లోపలి కొట్టు మంచం మీద పడింది. ఆమె కోసం ఎప్పుడో కన్నీరు కారిపోయింది. తనని తాను తిట్టుకుంటోంది ఎంత పని చేశానని. మూడున్నర దాటడం చూసి చటుక్కున లేచి పొయ్యి వెలిగించి వంట చేసేసింది. భర్త కోసం ఎదురు చూస్తూ నిలబడింది. ఈ కథ ఎలా నడుస్తుందో అని కుతూహలంతో పరంధామయ్యగారూ మహాలక్ష్మమ్మగారు ఎదురు చూస్తున్నారు. ఏడుగంటల వేళ అలసిపోయిన ముఖంతో కామేశ్వరరావు వచ్చాడు. అతనిని చూసేటప్పటికి సుశీల నీరైపోయింది. గబగబా లోపలికి పరిగెత్తి పీట వేసి కంచం పెట్టి, మంచినీళ్ళు పెట్టి వడ్డించింది. కామేశ్వరరావు లోపలికి వచ్చి మాట పెకండా నిశ్శబ్దంగా కాళ్ళు కడుక్కొని వెళ్ళి కుర్చీలో కూర్చున్నాడు. సుశీల వచ్చింది. అతని బుజం మీద చెయ్యి వేసింది. కామేశ్వరరావు ఆమె కళ్ళలోకి ఒక్కసారి చూసి తలవంచుకున్నాడు. 'సరే ఇంకా ఆగ్రహమెందుకండి. నేనే ఓడిపోయాను లెండి నాకు బాగా శిక్ష వేశారు బాగా బుద్ధి వచ్చేట్లు. లేవండి భోజనానికి రండి. రాకపోతే నామీద ఒట్టే" అంటూ అతనిని చెయ్యి పట్టుకొని వంటింట్లోకి లాగుకు వచ్చింది. అతను పీటమీద కూర్చోలేదు. ఆమె కూర్చోబెట్టింది అతను కలుపు లేదు. సుశీల "ఇంకా మానరూ చంటిపిల్లవాడిలా ఏమిటీ పట్టుదల" అంటూ తానే కలిపింది. అతను తీసుకోలేదు తానే ముద్ద చేసి అతని నోట్లో పెట్టబోయింది. "ముందు నువ్వు" అన్నాడు కామేశ్వరరావు. సుశీల ఫక్కున నవ్వింది. కామేశ్వరరావు కట్టిన ఆఖరి కట్ట తెగిపోయింది.

మహాలక్ష్మమ్మగారు బుగ్గలు నొక్కుకుంది. భర్త దగ్గరికి పరుగెత్తింది. "ఏమండోయి అయిపోయింది—" అంది. "ఏమిటయింది" అన్నారు పరంధామయ్యగారు. "జాగ్రత్తగా వినండి ఏమయిందో తెలుస్తుంది" అంది ఆవిడ. అటునుంచి నవ్వులు కిలకిలారావాలతో వస్తున్నాయి 'ఇద్దరూ ఒకే కంచంలో తింటున్నారు. అతను ఆమెకి, ఆమె అతనికి పెడుతోంది. అబ్బ! అబ్బ!" అంది మహాలక్ష్మమ్మగారు. "చూడండి మీ రెంతో మహా తెలిసినట్లు కథ చాలా ముదురుతుందన్నారు. వాళ్ళిద్దరూ కలిసిపోయారు."

"ఎరిగినట్టు నువ్వు నోరు మూసుకో. ఇక అతడి దగ్గరికి వెళ్ళావో ఒళ్ళు ఒలిచేస్తాను. నాకు మనశ్శాంతి లేకుండా చేస్తున్నావు"

"మీకు మనశ్శాంతి లేకపోవడానికి ఏం చేసున్నానండి."

"ఇంకేం కావాలి. ఆ తడికలోనుంచి చూస్తూ వాళ్ళు అలా ఉన్నారు. ఇలా ఉన్నారు. మనం ఎప్పుడూ అలా ఉండలేదు కదా అని ఏడుపు మొదలుపెడుతున్నావా. అది చాలదూ. ఇక వాళ్ళిద్దరిని చూసి నువ్వు పళ్ళు రాలగొడ్తాను."

"పళ్ళు రాలగొడతారా? ఏమన్నానని! నేను కనక మీతో వేగుతున్నాను మరొకతైతే ఎప్పుడో ఏమయ్యేదో గానీ అసలు నేనేమన్నానని అప్పుడే తిట్లు మొదలెట్టారు."

"నోరు మూసుకు అవతలికి పోతావా పోవా!—ఇదిగో ఇప్పుడే చెపుతున్నాను. రాత్రి నాగులో ఆ వరస ఇంకా తగలెయ్యకు. నీకిన్నిసార్లు చెప్పినా బుద్ధి రాకుండా ఉంది నీకు చెప్పే కన్నా ఆగోడకు చెప్పే మేలు. పొద్దున్న వంటలో ఇంగువ తగలేశావు. నీ వేడో ఏమున్నపాటున తినేశాను. ఈ పూట వేగనో మంచినీళ్ళు తాగి పడుకుంటాను." అన్నారు పరంధామయ్యగారు.

★


## డాక్టర్ డిగ్రీ పొందండి !

ఇంటిలో తీరికగా కూర్చొని వుండే వ్యాసు, పోస్టల్ ట్యూషన్ పొంది, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజీ ద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్ కు వ్రాయండి.

Indian Homoeo-pathic College (AWM) Jullundur City

## A PRACTICAL GUIDE TO ANDHRA PRADESH T. A. Rules By

శ్రీ కే రమణస్వామి, సీనియర్ యస్. ఏ. ఎస్. అకౌంటెంట్ . & ట్రెయినింగ్ సూపరింటెండెంటు, అకౌంటెంటు జనరల్ ఆఫీసు, (ఏ పి). మద్రాసు-2. కాపీలకు :

15, శింగారముదలివీధి, మద్రాసు-1. వెల రు 8 : : పోస్టేజీ అదనం

పోస్టల్ ట్యూషన్ ద్వారా

## చిత్రకళను అభ్యసించండి



మిత్రులారా,

ఒక అవకాశం నేడు మీ సాన్నిధ్యంలో ఉన్నది. ఇండియాలో గాని, బయట గాని మీరు ఎక్కడున్నా చిత్రకళ సులభమైన పోస్టల్ ట్యూషన్ ద్వారా నేర్చుకొనవచ్చును. పాఠములు సులభమైన ఇంగ్లీషులో అనేకమైన డ్రాయింగులతో బోధింపబడును. పురుషులుమాత్రమే కాదు, స్త్రీలుకూడ వందలాదిగా చేరుచున్నారు. మీరును నేడు ఎందుకు చేరకూడదు ? 25 న. పై. స్టాంపులు పంపుచు మీ అడ్రసు ఇంగ్లీషులో స్పష్టంగా తెలుపుచు ప్రాస్పెక్టస్ కు వ్రాయండి.

SANTHANU'S ART INSTITUTE, C/o. CHITIRAKULLAN. Chintadripet, MADRAS-2.

ఇది దక్షిణ ఇండియాలో సుప్రసిద్ధులైన ఆర్టిస్టు శంతానుగారిచే నడుపబడుచున్నది.


కొద్ది సన్‌లైట్ చాలా బట్టలను ఉతికింది
-అట్లు చేసినట్టిది దాని అధిక నురగ
SUNLIGHT SOAP
Rs. 10,000 Reward!
SUNLIGHT SOAP
నాయనమ్మ మెచ్చుకొంటున్నది: అనేక సంవత్సరాల అనుభవంగల నాయనమ్మ సన్‌లైట్ సబ్బుతో లక్ష్మి ఉతికిన బట్టలను చూచి చిరునవ్వుతో మెచ్చుకొంటున్నది. షర్టులు, దుప్పట్లు, తువ్వాళ్లు ఈ బట్టలన్నిటినీ తెల్లగాను కాంతిగాను, ఉతుకుటకు లక్ష్మికి కొద్ది సన్‌లైట్ చాలును. సన్‌లైట్ యొక్క సమృద్ధియైన నురగ చాలా బట్టలను బాదకుండానే ఎంతో బాగుగా ఉతుకును. మీ కుటుంబమందరి బట్టలను ఉతుకుటకు సన్‌లైట్ సబ్బును వాడండి.
సన్‌లైట్ సబ్బు బట్టలను తెల్లగాను కాంతిగాను ఉతుకును

## ★ రాజధాని కబుర్లు ★

(5-వ పేజీ తరువాయి)

ప్రయత్నం జరగాలి. నిశ్శబ్దానికి విలువుంటుందిగాని, అది ప్రయోజనకారి కాగలిగిన అవకాశాలు పరిమితం. రంగస్థల నాటకాల్లో నటన సంభాషణలవల్లనే కాక నటీనటుల 'నటవడిక' వల్లకూడా చూపించవచ్చు. ఈ రెండిటి లక్షణాలు వేరు. రెండింటినీ జోడించడంవల్ల చాలా ప్రమాదాలుంటాయ్.

నాటక వారంలో హైదరాబాదు నుంచి ప్రసారమైన నాటకాల్లో శ్రీ బుచ్చిబాబు రచించిన 'ఆత్మవంచన' ఒకటి. రంగస్థల నాటకంలో చివర రాణి (శ్రీమతి వి. ఎస్. రమాదేవి) రాజశేఖర్ (శ్రీ ఎన్. మురళీకృష్ణ) టీ కప్పులో విషం ఉంచబోతుంది. విషపు పొట్లం తీసి, కప్పులో వేయబోయి, తన ప్రయత్నం విరమించుకుంటుంది. రాజశేఖర్ తర్వాత ఆత్మహత్య చేసుకుంటాడు, ప్రేక్షకులందరికీ ఈ హత్యా ప్రయత్నం సంగతి తెలుసు. ఈ 'కథాభాగం' శ్రోతల కందిఉండదు. ఈ భేదం వల్ల నాటకాన్ని అర్థంచేసుకోడంలో, రాణి పాత్రశీలంలో ప్రేక్షకులకు, శ్రోతలకు పరస్పర భిన్నమైన అభిప్రాయాలు కలిగి ఉండాలి. ఆనాటి కార్యక్రమంలో ఇదో పెద్ద పొరపాటు. 'రాజశేఖర్ రేడియోలో విషాద సంగీతం వింటూన్నాడు' అని వ్యాఖ్యాతచేత చెప్పించడంలో కూడా పెద్ద పొరపాటు చేశారు నిర్వాహకులు. అది విషాద సంగీతం అని చెబితేగాని తెలియని స్థితిలో ఉందా ఆ సంగీతం?

అదీ గాక ఆరంగంలో 'రేడియో ట్యూన్ చేయనా?' అన్న మాట రాజశేఖర్ చేత పలికించడం జరిగింది తర్వాత.

ఈ లోపాలను మినహాయిస్తే — 'ఆత్మవంచన' చాలా బాగుంది. ఎన్. మురళీకృష్ణ, డి. రాజేశ్వరరావు, అప్పారావు, శ్రీనివాసమూర్తి, రమాదేవి, సులోచనారాణి ప్రభృతుల నటన సముచితంగా ఉంది. బందావారి 'చిత్రనళీయం' ప్రదర్శనను గురించి ఎంత తక్కువ రాస్తే, అంతమంచిది ఎంతమంది ప్రేక్షకులొచ్చారో ఆనాడు అంత ఆశాభంగం కల్గించింది అది.

ఆవారంలో ఆలిండియా రేడియో ప్రసారంచేసిన అద్భుతమైన కార్యక్రమాల్లో శ్రీ పి. వి. ఎల్. వి. ప్రసాదరావు అష్టావధానం కార్యక్రమం ఒకటి. శ్రీ పంజీవయ్య అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, అనిపా రామకృష్ణారావు, ఎన్. సి. ఎస్. వెంకటాచార్యులు, దలందత్లి రంగాచార్యులు, దివాకర్ల వెంకటావధాని, బోయి భీమన్న, కుక్కా వేంకటేశ్వరరావు గారలు శ్రీ ప్రసాదరావు ప్రతిభను తీక్ష్ణంగా పరిశీలించి, అభినందించారు. విజ్ఞుల ప్రశంసలనందిన కార్యక్రమం అది.

### అనర్థ లేఖావళి

స్వామీ అనర్థానందులు ఈ వారం ఈ విధంగా ఆగ్రహించారు.

"తప్పులెన్నువారు తమతప్పు లెఱుగరు. మా గ్రాంథిక భాషను వెక్కిరించితివి గదయ్యా? 'ముక్కా కొండ' యందు పాండవులు పదమూడు వత్సరములు వనవాసము చేసిరని గొట్టు చెప్పితివి? శాసన సభా మందిరమున నల్లులబాధ గలదని సభ్యులెవ్వరునూ ఎన్నడునూ అనలేదంటివి. నీకేమి దెలియును. ఒకనాడొక సభ్యుడు ఫిర్యాదు చేయుచుండగా మా కర్ణములతో మేము వింటిమి. ఆగ్రహమున మా లేఖిని వణకుచున్నది."

ఈ తప్పులు దొర్లినందుకు స్వాములకు, ప్రేక్షకులకు క్షమాపణలు చెప్పుకోక తప్పదు కదా? కాని – తప్పులు చేయువారు తప్పులెన్న తగరా? స్వామీజీ వచ్చే వారం నుంచి మళ్ళీ రాస్తారీ లేఖలు – ఈ వారం ఈ క్షమాపణ చూసి. ★

### గమనిక

గత సంచిక (13-4-60) లోపైపు అట్టపై ఫోటో—తీసినవారు ఎన్. రామకృష్ణ; ఈ సంచిక, లోపైపు అట్టపై ఫోటో తీసినవారు శ్రీపాద వెంకన్న అని గ్రహించ ప్రార్థన.

## పొందికైన పొదుపుకథ

(45-వ పేజీ తరువాయి)


పోయారు! దూరంగా ధీమాగా నిల్చొనివున్న నేను నవ్వుకున్నాను. అలాటి వస్తువుల్ని వారు జన్మలో చూసివుండరు కాబోలు అనుకుంటూ!

మెల్లిగా తమాయించుక ఒక్కొక్కవస్తువే సాసరూ తీసి కింద పెట్టడం మొదలెట్టారు వారు నవ్వులో ఉక్కిరిబిక్కిరౌతూ! ఈ సారి నా కళ్ళను నేనే నమ్మలేకపోయాను! ఇనుమూ కాదు – ఇత్తడీ కాదు. ఏదో లోహం! పని వస్తువుల్లాగా ఉపయోగించకుండా దాలపవేసిన కంచుసామానులా మద్దులు పడివున్నాయి. అక్కడక్కడా నన్ను వెక్కిరిస్తూ ఒక్కొ తెల్లమచ్చ! అన్నయ్య కారీయర్ అసలదేం లోహమో కూడా అంతు పట్టలేదు! పెట్టితీసిచూడాడు కాబోలు! అన్నయ్య కారీయర్ ఒద్దన్న దాన్లో అంతర్యం నాకు బోధపడింది! బండి ఎక్కేముందు నా పొదుపరితనాన్ని గురించి నాన్నగారు చెప్పినమాటలు గుర్తొచ్చాయి కాబోలు, ఎదురుగా ఆ సామాను చూస్తూ విరగబడి నవ్వుతున్నారువారు! కళ్ళనీళ్ళు కాల్వలు కట్టాయి అవమానంతో నాకు! పొరలివస్తున్న నవ్వు ఆపుకుంటూ నన్ను ఓదార్చారు మావారు!

ఎప్పుడేనా "డబ్బు ఇబ్బందిగావుంది"ని వారు అంటే, పొరబాటుగా, "నా చేతికివ్వండి, నే పద్దుబాటుచేసి ఆదాచేస్తాను" అంటానా బింకంగా!

"నీకు పుణ్యంవుంటుంది. నువ్వు ఆదా చెయ్యకుండావుంటే, పద్దుబాటు చేసినంత ఫలం!" అంటారు వెక్కిరిస్తూ.

"ఇదో! స్టేషనొచ్చింది. బాబును లేపు!" అంటూన్న వారి పిలుపుతో, నిద్రమత్తులోనుంచీ, జరిగిపోయిన సంఘటనల తాలూకు స్మృతిపథంలోనుంచి ఇవతలకు వచ్చాను. ★



# సినిమా

ఏళ్ళు తిరిగేసరికి, చలనచిత్రాలకు భారత ప్రభుత్వం ఇస్తున్న బహుమతుల గౌరవ ప్రతిష్ఠలు ఉన్నతస్థాయిని అందుకొన్నాయి. ఈసారి పరిశీలిస్తే, ప్రేక్షకులు కూడా ఈ బహుమతులు సూచించే ప్రమాణాలను శ్రద్ధగా పరిశీలించి బాగోగులను ఆలోచించుకొనే పరిస్థితి ఏర్పడింది. ఈ సంవత్సరం ఎన్నిక చేసిన చిత్రాలూ, వాటి ప్రమాణాలూ మూలంగా ఈ గౌరవానికి తగిన విధంగానే ఉన్నాయని ఫలితాలను చూచిన వారు భావిస్తున్నారు.

భక్తుల కథలూ, మహాపురుషుల కథలూ అయితే బహుమతి ఖరారంటూ కొంతలో వినబడిన అపవాదు మెల్లిగా చెరిగిపోతోంది.

నిజానికి విమర్శ ఎదురు తిరిగింది. ఈ సంవత్సరం చిత్రాలు చూచిన కేంద్ర సంఘం తన నివేదికలో నేటి చిత్రాల ప్రమాణాలపట్ల అసంతృప్తి వెలిబుచ్చింది. చాలా చిత్రాలు బహుమతికి అర్హమైన స్థాయిలో లేవని అభిప్రాయపడింది. కథలు నిస్సారంగా, విశృంఖలంగా అస్తవ్యస్తంగా ఉన్నాయని విమర్శ చేసి, చిత్రం బాగోగులకు మూలకారణమైన ఈ కథాసంవిధాన రచనను వృద్ధికి తేవడంకోసం ఒక బహుమతిని ఏర్పాటుచేయాలని సూచించింది.

ఇది తగని విమర్శ అనుకోడానికి ఆస్కారం లేదు. మనకి తెలిసినంతవరకూ, తెలుగు, తమిళ హిందీ చిత్రాలలో, "చాలా గొప్ప కథలూ. బాలికమైనవి బలం, జనంకలవి" అని గర్వంగా కొంత పైకెత్తి నిలబడి చెప్పుకోతగినవి సమృద్ధిగా లేవు. శిల్పమైనా లెక్కింపతగ్గవికూడా లేవు. మనకి సంబంధించినంతవరకు మనం చూచేం … కట్టి ఈ మాట అనుకోవలసివచ్చింది. అనుకోవడం కూడా చాలాసార్లు జరిగింది. కాని, మన నిర్మాతలూ, డిస్ట్రిబ్యూటర్లూ దర్శకులూ విపరీతమైన ఆత్మవిశ్వాసం, ధైర్యం సాహసం ఉన్నవారు. ప్రజాభిప్రాయానికే జంకరు. "మీ … మాకు తెలుసు. మీ … గొర్రెల మందలు. … పస్తాం … నిండలేదు. … ఇదే … తాయి" అంటూ చిరంజీవి సినిమా కథని చెప్పి … ప్రకాశం ఉంచి పంపుతున్నారు. కొం… శ్రీ ప్రభుత్వంవారూ, వారి సంఘాలూ ఇచ్చే … గుర్తులూ … అన్నా అనిపిస్తే అన్న… మాటలే అయిఉంటాయి. అందువల్ల ఇంకా కొంతకాలంపాటు మన సినిమాలు ఎవరెస్టు శిఖరం అంత ఎత్తుకు ఎదిగిపోయే ప్రమాదం కనబడదు.

ఇన్నింటిలో ఈ సంవత్సరం ఫలితాలు సబబుగానే ఉన్నాయి.

రాష్ట్రపతి రజతపతకం అందుకొంటున్న 'నమ్మిన బంటు', తెలుగు చిత్రాల తాహతుకు మించినన్ని లక్షల రూపాయల ఖర్చుతో, అగ్రశ్రేణి తారాగణాన్ని పెట్టి మొదటి శ్రేణికి తేవడానికి పడేటన్ని సంవత్సరాలలో నిజంగా భారీ చిత్రం తీయడానికి పడవలసినంత శ్రమపడి నిర్మించిన తెలుగు చిత్రం. పూర్వాశ్రమంలో దీనికథ ఇంతకన్న అద్భుతంగా ఉండేదని అదెరిగిన ఎరిగిన వారన్నారు. అయితే చలన చిత్రవాదం ముగిసినవెనుక మిగిలినది కూడా ఈ నాటి పరిస్థితులలో మనసిరికల కథ అని అనిపించుకుంటుంది. ఈ తెలుగు కథను ఈ తెలుగునాట చేసినంత వేగంతో తెర పొడ చిత్రంగా గలిగిన దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు. ఈయన చిత్రం తోడికోడళ్ళు కూడా లోగడ రాష్ట్రపతి బహుమతి నందుకొంది.

'నమ్మినబంటు' చిత్రం గ్రామసీమలలో రైతుల కష్టసుఖాలు వస్తువుగా తీసిన చిత్రం. నాగేశ్వరరావు, రంగారావు, గుమ్మడి, రేలంగి, సావిత్రి మొదలగువారు నటించారు. దీనికి కథ, మాటలు సుంకర సత్యనారాయణ వ్రాశారు. పాటలు కొసరాజు రాఘవయ్య వ్రాశారు. సంగీత దర్శకుడు వేణు. నిర్మాత యార్లగడ్డ వెంకన్న చౌదరి.

ప్రశంసాపత్రం అందుకొన్న వాటిలో నవశక్తి ఫిలింస్ వారి "మాయింటి మహాలక్ష్మి" కొత్త టెక్నీషియన్ల కృషి ఫలితం. దర్శకుడు జి. రామినీడు, నిర్మాత కంఠసేన రావు, ఛాయాగ్రహణ దర్శకుడు వి. కె. రాజు, నటుడు హరనాథ్ లకు ఇది తొలిచిత్రం. ఈ చిత్రానికి ప్రేమచంద్ నవల 'నిర్మల' ఆధారం. ఈ 'కథ' తెలియకపోయినా ఇది పరభాషా కథ అని ఎవరూ అనుమానపడరు. ఏ కథ అయినా దాని చిత్రణ. అందులో పాత్రధారుల నటన ప్రశంసనీయంగా ఉండి రాయి. ఈ చిత్రంలో గుమ్మడి, జమున, హరనాథ్, రమణారెడ్డి, సూర్యకాంతం ముఖ్య నటులు. రచయితలు ప్రత్యగాత్మ, తాపీ. సంగీత దర్శకుడు వేణు.

ప్రశంసాపత్రం అందుకొన్న 'జయభేరి' ఖర్చులలోనేకాక ప్రమాణాలను బట్టి కూడా 'భారీ' అని ధాటిగా చెప్పుకోవలసిన చిత్రం. దీనికి ఒక ఉత్తరాది కథ ఆధారమని చెప్పవచ్చు గాని, అవన్నీ పట్టించుకోవలసిన అవసరం లేని స్వభావం గల ఉదంతం, అందుకు తగినట్టుగా జానపద వాతావరణం ఏర్పరచారు. ఈ త్రివేణి, సంగీతం, రసవంతమైన సాహిత్యం, ఆ స్థాయిన తూగిన చిత్రీకరణ కలిసి నిలిచినకొద్ది చిత్రాలలో ఇది ఒకటి. పూర్వం రాష్ట్రపతి బహుమతి నందుకొన్న 'అర్ధాంగి' చిత్రం దర్శకుడు పి. పుల్లయ్య ఈ చిత్రాన్ని రూపొందించారు. నాగేశ్వరరావు, గుమ్మడి, రంగారావు, రేలంగి, రమణారెడ్డి, అంజలిదేవి, శాంతకుమారి పాల్గొన్నారు. రచయిత ఆత్రేయ. పాటలు మల్లాది, శ్రీశ్రీ, ఆరుద్ర, కొసరాజు. సంగీత దర్శకుడు పెండ్యాల నాగేశ్వరరావు. నిర్మాత వాసిరెడ్డి నారాయణరావు.



పద్మశ్రీ వారి 'జగన్నాటకం' లో అమర్ నాథ్, గిరిజ.

## రాష్ట్రపతి బహుమతులు

1959 లో విడుదలయిన చిత్రాలలో సత్యజిత్ రాయ్ 'అపూర్ సన్సార్' రాష్ట్రపతి సువర్ణ పతకాన్ని అందుకోబోతోంది. మానిక్ బంద్యోపాధ్యాయ నవల ఆధారంగా రాయ్ నిర్మించిన మూడు చిత్రాలలో ఇది మూడవది. పథేర్ పాంచాలి, అపరాజితకూడా ఈ బహుమతులు, ఇతర అంతర్జాతీయ బహుమతులూ, ప్రశంసలూ ఆర్జించుకొన్నాయి.

ప్రాంతీయ స్థాయిన రజత పతకాలు అందుకొనే చిత్రాలు అనాడి (హిందీ), పబురాన్ (అస్సామీ), భాగప్పిరివినై, (తమిళం) నమ్మినబంటు (తెలుగు).

అఖిలభారత స్థాయిన ప్రశంసాపత్రాలు అందుకొన్న చిత్రాలు హీరామోతి (అఖిల భారత స్థాయి ద్వితీయ బహుమతి చిత్రం), సుజాత (హిందీ).


ప్రాంతీయ స్థాయి ప్రశంసాపత్రాలు: విచారక్ (బెంగాలీ), వీరపాండ్య కట్టబొమ్మన్ (తమిళం), కల్యాణపరిసు (తమిళం), మాయింటి మహాలక్ష్మి (తెలుగు), జయభేరి (తెలుగు), జగజ్యోతి బసవేశ్వర (కన్నడం), చతురంగం (మలయాళం).

సువర్ణ పతకం అందుకొంటున్న 'అపూర్ సన్సార్' నిర్మాతలకు రు. 20000, దర్శకునకు రు. 5000 నగదు బహుమతి ఇస్తారు. ప్రశంసాపత్రం అందుకొనే ద్వితీయ బహుమతి చిత్రం నిర్మాతకు రు. 10,000 దర్శకునకు రు. 2,500 నగదు బహుమతులిస్తారు.

పిల్లల చిత్రాలలో "బన్యన్ డీర్" అనే ఆంగ్ల చిత్రానికి అఖిలభారత ప్రశంసాపత్రం ఇస్తారు.

డాక్యుమెంటరీలలో 'ఖజురాహో' చిత్రానికి అఖిలభారత ప్రశంసాపత్రం, నిర్మాతకు రు. 2000, దర్శకునకు రు. 500 నగదు బహుమతి ఇస్తారు. 'మయూరాక్షి' అనే మరో చిత్రానికి ప్రశంసాపత్రం ఇస్తారు.

ఈ చిత్రాలను మొదట ప్రాంతీయ సంఘాలు చూశాయి. వీటిలో ఎన్నికైన వాటిని డా॥ కె. బి. బహోదా అధ్యక్షత నున్న కేంద్ర సంఘం చూసింది. వాటికి వచ్చినవాటిలో కథాచిత్రాలు 59, డాక్యుమెంటరీలు 27, పిల్లల చిత్రాలు 11 ఉన్నాయి.



బి.ఎ.ఎస్. వారి "రాణిరత్నప్రభ"లో రామారావు.

అన్నాడు నరకాసురుడు ఈ మనోహరమైన దన్ని వేళం చూసి.

సెట్ జనమంతా ఇదేమిటి వైపరీత్యం అని హాహాకారాలు చెయ్యలేదు. డైరెక్టర్ రజనీకాంత్ కట్ అని కేకవెయ్యలేదు. కారణం నరకాసురుడు దృష్టిలో ఉండడమే.

సత్యాకృష్ణుల సంవాదం రిహార్సలు జరుగుతూ ఉండగా ఆ పూట షూటింగ్ లేని నరకపాత్రధారి రంగారావు మర్నాటికి సన్నద్ధుడు కావడానికి వచ్చాడు.

రథంపై ఉన్న కృష్ణుడు రామారావునూ, సత్యసావిత్రినీ చూడగానే ఆయనకో మాట తోచింది. "ఇది కలర్ లో తీస్తే బాగుంటుంది" అనికూడా ఆయన అన్నారు.

* * *

ఆహ్లాదకరంగా నవనవలాలతో ఆరంభమైన చిత్రణ కార్యక్రమం రెండోరోజున రంగారావు, నరకుడి వేషాన్ని, హృదయాన్ని ధరించి సంగ్రామరంగంమీదకి వచ్చేసరికి నిజంగానే పతాకస్థాయికి వచ్చింది.

సత్యభామ ఉగ్రరూపిణి అయి నిలచింది. రణరంగం క్షతగాత్రులతో రక్తసిక్తమై బీభత్సంగా ఉంది. సత్యభామ విల్లు బాణం సంధించి, ముహూర్తకాలం ధ్యానించి అస్త్రాన్ని ప్రయోగించింది.

"అమ్మా" అని హృదయ విదారకంగా ఆక్రందనం వినబడింది. నరకుడు తన రొమ్ముకు నాటిన బాణాన్ని చేతబట్టుకొని కుప్పకూలిపోయాడు. కిరీటం మట్టి ముట్టింది. లోక కంటకుడైన అసురుడు ఆ తుటాన పడిన బాధకూడా కరుణనే ఉద్దీపం చేసింది. రక్తసిక్తగాత్రుడై నరకుడు బాధపడుతూ నెమ్మదిగా శక్తిస్వరూపిణి సత్యాదేవి దగ్గరకి చేరి ఆమె పాదాలు స్పృశించి "అమ్మా! ...నన్ను క్షమించు తల్లీ" అన్నాడు.

* * *

షాట్ పూర్తి అయినా అందరూ ఆ ఉద్రిక్త వాతావరణంలోంచి కోలుకొని నరక పాత్రధారి రంగారావుకేసి చూశారు. అతని చేతినుండి రక్తం ప్రవహిస్తోంది. రంగారావుకు నిజంగానే దెబ్బతగిలింది. దానికి చికిత్స చేయగానే దర్శకనిర్మాతలూ,



జగపతివారి 'అన్నపూర్ణ'లో జమున, గుమ్మడి.

శ్రీకృష్ణభగవానుడు మందహాసం చేశాడు భువనమోహనంగా.

భక్తులకి ప్రత్యక్షమైనప్పుడు, వాళ్ళస్తుతి వాక్యాలు వింటున్నప్పుడు, అష్టభార్యలూ ఒక్కొక్కసారి తనపరించి వాదించుకొంటున్నప్పుడు, సత్యభామ అలిగినప్పుడు అలా మందహాసాలు చేయడం ఆయనకు అలవాటు. అటువంటివేళల అంతా అందంగా ఉంటాయి. కాని ఎదుట నరకాసురుడంతటివాడు నిలబడి బాణాలూ శస్త్రాలూ గుప్పిస్తున్నప్పుడు, చూసేవారికి ఎలాఉన్నా రథంలో బాణాలు పట్టుకునిలబడిన సత్యభామకు ఆనందం కలగదు.

"ఏమిటా స్వామీ! ఇదా మందహాసాల వేళ" అని అనుకుంటుంది.

అదిగో ఆమాటే అంది.

"స్వామీ ఇది తరుణం కాదు. ఈ దుష్టుడిని దండించడం కర్తవ్యం. మీరు కాకపోతే, నేనే ఆ కార్యం నిర్వర్తిస్తాను" అని

కృష్ణుడు ఆమెవంక అనాయకంగా, అనుగ్రహించమనివాడిలా చూస్తున్నాడు.

"ఓహోహో! నేత్రానందకరంగా ఉంది"

ఆశోకా షూటింగు చూడవచ్చిన పెద్దలూ అంతా రంగారావును అభినందనలతో ప్రశంసలతో ముంచెత్తేశారు......

ఏప్రిల్ 6, 7 తేదీలలో బొంబాయి [illegible] స్టూడియోలో అశ్వని [illegible] వారి 'దీపావళి' చిత్రానికి సంబంధించిన సన్నివేశాలు చిత్రించి [illegible]

ఈ చిత్రం నిర్మాణం పూర్తికావస్తోంది. [illegible] సముద్రాల రాఘవాచార్య [illegible] రజనీకాంత్. నిర్మాత గోపాలరావు.

పాటలు తగ్గిస్తేనే తమ చిత్రాలు ఒక్కటైనా [illegible] జరగవు అన్నారు ప్రసిద్ధ తమిళ దర్శకుడు ఎస్. బాలచందర్ గతివారం మద్రాసు ఫిలిం సొసైటీ సభలో మాట్లాడుతూ. నటుడు, దర్శకుడు, సంగీత విద్వాంసుడు అయిన బాలచందర్ తమిళ చిత్రసీమలో 'శ్రీకృష్ణ' ప్రయోగాలు చేసి పేరుతెచ్చుకున్న వ్యక్తి. అంచేత ఆయన అభిప్రాయం [illegible] మాటా [illegible], అవి [illegible] పారబడి [illegible]. పాటలు లేని చిత్రాల [illegible] "చాలా పొదుపైన కార్యక్రమం" అని చెప్పా [illegible] అందరికీ తెలుసు. పాటలు తగ్గిస్తే సినిమా "ఎఫెక్టు" పెరగడమే కాక, ఖర్చు తగ్గుతుందని [illegible] సమయం కలుస్తుందనీ కూడా చాలా మందికి తెలుసు. కాని పిల్లికి గంటకట్టేవారు లేరు. అన్ని సినిమాలూ పరిశ్రమలో "పిల్లికి గంటకట్టడం" ఒంటరిగా చేయవలసిన పని కాదు. అంతా కలిసి కట్టుగా ఆలోచించి మరీ అది తీర్మానించాలి.


బొంబాయిలో ఈ అసలు [illegible] ముందే ఫిలిం ఫోటో తగ్గించి, ఫిలింను ముక్కలు చేసి ప్రయోగించారు. ఫోటో తగ్గిస్తే బాట మార్కెట్లో కొంటారు. ముక్కలు చేసి బాటను [illegible] తొక్కించి అమ్మించుకుంటారు.


* * *

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్సు వారి రజతోత్సవ చిత్రం 'ఇల్లరికం' ప్రముఖ దర్శకుడూ, నిర్మాత అయిన ఎల్. వి. ప్రసాద్ హిందీలో పునర్నిర్మిస్తున్నారు. ఈ హిందీ చిత్రంలో నాయక పాత్రను జమున తీసుకొన్నారని, ఆమె భర్తగా రాజేంద్ర కుమార్ నటిస్తాడని తెలుస్తుంది. జమున ఇదివరకు [illegible] వారి "మిస్సమ్మ" ఏ. వి. ఎం. వారి 'మిస్ మేరీ' చిత్రాల ద్వారా హిందీ ప్రేక్షకులకు పరిచితురాలే. ఇందులో ఇతర పాత్రలను మహమూద్, ముక్రీ, లలితా పవార్, [illegible], [illegible] మొదలైనవారు నిర్వహిస్తారు.

'ఇల్లరికం' దర్శకుడూ, [illegible] (ప్రసాద్ గారి శిష్యుడు) ఈ హిందీ చిత్రానికి దర్శకత్వం వహిస్తారు. 'అమర దీప్' చిత్రం [illegible] బొంబాయి

# ★ సినీనటుల హాకీ పోటీ ★





మద్రాసు హాకీ సంఘం సహాయార్థం ఏప్రిల్ 2న సినిమా నటుల హాకీ పోటీ జరిగింది. ఒక టీముకు శివాజీ గణేశన్, రెండవదానికి జెమినీ గణేశన్ నాయకత్వం వహించారు. [illegible] రెండు టీములూ [illegible] రెఫరీ [illegible]. మద్రాసు గవర్నరు శ్రీ మేధీ అధ్యక్షత వహించారు. పై ఫోటోలో—[illegible] శ్రీ మేధీ, [illegible] శివాజీ గణేశన్; దిగువ ఫోటోలో—జెమిని గణేశన్, బాలాజీ, ముక్కామల, [illegible] ఉన్నారు.

చిత్రసీమలో [illegible], కాలేజ్ గర్ల్ [illegible] చిత్రానికి దర్శకత్వం వహించి [illegible],

ప్రసాద్ గారు బొంబాయిలో హిందీ చిత్రాలను, మద్రాసులో నిర్మిస్తున్న స్టుడియోలో తెలుగు తమిళ చిత్రాలను నిర్మించడానికి కార్యక్రమం ఏర్పరచుకొంటున్నారు. ఆయన స్వయంగా దర్శకత్వం వహించి తీయబోయే హిందీ చిత్రానికి, "విద్యా కల్యాణం [illegible]" కథను ఎన్నుకొన్నారు. అందులో నటులెవరో ఇంకా నిర్ణయం కాలేదు. ఈ రెండింటికీ [illegible] (ఫోటోఫేమ్) [illegible] సంగీతం సమకూర్చారు. ద్వారకా దివేచా ఛాయాగ్రహణ దర్శకుడు.

రెండింటిలోనూ హిందీ "ఇల్లరికం" నిర్మాణం ఈనెల [illegible] ప్రారంభిస్తున్నారు.

# వరలక్ష్మీ ఫిలింస్ వారి

# ‘ధర్మమే జయం’

సినిమా పెద్ద పరిశ్రమ. అందులో చాల మంది చాలా పనులు చేస్తారు. వాళ్ళందరికి పరిజ్ఞానం ఉండొచ్చు, లేకపోవచ్చు. కథ కల్పించేవాడు వేరు; చెప్పేవాడు వేరు. దానికి మెరుగు పెట్టేవాళ్ళు వేరు. ఇందర్నీ కలపాలి. ఒక్కొక్కసారి కలపకపోవచ్చు. ఇది తెలుగు సినిమాలో రివాజే. ధర్మమే జయం (వరలక్ష్మీ ఫిలింస్) చిత్రం పేరుకు కథకు బహుశా ఈ కారణంవల్ల మరీ దగ్గిర సంబంధం కుదరకుండగు అందువల్ల ఈ పేరింకు దృష్టిలో ఉంచుకోకుండా. “డబ్బు, అధికారం చేతికిరాగానే పేటు తిరాయించినట్టు —” — లేదా — “అన్న కడితే గాటున పెరిగి వారికే అన్యాయం చేసిన —” — గర్వాంధుడి కథ అని గాని దర్శకుడూ రచయితా చెప్పినట్లు చిత్రాన్ని గమనించాలి. కథ అనిగాని భావించి ఈ చిత్రం చూస్తే ఇంతలో విసరీ విచ్చిపోతుంది. సాంఘిక పారిశ్రామిక సమస్యలు ఇందులో ‘పిడకల వేట’లేనని చెప్పవచ్చు. అయిన కథ హృదయంగమంగా, వినోదం ప్రధానికి హాయిగా ఆహ్లాదకరంగా ఉన్నాయి. అనుభవజ్ఞుడైన దర్శకుడు నాగభూషణంగారు ... సాగపోతుంది చిత్రం.

ధర్మమే జయమనుకున్న ... పత్రికా సంపాదకుడికి, అనుభవం కొద్దీ ధర్మమే జయమనుకున్న ఒక పెద్దపారిశ్రామికుడికీ కార్మికుల శ్రేయస్సు విషయమై పత్రికా పరంగా సమరం సాగుతూ ఉంటుంది. ఫ్యాక్టరీ యజమాని ఇతనికి లంచం పెట్టచూస్తాడు. కాని కుదరదు. ఆ కోర్టుకు ఆయన కూతురు కమల ఆయన తమ్ముడు ప్రభాకరాన్ని వలచి వివాహం చేసుకోవడం మీదవాడికి కాలి నచ్చదు. అప్పుడు అతని భాగస్వామి అధిపతి ... చిదంబరం ... అతను తగ్గక ఫ్యాక్టరీ యజమానికి అగ్రంతరంగా కుండి ఆగి ... అయిపోవడం జరగడంతో మాధవరావుకు ఆ ఆస్తిని అజాయిషీ చేసే బాధ్యత పైనబడుతుంది. అతని తమ్ముడు ప్రభాకరం దానికి యజమాని అయి వ్యాపారం నిర్వహిస్తూ ఉంటాడు. కార్మికుల పట్ల భర్తగారి ... అభిప్రాయభేదాలు వస్తాయి ప్రభాకరాన్ని ప్రేమించి పెళ్ళాడదలుచుకుని విఫలురాలైన గిరిజ, (లోగడ ఒక సినిమాలో జగ్గయ్య అలాగే అలుమగలిద్దరిమీద పగసాధించిన పద్ధతి గుర్తు చేసుకుని) ఈ కాపురంలో కలతలు రేపుతుంది. తెలుగు సినిమాకు అలవాటైన పద్ధతిలోనే చికిత్స దాచివేయుట. మంచి వాళ్ళపై నిందపడుతూ అక్రమాలు జరిగి ప్రభాకరం. అతని భార్య కమలకూడా మాధవరావు పట్ల అపోహలు పెంచుకుంటారు. ప్రభాకరం అన్నా వదినెను అవమానిస్తాడు. వాళ్ళు ఏకాకులై ఇల్లు వదిలిపోతారు. దర్శక రచయితల మాట మన్నించి ప్రభాకరం సమస్తం కోరం ప్రతిమించే దాకా అగుతారు.

| ధర్మమే జయం |
| --- |
| నటులు. జగ్గయ్య, గుమ్మడి. మిక్కిలినేని, రేలంగి, రమణారెడ్డి, రామలింగయ్య, ఆర్. వి. కృష్ణారావు సుబ్బారావు, లింగమూర్తి (అతిథి) జమున కన్నాంబ గిరిజ, మీనా కుమారి శేషు. |
| మాటలు: సదాశివబ్రహ్మం పాటలు: అనిశెట్టి, సదాశివ బ్రహ్మం. సంగీతం: అశ్వత్థామ, హనుమంతరావు కళ: గోఖలే, దర్శకత్వం కె. బి. నాగభూషణం. నిర్మాణ నిర్వహణ: కొడాలి వంకట్ శేషగిరిరావు |

అది వాది అని ఒక్క మునగ అనేసి కథను తెమిల్చే అవకాశం ఉన్న చిదంబరం పగసాధించడానికి పాత సినిమా పద్ధతులు వదులు ... జరగని అక్రమాలు ...



జగపతివారి “అన్నపూర్ణ”లో గిరిజ, రేలంగి.

సమస్యలు పరిష్కరించుకోడానికి ఈ వ్యాకర్యాల మధ్య ఉండక తిరుగుతూ పద్ధతు అవలంబించి కథ నింతదూరం తీసుకు వస్తారు. కాని చివరికి దాంధూం మని రెండు తుపాకి గుళ్ళు కథకి ఫుల్ స్టాప్‌లు పెట్టగలిగాయి.

ధర్మప్రవర్తనము కార్మిక శ్రేయస్సు గమ్యంగా పెట్టుకున్నట్టు నటించిన ఈ కథ చివరకు ఒక కుటుంబంలో అపార్థాలు ఎన్నుకుని దుష్టులు చెంపలేసుకోవడంతో ఆగిపోతుంది కార్మికులు కూడా వాని ఒక కుటుంబ సభ్యులు కుటుంబ మిత్రులు ... అనుకుంటాని సార్వభౌమాలు చేస్తారు. వాళ్ళు చెశారు కదా అని, హీరో జగ్గయ్యకూడా బోనసులూ ఇంక్రిమెంటూ ఇస్తానని ప్రకటిస్తాడు. నిజానికి మొదట్లో ఇవ్వకపోడానికి కాని చివర్న ఇవ్వడానికి గాని అతనికి ప్రత్యేకమైన కారణం లేదు—కథాశిల్ప బ్రహ్మంగారు డైలాగులు మెహమాట పెట్టడం తప్ప.

ఏమయితేనేమి. ఈ వాదు వితర్కాపట్టించుకోని నియమాలగురించి ఎక్కడా దెబ్బ లేకుండా చూస్తే ఈ చిత్రం ప్రియంమైన కుటుంబకథను తెలుపుతుంది. ప్రేమాప్యాయతలు గౌరవనీయులు అయిన వ్యక్తులను మనకు చూపిస్తుంది. ఆ పెంకుటుంబంలో చిన్నా పెద్దా అందరికీ చక్కని వినోదం సమకూర్చి ఆనందపెడుతుంది. నటన మీద శ్రద్ధాసక్తులున్నవాళ్ళు ఇందులో జగ్గయ్య (ప్రభాకరం)ను గుమ్మడి (మాధవరావు)ని చూసి చాలా ఆనందిస్తారు. కన్నాంబ, జమునల నటన చూసి తృప్తి చెందుతారు. సుపరిచితమైన కథ సుపరిచితమైన ఘట్టాలూ, పాత్రలూ అయినప్పటికీ అవన్నీ రాణించి మనసును నచ్చేలా చేసేటంత ఈ నటుల ప్రతిభకు పెద్ద నిదర్శనం. మూర్ఖత్వం, గుణ్నదులూ కలిపి చేసిన చిదంబరం పాత్రను రేలంగి ప్రతిభావంతంగా పోషించాడు. రమణారెడ్డి అంత ఆహ్లాదకరంగాను ఉన్నాడు. అసలు ఆకర్షణ అలు రామలింగయ్య హాస్యం. మిక్కిలినేని బాగా నటించినా నేకప్. బాగ సంతోషంలో తెచ్చిపెట్టే వేషం తరహాలో ఉన్నందుకల్ల నవ్వుకు హాతుకుపోదు.

చక్కటి తెలుగు సంగీతాన్ని, పరిశుద్ధమైనదిగా వినిపించే ప్రతిభగల ఇద్దరు — అశ్వత్థామ, పాలూరి హనుమంతరావు గార్లు దీనికి పాటలు చేశారు. అవి విన్నపుడు కలిగిన ఆశ ... వి విన్నపుడు కొంచెం తెలబోతుంది. వినిపించిన సంగీతం శ్రుతి మధురంగా ఉన్నా, వరసలు సుపరిచితమైనవి కావడం అందుకు కారణం.

మంచినటన శ్రీగ పెట్టని కథనం, కొవాలనుకుని, నలిగినకథ అయినా పరవాలేదను కునేవారు తప్పకుండా వెళ్ళి చూడతగ్గ చిత్రం. ★



పద్మశ్రీ ఫిలిమ్స్‌వారి "జగన్నాటకం"లో గిరిజ, కీ. శే॥ ఆర్. నాగేశ్వరరావు

# గిరీశం లెక్చర్లు

## లెక్చర్లంటే మాటలా?

ఏమిటోయ్ వెంకటేశం. ఎక్కడికీ వెంట వెంటన లేడి పిల్లలా గెంతులు వేస్తూ బయల్దేరావు?... వాట్!! పిక్చర్ కా? ఇనిక్కీ...? తెలుగు సినిమాకా. అంటే తెలుగు పిక్చరు వేశావా నీ తాత్పర్యం! మన వూరి తెలుగు సినిమాల్లో తెలుగు పిక్చర్ని కాక మరేవి ఉంటాయిలే.

పోరీ నీ ఇల్లు బంగారంగానూ. నీవు యూనివర్సల్ యంగ్ విడోతో మారియేజ్ కానూ. ఎంత ఓవరాయిపోతున్నావు బోడిగట్టావు. కాస్తలో ఎంత ప్రమాదం జరిగేది. గిరీశం వంతవాడి శిష్యుడివై తెలుగు పిక్చరు— అని డబ్బు ఇచ్చి పెట్టి చూస్తావుటోయ్. ఇన్నాళ్. అసలు తెలుగు పిక్చరెందుకూ? మన అధోగతిని పట్టి ను తిలకిస్తూ గోలాలిస్తాయిదే. మనం కూడా డబ్బు పెడితే ఈ పిక్చర్లు ఇవాళ నీ జన్మకి వాగుత్వవు. అన్నీ గాక, మురికిగా అలవాటు పడిపోతున్నట్టు అవిడ మాట చలవని నువ్వు చెప్పొద్దన్నా పరీక్ష యిచ్చి ఏ కనిష్టుడవో, స్కాలర్‌వో. నీకా చాదెవో అయితే బోధిగాను వాడిస్తూ. అదృష్టం నీకూ నాకూ కూడా బాపతిగా ఉండే, నాకు ప్రజలకాసి అయ్యే యోగం పడితే ఇవాళ చెప్పాలి. అప్పుడు ఈ పిల్లగా లీడింగ్ ప్రొడ్యూసరు డైరెక్టరు నీతోను గదా.

అప్పుడు—

—వింటున్నారా వదినా! అప్పుడు మీకూ నేనూ మన ప్రయత్నం ఆడిటోరియంలో కూర్చుంటాం. అంటే మన సొంత సినిమా హాలన్నమాట. కేవలం మనకోసమే పిక్చరాడుతుంటూ ఉంటుమాట. మన వనకే ప్రొజెక్టరు. మన వెంకటేశమే దాన్ని ఆపరేట్ చేస్తాడు... బోనాను వెళ్ళిపోంది. బాపు మాడండీ అవతల మీ నాన్న వెంకటేశం మాట్లాడకొట్టడం మళ్ళీ—

ఊ. ఏమిటోయ్ వెంకటేశం. అయితే సినిమా కొళ్ళావంటావు. ఎందుకు. నా మాట విని అనావశ్యాలు తగలేయ్యకు ఇలాంటి లెక్చర్లు. సినిమాల్ని కొరకర్ల అవసరమవుతాయి, వాటికి తగలేవాలి. మూలాన్నూ ఆ తగలేసేది కూడా సరైన పద్ధతిలో తగలెయ్యాలి ఎలాగో చెబుతా. నువ్వు లేకే సుఖం సినిమా చూడాలని ఎగబడుతున్నావు గాని ఆ తిప్పి వాళ్ళకి ఏది లేకుండాగా ఉందో తెలుసా? నువ్వు నేనూ అసలు సినిమాలు చూడకపోతే పనికిరావు. మనంలిచ్చే డబ్బులు వాళ్ళకసలు ఖర్చులోకి రావు. మనం కొనుక్కున్నాంటే. మనకి ఆ యోగ్యతా తెలుసు మరి.

ఏమంటకోయ్ నాకేం అనుకొన్నావో ఆ మాటా నిజమే. మరి నువ్వు చెప్పొద్దన్నా ఉంచి ప్రొడ్యూసరు డైరెక్టర్ను పుట్టున్నాను గదా.

సినిమా చూసే అర్హత నీకుందా అని. కలికాలం గాకపోతే పెళ్ళీనాడు సినిమా చూశానని ఎగబడుతావా?

మా డొచ్చింది చాలక అడ్డాల్లో వాటా. దాయనో వెంకటేశం కి మీ ఆడి యాన్ను వగటుబయాస్సుకు స్పెండ్ చేశ్ళవి, బుర్ర అంతా మంచి ఎవరి దనిమాకి పాతి కళ్ళిరించి అసందేశని మేకంతా నమ్మతుంటే, ఇవాళి రోజున విగా కొను వనాను పెరిగింటుంటే కొల్లుతుందా? చెప్పు. చెల్లగా. బోనాకి అలాంటప్పుడు పెద్ద ప్రేమ చిన్న ప్రేమ



వీనస్ పిక్చర్స్ వారి 'పెళ్ళి కానుక' చిత్రంలో రేలంగి, ఆడంగులూ

## గిరీశం లెక్చర్లు

[illegible] మీరూ — మా ప్రజలు - మున్సిపాలిటీ విమర్శకులే యీలా.

ఈ మధ్య ప్రతివాడూ మునిసిపాల్టీలలో నా [illegible] పోయింటున్నాడు. పైలా [illegible] ఉపన్యాసాలూ [illegible] చేశాక, అవి చాలవన్నట్టు మళ్ళీ పిచ్చి [illegible] లెక్చర్లు అన్నట్టుగా [illegible] లెక్చర్లు [illegible] ఇస్తున్నారు [illegible] [illegible] ఒకళ్ళు [illegible] [illegible] తీసేస్తున్నారని [illegible] బట్ [illegible] ! ఆ లెక్చర్ [illegible] లో [illegible] కురిపించారు. [illegible] అనుకున్నా లెక్చరం చేస్తే.

ముందర [illegible] [illegible] విస్తారంగా [illegible] చేస్తున్నాం [illegible] కథలో [illegible] [illegible] గుంటూరు లెక్చర్ ద్వారా వారికి కథను జ్ఞాపకం చేసి అప్పు [illegible] ద్వారా [illegible] చెప్పేందుకే [illegible] ఉంది.

* * *

[illegible] అంతే. [illegible] సినిమాలో [illegible]

[illegible] అంత అలా [illegible] వచ్చేవాళ్ళు మళ్ళీ జరిగిన కథ చెప్పమని [illegible] ప్రాణాలు తీకుండా [illegible] ఒకసారి జరిగిన కథ [illegible] చెప్పిస్తున్నాం. [illegible] మా ప్రజలు [illegible] అంతే కాని, మీలో కొందరు [illegible] అడిగేసుకుంటున్నట్టు. ఇంటర్వెల్ [illegible] పాత్రలని కథని ఎస్టాబ్లిష్ చెయ్యడం [illegible] కాదు. [illegible] మీరు ఇలా [illegible] ఎందుకు [illegible] చెయకోరాదు?

[illegible] ప్రతి [illegible] తెలుగు [illegible] అని [illegible] అలా [illegible] [illegible] చిక్కి [illegible] పోయింది. [illegible] [illegible] తగ్గిపోయాయి. అయినా ఆ [illegible] ఇంగువ [illegible] [illegible] [illegible] ఎవరూ [illegible] [illegible] కుప్పలు [illegible] గురించి.

[illegible] చెప్పినట్టు, [illegible] పెట్టండి—వాడికి [illegible] చెప్పి ఆ [illegible] లేదా అది అలా వుంది, మురారిగారి పథకం.

ఒకటి [illegible] పాటలు [illegible] సినిమాలు బాగుపడతా [illegible] ప్రతిమ. అయ్యో [illegible] [illegible] [illegible] రెండు [illegible]

[illegible] తెలిసిన [illegible] మళ్ళీ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ☆

## 'బెన్ హర్' చిత్రానికి 11 ఆస్కార్లు

1959 లో [illegible] ఉత్తమ సమాజాల [illegible] ఎం. జీ. ఎం. వారి భారీ [illegible] పౌరాణిక చిత్రం 'బెన్ హర్' 11 ఆస్కార్లు అందుకొంది. [illegible] బహుమతులిచ్చే మోషన్ పిక్చర్స్ అకాడమీ 32 ఏళ్ళ చరిత్రలో ఒక చిత్రం ఇన్ని బహుమతులు [illegible] [illegible] ఇంతకు ముందు [illegible] ఎక్కువ బహుమతులు [illegible] 1958 [illegible] బహుమతులు [illegible] 'గిగీ' (ఫిఫ్). ఇది కూడా ఎం. జీ. ఎం. వారిదే.

ఇప్పుడు 'బెన్ హర్' కు 12 [illegible] బహుమతులకు ప్రతిపాదించగా 11 లభించాయి. [illegible] బహుమతి [illegible] బిటిష్ చిత్రం "రూమ్ ఎట్ ది టాప్" గడించుకొంది. ఈ ఉత్తమ నటి బహుమతి కూడా ఆ చిత్రంలో నటించిన ఫ్రెంచి తార సైమోన్ సిన్యారెట్ లభించింది.

బెన్ హర్ బహుమతులు: ఉత్తమ చిత్రం, ఉత్తమ [illegible] - బెన్ హర్ గా నటించిన చార్లటన్ హెస్టన్, [illegible] మెంట్స్ లో [illegible] పాత్ర ధరించిన [illegible]. ఉత్తమ [illegible] బెన్ హర్ [illegible] [illegible] ఫిల్మ్. [illegible] స్పెషల్ ఎఫెక్ట్స్, ఎడిటింగ్, కలర్ ఫోటోగ్రఫీ, సంగీతం, కళాదర్శకత్వం.

[illegible] [illegible] [illegible] బహుమతి వచ్చింది.

ఈ [illegible] 'బ్లాక్ ఆర్ఫియన్' (ఫ్రాన్సు) బహుమతినందుకొంది.

* * *

## పైగామ్

ఈ [illegible] విజయవంతంగా [illegible] జెమినీవారి హిందీ చిత్రం 'పైగామ్' (సందేశం) [illegible] ఆంధ్రలో విడుదల కాబోతోంది. వైజయంతిమాల, దిలీప్ కుమార్ ముఖ్యపాత్రలు నిర్వహించారు. దీనికి సంగీత దర్శకుడు సి. రామచంద్ర. దర్శకుడు ఎస్. ఎస్. వాసన్. ☆

# ఉత్తరాలు

(2-వ పేజీ తరువాయి)

"కవిగా ఆయననుగూర్చి రెండు అభిప్రాయాలు ఎప్పుడూ లేవు. కవిగా ఆయన జాషువా కాదు శేషువా. నవకవితా మహారాష్ట్రానికి పీష్వా" ఈ వాక్యాలు జాషువా కవిగార్ని "విశ్వకవి"గా కీర్తిస్తున్నాయి.

డి. ఆర్. కుసుమ, హైదరాబాద్.

## "అందమైన జీవితం"

"అందమైన జీవితం" కథ చాలా బాగుంది "బాలసాహితిలో" ఇటువంటి నీతియుతమైన కథ రాలేదంటే నమ్మండి! "బాలసాహితి'లో మరి రెండుకథలు ఎక్కువగా వేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. మీ పత్రిక రోజురోజుకు క్రొత్త వెలుగుతో ప్రకాశిస్తోందంటే ఆశ్చర్యమేమీ లేదు. మీ అమోఘమైన కృషికి నా అభివందనాలు.

సూ. బుచ్చమ్మ, లక్కిసెట్టిపేట.

## జీవనగంగ

క్రొత్త సీరియల్ చాలా బాగుంటున్నది. కథలో పటుత్వం శైలిలో సరళత్వం ఉట్టిపడుతున్నాయి. శ్రీ పురాణం వారికి మీ (మా) పత్రికాముఖంగా నా (మా) అభివందనములు.

—కె. సుబ్బారావు, ఖర్గ్‌పూర్.

## వనితాలోకం

సుప్రసిద్ధ సాంఘిక మనస్తత్వ శాస్త్రజ్ఞుడు రాబర్ట్ ఫించ్ "ప్రేమ—వివాహం"పై జరిపిన పరిశోధనలను తెలుగు పాఠకలోకానికి అత్యంత సుగమమైన, సుందరమైన శైలిలో సమర్పించారు రచయిత్రి సీతారామమ్మగారు. ప్రేమ అనేది కేవలం వ్యక్తిగతమైన వ్యాపకమేననీ, అలాంటి ప్రేమకూ, అనేక పరిస్థితుల ప్రాబల్యానికి లోనై సాంఘికంగా పరిగణనపొందే వివాహవ్యవస్థకూ ప్రత్యక్ష సంబంధమేమీ వుండదనీ, ఆ రెండూ వేర్వేరు సమస్యలుగానే స్త్రీ పురుషుల్ని ఎదుర్కొంటూ వుంటాయనే ఒక నగ్నసత్యాన్ని ఈ వ్యాసం కళ్ళకు కట్టినట్టు చిత్రించింది. "ఒకవ్యక్తి ఇంకొక వ్యక్తిని అవగాహన చేసుకొనే తాహతూ, సానుభూతీ, సహృదయతా ఉండా"లనటం అక్షరాలా నిజం.

"సత్యప్రియ" గుంటూరు.

* * *

'ప్రేమ—వివాహం' అని వి. సీతారామమ్మగారు వ్రాసిన వ్యాసం నచ్చినది. రాబర్టుఫించ్ అభిప్రాయాలు విశదీకరించి విపులంగా వ్రాసినందుకు అభినందనములు. స్త్రీయొక్క సమానత, సంఘంలో ఆమెయొక్క విశిష్టతను గురించి రావలసిన పరిణామానికి దారిచూపినందుకు పాఠకలోకం తరఫున కృతజ్ఞతలు.

అనుముల సుబ్రహ్మణ్యం, మద్రాసు.

## సంయోగ వియోగాలు

ఎస్. ఎ. కామేశ్వరి గారి వ్యాసం బాగుంది. సంయోగంలో ఆనందం ఉందా, లేక వియోగంలో ఎక్కువ ఆనందం ఉందా అనే విషయంమీద చాలా చక్కగా వ్రాశారు. రచయిత్రికి నా అభినందనాలు. వ్యాసం అయితే బాగుందికాని ఆవిడ అభిప్రాయం నాకు నచ్చలేదు. నేనుమాత్రం వియోగంలోనే ఎక్కువ ఆనందముందంటాను.

—ఆర్. వి. రామశాస్త్రి, విశాఖపట్టణము.

* * *

6-4-'60 తేదీ పత్రికలో అమృతగారు వ్రాసిన "వాళ్ళ డైరీల్లో ఒకరోజు" అన్న వ్యాసం బాగుంది. వారు చెప్పినట్లు పెళ్ళికాని ఆడపిల్లలను చూస్తే అందరికీ లోకువగా కనిపిస్తుంది. ఇంత చక్కటివ్యాసం వ్రాసినందుకు ఈ పత్రికద్వారా అభినందనలు తెల్పుతున్నాను.

—[illegible]. వీరభద్రరావు, విశాఖపట్నం.

* * *

## 23-వ నుడికట్టుకు జవాబులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | 1 సి | ని | 2 మా | | 3 ర | | |
| | 4 ఈ | గ | | 5 త్రా | 6 డో | పే | 7 డో | |
| | త | | 8 అ | మ | లు | | లి | |
| 9 ము | డు | 10 పు | | హా | | 11 కా | క | 12 ము |
| స | | 13 రా | మ | | 14 శ | ని | | డు |
| 15 లం | 16 క | ణం | | 17 వి | | 18 ది | 19 శ | లు |
| | లి | | 20 గ | ద్యా | లు | | ప | |
| | 21 మి | 22 ల | మి | ల | | 23 ర | థం | |
| | | క్ష | | 24 యం | త్ర | ము | | |

మీరన్నది కాదంటామా కామేశ్వరిగారూ. సంయోగవియోగాలలో కూడా కొంత ఆనందమున్నమాట నిజమేగా. మీరన్నట్లు నేను కొన్ని కారణాలవల్ల రెండు నెలలు మా పిన్నిగారింట (పుట్టింట కాదులెండి) వుండవలసి వచ్చినది. అబ్బ! అప్పుడు ఇరుగుపొరుగువారు అన్నమాట లిప్పుడూ తల్చుకుంటే మేనుకంపిస్తుంది. అలాంటివారికి మీ వ్యాసం కనువిప్పు కలుగుతుందేమోనని ఆశిద్దాము. మరి సరేనంటారా.

అమృతగారు ఒకరోజు డైరీలో స్త్రీల వివిధ మనఃప్రవృత్తులను చూచినట్లున్నారే. స్త్రీల మనస్తత్వాలను క్రోడీకరించి వనితాలోకమునందు వ్రాసినందున వారికి నా అభివందనలను పత్రికద్వారా తెలుపగోరుచున్నాను.

కె. కిరణ్‌కుమారి, భీమవరం.

* * *

శ్రీ సరోజినీగారి 'అందంలో-మకరందం' శ్రీ మైత్రేయిగారి "కలికి-అలుక" ఉగాది కానుకలుగా ఉన్నాయి. "అందంలో మకరందం" మకరందంగానే ఉన్నది. ఉదాహరణాలన్నీ చాలాబాగున్నవి. విశ్వకవిచెప్పిన అందం ఉదాహరణ చాలాబాగున్నది. "ఆంధ్ర వారపత్రిక" అందినవెంటనే అయిపోతూ ఉంది. వారానికి రెండుసార్లు ప్రచురిస్తే చాలాబాగుంటుంది.

ఆర్. నరసింహారెడ్డి, కదిరి.

* * *

## సినిమా బాలెట్

మరల ఇన్ని సంవత్సరములకు నా అభిమాన పత్రిక ఆంధ్రపత్రిక సినిమాబాలెట్ నిర్వహించటము నాకు చాలా సంతోషదాయకముగా నున్నది. 30-3-'60 పత్రికలోని బాలెట్ కార్డు పూరించి పంపినదాకా నా మనసు నిలువలేదంటే నమ్మండి! నా అభిమానపత్రిక 'ఆంధ్రపత్రిక' అని చెప్పుటకు నాకు చాలాగర్వకారణముగా నున్నది.

యాళ్ళగడ్డ సీతారామయ్య, కొతమాను.

## గమనిక:

ఆంధ్ర-సచిత్రవారపత్రిక ఉగాదిసంచికలో ఏర్పరచిన ఫిలింబాలట్‌కు కార్డులుపంపడానికి నిర్ణయించినగడువు ఈ ఏప్రిల్ 10-వతేదీ ఆదివారంతో పూర్తిఅయింది. కాబట్టి ఇటుపై పాఠకులు పంపగల బాలట్ కార్డులు చెల్లనేరవని గ్రహించ ప్రార్థన.

# "సుప్రభాతం"

శేషాద్రి శయనేశ
శ్రీ వేంకటేశ!
సుప్రభాతంబయ్యె
మేలుకోవయ్యా!
అలివేలు మంగమ్మ
అలరారు కోమలో
ఆకు మడిచీయగా
ఆరగించిన తండ్రి!
చీచీ సాంబారమ్మ
చిరచిరా దరిజేర
చిరునవ్వు లొలికించు
చిద్విలాసా వేగ

భక్తు లెందరో నిన్ను
ముక్తికై కొలువగా
తరలివచ్చిరి అదుగో
తండోప తండాలు!
మేలుకొని మమ్మేలు
మాపాలి దైవమా!
మ్రొక్కులను చెల్లించి
మ్రొక్కెదము నిను స్వామి!
సుప్రభాతం బయ్యె
మేలుకో వయ్యా!
తిరుమలేశా ఈశ
శ్రీ వేంకటేశ!!

అదార భరద్వాజ

# న్యూఢిల్లీ లేఖ

(7-వ పేజీ తరువాయి)

తిక రంగాలలో పరిశోధనలకు చేసే కేటాయింపులు బాగా పెంచకపోతే వైజ్ఞానిక, పారిశ్రామిక రంగాలలో అభివృద్ధి పూర్తిగా దెబ్బతింటుంది. సాధన సంపత్తిమాట అటుంచి పరిశోధనా రంగంలో శక్తి, ఉత్సాహం-వీటిమీద మన భౌతిక పురోభివృద్ధి చాలా ఆధారపడి వుందని విశ్వసించేవారిలో నేనొకణ్ణి. సభవారు కూడా నాతో ఈ విషయంలో ఏకీభవిస్తారని, ప్రతిపాదించిన పద్దులను ఆమోదించి సాంకేతిక సిబ్బందిని బాగా వినియోగించుకుని ప్రణాళికలు జయప్రదమయ్యే రీతిని వ్యవహరిస్తారని ఆశిస్తున్నాను."

ఈ మాటలతో శ్రీ కబీర్ ఉపన్యాసం విరమించారు.

ఇటీవల ప్రణాళికాసంఘంపై కత్తి గట్టినవారిలో శ్రీ కబీర్ ఒకరు. కేంద్ర వ్యవసాయమంత్రి, ఉక్కు, గనులు, రహదార్లు, మొదలైన శాఖల మంత్రులు కూడా శ్రీ కబీర్‌తోపాటు ఈ యుద్ధానికి సిద్ధం అయ్యారు. యుద్ధానికి కారణం చాలా స్వల్పమైనది. ప్రభుత్వం ఆదేశ ప్రకారం మూడవ ప్రణాళికలో ప్రణాళికాసంఘం పబ్లిక్ రంగానికి 7 000 కోట్లు మాత్రమే కేటాయించగలిగింది ఇందులో 200 కోట్లు మాత్రం చేతి[లో] ఉంది. మిగతా 6800 కోట్లు ఆశిస్తున్న రాబడుల నుంచి రావాలి. డబ్బు ఉండాలిగాని అవసరానికి కట్టింపు ప్రణాళికాసంఘం యివ్వకపోయిందా? యుద్ధానికి దిగిన పెద్దలు యిది అర్థం చేసుకోవడంలేదు.

ప్రణాళికాసంఘం వివిధశాఖల పద్దుల తయారీకి ఏర్పాటుచేసిన నిపుణులసంఘాలు 14 000 కోట్లు ఖర్చయ్యే పద్దులు చూపించాయి. భూమిశిస్తు యింకా అదనంగా (సరే!) పెంచవలసి వస్తుందనికూడా ఈ సంఘాలు సూచించాయి!

## ఒకవైపు రహదారి

ఇది ఇలా ఉండగా త్యాగాలు చేయాలంటారు ప్రధాని! నవభారత నిర్మాణానికి ప్రతివాడూ త్యాగంచేయాలని ఆయన ఉద్బోధిస్తున్నారు. నిజమే. ప్రతిఒక్కడూ త్యాగంచేయాలి. కాని ఇది 'ఒకవైపు రహదారి' కాకూడదు. కేవలం ప్రజలే త్యాగం చేయాలనడం నిరర్థకం. బోధించింది ఆచరించే మన సత్వం ప్రభుత్వంలో కావాలి. అది మహాత్మా గాంధిలో ఉండేది. పిల్లలను ఆంగ్లపాఠశాలలు విడిచిపెట్టమనే ముందు తన పిల్లలను బడికి పంపడం మానివేశారు. గాంధీజీ; ఖాదీ తాను ధరించి అందర్నీ ధరించమన్నారు.

ఈనాడు మన మంత్రి మాన్యులు ఆదర్శప్రాయు[ల] అనుగుణాల్లో (మరి) నడుస్తున్నారా? అనేది బాగా పరిశీలించాలి. అంతవరకు 'త్యాగం' చేయమని వారు కోరకోరిక సరి అయినదో కాదో చెప్పలేం.

రెండో విషయం. ప్రతిపయాపైసా కూడబెట్టి భారత పునర్నిర్మాణానికి పొదుపుగా వాడవలసిన సమయంలో విరివిగా ఖరీదుల్లో, మ్యూజియముల్లా - నిర్మించడం, సాంస్కృతిక రాయబార వర్గాల విదేశీయానాలు ఖాదీ అభివృద్ధి కొనసాగ ఫలించదేనా? కాంగ్రెస్ ప్రభుత్వం తన ఆదర్శవాదం కొంత కట్టిపెట్టి. సామాజికాభివృద్ధి పేరిం స్వార్థపరులు పుంజాలకు ప్రణాళికలను చేవరతుగా నస్సి చెప్పడం ఎంతయినా అవసరం. అలా చేయకపోతే ఆకర్షణీయంగా కనిపించే పద్దుల క్రింద ప్రజాధనం వృథా అయిపోతున్నది.

లోక్ సభలో ఇటీవల వెల్లడి అయిన ప్రకారం 1960, ఫిబ్రవరికి ఆంధ్ర ప్రదేశ్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలలో ఉద్యోగాల కోసం వేచివున్న వారి సంఖ్య 99,222 మంది. 1959 లో 18,960 మందికి ఉద్యోగాలు లభించాయని తెలిసింది.

ఆ వివరాలు యివి:

| | |
|---|---|
| కేంద్ర ప్రభుత్వం | 1.698 |
| రాష్ట్ర ప్రభుత్వాలు— | 15,187 |
| ప్రభుత్వ ఆధ్వర్యం క్రిందగల | |
| స్వతంత్రసంస్థలు, లోకల్ బాడీస్ | 1 809 |
| ప్రయివేటు రంగం | 888 |
| | 18 960 |

ఆవిధంగా ఉద్యోగాలు ఆయాశాఖలలో లభించాయి. ఈ 19 వేలమందికీ పని కల్పించడానికి అయిన ఖర్చు ఎంతో వెల్లడికాలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెంటికీ ఉద్యోగాలు కల్పించే సంస్థలు - పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లు - వేరే ఉండనే ఉన్నాయి.

## 'మద్యే' మార్గం

ప్రభుత్వాదాయం పెంచే మార్గాలు 'ఎందెందు వదకిచూచినా' ఎన్నో వుంటునే ఉన్నాయి. భారత్ యింకా పూర్తిగా వట్టిపోలేదు. తడి అక్కడక్కడ యింకా ఉంది. విదేశీ మద్యం ప్రతిసంవత్సరం కొంత దిగుమతి అవుతున్నది. ఆహారధాన్యాలలోలాగానే మద్యవ్యాపారం లోకూడా ప్రభుత్వం కల్పించుకుంటే ఏమిటి అభ్యంతరం? స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌కు అనుమతి లభించాలిగానిత్రవ్యాపారం అపారంగా సాగుతుంది. దీనివల్ల భారత్‌లో కల్లుబ్బులుపగం ఎక్కువవుతాయి.

ఇస్లాం మద్యాన్ని నిషేధించినా, ఇరాన్, టర్కీ, ఈజిప్టులలో ఆ వ్యాపారం జోరుగా సాగుతూనే ఉంది. అలాగే కాంగ్రెస్‌వారు వారి ఆదర్శాలు అయిదేళ్ళపాటు తలుచుకోనిపక్షంలో విదేశీ దివ్య మార్పిడిలో 'మారకం' అవుతున్న సొమ్ము ఎంతో — ప్రణాళికలకు పనికివస్తుంది. ఆదర్శాలూ — వాటితోపాటే ఆచరణా, అందుకు ప్రజలసహకారం కావాలనడం ఇంతవరకు భూమండలంమీద జరగని పెద్ద సర్కస్!

★

Printed and Published for NageswaraRao Estates (Private) Ltd,. by S. Radha Krishna at
The Andhra Patrika Press 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad

# మీ వాత్సల్యము, కుటికురా యీరెండూ మీ బిడ్డకు కావాలి

మీ పాపాయి చర్మం ఎంతో నాజూకైనది, దానికి ప్రతి రోజు కుటికురా టాల్కుం పౌడరు రాసి రక్షణనీయండి. అది చల్లదనమును మరియు సౌఖ్యమును యిస్తుంది. పిల్లవానిని నిద్రపుచ్చేముందు పౌడరును విరివిగా ఒంటిమీద జల్లుతే మచ్చ, పొడ మరియు పేలుట లేకుండా ఉంటుంది. ఉపశమనము, సహోత్సాహము మరియు చల్లదనము చేకూర్చే కుటికురా టాల్కుం పౌడరు ఎంతో మెత్తగా ఉండి చెమటను పీలుస్తుంది. ఇది ఉండలు కట్టి రాలిపోదు మరియు ఎట్టి అసౌఖ్యమును కలిగించదు. చర్మ రక్షక ఔషధములు చేర్చబడి, తేలికైన సువాసనగల యీ పౌడరు చెమట వాసన లేకుండా చేస్తుంది. మీ షాపులో నేడే డబ్బాను కొనండి.







డబ్బా ధర
రు. 1.75 నయా పైసలు

# కుటికురా

కుటుంబములో అందరూ వాడదగిన
సర్వోపయుక్తమైన టాల్కుం పౌడరు


Regd No. M. 4479 Andhra Patrika Illustrated Weekly.



# మేను మెరిసే చర్మసౌందర్యం వేలుమెదిపితే మీకు కలుగదా!

ఎండ, గాలి, దుమ్ము మూలాన మెరయు చుండే
మీ చర్మ సౌందర్యం ఎందుకు చెడిపోవాలి? హిమాలయా
బుకే స్నో మీ చర్మానికి సహజంగా మెరయుచుండే
సౌందర్యాన్ని కలిగించుతుంది. మీరు హిమాలయా
బుకే స్నో రాసుకొనుటకు అలవాటు పడితే,
అది ఆర్పుకు పోయి, వాడిలిన చర్మానికి మళ్లీ
చెమ్మను గలిగించి, కొత్త జీవం పోస్తుంది!
హిమాలయా బుకే స్నో, మీ ముఖమును
మొటిమలు, ముడతలు లేకుండా వుంచుతుంది కూడా!
మీ చర్మమును అతి సౌందర్యంగాను
యౌవనవంతంగాను వుండునట్లు బహుశ్రద్ధగా
పోషించు కొనుటకు ఉపయుక్తమైనది ...

## హిమాలయా బుకే స్నో!




HBS 19-X52 TL. లండన్‌లోని ఎరాస్మిక్ తరపున హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ చేత భారత దేశంలో తయారు చేయబడినది